25-10Pg1FV.qxdO/P:25-10Pg1FV.qxd 1/1/02 7:44 AM Page 1



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం : fb.com/vaartha Digital

Published from Visakhapatnam, ssssVijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

25-10-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 263 పేజీలు: 16 వెల: 6.50

ప్రపంచంలో నం-1 కానున్న తెలుగుజాతి: సింఎం చంద్రబాబు 2లో

ఎన్డీయే రికార్డు బ్రేక్ విజయం పక్కా: ప్రధాని 5లో






## బస్సు దుర్ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని తీవ్ర దిగ్భ్రాంతి

**విజయవాడ,అక్టోబరు 24, ప్రభాతవార్త ప్రతినిధి:** కర్నూలు జిల్లాలో ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఘోర ప్రమాదానికి గురైన ఘటన పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో ప్రాణనష్టం జరగడం తనను తీవ్రంగా కలచివేసిందని రాష్ట్రపతి ముర్ము విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ం చారు. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాద ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ విపత్కర సమయంలో నా ఆలోచనంతా బాధిత కుటుంబాల గురించేనని మోడీ అన్నారు. క్షత >>2



ప్రమాదంలో తగలబడుతున్న బస్సు

పూర్తిగా దగ్ధమై మిగిలిన స్కెలెటిన్

# గాఢ నిద్రలోనే బుగ్గి..బుగ్గి

## 19 మంది ప్రయాణికులు సజీవ దహనం

- హైదరాబాద్-బెంగళూరు ప్రైవేటు బస్సుకు కర్నూలు శివారులో మంటలు
- బస్సును ఢీకొని బైక్‌పై వెళ్తున్న మరో వ్యక్తి మృతి
- డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందంటున్న ప్రత్యక్ష సాక్షులు
- ప్రాణాలతో బయటపడిన 22 మంది
- క్షతగాత్రులు తక్షణమే ఆస్పత్రికి తరలింపు
- రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి
- దుబాయ్ నుంచి విడియో కాన్ఫరెన్స్ ద్వారా పరిస్థితిని సమీక్షించిన ఎపి సిఎం చంద్రబాబు
- తక్షణ సాయం అందించవలసిందిగా అధికారులకు డిసిఎం పవన్ ఆదేశం
- ఆస్ట్రేలియా నుంచి తీవ్ర విచారం ప్రకటించిన మంత్రి లోకేష్



మరణించిన బైకర్

**కర్నూలు, అక్టోబరు 24, ప్రభాతవార్త :** నిర్లక్ష్యం.. మద్యం మత్తు.. అతి వేగం.. కారణం ఏదైనా నిండు ప్రాణాలను నిశీధిలో కలిపేసింది. అందులో అభం శుభం తెలియని చిన్నారుల కూడా ఉన్నారు ఈ దారుణంలో మాంసపు ముద్దలు కూడా మసిబొగ్గుల్లాగా కనిపిస్తున్నాయి. ఆ మసిబొగ్గుల కుప్పలు అయిన వారికి ఆనవాలుగా అప్పగించే పరిస్థితి వచ్చింది. ఈ దారుణానికి కారణం ఓ డ్రైవర్ దుర్మార్గమే. అతివేగంతో బైకర్‌ను చంపి తప్పించుకోబోయి బస్సులోని 19 మంది ప్రాణాలు బలిగొన్నాడు. ఈ దారుణ సంఘటనతో దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఎన్నో కుటుంబాలు శోక సముద్రంలో మునిగిపోయాయి. మాటలకందని విషాదం ఇది. కాసేపట్లో తెల్లవారు తుందనగా డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా బస్సులో 20మంది జీవితాలు తెల్లవారి పోయాయి. కర్నూలు నగర శివారులోని చిన్నటేకూరు గ్రామ సమీపంలోని నాయకల్లు దగ్గర ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఘోర అగ్ని ప్రమాదానికి గురైంది. బైక్‌ను ఢీకొన్న బస్సులో >>2

## మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షలు ఎక్స్‌గ్రేషియా - సిఎం చంద్రబాబు



**కర్నూలు, అక్టోబరు 24, ప్రభాతవార్త :** కర్నూలు సమీపంలో జరిగిన బస్సు ప్రమాదంపై ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వ హించారు. ఈ సమావేశంలో రవాణా శాఖమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఉన్నతాధికారులు, ఇతర రాష్ట్రాల >>2

## నిగ్గు తేలుద్దాం.. సిద్ధమా జగన్?

### ప్రైవేటీకరణ ఆరోపణలపై విచారణ కమిటీకి ప్రభుత్వం సిద్ధం

### ప్రభుత్వ నూతన వైద్యకళాశాలల సంక్షోభానికి జగన్ కారణం

### పరిష్కారం కోసమే పిపిపి విధానమన్న మంత్రి సత్యకుమార్ యాదవ్



**సచివాలయం,అక్టోబరు 24,ప్రభాతవార్త :** పిపిపి కింద 220అదనపు సీట్లు ప్రతి ఏడాది లభిస్తాయి. ఇది 2నూతన కళాశాలల ఏర్పాటుకు సమానం ప్రజలకోసం సమగ్ర సమాచారంతో 12పేజీల కరదీపికను విడుదల చేసిన మంత్రి. ప్రజల తరపున జగన్‌కు 30ప్రశ్నలు సంధించారు. పది నూతన ప్రభుత్వ వైద్య కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తుల చేతులో పెడుతుందంటూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి చేస్తున్న ఆరోపణలపై వైద్య ఆరోగ్యశాఖమంత్రి సత్యకుమార్‌యాదవ్ ధీటుగా స్పందించారు. ఈ ఆరోపణలకు సం బంధించి నిజానిజాలు తేల్చేందుకు నిపుణులతో కూడిన ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉందని శుక్రవారం మంత్రి వెల్లడించారు.రాష్ట్ర సచివాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ కమిటీ ప్ర భుత్వం చేపట్టనున్న పబ్లిక్,ప్రైవేటు పార్టనర్‌షిప్ విధానం ప్రైవేటీకరణ కిందకి వస్తుందని కానీ, లేక దీనవల్ల ప్రైవేటీకరణ ఫలితాలే సంభ విస్తాయని కానీ నిర్ధారిస్తే కూటమి ప్రభుత్వం తమ నిర ్ణయాన్ని పునఃసమీక్ష చేస్తుందని మంత్రి స్పష్టం చేశారు.ఈ కమిటీని ఏర్పాటు చేసేందుకు మాజీ సీఎం ఇద్దరు లేదా ముగ్గురు నిపుణులను త్వర గా సూచించాలని మంత్రి కోరారు.నిర్దిష్ట కాల పరిమితిలో ఈ కమిటీ తమ నివేదికను అందించేలా చర్యలు చేపడతామని తద్వారా ప్రజలకు పిపిపి విధానంలో పది >>2

# పెట్టుబడులకు మరింత ప్రోత్సాహం

### ఆహారభద్రతపై ఎపితో కలిసి పనిచేసేందుకు యుఎఇ సిద్ధం

### ఆర్థిక, పారిశ్రామిక, పర్యాటక రంగాల్లో ఎపికి యుఎఇ సహకారం: సిఎం చంద్రబాబు

### దుబాయ్‌లో మూడోరోజు ముఖ్యమంత్రి పర్యటన



దుబాయ్‌లో యుఎఇ ఆర్థిక వ్యవహారాల మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీ, సిఎం చంద్రబాబు, యుఎఇ అధికార ప్రముఖులు, ఎపి మంత్రులు

**విజయవాడ,అక్టోబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పెట్టుబడిరంగాల వారికి అత్యంత ప్రోత్సాహక వంతమైన వాతావరణం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ఆహార భద్రత అంశంపై ఏపీతో కలిసి పనిచేసేందుకు యూఏఈ సంసిద్ధంగా ఉందన్నారు. ఆర్థిక,పారిశ్రామిక,పర్యాటక రంగాల్లో యుఏఈ ఏపీ సహకారం అందించాలన్నారు. కృతిమ మేధో రంగం)ఎఐ)లో ఏపీ కీలక ఫలితాలను సాధించనుందన్నారు.ఈ దిశలో యూఏఈ కలిసి ముందుకు వేస్తుందన్నారు.ఏఐ ఆధారితంగా వివిధ రంగాల్లో అత్యంత ప్రయోజనకర ఫలితాలు ఉభయదేశాలు సాధించవచ్చునన్నారు.శుక్రవారం యూఏఈ ఆర్థిక వ్యవహారాలు, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు.యూఏఈ ఆంధ్రప్రదేశ్‌ల మధ్య వాణిజ్య బంధం పెంచుకునే అంశంపై ఇరువురు నేతల మధ్య సుదీర్ఘ చర్చ జరిగింది. ప్రస్తుతం భారత్ యూఏఈ దేశాలు నాలెడ్జ్ ఎకానమీపై దృష్టి పెట్టే అంశంపై నేతలు చర్చించారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా పాలన, పౌరసేవలను మరింత మెరుగ్గా అందించే అంశం భేటీలో ప్రస్తావన వచ్చింది,సాంకేతికంగా పౌరసేవలు, పాలనా అంశాల్లోని అత్యుత్తమ విధానాలను ఆర్టీజీఎస్ ద్వారా ఇచ్చిపుచ్చుకునే అంశంపై చర్చించిన యూఏఈ ఆర్థికశాఖ మంత్రి ఏపీ సీఎం చంద్రబాబునాయుడికి వివరించారు. స్టార్టప్‌లు, పరిశోధనా సంస్థలకు నిధులు ఇవ్వటం ద్వారా ఈ ప్రాంతాన్ని నాలెడ్జ్ ఎకానమీగా ప్రోత్సహించే అంశంలో దుబాయ్ సిలికాన్ ఒయాసియా తీసుకున్న చర్యలపైనా సమావే శంలో విశ్లేషణాత్మకంగా చంద్రబాబుకు వివరించారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌లో కొత్త ఆవిష్కరణలు, స్టార్టప్‌లను ప్రోత్సహించేలా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ దుబాయ్ సిలికాన్ ఒయాసియా మధ్య కొత్త భాగస్వామ్యాలను ఏర్పాటు చేసే అంశంపై అంగీకారం కుదిరింది. ఆహార భద్రత అంశంపై ఆంధ్రప్రదేశ్‌తో కలిసి పనిచేసేందుకు, కొత్త అవకాశాలను అన్వేషించే అంశాన్ని యూఏఈ ఆర్థిక వ్యవహారాల మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మ ప్రస్తావించారు. లాజిస్టిక్స్, రవాణా, మౌలిక సదుపాయాల రంగాల్లో పెట్టుబడులు, నూతన భాగస్వామ్యాల ఏర్పాటుపై సీఎం చంద్రబాబు, యూఏఈ ఆర్థిక వ్యవహారాల మంత్రి చర్చించారు. ప్రస్తుతం యూఏఈ >>2

## 18 మందిపై కేసు కొట్టివేత ఐదుగురిపై నేర నిరూపణ

### జ్యుడీషియల్ కస్టడీకి ఐదుగురు, 27వ తేదీ శిక్ష ఖరారు

### మేయర్ కఠారి అనురాధ దంపతుల హత్య కేసు

**చిత్తూరు, అక్టోబరు 24 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కల్గించిన చిత్తూరు మేయర్ కఠారి అనురాధ, ఆమె భర్త కఠారి మోహన్‌ల హత్య కేసు తుది తీర్పును శుక్రవారం చిత్తూరు 6వ అదనపు జిల్లా కోర్టు వెలువరించింది. ఈ కేసులో మొత్తం 23 మంది నిందితులు వుండగా వీరిలో ఎ1 నుండి ఎ5 వరకు వున్న నిందితులపై నేరం నిరూపితం కావడంతో వారిని సత్వరం జ్యుడీషియల్ కస్టడీలోకి తీసుకో >>2

# గూగుల్ రాక వెనుక 13 నెలల శ్రమ

### 16 నెలల్లోనే రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు ఆరంభం మాత్రమే

### వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఎపి-2

### మెల్‌బోర్న్‌లో సిఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ రోడ్‌షోలో మంత్రి లోకేష్




సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్‌లో మంత్రి లోకేష్,మెల్‌బోర్న్ వ్యాపార రంగ ప్రముఖులు

**విజయవాడ,అక్టోబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ కు గూగుల్ డేటా సెంటర్ రావడం వెనుక 13 నెలల నిరంతర శ్రమ దాగి ఉందని ఏపీ మానవ వనరులశాఖ మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా ఆరో రోజు ఆయన ఆస్ట్రేలియా ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రతినిధులతో మెల్ బోర్న్ లోని గ్రాండ్ హయత్ హోటల్ దిరెసిడెన్సీ హాల్‌లో నిర్వహించిన సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ రోడ్ షోలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్‌కు ఆహ్వానించినందుకు ఆస్ట్రేలియా ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేస్తున్నానన్నారు. దేశంలో మీ పెట్టు >>2



# 'గ్రేటర్ తిరుపతి'కి అడుగులు!

## నగరపాలక కౌన్సిల్ ఏకగ్రీవ ఆమోదం

### 4 మండలాలు, 63 పంచాయతీల విలీనానికి సుముఖత

**తిరుపతి,అక్టోబరు 24ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయంగా ప్రసిద్ధిచెందిన తిరుపతి నగరాన్ని మున్సిపల్ కార్పొరేషన్ స్థాయి నుండి గ్రేటర్ తిరుపతిగా విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి. తిరుపతి నగరంలోని 50 డివిజన్లతో బాటు పరిసరాల్లోని పంచాయతీలు, శ్రీకాళహస్తి, చంద్రగిరి నియోజకవర్గంలోని తిరుపతి రూరల్, చంద్రగిరి, రేణిగుంట, ఏర్పేడు నాలుగు మండలాలు 63పంచాయతీలను గ్రేటర్‌తిరుపతిలో విలీనం చేసేందుకు తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. శుక్రవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో నగరపాలక మేయర్ డాక్టర్ ఆర్.శిరీష అధ్యక్షతన ఎంఎల్‌సి డాక్టర్ సిపాయిసుబ్రమణ్యం, ఎంపి డాక్టర్ గురుమూర్తి, ఎంఎల్‌ఎ శ్రీనివాసులు, డిప్యూటీ మేయర్లు ముద్రనారాయణ, ఆర్‌సి మునికృష్ణ, మిగిలిన కూటమిపార్టీల, వైసిపి కార్పొరేటర్లు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ ప్రతిపాదనలు అంగీకరించడంతో గ్రేటర్ దిశగా అడుగులు వేగంగా చర్యలు తీసుకోనున్నారు. ప్రస్తుతం తిరుపతి నగరపాలక జనాభా 4,52,004మంది ఉండగా అదనంగా కలిసే మండలాల జనాభా2,97,545 మందితో 7.50లక్షలమంది జనాభాతో గ్రేటర్ తిరుపతి ఏర్పాటుకానుంది. రేణిగుంట మండలంలోని ఎలమండ్యం, జీపాళెం, కరకంబాడి, రేణిగుంట, వెంకటాపురం, కొత్రమంగళం, తండ్లం, విప్పమానుపట్టెడ, సూరప్పకశం, తూకివాకం, గాజులమండ్యం, గరుడరాజుపల్లి, వెదళ్ళచెరువు,చంద్రగిరిమండలంలోని చంద్రగిరి, తొండవాడ, శానంబట్ల, మిట్టపాళెం, నరసింగాపురం, రెడ్డివారిపల్లి, రామిరెడ్డిపల్లి, కొటాల, ఐతేపల్లి, అగరాల, తిరుపతి రూరల్ >>2

25-10pg2exHMNWJQE.qxd:25-10pg2exHMNWJQE.qxd 1/1/02 7:15 AM Page 1





ఘటనా స్థలంవద్ద పోలీసులతో మాట్లాడుతున్న బాధితులు



బూడిదైన మృతదేహాలను పరిశీలిస్తున్న పోలీసులు

# గాఢ నిద్రలోనే బుగ్గి.. బుగ్గి

>> మంటలు చెలరేగగా.. 19 మంది సజీవ దహన మయ్యారు. బైక్‌పై ఉన్న వ్యక్తితో కలిపి మొత్తం 20 మంది మరణించారు. మరో 22 మంది ప్రయాణికులతో పాటు ఇద్దరు డ్రైవర్లు ఎమర్జెన్సీ డోర్, విండో ద్వారా బతికి బయటపడ్డారు. క్షతగాత్రులకు కర్నూలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటన రెండు తెలుగు రాష్ట్రాలను కుదిపేసింది. వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రయాణికులు, ఇద్దరు డ్రైవర్లు కలిసి సుమారు 43 మందితో వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు (డిడి 01 ఎన్ 9490) హైదరాబాదు నుంచి బెంగుళూరు బయలుదేరింది. కర్నూలు జిల్లా కేంద్రం దాటిన తర్వాత కల్లూరు మండలం చిన్నటేకూరు ప్రాతంలోని నాయకల్లు ప్రాంతానికి 3 గంటల సమయంలో చేరుకుంది. ప్రయాణికులంతా గాఢ నిద్రలో ఉన్నారు. అదే సమయంలో కర్నూలు నగరంలోని ప్రగతి నగర్‌కు చెందిన శివశంకర్ పల్సర్ ద్విచక్ర వాహనంపై బస్సు ముందు వెళ్తున్నాడు. ఈ క్రమంలో డ్రైవర్ బస్సు ముందు వెళ్తున్న బైక్‌ను ఢీకొట్టాడు. దీంతో బైక్‌పై ఉన్న శివశంకర్ ఎగిరి రోడ్డు పక్కన పడడంతో అక్కడికక్కడే చనిపోయాడు. బైకుకు ఢీకొన్న విషయం గుర్తించిన డ్రైవర్ బస్సు ఆపితే ప్రమాదంపై కేసు అవుతుంది లేదా మరో వివాదం అవుతుంది అనే ఉద్దేశంతో బస్సును ఆపకుండా మరింత వేగంగా ముందుకు వెళ్లాడు. అయితే బైక్‌పై ఉన్న శివశంకర్ మాత్రం రోడ్డు పక్కన పడ్డాడు బైక్ మాత్రం బస్సు కిందికి వెళ్లింది. బైకు దాటి వచ్చామనే ఉద్దేశంతో డ్రైవర్ ముందుకు వెళ్లాడు. సుమారు 300 మీటర్లు వెళ్లిన తర్వాత పెద్ద శబ్దంతో బస్సుకు మంటలు అంటుకున్నాయి. బస్సు బైక్‌ను ఢీకొన్న సమయంలో బైక్ బస్సు కింద ఇరుక్కుపోయింది. అలా కొంత దూరం వెళ్లగానే బైక్ పెట్రోల్ ట్యాంక్ నుంచి మంటలు వ్యాపించడంతో బస్సుకు మంటలు అంటుకున్నట్లు నిపుణులు తేల్చారు. బస్సులో ఉన్న ఫ్యాబ్రిక్ ప్లాస్టిక్ తదితర పలుచని వస్తువుల కారణంగా క్షణాల్లో మంటలు బస్సు అంతా వ్యాపించాయి. అప్పటికే డ్రైవర్ బస్సును ఆపి సహచర డ్రైవర్‌ను నిద్ర లేపాడు. ఇంతలో బస్సులో పొగ అమ్ముకుంది. ప్యాసింజర్ క్యాబిన్ డోర్ తీశారు. కానీ బస్సు మెయిన్ డోర్ ఓపెన్ కాలేదు. అప్పటికే ప్రయాణికుల అరుపులు మొదలయ్యాయి. గందరగోళం నెలకొంది. కొందరు ప్రయాణికులు డ్రైవర్ డోర్ నుండి కిందికి దిగేశారు చాలామంది పెద్ద శబ్దంతో నిద్ర నుంచి తేరుకున్న చూడగా బస్సు మంటల్లో ఉంది. వెంటనే ఎమర్జెన్సీ డోర్ ద్వారా, కిటికీల ద్వారా దాదాపు 22 మంది బస్సులో నుంచి తప్పించుకుని బతికి బయటపడ్డారు. ఇద్దరు డ్రైవర్లు బస్సుదిగి పరారయ్యారు. నిద్రలో ఉన్న వారు మాత్రం బయటకు రాలేకపోవడంతో సజీవ దహనమయ్యారు. 19 మంది బస్సులోనే మంటల్లో కాలిపోయి మరణించారు. బైకర్ కూడా అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో పోలీసులు, ఫైర్ సిబ్బంది, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకు న్నారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. ఫైర్ సిబ్బంది బస్సులో మంటలను అదుపు చేశారు. ప్రాణాలతో బస్సు నుంచి బయటపడిన వారిని పోలీసులు కర్నూలు ప్రధాన ఆస్పత్రికి తరలించారు. ఘటన స్థలాన్ని కర్నూలు కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి, కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, కర్నూలు, నంద్యాల ఎంపీలు బస్తిపాటి నాగరాజు, డాక్టర్ బైరెడ్డి శబరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి పరిశీ లించారు. మంటలకు బస్సు మొత్తం పూర్తిగా కాలిపోయింది. అందులోని కాలిపోయిన మృత దేహాలు మాంసపు ముద్దలుగా మారి గుర్తు పట్టడానికి వీలు లేకుండా తయారయ్యాయి. అతికష్టంమీద బస్సుల్లో సజీవ దహనమైన 19 మంది మృతదేహాలను వెలికి తీశారు. ఫోరెన్సిక్ బృందాలు వీటిని బస్సులో నుంచి వెలికితీశాయి. డిఎన్ఎ పరీక్షలు నిర్వహించిన తర్వాత మృతదేహాలను వారి కుటుంబాలకు అప్పగించనున్నారు. బస్సు నుంచి బయటపడి గాయపడిన వారిలో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో 12 మంది చేరారు. ఆరుగురు డిశ్చార్జ్ అయ్యారు. మరో ఆరుగురు చికిత్స తీసుకుంటున్నారు. ఈ బస్సు దగ్ధం ఘటనపై ఉల్లిందకొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. రమేష్ అనే ప్రయాణికుడి ఫిర్యాదు మేరకు 125 సీ/ఏ , 106 సీ/1 సెక్షన్ల మేరకు అభియోగాలు నమోదు చేశారు.

## రాష్ట్రపతి, ప్రధాని తీవ్ర దిగ్భ్రాంతి

>> గాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తు న్నానని ప్రధాని మోడీ విచారం వ్యక్తం చేశారు. పిఎం రిలీఫ్ ఫండ్ కింద మృతుల కుటుంబాలకు రూ.2లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. క్షతగాత్రులకు రూ.50వేల చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇక, ఈ ఘటనపై ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ కూడా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపిన ఆయన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలన్నారు.

## 5 లక్షల ఎక్స్‌గ్రేషియా

>> రవాణా శాఖ మంత్రులు మరియు అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో సిఎం చంద్రబాబు నాయుడు ప్రమాదానికి సంబంధించి సమగ్ర విచారణ జరిపి, మృతుల వివరాలు తక్షణం గుర్తించి కుటుంబాలకు రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని ఆదేశించారు. గాయపడిన వారికి ఉత్తమ వైద్య సేవలు అందేలా వైద్యశాఖను దిశానిర్దేశం చేశారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై ఫిట్‌నెస్, సేఫ్టీ మరియు పర్మిట్ తనిఖీలు కఠినంగా నిర్వహించాలని రవాణా శాఖకు సిఎం ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లాల్లో బస్సుల సాంకేతిక తనిఖీలు తక్షణం చేపట్టాలని సూచించారు. ప్రమాదానికి కారణమైన నిర్లక్ష్యం ఏదైనా తేలితే సంబంధితులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల భద్రతే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యత అని సిఎం స్పష్టం చేశారు.

## బస్సు ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం: 12 మంది హాస్పిటల్‌కు తరలింపు

కర్నూల్ హాస్పిటల్, అక్టోబరు 24 ప్రభాతవార్త: శుక్రవారం కర్నూల్ హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్ కావేరి ప్రమాద బాధితులను కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగింది దీనికి సంబంధించి కర్నూలు ప్రభుత్వాసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు వివరణ కోరగా 12మంది అడ్మిషన్ అయ్యారు. ఆరు మంది అప్పటికప్పుడే డిశ్చార్జ్ అవ్వగా 5 మందిని అడ్మిషన్‌లో ఉన్నారు వారికి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు అని తెలియజేశారు అంతేకాకుండా బస్సులో మరణించిన 19 మందిమృతదేహాల కొరకు మార్చరిరూమ్ దగ్గర అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి 19 ఫ్రీజర్ బాక్స్ లను రెడీ చేసి అన్ని విధాల సంసిద్ధంగా ఉన్నామని తెలియజేశారు.

## 5 గ్రామాలకు రాకపోకలు బంద్

**చేజర్ల (నెల్లూరు), అక్టోబరు 24, ప్రభాతవార్త :** చేజర్ల మండలంలో గతవారం రోజులుగా కురుస్తున్న జోరువానలకు పలు గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. యనమదల,తూర్పు కంభంపాడు మద్యఉన్న నల్లవాగుపై ఉన్న కాజ్‌వే నీటి ప్రవాహంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. యనమదల తూర్పు కంభంపాడు, కోటి తీర్థం, బిల్లుపాడు, కాకివాయి, గ్రామాల ప్రజలు మండల కేంద్రమైన చేజర్లకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అలాగే గొల్లపల్లి వద్ద ఉన్న పందల వాగుపై పొంగి పొర్లడంతో కాజ్‌వేపై రాకపోకలు స్తంభించాయి.

## లిక్కరు స్కామ్‌లో నిందితుల బెయిల్ పిటీషన్ కొట్టివేసిన ఎసిబి కోర్టు

**విజయవాడ,అక్టోబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో నిందితులకు ఏసీబీ కోర్టులో ఎదురు దెబ్బ తగిలింది.ఈ కేసులో అరెస్ట్ అయి జైలులో ఉన్న ఏడుగురు నిందితుల బెయిల్ పిటిషన్‌లను ఏసీబీ న్యాయస్థానం కొట్టివేసింది.ఏడుగురు నిందితులు కూడా తమకు బెయిల్ మంజూరు చేయాలని ఏసీబీ కోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై కోర్టులో విచారణ జరిగింది. వాదనల అనంతరం అందరి బెయిల్ పిటిషన్‌లు డిస్మిస్ చేస్తూ ఏసిబి కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.



శుక్రవారం కర్నూలు ఆసుపత్రిలో బస్సు ప్రమాద బాధితులను పరామర్శిస్తున్న మంత్రి అనిత

# బస్సు దుర్ఘటనపై అన్ని కోణాల్లో దర్యాప్తు

## రాష్ట్ర హోం మంత్రి అనిత

**కర్నూలు, అక్టోబరు 24, ప్రభాతవార్త :** కర్నూలు బస్సు ప్రమాదం దురదృష్టకరం అని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో ఉన్న వ్యాస్ ఆడిటోరియంలో చిన్నటేకూరు వద్ద జరిగిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటనపై హోం శాఖ మంత్రి వర్యులు వంగలపూడి అనిత, రవాణా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా హోం శాఖ మంత్రి మాట్లాడుతూ ప్రైవేట్ ట్రావెల్స్‌కు చెందిన వేమూరి కావేరి ట్రావెల్స్ బస్ హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న సమయంలో తెల్లవారుజామున 3 గంటల నుండి 3.15 సమయంలో ప్రమాదానికి గురి అవడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. ప్రాథమిక సమాచారం మేరకు ఎదురుగా వస్తున్న బైక్ ను ఢీకొని, 15 నుండి 20 మీటర్ల దూరం వరకు అలాగే తీసుకొని వెళ్లడం ద్వారా వచ్చిన స్పార్క్ వల్ల మంటలు చెలరేగి 19 మంది చనిపోవడం జరిగిందన్నారు. అందులో 17 మంది పెద్దవాళ్లు 2 చిన్నపిల్లలు ఉన్నారని, వీరు చనిపోవడం చాలా దురదృష్టకరమైన విషయం అన్నారు. ప్రమాదానికి గల కారణాలను అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముఖ్యమంత్రితో మాట్లాడి ట్రాన్స్‌పోర్ట్, పోలీస్, రెవెన్యూ శాఖలతో కలిపి ఒక హైపవర్ కమిటీ ఏర్పాటు చేసేం దుకు చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా హైవేలో బస్సులు ఎంత వేగంతో వెళ్లాలి అనే ఎస్ఓపి కూడా తయారు చేస్తామన్నారు.

# పెట్టుబడులకు మరింత ప్రోత్సాహం

>> నాన్‌ఆయిల్ ఎకానమీ వైపుగా దృష్టి పెట్టిందని యుఏఈ ఆర్థిక వ్యవహారాల మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీ తెలిపారు. ఆర్టిఫి షియల్ ఇంటెలిజెన్స్ పై యూఏఈ 2017లోనే ఓ మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసిందని వివరిం చారు. యూఏఈలో 23 బిలియన్ డాలర్ల పెట్టు బడులు భారత్ పెట్టిందని ఇందులో 50 శాతం గత ముడేళ్లలో వచ్చినవేనని యూఏఈలోని డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ ఏ.అమర్నాథ్ తెలి పారు. భారత్‌లోని విద్య వైద్య రంగాల్లో పెట్టుబ డులు పెట్టేందుకు యూఏఈ ఆసక్తి చూపుతోం దన్నారు. గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ పార్క్ లోనూ యూఏఈ నుంచి పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని అమర్నాథ్ తెలిపారు. ఈ సమావేశంలో మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, టీజీ భరత్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దుబా య్‌లోని అంతర్జాతీయ స్థాయి సంస్థలకు అవస రమైన టెక్నాలజీ నిపుణులను అందించేందుకు ఏపీ సిద్ధంగా ఉందని చంద్రబాబు చెప్పారు.

# 'గ్రేటర్ తిరుపతి'కి అడుగులు!

>> మండలంలోని కెసిపేట, దుర్గసముద్రం, అవిలాల, సాయినగర్, లింగేశ్వరనగర్, వేదాంతపురం, తనపల్లి,నల్లమానికాల్వ, చెర్లోపల్లి, తిరుచానూరు, యోగిమల్లవరం, దామినేడు, పాడిపేట, పైడిపల్లి, గొల్లపల్లి, పేరూరు. తుమ్మలగుంట, మంగళం, చిగురువాడ, రామానుజపల్లి, మల్లంగుంట, పాతకాల్వ, సి.మల్లవరం, కాలూరు, వికృతమాల పరిసర ప్రాంతాల గ్రామాలు గ్రేటర్‌తిరుపతిలోకి రానున్నాయి. ఈ ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపారు. రానున్న ఆర్థికసంవత్సరంలోపే గ్రేటర్‌తిరుపతి ఏర్పాటుకానుంది. ఇప్పటికే సుమారు వందకోట్లరూపాయలతో కమాండ్ సిటీ సెంటర్,గ్రేటర్ తిరుపతి నగర పాలక సంస్థ కార్యాలయం నిర్మాణం సాగుతోంది. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి కొలువై ఉండటం, పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతుండటంతో ఈ అడగులు గ్రేటర్‌వైపు పడటం అభివృద్ధికి శ్రీకారమే.

# 18 మందిపై కేసు కొట్టివేత

>> వాలని కోర్టు ఆదేశించింది. అలాగే ఎ6 నుండి ఎ23 వరకు వున్న నిందితులపై నేర నిరూపణ కాకపోవడంతో వారిని నిర్దోషులుగా నిర్ధారించి వారిపై వున్న కేసులను కోర్టు కొట్టివేసింది. ఈ కేసులో నేర నిరూపణ అయిన ఐదు మంది నిందితులకు కోర్టు ఈ నెల 27వ తేదీన శిక్ష ఖరారు చేయనుంది. మేయర్ కఠారి అనురాధ, ఆమె భర్త కఠారి మోహన్ హత్య కేసులో ప్రధాన నిందితులుగా చంద్రశేఖర్ అలియాస్ చింటూ, వెంకటాచలపతి, జయప్రకాష్‌రెడ్డి, మంజునాథ్, వెంకటేష్‌లతో పాటు మరో 18 మంది వుండగా వీరిలో ఐదుగురిపై నేరం నిరూపణ అయ్యింది. 2015 నవంబర్ 17వ తేదీ ఉదయం 11.15 గంటలకు చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్‌లో వున్న అప్పటి మేయర్ కఠారి అనురాధ, ఆమె భర్త కఠారి మోహన్‌లపై చంద్రశేఖర్ అలియాస్ చింటూ, వెంకటాచలపతి, ముల్‌బాగల్ వెంకటేష్‌లతో పాటు 23 మంది రివాల్వర్‌లు, కత్తులు, మరణాయుధాలతో దాడి చేసి హత్య చేశారు. ఈ మేరకు చిత్తూరు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి 23 మంది నిందితులను గుర్తించి కోర్టులో 2016 ఫిబ్రవరి 18న చార్జ్‌షీటు దాఖలు చేశారు. ఈ కేసులో ఇప్పటికే ఎ22గా వున్న నిందితుడు విడుదలయ్యారు. అలాగే హత్యకు మరణాయుధాలు సరఫరా చేసిన వ్యక్తి ఎ 21 మృతి చెందాడు. అలాగే ఎ3, ఎ4లు ప్రస్తుతం జైలులో నిర్బంధంలో వుండగా, మిగిలిన వారు బెయిల్‌పై విడుదలై వెలుపల వున్నారు. ఈ కేసులో కోర్టు తుది తీర్పును శుక్రవారం వెలువరించడంతో ఎ1 నుండి ఎ5 వరకు వున్న నిందితులను సత్వరం రిమాండ్ కస్టడీలోకి తీసుకొని వారికి ఈ నెల 27వ తేదీ శిక్షను కోర్టు ఖరారు చేయనుంది.

# నిగ్గు తేలుద్దాం..సిద్ధమా జగన్?

>> కళాశాలల అభివృద్ధికి సంబంధించిన వాస్తవాలు తెలుస్తాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు.

**సంక్షోభానికి మూలాలు :** రాష్ట్రంలో కొత్తగా 17ప్రభుత్వ వైద్య కళాశాలలను నిర్మిస్తామని ఆర్భాటంగా ప్రకటించిన జగన్‌రెడ్డి ఈ మేరకు తగు చర్యలు చేపట్టకపోవడం వల్లనే సంక్షోభం ఏర్పడిందన్నారు. 10కళాశాలలకు సంబంధించి ఈ సంక్షోభం మరీ తీవ్ర స్థాయిలోఉందని,దీనికి ప్రధాన కారకుడు మాజీ ముఖ్యమంత్రేనని సోదాహరంగా మంత్రి స్పష్టంచేశారు. ఈ కళాశాలల నిర్మాణం కోసం మొ త్తం రూ.8,480కోట్లు వెచ్చించాల్సి ఉండగా, ప్రకటన అనంతరం 4ఏళ్ళలో జగన్మోహనరెడ్డి కేవలం రూ.1,550.39కోట్లు మాత్రమే వ్యయం చేసి నందున సంక్షోభం నెలకొందని మంత్రి అన్నారు. పర్యావసానంగా 2023- 26మధ్యకాలంలో మొత్తం 2,550కొత్త ఎంబిబి ఎస్ ప్రవేశాలు కల్పిస్తాయని జగన్‌రెడ్డిఇచ్చిన హామీగాల్లో కలిసిపోయిందని,కేవలం 800ప్రవేశాలు మాత్రమే జరిగాయని మంత్రి వివరించారు.

# ప్రపంచంలో నం-1 కానున్న తెలుగుజాతి

## దుబాయ్‌లో డయాస్పోరా కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలో తెలుగు జాతి నెంబర్1 గా తయారవుతుందని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు అన్నారు. తెలుగు జాతికి తిరుగే లేదన్నారు. ప్రపంచంలో ఎక్కడకు వెళ్లినా తెలుగు ప్రజలు ఉన్నతస్థాయిలో ఉండాలని ఆకాంక్షి ంచాను ఇప్పుడు అదే జరుగుతుండటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. 30యేళ్ల ముందు ఐటీని ప్రోత్సహించాను. తెలుగు వాళ్ల ఐటీ నిపుణులుగా ఇప్పుడు ప్రపంచం అంతా రాణిస్తున్నారు. సత్యనాదెళ్ల లాంటి తెలుగు వాళ్లు మైక్రోసాఫ్ట్ కంపెనీ సీఈఓగా ఉన్నారు. 2024 ఎన్నికల్లో కూటమి కోసం ప్రవాసాంధ్రులంతా తపించి గెలిపించారు. గల్ఫ్ దేశాల నుంచి మీరు తరలివచ్చి తెలుగు డయాస్పోరాకు హాజరు కావటం ఆనందాన్ని కలిగిస్తోంది. అబుదాబీ, దుబాయ్ ఆయిల్ ఎకానమీ నుంచి పర్యాటకం, నాలెడ్జి ఎకానమీ దిశగా నడుస్తున్నాయన్నారు. 1.50 లక్షల హోటల్ రూములతో ఆతిథ్య రంగానికి పెద్ద ఎత్తున ఆదాయాన్ని ఆర్జించి పెడుతోందన్నారు. గతంలో హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ తీసుకువస్తే ఇప్పుడు ఏపీలోని విశాఖకు గూగుల్ తీసుకువస్తున్నామన్నారు. దేశంలో క్వాంటం వ్యాలీ ఉండే ఏకైక ప్రాంతం కూడా ఆంధ్రప్రదేశ్ మాత్రమే. ప్రతీ ఇంటికీ ఒక పారిశ్రామికవేత్తను తయారు చేసి లక్ష్యాన్ని సాధిస్తామన్నారు. ఐటీ, కమ్యూనికేషన్ల రంగంలో విప్లవాత్మక మార్పులను అందిపుచ్చుకుంటున్నామన్నారు. సాంకేతికత ద్వారా పాలన అందించేలా వాట్సప్ ద్వారా 730కి పైగా పౌర సేవలు అందిస్తున్నామన్నారు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని, 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ విశాఖలో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోందన్నారు. తెలుగు డయాస్పోరా కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. భారీ సంఖ్యలో హాజరైన ప్రవాసాంధ్రులు,



దుబాయ్‌లో తెలుగు ప్రజలతో డయాస్పోరా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తున్న సిఎం చంద్రబాబు

తెలుగు ప్రజలు యుఏఈ సహా కువైట్, ఓమన్, బహ్రెయిన్, ఖతార్ దేశాల నుంచి పెద్ద ఎత్తున తెలుగు ప్రజలు హాజరయ్యారు. తెలుగు డయాస్పోరా కార్యక్రమానికి హాజరైన మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్ధన్ రెడ్డి, ఏపీ ఎన్నార్టీ చైర్మన్ వేమూరి రవి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు జ్యోతి ప్రజ్వలన చేసారు.

**అంతర్జాతీయ స్థాయిలో భాగస్వామ్య సదస్సు:** విశాఖలో జరిగే సీఐఐ సదస్సుకు హాజరయ్యే వారికి హోంస్టేలో వసతి కల్పించే అంశాన్ని పరిశీలించాలని పేర్కొన్నారు. దేశ విదేశీ కంపెనీల ప్రతినిధులతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన సీఎంలు, మంత్రులను, నిపుణులను కూడా ఈ సదస్సుకు ఆహ్వానించాలని చంద్రబాబు ఆదేశించారు.

# 13 నెలల శ్రమ

>> బడుల గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్‌ను ఎందుకు పరిగణించాలో మూడు ప్రధాన కారణాలు చెబుతాను. ఏపీలో అనుభవం కలిగిన దార్శనిక నాయకత్వం ఉంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా పనిచేస్తున్నారు. పెద్ద ప్రాజెక్టులను రాష్ట్రానికి ఎలా తీసుకురావాలో ఆయనకు బాగా తెలుసునన్నారు.దీంతో పాటు కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా ఉంది. దీనివల్ల దేశంతో పాటు ఏపీలో కూడా సాఫీగా పెట్టుబడులు పెట్టేందుకు మీకు సహకారం లభిస్తుంది. ఏపీలో 50శాతం మంది ఎమ్మెల్యేలు కొత్తగా ఎన్నికయ్యారు. 25 మంది మంత్రుల్లో 17 మంది కొత్తవారు ఉన్నారు. రాష్ట్రాన్ని అగ్రపథాన నిలిపేందుకు మేమంతా కసితో పనిచేస్తున్నాం. మీరు ఒకసారి మాతో చేతులు కలిపిన తర్వాత అది మీ ప్రాజెక్ట్ కాదు.. మన ప్రాజెక్ట్. మొదటగా మేం ఒక వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేస్తాం.ఆయా ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారులు, నాయకు లతో నిరంతరం ప్రాజెక్ట్ పురోగతిపై రోజువారీ పద్ధతిలో చర్చిస్తాం. ప్రాజెక్ట్ ఏ దశలో ఉందో, ఏం చేయాలో తెలు సుకుంటాం. ఉదా హరణకు ఆతిథ్య సేవల రంగంలో ఈ రోజు ఉదయం ఓ కంపెనీకి భూమి కేటాయింపు ప్రస్తుత పరిస్థితి, ఫైల్ ఎక్కడ ఉందో, క్లియరెన్స్ ఎప్పుడు వస్తుందో అన్న వివ రాలు పంపించాం. ఇచ్చిన హామీని అమలు చేయడం మాకు చాలాముఖ్యం. మీ ప్రాజెక్ట్ ను నిరంతరం ఫాలో అప్ చేస్తాం. మీరు నిర్దేశించిన సమయం కంటే వేగంగా పూర్తిచేయడమే మా లక్ష్యం. ఏపీకి గూగుల్ డేటా హబ్ గురించి అందరూ వినే ఉంటారు. దాని వెనుక 13 నెలల నిరంతర శ్రమ దాగి ఉంది. ఆ సంస్థ నాయకత్వం మొదట వచ్చినప్పుడు నేనుస్వయంగా వాళ్లను తీసుకెళ్లి ప్రాజెక్ట్ వచ్చే స్థలాన్ని చూపిం చాను. తర్వాత నేను వారి కార్పోరేట్ కార్యాలయానికి వెళ్లి ఎం దుకు ఏపీని ఎంచుకోవాలనే అంశంపై వారిని ఒప్పించాను. తర్వా త గూగుల్ నాయకత్వం వచ్చి ముఖ్యమంత్రి ఏపీలో కలిశారు. కేంద్ర ప్రభుత్వ విధానాల్లో కొన్ని మార్పులు చేయాలని వారు కోరారు. ప్రధానమంత్రి మోదీ. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్, కేంద్ర ఐటీ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మాట్లాడి అవసరమైన విధానపరమైన సవరణలు చేశాం.దీంతో గూగుల్ ప్రాజెక్ట్ మాత్రమే కాదు.. భారతదేశం గ్లోబల్ డేటా సెంటర్ హబ్‌గా ఎదిగేందుకు మార్గం సుగమమైంది.ఆ ప్రాజెక్ట్ ను మేం 13 నెలల్లోనే పూర్తిచేశాం. మేం చెప్పిన సమయం కంటే ఒక నెల మాత్రమే ఆలస్యమైంది. నెల ఆలస్యంపై ఇప్పటికీ మేం బాధపడుతుంటాం. ఆదిత్య మిట్టల్, నాకు మధ్య ఒక్క జూమ్ కాల్ ద్వారా దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ఆర్సెల్లర్ మిట్టల్ ఏపీకి వచ్చింది. ఇందుకు కావాల్సిన అనుమతులపై ప్రధాని మోడీతో చర్చించి మార్గం సుగమం చేశాం. నవంబర్‌లో ఈ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేయనున్నాం. గత 16 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్ల పెట్టబడులు వచ్చాయి. ఇది కేవలం ఆరంభం మాత్రమే. ఇంకా ఎంతో సాధించాల్సి ఉంది.

**ఏపీని2.4 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దుతాం:** దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఏపీ రెండో స్థానంలో ఉంది.ఈ పెట్టుబడుల ద్వారా త్వరలోనే నెం.1 అవుతాం. మేం కేవలం ఎంవోయూల కుదుర్చుకోవడమే కాకుండా ప్రాజెక్టుల గ్రౌండింగ్ కోసం కృషిచేస్తున్నాం.ఎపిని 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ దిశగా తీసుకెళ్తాం,

విశాఖలో నవంబర్ 14,15 తేదీల్లో పార్ట్ నర్ షిప్ సమ్మిట్ జరగబోతోంది. ఇదో అద్భుతమైన నగరం. పార్ట్ నర్ షిప్ సమ్మిట్‌క్ హాజరై పెట్టుబడులకు గల అవకాశాలను పరిశీలిం చాలి. బెంగళూరు,గోవా నగరాల కలయిక విశాఖపట్నం. దేశంలోనే 9వ అతిపెద్ద ఆర్థిక నగరంగా విశాఖ ఉంది.

ఈ కార్యక్రమంలో ఆస్ట్రేలియా ఇండియా బిజినెస్ కౌన్సిల్(తి.తీది) నేష నల్ చైర్ దీపక్ రాజ్ గుప్తా, కాన్సుల్ జనరల్ ఆఫ్ ఇండియా(మెల్ బోర్న్) డాక్టర్ సుశీల్ కుమార్, సీఐఐ(కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ) డైరెక్టర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

25-10-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
చవితి రా.3.48
అనూరాధ ఉ.7.51
వర్జ్యం : మ.2.08-3.55
దు.ఉ.6.03-7.38
శుభసమయం: ఉ.8.15-8.50, సా.7.00-8.00
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** బ్యాంకు లావాదేవీలలోని లోపములను పరిశీలించుకొని లాభపడుతారు.

**వృషభం :** పంతాలు, వివాదాలు అధికమవుతాయి. ఓర్పు కలిగి ఉండటం చెప్పదగినది.

**మిథునం:** జీవిత భాగస్వామి సహాయసహకారాలు అందుకుంటారు.

**కర్కాటకం :** ఉన్నతాధికారులతో మాట్లాడునప్పుడు సంయమనం పాటించడం వలన లాభపడతారు.

**సింహం:** సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**కన్య :** స్థిరాస్థి వివాదాలు పరిష్కార దశకు చేరుకుంటాయి. వాహన సౌఖ్యం.

**తుల :** మిత్రుల నుండి సహాయ సహకారాలు పొందుతారు. వస్తులాభం.

**వృశ్చికం:** రాజకీయ, పారిశ్రామిక రంగాలలోని వారికి విదేశి పర్యటనలు.

**ధనుస్సు:** అనుకోకుండా కొన్ని అవకాశాలు లభిస్తాయి. సోదరుల కలయిక.

**మకరం:** పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు పెంచుకుంటారు.

**కుంభం:** చాకచక్యంగా వ్యవహరించి పనులు చక్కబెట్టుకుంటారు.

**మీనం :** ఎదుటి వారికి సైతం మీ సహాయసహకారాలు అందిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



# స్వర్ణముఖిలోకి ఈతకెళ్లిన ఏడుగురు యువకులు

## ఒకరు మృతి, ముగ్గురు గల్లంతు

**తిరుపతిరూరల్, అక్టోబరు 24 ప్రభాతవార్త:** తిరుపతిరూరల్ మండలం వేదాంతపురం గ్రామ పంచాయతీలో విషాదం చోటు చేసుకుంది. వేదాంతపురం అగ్రహారానికి చెందిన ఏడుగురు బాలురు స్వర్ణముఖిలో సరదాగా ఈత కొట్టడానికి వెళ్లి ప్రమాదానికి గురైయ్యారు. స్వర్ణముఖినదిలో ఇసుక దిబ్బలపై ఆడుకుంటూ నీటిలో దిగిన యువకుల్లో నలుగురు వరద ప్రవాహానికి గల్లంతు అయ్యారు. చుట్టుపక్కల ఉన్న స్థానికులు గమనించి ముగ్గురు యువకులు విష్ణు, మణిరత్నం, కృష్ణలను రక్షించారు. మిగతా నలుగురు ఆచూకి తెలియలేదు. పోలీసులు, రెవెన్యూ సిబ్బంది, స్థానికులు గాలింపు చర్యలు చేపట్టగా బాలు (16) అనే యువకుడి మృతదేహం లభ్యం కాగా సిపిఆర్ చేసిన ఫలితం లేకపోయింది. మిగత ముగ్గురు ప్రకాశ్ (17),చిన్న (15), తేజు (19) యువకుల ఆచూకి తెలియరాదు. ఈ ముగ్గురు కోసం పోలీసులు, రెవెన్యూ సిబ్బంది, ఫైర్ సిబ్బంది గాలింపు చర్యలు చేపడుతున్నారు. ఈ ఘటనతో వేదాంతపురంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతిచెందిన యువకుని తల్లిదండ్రులు, ఆచూకి తెలియని యువకుల తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు.

25-10Pg3exHMNWJQELCK.qxd:25-10Pg3exHMNWJQELCK.qxd 1/1/02 6:59 AM Page 1



# తిరుమల సమాచారం

## కపిలేశ్వర ఆలయంలో సుబ్రమణ్యేశ్వర హోమం



**తిరుమల,అక్టోబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని ప్రముఖ శైవాలయం తిరుపతి కపిలేశ్వర ఆలయంలో కార్తీకమాస పూజల్లో శుక్రవారం నుండి సుబ్రమణ్యేశ్వరస్వామి హోమం మొదలైంది. ఆలయ అర్చకులు ఉదయం వేదోక్తంగా ఆలయంలో యాగశాలలో పూజ, హోమం, లఘుపూర్ణాహుతి,నివేదన ,హారతి చేపట్టారు. సాయంత్రం హోమం, సహస్రనామార్చన, విశేషదీపారాధన జరిపించారు. మూడురోజులు తరువాత 27వతేదీ సోమవారం దక్షిణామూర్తి హోమం జరగనుంది. సాయంత్రం వల్లీదేవసేనసమేత సుబ్రమణ్యస్వామి ఆలయ పురవీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనమిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ. నాగరత్న, ఆలయ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, అర్చకులు పాల్గొన్నారు. కార్తీకమాసాన నెలరోజులపాటు హోమాలను ఏకాంతంగా జరిపించడం సంప్రదాయం.

## తిరుమలలో నేడు పెద్దశేషవాహనం



**తిరుమల,అక్టోబర్ 24 ప్రభాతవార్తప్రతినిధి:** నాగులచవితి పర్వదినం పురస్కరించుకుని శనివారం రాత్రి ఏడుకొండల శ్రీవేంకటేశ్వరుని ఉత్సవమూర్తి మలయప్పస్వామి ఏడుతలల పెద్దశేషుని వాహనంపై ఊరేగనున్నారు. కార్తీకమాసంలో దీపావళి పర్వదిన ఆస్థానం వేడుకగా జరుపుకున్న నాల్గవరోజు నాగులచవితి పర్వదినం రావడం, పెద్దశేషునిపై ఆలయ మాఢవీధుల్లో ఊరేగడం ప్రత్యేకత. శనివారం సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత స్వామివారిని విశేష ఆభరణాలంకృతుడ్నిచేసి మాఢవీధుల్లో ఊరేగించనున్నారు. బ్రహ్మోత్సవాల్లో మొదటిరోజు శ్రీదేవి భూదేవి సమేత మలయప్పస్వామి ఏడుతలల స్వర్ణ శేషవాహనంపై అధిరోహిస్తారు. మళ్ళీ నాగులచవితిరోజు పెద్దశేషవాహనసేవ జరుగుతుంది. శేషవాహనాన్ని దర్శిస్తే దుష్టశక్తుల వల్ల కలిగే దుష్ఫలితాలు తొలగి భక్తులకు కుండలినీయోగ సిద్ధించి సుఖశాంతులతో ఆనందజీవులవుతారని విశ్వాసం.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలి :డిప్యూటీ స్పీకర్ రఘురామ



**తిరుమల,అక్టోబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతోరెండు తెలుగురాష్ట్రాల ప్రజలందరికీ శుభాలు కలగాలని అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణమరాజు ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందన్నారు. పరిశ్రమలు వస్తే యువతకు ఉపాధి కలుగుతుందన్నారు. శుక్రవారం ఉదయం ప్రోటోకాల్ విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## 27నుండి రాష్ట్రంలో శ్రీనివాస కల్యాణాలు



**తిరుమల,అక్టోబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యకల్యాణంపచ్చతోరణంగా విరాజిల్లుతున్న కలియుగవైకుంఠం తిరుమల ఆలయంలో ప్రతిరోజూ ఏడుకొండలవేంకటేశ్వరస్వామికి జరిపించే తరహాలోనే ఆంధ్రప్రదేశ్‌లో స్వామివారి కల్యాణాలకు టిటిడి ప్రణాళికలు రూపొందించింది. శ్రీవారి వైభవాన్ని నలుదిశలా వ్యాప్తిచేసేందుకు టిటిడి పలు ప్రాంతాల్లో స్వామివారి కల్యాణాలను వ్యయప్రయాసలకోర్చి తిరుమల తరహాలోనే జరిపించనుంది. ఈనెల 27వతేదీ నుండి నవంబర్ 5వతేదీ వరకు పదిరోజులపాటు అనేక ప్రాంతాల్లో శ్రీనివాసకల్యాణాలు జరిపించేలా టిటిడి నిర్ణయించింది. టిటిడి శ్రీనివాసకల్యాణం ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఈనెల 27వతేదీ మొదలయ్యే ఉత్సవాలను నవంబర్ 5వరకు శ్రీకాకుళం జిల్లాలో రెండు ప్రాంతాల్లో, అల్లూరిసీతారామరాజు జిల్లాలో రెండు ప్రాంతాల్లో, అనకాపల్లిజిల్లాలో ఒక ప్రాంతంలో కల్యాణాలు జరగనున్నాయి. అనకాపల్లి జిల్లాలో మాత్రం సాయంత్రం 6గంటలకు కల్యాణాలు ప్రారంభమవుతాయి. మిగిలిన రెండు జిల్లాల్లో ఉదయం 11గంటలకు మొదలవుతాయి. శ్రీకాకుళం జిల్లాలో 27వతేదీ పార్వతీపురంమండల కేంద్రంలోని అగ్రహారం గ్రౌండ్‌లో శ్రీనివాసకల్యాణం జరగనుంది. 30వతేదీ అల్లూరిసీతారామరాజు జిల్లా పాడేరుమండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో , నవంబర్ 1వతేదీ చింతపల్లిమండలంలోని గొందిపాకాల(లంబసింగి)గ్రామంలోని నూకాలమ్మ ఆలయ ప్రాంగణంలో ఉదయం 11గంటలకు స్వామివారి కల్యాణాలు నిర్వహించనున్నారు. నవంబర్ 3వతేదీ అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మున్సిపాల్టీ పరిధిలోని ఎన్టీఆర్ మున్సిపల్ గ్రౌండ్‌లో సాయంత్రం 6గంటలకు కల్యాణం మొదలవుతుంది.

## తిరుమలేశుని దర్శనంలో విఐపిల తాకిడి

**తిరుమల,అక్టోబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని, సుఖసంతోషాలతోఉండాలని దేవుని ప్రార్థించినట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. శుక్రవారం ఉదయంనైవేద్యాల విరామ సమయంలో దేవాదాయశాఖ కార్యదర్శి హరినారాయణ,జాతీయ మానవహక్కుల కమిషన్ సభ్యురాలు విజయభారతి సయాని,సిబిఐ డైరెక్టర్ మనోజ్‌శశిధర్, హైకోర్టు జడ్జీలు జస్టిస్ సునీల్‌చౌదరి, జస్టిస్ శ్యామ్‌ప్రసాద్, తెలంగాణ నేత బొంతు రామ్మోహన్, సావిత్రి ఠాకూర్, ఐటిసి ఛైర్మన్ ఆరవిందర్‌సింగ్, నటి అశ్విని వేర్వేరుగా ఉదయం ఆలయంలోనికి చేరుకుని వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## దర్శనాల పేరుతో మోసం - దళారీ అరెస్టు



**తిరుమల,అక్టోబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలు, వసతి కల్పన పేరుతో భక్తులను మాయమాటలతో నమ్మించి మోసంచేస్తున్న దళారీని తిరుమల 2టౌన్ పోలీసులు అరెస్టుచేశారు. అతని వద్ద నుండి పెద్ద మొత్తంలో నగదు, సెల్‌ఫోన్,బ్యాంకుపాసుపుస్తకాలు స్వాధీనం చేసుకున్నారు. టిటిడి విజిలెన్స్‌కు భక్తులు చేసిన ఫిర్యాదులతో తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఆదేశాలతో తిరుమల ఏఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్ పర్యవేక్షణలో తిరుమల 2టౌన్ సిఐ రాముడు ఈ కేసును దర్యాప్తు చేశారు. తిరుపతి రాఘవేంద్రనగర్‌కు చెందిన పి.వంశీకృష్ణ(32)గత కొంతకాలంగా యాత్రికులకు దర్శనాలు, వసతి పేరుతో మోసం చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ట్రావెల్స్ పేరుతో నమ్మించేవాడని, తనకు తెలిసిన టిటిడి ఉద్యోగుల ద్వారా దర్శనాలు, వసతి ఏర్పాట్లుచేస్తానని, వారి వద్దనుండి డబ్బులు తీసుకునేవాడని తెలిపారు. ఇలా తమిళనాడు సేలంకు చెందిన కెకె శివకుమార్‌నుండి 31,400 రూపాయలు, తెలంగాణరాష్ట్రానికి చెందిన మహేశ్‌నుండి 72వేల రూపాయలు తిరుపతి మల్లంగుంట హరిప్రసాద్ పరిచయంతో చెన్నై యాత్రికుల నుండి ఆరువేల రూపాయలు నగదు మొత్తం 1,09,400 రూపాయలు యాత్రికుల నుండి రాబట్టుకున్నాడు. అయితే వారికి ఆ తరువాత ఎలాంటి దర్శనాలు చేయించలేదు. దీనిపై భక్తులు ఫిర్యాదుతో తిరుమల 2టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

# శోకసంద్రంలో గోళ్లవారిపల్లె

- ఇలాంటి పరిస్థితి మరెవరికి రాకూడదు - కర్నూలు బస్సు ప్రమాద బాధిత కుటుంబానికి ఎంపి వేమిరెడ్డి పరామర్శ
- బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుంది - నా తరుపున 5 లక్షలు ఆ కుటుంబానికి అందిస్తా
- మృతుని కుటుంబానికి ఎంపి, ఎమ్మెల్యే ఆర్థిక సహాయం





**వింజమూరు (నెల్లూరు), అక్టోబర్ 24, ప్రభాతవార్త :** హైదరాబాద్ నుండి బెంగుళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు అగ్ని ప్రమాద ఘటనలో మండలంలోని గోళ్ళవారిపల్లె గ్రామానికి చెందిన గోళ్ళ రమేష్ (31) ఆయన సతీమణి అనూష (27) కుమారుడు శశాంత్ (7) కుమార్తె మన్విత్ (4)లు శుక్రవారం తెల్లవారు జామున కల్లూరు మండలం చిన్నటేకూరు సమీపంలోని ఉల్లెందుకొండ క్రాస్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగిన ఘటనలో బస్సు అగ్నికి ఆహుతై సంఘటనలో మృతి చెందిన విషయం విధితమే. దాంతో గోళ్ళవారిపల్లె గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి. గోళ్ళవారిపల్లె గ్రామంలోని గోళ్ళ మాలకొండయ్య, సుశీల దంపతులకు ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలుకాగా కుమారుడు రమేష్ తన అక్క ధనమ్మ కుమార్తెను వివాహం చేసుకున్నారు. కాగా వారికి ఇద్దరు పిల్లలు వారితో కలిసి బెంగుళూరులో నివాసం ఉంటూ అక్కడే ఒక ప్రైవేటు కంపెనీలో విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో బెంగుళూరు నుండి తన సమీప బంధువు కుటుంబంతో కలిసి హైదరాబాద్‌కు యాత్రకు వెళ్లారు. యాత్ర ముగించుకుని తిరుగు ప్రయాణంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హుటా హుటీన శుక్రవారం ఉదయం గోళ్ళవారిపల్లె గ్రామానికి విచ్చేసి రమేష్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి కర్నూల్‌లోని మృతదేహాలను గుర్తించేందుకు దగ్గరుండి రమేష్ అక్కను, తల్లిని కర్నూలుకు ప్రత్యేక వాహనంలో పంపించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామంలోనే గోళ్ళ మాలకొండయ్య ఇంటి వద్దనే ఉంటూ పరిస్థితి తెలుసుకుంటూ కర్నూలు జిల్లా పాలనాధికారికి, ఎస్పీకి చరవాణి ద్వారా సమాచారం తెలుసుకుంటున్నారు. సాయంత్రం నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గోళ్ళవారిపల్లె గ్రామానికి విచ్చేసి మాలకొండయ్యను ఓదార్చారు. ఇటువంటి సంఘటన జరగడం చాలా దురదృష్టకరమని ఈ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అంతే కాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకుడు నారా లోకేష్ దృష్టికి కుటుంబ పరిస్థితులను తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని తెలిపారు. మృతి చెందిన కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఎంపీ ఎమ్మెల్యేలతో పాటు రాష్ట్ర కార్యదర్శి ఎల్సీ రమణారెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ గూడా నర్సా రెడ్డి, ఎంపీపీ ఇనగలూరు మోహన్‌రెడ్డి, జూపల్లి రాజారావు ఉన్నారు.

## తుని ఘటన బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

### : రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ

**విజయవాడ,అక్టోబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** బాలికలు, మహిళలపై అఘాయిత్యాలు జరిగినప్పుడు రాజకీయాల్ని పక్కన పెట్టి మానవీయకోణంలో బాధితుల్ని ఆదుకోవడం సామాజిక బాధ్యత అని రాష్ట్ర మహిళా ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ పేర్కొన్నారు. కాకినాడ ప్రభ్వు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తుని ఘటన బాధితురాలు...ఆమె బంధువులతో శైలజ గురువారం వీడియో కాల్ ద్వారా మాట్లాడి ధైర్యం చెప్పారు. బాధిత విద్యార్థిని కోలుకునే వరకు మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆమె ఆదేశించారు. బాలిక చదువు విషయంలో మహిళా కమీషన్ అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీనిచ్చారు. ఈ ఘటనపై ప్రభుత్వం నుంచి వేగవంతమైన స్పందన రావడం హర్షణీయమని పేర్కొన్నారు.

## బైక్‌ను బస్సు ఢీ కొట్టలేదు: ఎస్పీ విక్రాంత్

### బస్సువెళ్లే సరికే రోడ్డుపై బైక్ పడి ఉంది

### పోలీసులకు లొంగిపోయిన అసిస్టెంట్ డ్రైవర్ స్టేట్‌మెంట్

### కేసును నీరుగార్చే వ్యవహారమంటున్న ప్రజాసంఘాలు

**కర్నూలు, అక్టోబరు 24, ప్రభాతవార్త :** కర్నూలు సమీపంలోని చిన్నటేకూరు వద్ద జరిగిన బస్సు ప్రమాదానికి అతివేగమే కారణమని.. ముందువెళ్తున్న పల్సర్ బైక్‌ను డ్రైవర్ ఢీ కొట్టాడని ఉదయం నుంచి చర్చ జరుగుతుంది. అయితే ఆ విషయాన్ని జిల్లా ఎస్పీ విక్రాంతపాటిల్ ఒక్కసారిగా తిరగేశారు. అసలు బస్సు బైకును ఢీకొట్టనే లేదన్నారు. బస్సు వెళ్లే సమయానికి రోడ్డుపై బైక్ పడి ఉందన్నారు. బస్సు రోడ్డుపై పడి ఉన్న బైకును మాత్రమే ఎక్కిందని.. వెంటనే ఆపిన బస్సు డ్రైవర్ కిందికి దిగి చూసి బస్సు కింద బైకు ఉన్నట్లు గుర్తించాడని సీన్ వివరించారు. ఇదంతా పోలీసులకు లొంగిపోయిన అసిస్టెంట్ డ్రైవర్ ఇచ్చిన వాంగ్మూలం అని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హోమ్ మంత్రి ఆధ్వర్యంలో జరిగిన ప్రెస్‌మీట్‌లో వివరించారు. ఎస్పీ వివరణపై పలువురు అభ్యంతరాలు చెబుతున్నారు. రోడ్డుపై బైక్ పడి ఉంటే పక్క నుంచి వెళ్ళాలి గాని బైక్ పైకి ఎందుకు ఎక్కించారు.. సరే బైక్ పైకి బస్సు ఎక్కిన వెంటనే బస్సును ఆపారని చెబుతున్నారు... ఆ కొద్ది సమయంలోనే బైక్ నుంచి మంటలు పూర్తిగా విస్తరించాయా.. అని ప్రశ్నిస్తున్నారు.

## పండగకు కూతురు ఇంటికివచ్చి తిరిగివెళుతూ అనంతలోకాలకు..

### బస్సుప్రమాదంలో తల్లి, కుమారుడు మృతి



తల్లి ఫిలోమినన్‌బేబి, కుమారుడు కిషోర్‌కుమార్ (ఫైల్)

**పటాన్‌చెరు అక్టోబరు 24, ప్రభాతవార్త:** దీపావళి పండగకు కూతురి ఇంటికి వచ్చి, పండగ అయిపోయిన తర్వాత తిరిగి ఊరు వెళుతుండగా బస్సు ప్రమాదంలో తల్లి, కుమారుడు ఇద్దరు అగ్నికి ఆహుతై, మృతి చెందారు. హైదరాబాద్ నుంచి బెంగ ళూరు వెళ్తున్న కావేరి ట్రావెల్ బస్సు ఆంధ్రప్రదేశ్ కర్నూలు వద్ద అగ్నిప్రమాదం సంభవించగా బస్సు లో ప్రయాణిస్తున్న వారిలో బెంగళూరుకు చెందిన ఫిలోమినన్ బేబి (64), కిషోర్‌కుమార్ (41) హెచ్ఎఎల్ స్వచ్ఛంద పదవీవి రమణ చేసారు.

## కర్నూలు ఘోర బస్సు ప్రమాదంపై వైసిపి అధినేత వైఎస్.జగన్ తీవ్ర దిగ్భ్రాంతి



**విజయవాడ,అక్టోబరు 24,ప్రభాత వార్తప్రతి నిధి:** కర్నూలు ఘోర బస్సు ప్రమాదంపై వైసిపి అధినేత వై ఎస్. జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.కర్నూలు శివారు చిన్నటేకూరు వద్ద హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధమైన ఘటనలో పలువురు సజీవదహనమవడం అత్యంత విషాదకరం. ఈ ఘోర ప్రమాదం నన్ను తీవ్రంగా కలచివేసింది. మరణించినవారి కుటుంబాలకు నా ప్రగాఢ సంతాపం. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఉదారంగా ఆదుకోవాలి. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలువురు క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి ఆదుకోవాలి” అని జగన్ ట్వీట్ చేశారు. ఈ ఘటనలో బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని ప్రభుత్వాన్ని కోరారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలన్నారు.

# జనవరి నుంచి అమరావతిలో క్వాంటం సేవలు

### 2047కు గ్లోబల్ ఎకనామిక్ పవర్ హౌస్‌గా ఎపి - ఆస్ట్రేడ్ ఎగ్జిక్యూటివ్స్ రౌండ్ టేబుల్‌లో మంత్రి లోకేష్

**విజయవాడ,అక్టోబరు 24,ప్రభాత వార్తప్రతి నిధి:** ఆంధ్రప్రదేశ్ ను 2047 నాటికి గ్లోబల్ ఎకనమిక్ పవర్ హౌస్ గా మార్చ డమే తమ లక్ష్యమని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.సాంకేతిక ఆవిష్కరణలు, సుస్థిరమైన సమగ్రాభివృద్ధి ద్వారా ప్రజలకు ఉజ్వల భవిష్యత్తు అందించడమే తమ సంకల్పమన్నారు. మెల్బోర్న్ లో ఆస్ట్రేలియా ట్రేడ్ అండ్ ఇన్వెస్టిమెంట్ కమిషన్ ఎగ్జిక్యూటివ్ లతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి లోకేష్ ప్రసంగించారు. ఈ సమావేశానికి ఆస్ట్రేడ్ అంతర్జాతీయ విద్య, వాణిజ్య సేవా నైపుణ్యం, డిజిటల్ డెలివరీ విభాగాధిపతి ఎలోడీ జర్నెట్ అధ్యక్షత వహించగా, లోకేష్ ముఖ్యఅతిధిగా హాజర య్యారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ.... విజనరీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా శరవేగంగా దూసుకు పోతోంది, గత 16నెలల్లోనే 117 బిలి యన్ డాలర్ల పెట్టుబడులు సాధించాం. సుదీర్ఘమైన పాలనానుభవం, సమర్థవంత మైన దార్శనిక నాయకుడి వల్లే ఇది సాధ్యమైంది. ఏరోస్పేస్ డిఫెన్స్, అగ్రి టెక్, ఫుడ్ ప్రాసెసింగ్, డీప్‌టెక్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, గ్రీన్ హైడ్రో జన్, లాజిస్టిక్స్, పోర్టులు, ఫార్మా, బయో టెక్నాలజీ, టూరిజం వంటి రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌లో విశేష పెట్టుబడి అవకాశాలు ఉన్నాయి.బలమైన విధాన వ్యవస్థ, ప్రపంచ స్థాయి లాజిస్టిక్స్, మూడు ఆర్థిక కారిడార్లు, భవిష్యత్ సిద్ధమైన శ్రామిక శక్తి, క్వాంటం కంప్యూటింగ్, డీప్‌టెక్, గ్రీన్ ఎనర్జీ వ్యాలీ వంటి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి మూలస్తంభాలుగా ఉన్నాయి. అధునాతన సాంకేతికత, ఏఐ ఆధారిత గవర్నెన్స్ వేగవంతమైన అభివృద్ధికి దన్నుగా నిలుస్తున్నాయి. అభివృద్ధి లక్ష్యాలను చేరుకునేందుకు ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీ 4.0తో పాటు 24 థీమెటిక్ పాలసీలను ఏపీ ప్రభుత్వం ప్రకటించింది.



ఆస్ట్రేలియా ట్రేడ్ అండ్ ఇన్వెస్టిమెంట్ కమిషన్ ముఖ్యునితో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్

ఏఐ వంటి అధునాతన సాంకేతిక రంగంతోపాటు డ్రోన్లు, ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్లపై ప్రత్యేకంగా దృష్టిసారించాం. 1053 కి.మీ.ల సువిశాల తీరప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుతం 6 ఆపరేషనల్ పోర్టుల ద్వారా ఏటా 193 మిలియన్ మెట్రిక్ టన్నులు సరుకు రవాణా అవుతోంది.

# ఆ బస్సు ఎప్పుడూ నిబంధనల ఉల్లంఘనలే

### సీటింగ్ పర్మిట్ మాత్రమే, స్లీపర్‌గా మార్పులు

### డిజైన్ మార్చినా ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇచ్చారా?

### 16 ట్రాఫిక్ చలానాలు రూ.23,120

**కర్నూలు, అక్టోబర్ 24, ప్రభాతవార్త :** నిబంధనలే పాటించని బస్సుకు ఫిట్నెస్ సర్టిఫికెట్ తో పాటు కావలసిన అన్ని అనుమతులు ఉన్నాయి. అదే మరి వేమూరి కావేరి ట్రావెల్స్ మాయాజాలం.. వారి మాయలో పడి అధికారులు అన్ని సర్టిఫికెట్లు ఇచ్చారు. వాటిని అడ్డుపెట్టుకొని ప్రయాణికుల ప్రాణాలతో ఆడుకుంటున్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో ఉన్న డిజైన్ లో ఒక్క చిన్న మార్పు జరిగిన ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇవ్వని అధికారులు.. పూర్తిగా సీటింగ్ డిజైన్ ను స్లీపర్ డిజైన్ గా మార్చినప్పటికీ ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇచ్చారు. కర్నూలు జిల్లా శివారులోని చిన్నటేకూరు సమీపంలో జాతీయ రహదారి44పై శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో డ్రైవర్ నిర్లక్ష్యమే కాక యాజమాన్య తప్పిదాలు కూడా కనిపిస్తున్నాయి. హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ ప్రైవేట్ బస్సు ఒక బైకును ఢీకొట్టడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి, బస్సు పూర్తిగా దగ్ధమైంది. ఈ దారుణ ఘటనలో 19 మంది ప్రయాణికులు సజీవదహనమయ్యారు. ఆ బస్సు డిజైన్ లో ఉల్లంఘించారు. 43 సీట్ల కెపాసిటీతో రిజిస్ట్రేషన్ అయిన బస్సును స్లీపర్ కం సీటింగ్ బస్సుగా నడిపించారు. ఇప్పటికి బస్సు సర్వీసు ఏడు సంవత్సరాలయింది. ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇచ్చే సమయంలో స్లీపర్ అరేంజ్మెంట్స్ చేయడానికి గుర్తించలేదా.. గుర్తించినప్పటికీ ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇచ్చారా అనే విమర్శలు వినిపిస్తున్నాయి. అంతేకాక స్థానిక ఆర్టిఏ అధికారుల తనిఖీలలో కూడా స్లీపర్ డిజైన్ అనుమతించారు. బస్సు రిజిస్ట్రేషన్ నంబరు డీడీ 01, ఎన్ 9 4 9 0 కాగా, ఇది 2018 మే 2న డామన్-డయూ ప్రాంతంలో వేమూరి కావేరి ట్రావెల్స్ పేరిట రిజిస్టర్ అయినట్టు ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ వెల్లడించింది. రవాణా శాఖ వివరాల ప్రకారం, ఈ బస్సుపై 2024 జనవరి 27 నుండి 2025 అక్టోబర్ 9 వరకు తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 16 ట్రాఫిక్ చలాన్లు నమోదయ్యాయి. వీటిలో నో ఎంట్రీ జోన్లలోకి ప్రవేశించడం, అతివేగం, ప్రమాదకర డ్రైవింగ్ వంటి ఉల్లంఘనలు ఉన్నాయి. ఈ చలాన్లకు సంబంధించిన రూ.23,120 జరిమానా పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. అయితే, బస్సుకు 2030 ఏప్రిల్ 30 వరకు టూరిస్ట్ పర్మిట్, 2027 మార్చి 31 వరకు ఫిట్నెస్ సర్టిఫికెట్, 2026 ఏప్రిల్ 20 వరకు ఇన్సూరెన్స్ చెల్లుబాటు అవుతున్నట్లు అధికారులు తెలిపారు.


VMRDA విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ

పత్రికా ప్రకటన

Eoffice No. 11021/97/2025/L8 (c-3007992), తేది.24-10-2025

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, శ్రీ కసుమూరి మహేశ్వర రాజు మరియు ఇతర్లు, విజయనగరం జిల్లా, భోగాపురం మండలం, గుడివాడ గ్రామం నందలి సర్వే సంఖ్యలు LPM No. 888 Part (సర్వే సంఖ్య 66-3B part) లో విస్తరించు 4.2272 సెంట్లు గల భూమిని లేఅవుట్ అనుమతి నిమిత్తము దరఖాస్తు చేసియున్నారు. సదరు దరఖాస్తు ఈ కార్యాలయం ఫైల్ ఆన్‌లైన్ నెం.1167/0059/LP/VMRDA/2025 నందు పరిశీలన నిమిత్తమైయున్నది. కావున పైన తెలిపిన లేఅవుట్ అనుమతి నిమిత్తమై ఎవరికైనను అభ్యంతరములు / సలహాలు ...

pnb Housing Finance Limited Ghar Ki Baat

HOU/VSKP/0919/746451, B.O.: విశాఖపట్నం | శ్రీమతి అదిమూలం విజయలక్ష్మి D/o A. కామరాజు, ఇ.నెం.10 31 47, జానోజీ నగర్, రామాలయం దగ్గర, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530002 ... | NA | 10-10-2025 | రూ.37,28,110.20/- ... 09-10-2025 నాటికి

ప్రదేశం : విశాఖపట్నం, తేది: 25.10.2025 సం/- అధీకృత అధికారి, (M/s PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ప్రజాప్రయోజన ప్రకటన
fssai
ఆహార పరిరక్షణ, ప్రమాణాల అమలు విభాగం
Eat Right India
ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా - ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ, భారత ప్రభుత్వం
కొవ్వును తగ్గించుకోండి
మీ ఆహారంలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండేలా చూసుకోండి. అధిక కొవ్వు పదార్థాల వాడకాన్ని తగ్గించండి. అలాగే మీ ఆహారంలో ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు ఉన్నటువంటి వాల్ నట్స్ (అక్రోట్), అవిశె గింజలు వంటి వాటిని చేర్చుకోండి.
లీన్ ప్రోటీన్ ఉత్పత్తులను ఎంచుకోండి
రెడ్ మీట్, ప్రాసెస్డ్ మీట్ స్థానంలో అధిక ప్రోటీన్, తక్కువ కొవ్వు ఉండే స్కిన్ లెస్ కోడి మాంసం, చేపలు, పప్పుధాన్యాలు, సోయా పనీర్ మరియు తక్కువ కొవ్వు కలిగిన పాల ఉత్పత్తులు వంటి లీన్ ప్రోటీన్ ఉత్పత్తులను తినండి.
పీచు పదార్థాలను తీసుకోండి
ఆహారంలో పీచు పదార్థాలను ఎక్కువగా చేర్చుకొనుటకు పండ్లు, కూరగాయలు ఎక్కువగా తినండి.
ఫుడ్ లేబుళ్లపై ఉన్న వివరాలు చదవాలి!
ప్యాక్ చేసిన ఆహార పదార్థాలు కొంటున్నారా? అయితే వాటి లేబుళ్లపై ముద్రించిన కొవ్వు పదార్థాల వివరాల గురించి చదవండి. వీలైనంత వరకు తక్కువ కొవ్వు లేదా కొవ్వు రహిత పదార్థాలను ఉపయోగించండి.
ఊబకాయాన్ని ఆపండి/అధిక బరువును తగ్గించుకోండి
సలహాలు, ఫిర్యాదుల కోసం సంప్రదించండి
సంచాలకులు 08645 241 0295
జాయింట్ ఫుడ్ కంట్రోలర్ 94403 79755
జారీ చేసినవారు : ఆహారభద్రత కమీషనర్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం


## 3వ ప్రపంచ తెలుగు మహా సభలకు జస్టిస్ ఎన్.వి. రమణకు ఆహ్వానం : ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడు

విజయవాడ,అక్టోబరు 24,ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో 2026 జనవరి 3 నుండి 5వ తేదీవరకు జరిగే ప్రపంచ తెలుగు మహాసభలకు సుప్రీంకోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణను ఆహ్వానించినట్లు ఆ పరిషత్తు.అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరులోని అమరావతి శ్రీ సత్య సాయి స్పిరచువల్ సిటీ ప్రాంగణం ( హైవే) లో నందమూరి తారకరామారావు వేదిక పై 3వ ప్రపంచ తెలుగు మహాసభలు జరుగుతాయి. జనవరి 4 వ తారీఖున ఉదయం నిర్వహించే “ తెలుగు వైభవ సభ కు“. ముఖ్య అతిథి గా విచ్చేయమని భారత సుప్రీం కోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ ను డా.గజల్ శ్రీనివాస్, మా శర్మ లు కలిసి వారిని ఆహ్వానించారు. సానుకూలం గా స్పందించారని, తెలుగు భాషా వికాసం కోసం ప్రజలందరూ ఉద్యమం చేయాల్సిన అవసరం ఉన్నదని జస్టిస్ ఎన్. వి. రమణ అభిప్రాయం పడ్డారని డా.గజల్ శ్రీనివాస్ తెలిపారు.

వార్త

కొద్దిపాటి నిర్లక్ష్యం కూడా ఒక్కోసారి పెద్ద పెద్ద సమస్యలను సృష్టిస్తుంది.

-ఫ్రాంక్లిన్

# రహదారిలో మరణ మృదంగం!

కర్నూలు శివార్లలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో 20 మంది ప్రాణాలు గాల్లో కలిసిపోయాన్న వార్తవింటేనే హృదయ విదారకమవుతుంది. జాతీయ రహదార్లలో అతివేగం ప్రమాదకరమన్న సంకేతాలు, హెచ్చరికలలో ఎన్ని బోర్డులు పెట్టినా వేగ నియంత్రణలో అటు డ్రైవర్లు కాని, వారిని అదుపు చేయడంలో ఆర్టీఏ అధికారులు కానీ ప్రత్యేక శ్రద్ధ పెట్టకపోవడంతో అన్యాయంగా ప్రాణాలు పోతున్నాయి. గమ్యానికి సజావుగా చేరుతామన్న నమ్మకంతోగురువారం రాత్రి హైదరాబాద్ నుంచి బెంగళూరుకు ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సెక్కిన 41 మంది ప్రయాణికుల్లో 19 మంది ఈ ప్రమాదంలో బుగ్గిపాలయ్యారు. వారు నిద్రిస్తున్నస్లీపర్ లోనే మాడి మసయిపోయారు. బతికి బయటపడిన వారిలో 21 మంది ప్రయాణికులు ఈ అతివేగాన్ని గమనించి బస్సులో ఆందోళన చెందినవారే. కీడు శంకించిన వారే. ముందు నుంచి బయటపడాలనుకున్న ప్రయాణికుల దురదృష్టమేమిటో కానీ హైడ్రాలిక్ డోర్‌ఓపెన్ కాలేదు. వెనుకనున్న అద్దాలు బద్దలు కొట్టి బయటకు వచ్చిన వారే సజీవులైనారు. మిగతా వారంతా విగత జీవులే. కనీసం వారి మృతదేహాలు గుర్తుపట్టేందుకు కూడాలేదు. వారి బంధువులతో పోల్చుకునే డీఎన్ఎ పరీక్షలు జరిగితే తప్ప ఎవరి వారెవరెవరో తెలుసుకోవడం కష్టం. సాధారణంగా రాత్రి ప్రయాణాలంటేనే భయంకర అనుభవాలు చూడాల్సి వస్తుంది. ప్రయాణంలో నిద్ర సమయం కలిసి వస్తుందనే ఆలోచనలతో టిక్కెట్ ధర ఎక్కువయినా రాత్రిపూట ప్రయాణమైనా చేయడానికిష్టపడ్డారు. కర్నూలు నుంచి డోన్‌కు వెళ్లేదారిలో కర్నూలు శివారు ఉల్లింద కొండ సమీపంలో చిన్నటేకూరు గ్రామంవద్ద తెల్లవారు జామున 3.30కి ఒక ప్రయివేటు ట్రావెల్‌బస్సు బైకును ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఢీకొట్టగానే బైకును 300 మీటర్ల దూరం ఈ బస్సు ఈడ్చుకెళ్లడంతో ద్విచక్ర వాహనం పెట్రోలు బంక్‌లో మంటలు చుట్టుముట్టాయి. ఈ ప్రమాదం జరిగినప్పుడు డ్రైవరు బస్సునుంచి దూకి పరారైపోయాడే తప్ప ప్రయాణికుల క్షేమం గురించి ఆలోచించినట్లు లేదు. ప్రత్యక్ష సాక్షులు చెప్పే కథనాలను బట్టి సహాయ డ్రైవరు బస్సు ఎమర్జెన్సీ డోర్ తెరవాలని చూసినా తలుపులు తెరుచుకోలేదు. బస్సులోకి పొగచూరి స్లీపర్‌లో పడుకున్న వారికి తప్పించుకునే అవకాశమే లేకపోయింది. కింది సీట్లలో ఉన్న 21 మంది మాత్రమే బస్సు అద్దాలు బద్దలు కొట్టుకుని ప్రాణాలతో బయట పడ్డారు. ప్రమాదాలు జరిగినప్పుడల్లా అటు అధికారులు కానీ బస్సు తాలూకు డ్రైవర్లు కానీ అసలు సమాచారాన్ని మించి ఏవేవో కథలు వినిపిస్తూనే ఉంటారు. కానీ ప్రయాణికుల్ని రక్షించే బాధ్యతను ఏ మేరకు చేపట్టారో చెప్పరు. చెప్పలేరు. ఈ ప్రమాదం విషయంలో ఉభయ తెలుగు రాష్ట్రాల అధికారులు, మంత్రులు చెప్తున్న సమాచారానికి పొంతనలేదు. అతివేగాన్ని గమనించి ఆందోళనతో ఆక్రందించిన వారు తెగించి బయటపడ్డారు. నిజానికి బస్సు ఇన్సూరెన్స్ రోడ్‌టాక్స్, బేస్ రిజిస్ట్రేషన్ వంటి అంశాలపై నిర్దిష్టంగా చెప్పగలిగినవారు లేరు. ప్రమాదం జరుగుతుందని ఊహించకపోయినా, ఒకవేళ ప్రమాదం జరిగితే ప్రయాణికులకు అందివ్వాల్సిన పరిహారానికి అర్హత లెక్కకట్టేందుకైనా బీమా సౌకర్యం ఉండాల్సిందే. వాహనానికి ఫిట్‌నెస్ ఎంత అవసరమో, ఇన్సూరెన్స్ తాజాగా ఉందోలేదో తనిఖీ చేయాల్సిన బాధ్యత రవాణా శాఖ అధికారులదే. ఈ బస్సుకు సంబంధించిన వివరాల్లోకి వెళ్తే దయ్యూడామన్ రిజిస్ట్రేషన్ జరిగింది. ఈ మధ్య కాలంలో బస్సుకు ఎక్కడ కొన్నా ఎక్కువ సీట్లు బాడీ బిల్డింగ్ కోసం వేరేరాష్ట్రాలకు వెళ్తుంటారని, బస్సు మాత్రం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల మధ్య తిరుగుతుంటాయి. ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు ఆర్టీఏ అధికారులు నానా హంగామాచేస్తుంటారు. కానీ విధి నిర్వహణలో బాధ్యతారాహిత్యం వహించిన అధికారులెవరో తేల్చివారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకునేందుకు ఏ ప్రభుత్వం వద్ద నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలన్న చట్టపరమైన ఆదేశాలు ఏవీ అమల్లో ఉండవు. బస్సు మంటల్లో కాలిపోకముందే అదృష్టవశాత్తు వెనుక డోర్ బద్దలు కొట్టి కొందరు తమను రక్షించారని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ముందుగానే డ్రైవరు హెచ్చరికగా ముందు తలుపు తీసివుంటే మరికొందరు బతికి ఉండేవారన్న అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేశారు. గాఢనిద్రలో ఉన్నవారు ఎవరూ బతికి బయటపడలేదు. లోపల చిక్కుకున్న వారి ఆర్తనాదాలు విని బయటవారే వారిని రక్షించేందుకు పూనుకున్నారు. వారు అభినందనీయులు. బైకిస్టు శివశంకర్ మృతి చెందినవారిలో ఉన్నారు. ఫోరెన్సిక్ బృందం ఆధ్వర్యంలో మృతదేహాలు ఉన్న చోటనే పోస్టుమార్టం నిర్వహిస్తున్నారు. ఇలాంటి అనుభవం తలచుకుంటేనే మనసు కలిచివేస్తుంది. ప్రయివేట్ ట్రావెల్ బస్సులు నడిపే తీరులోనే ఎన్నో లోపాలున్నట్లు గతంలో నుంచే ఆరోపణలున్నాయి. అధికారులు తరచు తనిఖీలు చేస్తుంటే ఇలాంటి ప్రమాదాలు నివారించవచ్చు. అలాకాకుండా నిర్ణీత సమయంలో ఆర్టీఏ అధికారులు తనిఖీలు చేపట్టడం, బస్సుల ఇన్సూరెన్స్ తాజాగా అమలులో ఉండే విధంగా యాజమాన్యాన్ని హెచ్చరించే విధి నిర్వహణచేసే విధంగా అధికారులను ఆదేశించాలి. ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు విషయమైడ్రైవర్లకు అవగాహన కల్పించే బాధ్యత ప్రభుత్వమే తీసుకోవడం వలన ప్రమాదాల్లో ప్రాణనష్టాన్ని నివారించేందుకు అవకాశం ఉంటుంది. అప్పుడే డ్రైవర్ల నిర్లక్ష్యం వలన ప్రమాదాలు పునరావృతం అవకుండా చూడొచ్చు.

సమర్థులైన వారే ఎప్పుడూ నాయకత్వం వహిస్తారు. అందరికీ మార్గదర్శకులవుతారు. తక్కినవారు వారిని అనుసరిస్తూ ఉంటారు.



సర్వేపల్లి రాధాకృష్ణన్

ఒక గొప్ప జాతిగా మారాలనుకున్న దేశ ప్రజలకు సామూహిక క్రమశిక్షణ అన్నది అత్యావశ్యకమైన నిబంధన.



మహాత్మా గాంధీ

# మాటల్లో ఆగ్రహం, చేతల్లో అనుగ్రహం!

**తెలుగు రాష్ట్రాల్లో కూడా ఎంతో మంది ఉన్నతాధికారులపై వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు చేసి చర్యలకు సిద్ధమైనా ప్రభుత్వం నుంచి అనుమతి లభించక ఆగిపోయిన సంఘటనలు కోకొల్లలు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విజిలెన్స్ కమిషనర్ రామచంద్రసమాల్ బయటపెట్టిన విషయాలు అందుకు అద్దం పట్టాయి. అప్పుడే కాదు నేటికీ కూడా కొందరు సీనియర్ రాజకీయ నాయకులు ఈ అవినీతిలో మునిగి తేలుతున్నారు. కాంట్రాక్టుల కోసం ఏకంగా మంత్రులే బహిరంగంగా పోటీపడుతూ విమర్శనాస్త్రాలు కురిపించుకుంటుంటే ఏమనుకోవాలి? ఎవరికి చెప్పుకోవాలి? ముఖ్యంగా నిజాయితీ, సమర్థవంతంగా పనిచేసే అధికారులను ఎంపిక చేసి అక్కడ నియమించడంలో విఫలమవుతున్నారనే విమర్శలను కొట్టివేయలేం. ఒకవేళ అధికారులు ఎవరైనా చర్యలకు నడుం కట్టినా పగ్గాలు బిగపట్టిన పాలకుల చర్యలే అడ్డుకొంటున్నాయనే విమర్శలను కాదనలేం.**

దామెర్ల సాయిబాబ

'పరరంబు పంజైనా బసులకాపరి తప్పు, ప్రజలు దుర్జనులైనా ప్రభువుని తప్పు, భార్య గయ్యాలి అయి నా ప్రాణనాధుని తప్పు, తనయుండు దుష్టుడైనా తండ్రితప్పు, కూతురు చెడిన మాత తప్పు, సైన్యంబు చెదరినా సైన్యనాధుని తప్పు... అంటూ ఎవరు తప్పుచేస్తే ఎవరు బాధ్యులో ఏనాడో ధర్మపురి లక్ష్మీనరస్సింహా స్వామి శతకంలో శేషప్ప కవి చెప్పారు. దేశంలో అవినీతి, అక్రమాలు, ఆశ్రితపక్షపాతాలు పెరిగిపోతున్నాయని అందరూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవస్థ ఇలా దిగజారిపోవడానికి ఎవరు బాధ్యులో తెలియనివారు లేరు. ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు. తర తమ బేధాలు లేకుండా ఎవరు అధికారంలో ఉన్నా 'తిలాపాపం తలా పిడికెడు' అన్నట్లు మానవతా విలువలను మంట కలుపుతున్నారు. తెలుగు రాష్ట్రాలతోసహా దేశంలో అవినీతి అంతకంతకు పెరిగిపోతున్నది. పాలకులు అభివృద్ధి పేరుతోఎన్ని లక్షల కోట్లు అప్పులు తెస్తు న్నారో అదే స్థాయిలో అవినీతి కూడా విజృంభిస్తున్నది. ప్రపంచ బ్యాంకు, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు ఒక్కటేమిటి ఎక్కడ అప్పు దొరుకుతుందో శోధించి అక్కడికి వెళ్లి రకరకాల విన్యాసాలుచేసి ఒప్పించి, మెప్పించి అప్పులు తెచ్చుకుంటున్నారు. అప్పులు తేవడమే గొప్పగా చెప్పుకునే పరిస్థితులు దాపురించాయి. ఇప్పటికిప్పుడు ఈ సంప్రదా యం ఆరంభం కాకపోయినా గత రెండు, మూడు దశాబ్దాల నుంచి కొనసాగుతున్నా రానురాను పెరిగిపోతున్నది. మరొకపక్క అప్పులతోపాటు పన్నుల రూపంలో ఆదాయాన్ని పెం చుకుంటున్నారు. ఇంకొక పక్క దిగజారిపోతున్న మానవతా విలువలపట్ల నిజాయితీ అధికారుల ఆవేదన మౌనరోదనగా మిగిలిపోతున్నది. అంతో, ఇంతో నిజాయితీతో జీవనం సాగిస్తున్న అధికారులను అసమర్థులుగా పరిగణించే దురదృష్ట పరిస్థితులుదాపురించాయి. ఎలుకలను చూసి పిల్లి తప్పు కున్నట్లుగా అవినీతిపరుల ముందు నీతివంతులు తలవంచు కునే నికృష్టపు రోజులు వచ్చాయి. రాష్ట్రాల పరిధిలో ఏసిబి కానీ కేంద్రస్థాయి సిబిఐ కానీ రాజకీయ ఒత్తిడిల నుంచి బయటపడలేకపోతున్నాయి. రాజకీయ అవినీతి శృతి మించి పోతున్నది. అధికారుల్లో ఉన్న అవినీతి ఒక ఎత్తైతే, కీలక పదవులు నిర్వహిస్తున్న కొందరు పెద్దలు, ప్రజాసేవ ముసుగులో చెలామణి అవుతున్న మరికొందరు రాజకీయ నాయకులు దళారుల వల్లనే పరిస్థితి అదుపు తప్పిపోతున్నదేమో ననిపిస్తున్నది. వారి రాజకీయ అధికారం ధాటికి నిజాయితీ, సమర్థులైన అధికారులు సైతం నిస్సహాయంగా ఉండిపోతున్నారు. అవినీతి మూలంగా స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి ఇప్పటివరకు ఎన్ని లక్షలకోట్లు భారత్ కోల్పోయిందో అంచనాలకే అందదు. అవినీతిని అంతం చేయాల్సిన కీలక పదవుల్లో ఉన్న కొందరు రాజకీయ నాయకులే చట్టానికి చుట్టాలై చక్రం తిప్పుతున్న సంఘటనలు గతంలో ఎన్నో బయటపడ్డాయి. పశ్చిమబెంగాల్ మాజీ మంత్రిఒకరు ఉపాధ్యాయ నియామకాల కుంభకోణంలో కోట్లాది రూపాయలు దిగమింగి తన ఆత్మమిత్రురాలు ఇంట్లో గుట్టుచప్పుడు కాకుండా దాచిపెట్టిన వైనాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రట్టు చేసింది. ఆ మధ్య కర్ణాటకలో బాధ్యత కలిగిన మంత్రే తనచావుకు కారణమని ఒక యువ గుత్తేదారు ఆత్మహత్య చేసుకున్నారు. దాంతో తప్పనిపరిస్థితుల్లో ఆ మంత్రి రాజీనామా చేయాల్సివచ్చింది. సబ్బుల తయారీకి అవసరమైన ముడిసరుకుల టెండర్ ఆమోదముద్ర పొందడానికి లంచం ముట్టచెప్పాల్సిందేనని గుత్తేదారుకు ఆ ప్రాంత శాసనసభ్యు డు తన కుమారుడికి అప్పగించడంతో ఏకంగా నలభై లక్షలరూపాయలు తీసుకుంటూ లోకాయుక్త పోలీసుల ఉచ్చులో చిక్కుకున్నాడు. ఇక

**ఒక్క మాట**

సాక్షాత్తు హైకోర్టు న్యాయమూర్తి ఇంట్లో జరిగిన అగ్నిప్రమాదంలో లక్షలాది రూపాయలు నోట్లకట్టలు బయటపడ్డాయి. రాజ్యాంగంకల్పించిన రక్షణవల్ల ఆయనపై కనీసం ఎఫ్ఐఆర్ కూడా వెంటనే చేయలేని నిస్సహాయ పరిస్థితి. దీంతో ఆ డబ్బు ఎక్కడినుంచి వచ్చింది? ఎవరు ఎందుకోసం ఇచ్చారు? తదితర ప్రశ్నలకు జవాబు దొరకదు. మొన్న ఒడిశాలో ఒక సబ్ కలెక్టర్‌గా పనిచేస్తున్న ఒక ఐఎఎస్ అధికారి పది లక్షల లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. ఆయన ఇంటో సోదా చేసి నలభైలక్షలకుపైగా నగదును అధికారులు కనుగొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో కూడా ఎంతో మంది ఉన్నతాధికారులపై వచ్చిన ఆరోపణలపై దర్యాప్తుచేసి చర్యలకు సిద్ధమైనా ప్రభుత్వం నుంచి అనుమతి లభించక ఆగిపోయిన సంఘటనలు కోకొల్లలు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విజిలెన్స్ కమిషనర్ రామచంద్రసమాల్ బయట పెట్టిన విషయాలు అందుకు అద్దంపట్టాయి. అప్పుడేకాదు నేటికీ కూడా కొందరు సీనియర్ రాజకీయ నాయకులు ఈ అవినీతిలో మునిగి తేలుతున్నారు. కాంట్రాక్టుల కోసం ఏకంగా మంత్రులే బహిరంగంగా పోటీపడుతూ విమర్శనాస్త్రాలు కురిపించుకుంటుంటే ఏమనుకోవాలి? ఎవరికి చెప్పుకోవాలి? ముఖ్యంగా నిజాయితీ, సమర్థవంతంగా పనిచేసే అధికారులను ఎంపిక చేసి అక్కడ నియమించడంలో విఫలమవుతున్నారనే విమర్శలను కొట్టివేయలేం. ఒకవేళ అధికా రులు ఎవరైనా చర్యలకు నడుం కట్టినా పగ్గాలు బిగపట్టిన పాలకుల చర్యలే అడ్డుకొంటున్నాయనే విమర్శలను కాదనలేం. ఏళ్లతరబడి కష్టపడి అక్రమార్జనను వెలికితీసి కేసులుపెట్టిన తర్వాత కూడా మూడోకంటికి తెలియకుండా కేవలం రాజకీయఒత్తిడిల మేరకు ఉపసంహరించిన సందర్భాలు గతంలో ఎన్నో ఉన్నాయి. ఫలితంగా అవినీతి అదుపు లేకుండాపోతున్నది. అవినీతి రకరకాలుగా ఉంటుంది. అందులో ఒకరకం మనిషికి కనపడదు. ఇచ్చిపుచ్చుకునే చేతులు రెండూ అదృశ్యంగానేఉంటాయి. మూడో నేత్రానికి దృశ్యగోచరమయ్యే అవకాశం ఉండదు. సమయం, సందర్భాన్ని బట్టివదంతులు, ఆరోపణలు, నిజానిజాలు, వ్యక్తిగత గుణగణాలు, గత, ప్రస్తుత పరిస్థితులను బట్టివనరులు, తాహతులు అంచనా వేసుకొని ఎవరికివారే ఊహాజనితమైన నిర్ణయానికి రావాల్సిందే తప్ప ప్రత్యక్ష సాక్షులతో రుజువు చేయడం అసాధ్యం. ఇది పైస్థాయిలో అయితే మరింతకష్టం. ముడుపులు ఇచ్చినవారు ఇచ్చినట్లు కానీ, తీసుకున్నవారు తీసుకున్నట్లు కానీ ఏపరిస్థితుల్లోనూ చెప్పరు. ఎవరైనా ఆరోపణలుచేసినా ఇద్దరుకలిసి ఖండించడమేకాదు తమ పరువుకు భంగం కలిగించారంటూ న్యాయస్థానం మెట్లెక్కడానికి కూడా వెనుకాడరు. ఇక ఎవరైనా ఫిర్యాదు చేస్తే ఆ సమాచారం మేరకు వలపన్ని పట్టుకున్న కేసుల్లో కూడా ఏళ్లతరబడి జాప్యం జరిగి కోర్టుల్లో వీగిపోతున్నాయి. ప్రజల అందరి ముందు వికృతరూపం ధరించి నాట్యం చేసేది మరోరకం అవినీతి. అది ప్రజలకే కాదు పాలకులకు కూడా స్పష్టంగా తెలుసు. ప్రభుత్వం అప్రతిష్టపాలయ్యేది కూడా ఇక్కడే. ఇప్పుడు తాజాగా తెలంగాణలో చెక్‌పోస్టులను రద్దుచేస్తూ నిర్ణయం తీసుకున్నారు. చెక్‌పోస్టుల్లో భారీఎత్తున అవినీతి జరుగుతున్నదని, ప్రైవేట్ దళారులను పెట్టుకొని వేలాది రూపాయలు వసూలు చేస్తున్న విషయం బహిరంగ రహస్యమే. నిన్న, మొన్న జరిగిన ఏసిబి దాడుల్లో ఇది బయట పడింది. ఇప్పుడే కాదు అంతకుముందు కూడా ఎన్నోసార్లు ఈ చెక్‌పోస్టులపై ఆకస్మిక తనిఖీలు చేసిలక్షలాది రూపాయలుపట్టుకున్న ఉదంతాలు ఎన్నోఉన్నాయి. ఇన్ని దశాబ్దాలుగాఅక్కడ జరుగుతున్న అవినీతి స్పష్టంగా తెలిసినా దాన్ని నిరోధించలేకపోయారు. ఇప్పుడు తాజాగా ఆ రవాణా చెక్ పోస్టులను ఏకంగా ఎత్తివేస్తూ ప్రభుత్వం ఆదేశాలుఇచ్చింది. వాస్తవంగా ఇతర రాష్ట్రాలనుంచి తెలంగాణలోకి వచ్చే వాహనాల నుంచి పన్నువసూలు తాత్కాలిక పర్మిట్లజారీ పేరుతోపాటు మోటారు వాహనాల చట్టం ఉల్లంఘలను అరికట్టేందుకు ఈ చెక్‌పోస్టులను ఏర్పాటుచేశారు. కానీ జిఎస్టీ అమలులోకి వచ్చిన తర్వాత చెక్‌పోస్టుల అవసరం లేదని కేంద్రం స్పష్టం చేసినా అనేక రాష్ట్రాలు చాలాకాలం క్రితమే వీటిని తొలగించినా తెలంగాణలో మాత్రం ఇవి మొన్నటి వరకు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ చెక్‌పోస్టుల తొలగింపుపై ఈ యేడాది జులై ఆఖరివారంలోనే మంత్రివర్గం కూడా నిర్ణయం తీసుకున్నది. అయినా అవి తొలగిపోలేదు. మోకాలొడ్డిందెవరు? ఈజాప్యానికి కారణాలు ఏమిటో పెద్దగా ఆలోచించాల్సిన పనిలేదు. అయితే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మొన్న ఈవిషయంలో ఆగ్రహం వ్యక్తంచేయడంతో హుటాహుటిన అమలుకు శ్రీకారం చుట్టారు. జిఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత చెక్‌పోస్టులు అవసరంలేదనే కారణం చూపిఎత్తివేసిన మాట నిజమే అయినా అక్కడ జరుగుతున్న అవినీతిని నియంత్రించలేకపోయారనేది వాస్తవం. అందరూ అవినీతికి పాల్పడుతున్నారని చెప్పడం లేదు. కానీ అధికశాతం ఆ బాటవైపే నడుస్తున్నారు. ఏదిఏమైనా అవినీతి శృతిమించిపోతున్నది. ఉన్నత స్థాయిలో ప్రధానంగా రాజకీయ అవినీతి అరికట్ట కుండా దేశం నుండి దాన్ని పారద్రోలడం అంత సులభం

# మూడు పువ్వులు ఆరుకాయలుగా చీప్ లిక్కర్ వ్యాపారం

బుగ్గన మధుసూదనరెడ్డి

రాష్ట్ర వ్యాప్తంగా ఎక్సైజ్ శాఖ వారు ఇబ్బడి ముబ్బడిగా చీప్ లిక్కర్ షాపుల ఏర్పాటుకు లాటరీ రూపేణ ఎన్నిక అయిన వారికి గ్రామ, గ్రామాన, ఆయా నగరాలలో అనుమతులు మంజూరు చేసిన విషయం మనందరికీ విదితమే. అయితే ఒకవైపు ఈ చీప్ లిక్కర్ షాపుల ద్వారా వాటి యజమానులకు లక్షల్లో ఆదాయం సమకురుతూ ఉంటే, మరోవైపు దీనికి బానిసలు అయిన నేటి యువత జీవితాలు మాత్రం అధోగతి, గుగ్గిపాలు అవుతున్నాయి అనే మాట సత్యదూరం కాదు. ఇక రోడ్డు మీద మనం ఏదేని పని మీద నడిచి వెళ్తుంటే ఏదైనా హీరో సినిమా రిలీజ్ అయితే ఏ విధంగా టికెట్ల కోసం క్యూలో నిలబడతారో ఆ విధంగా మందుబాబులు, మద్యం ప్రియులు చీప్ లిక్కర్ కోసం ప్రతిరోజు ఉదయం నుంచే షాపుల దగ్గర బారులు తీరి ఉండటాన్ని చూస్తే మన దేశం ఎటుపోతుందో, ఎలాంటి వినాశక పంథాలో పయనిస్తుందో ఒక్కసారి తలచుకుంటేనే ప్రతి మానవతావాది గుండె కూడా కాస్తంత బాధతో బరువెక్కిపోతుంది అనే మాట అక్షర సత్యం. ఎందుకంటే నేటి యువత ఈ చీప్ లిక్కర్‌కు ఎక్కువగా బానిసలై దాసోహమై అటు తమ ఆరోగ్యాన్ని గుల్ల చేసుకోవడంతో పాటు, ఇటు ఆర్థికంగా కూడా చితికిపోతుండటం ఈ ప్రజాస్వామ్యానికి సంబంధించి ఎంతైనా ఆందోళనకరమైన విషయం. అదే విధంగా 'మందు వేయరా చిందులు తొక్కరా' అన్న తరహాలో ముఖ్యంగా సామాన్య, దిగువ తరగతి ప్రజానీకం ఈ చీప్ లిక్కర్ మత్తుకు ఎక్కువగా బలిఅవుతూ తమ కుటుంబ సభ్యులను సైతం ఆర్థికంగా దివాలాఎత్తి రోడ్డునపడే పరిస్థితిని కల్పిస్తుండటం అత్యంత శోచనీయమైన, హేయమైన విషయం. ఇక మన రాష్ట్రప్రభుత్వం వారు తమ ప్రభుత్వాన్ని నడపడానికి ఈ చీప్ లిక్కర్ షాపుల ఏర్పాటుకు ఎడాపేడా గ్రీన్ సిగ్నల్ ఇస్తుండటంతో ఇక చీప్ లిక్కర్ రాష్ట్రవ్యాప్తంగా కూడా ఎక్కడ చూసిన ఏరులై పారుతుండటం, అందుకు మద్యం ప్రియులు సైతం తమ వంతుగా సహకరిస్తుండటంతో ఇక రాష్ట్ర ప్రభుత్వం వారికి ఎదురులేకుండాపోయింది. తద్వారా వారి పరిస్థితి ఆడింది ఆట పాడిందిగా మారిపోయింది. ఇంకా చెప్పుకుంటూపోతే తెలిసో తెలియకో లేదా చెడు స్నేహాల మూలనో నేటి యువత ఒక్కసారి ఈ చీప్ లిక్కర్‌కు పొరపాటున బానిసలు అయ్యారో ఇక వారి జీవితాలు కుక్కలు చింపిన విస్తరే. ఇక వీరి అగమ్యగోచర పరిస్థితి ఎలా ఉంటుంది అంటే చీప్ లిక్కర్‌కు బానిసలు అయిన పుణ్యమా అని వీరికి అటు బయటి సమాజంలోని ప్రజలతో, ఇటు తమ కుటుంబసభ్యులతో నిత్యం చివాట్లు, అవహేళనలు తప్పవు కాక తప్పవు. ఇక వీరిరువురి దృష్టిలో వీరు ముందుకు బానిసైన చవట దద్దమ్మలుగా మిగిలిపోవాల్సిందే. అంతేకాదు వీరు చీప్ లిక్కర్‌ను పీకలదాకా సేవించి ఇటు తమ ఇంటికుటుంబ సభ్యులతో వాగ్వివాదానికి దిగడం, అటు తమ ప్రాంతవాసులతో కూడా చీటికిమాటికీ అరుపులు, కేకలతో గోడవలకుదిగుతూ వారికి కంటిమీద కునుకు లేకుండా చేయడం ఈ మందు బాబులకు నిత్యకృత్యమైన వ్యవహారంగా జరుగుతూ ఉంటుంది. ఏదిఏమైనా ఈ చీప్ లిక్కర్‌వ్యసనం మూలాన ఇటు మందు బాబులు చాలాతీవ్ర స్థాయిలో ఆర్థికంగా నష్టపోవడం, అటు ఈ సమాజంలోతమ కుటుంబ సభ్యుల పరువు ప్రతిష్టలను బజారుకు ఈడ్చుడం, ఒక సహజ ప్రక్రియ. నేటి యువత తల్లిదండ్రులు ఎల్లవేళలా నిత్యం అప్రమత్తంగా వ్యవహరిస్తూ ఎలాంటి పరిస్థితుల్లో ఈ చీప్ లిక్కర్ వ్యసనానికి బానిసలు కాకుండా చూడాల్సిన బాధ్యత వారి భుజస్కందాలపై ఉంది.

# రోడ్డు భద్రత దేశ అభివృద్ధికి పెను సవాలు

డి జె మోహన రావు

ఒక దేశ సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక అభివృద్ధిలో రవాణా వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుంది. సువిశాలమైన మనదేశంలో రవాణా జాతీయ, రాష్ట్ర, గ్రామీణ రహదారుల గుండా జరుగుతుంది. మన దేశంలో అన్ని రహదారులు కలిపి సుమారు 63.31 లక్షల కిలోమీటర్ల పొడవుతో ఉన్నాయి. ఇది ప్రపంచంలోనే రెండవ అతి పెద్ద రోడ్డు వ్యవస్థగా గుర్తింపు పొందింది. మొత్తం సరుకు రవాణాలో 71శాతం, ప్రయాణీకుల రవాణాలో 85శాతం రోడ్డుమార్గం ద్వారానే జరుగుతున్నాయి. జాతీయ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదిక ప్రకారం, 2023సంవత్సరంలో దేశంలో4,64,029 రోడ్డు ప్రమాదాలు నమోదయ్యాయి. 2022లో జరిగిన 4,61,312 ప్రమాదాలతో పోలిస్తే ఈ సంఖ్య పెరిగింది. ఈ ప్రమాదాలలో 1,73,826 మంది ప్రాణాలు కోల్పోగా, 4,47,969 మంది గాయాల పాలయ్యారు. మరణాల సంఖ్య కూడా 2022 (1,71,100) తో పోలిస్తే 1.6 శాతం పెరిగింది. రోడ్డు ప్రమాదాల్లో అత్యధిక మరణాలు జాతీయ రహదారుల్లో 34.6 శాతం(60,127) నమోదయ్యాయి. ఆ తర్వాత రాష్ట్రరహదారుల్లో 23.4 శాతం(40,611 మరణాలు) సంభవించాయి. ఎక్స్‌ప్రెస్‌వేలపై మొత్తం 3,630 రోడ్డు ప్రమాదాలు నమోదవ్వగా 2,762 మంది గాయపడ్డారు. 2,372 మంది మరణించారు. మొత్తం రోడ్డు ప్రమాద మరణాలలో ద్విచక్ర వాహనాల వల్ల అత్యధికంగా 79,533 (45.8 శాతం )మరణాలు సంభవించాయి. ఆ తర్వాత పాదచారుల మరణాలు 27,586 (15.9శాతం), ఇతర వాహనాల వలన 24,776 (14.3శాతం) మరణాలు నమోదయ్యాయి. అత్యధిక ప్రమాదాలు సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9గంటల మధ్య నమోదవుతున్నాయి. ఇది మొత్తం ప్రమాదాలలో 20.7శాతంగా ఉంది. 2023లో జాతీయ రహదారులపై జరిగిన రోడ్డు ప్రమాదాల్లో అత్యధిక మరణాలు ఉత్తరప్రదేశ్‌లో 11.7 శాతం(7,041), ఆ తర్వాత తమిళనాడులో 10.4 శాతం(6,258), మహారాష్ట్రలో 8.5 శాతం (5,104), కర్ణాటకలో 7శాతం (4,230), మధ్యప్రదేశ్ లో 7 శాతం (4,184 మరణాలు) నమోదయ్యాయి. సాధారణంగా, రోడ్డు ప్రమాదాల వల్ల మరణించే వారి కంటే గాయపడే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. కానీ అండమాన్ నికోబార్ దీవులు, జార్ఖండ్, పంజాబ్, బీహార్, ఉత్తరప్రదేశ్‌లలో మాత్రం గాయపడిన వారి కంటే రోడ్డు ప్రమాదాలవల్లే ఎక్కువ మరణాలు సంభవిస్తాయి. దేశంలో వాహనాల సంఖ్య పెరిగిపోతుండటంతో ప్రమాదాలు, మరణాలు పెరుగుతున్నాయి. ప్రమాదాలకు కారణాలలో అతి వేగం మొదటిది. ఇది మొత్తం రోడ్డు ప్రమాద మరణాలలో 58.6 శాతం(1,01,841) ప్రాణాలను బలిగొంది. ప్రమా



దకరమైన లేదా అజాగ్రత్తతో కూడిన డ్రైవింగ్ లేదా ఓవర్‌టేకింగ్ కారణంగా 23.6 శాతం(41,035) మరణాలు సంభవించాయి. ఇవి కాకుండా, మద్యం లేదా మాదకద్రవ్యాలు సేవించి వాహనం నడపడం, రాంగ్‌రూట్ డ్రైవింగ్, మొబైల్ ఫోన్ వాడకం, సిగ్నల్ జంపింగ్ వంటివి కూడా ప్రాణాంతక కారణాలుగా ఉన్నాయి. మరోవైపు, వ్యక్తిగత నిర్లక్ష్యం వల్ల సంభవించే ప్రమాదాలకు ప్రధాన కారణాలలో హెల్మెట్ ధరించకపోవడం, సీటు బెల్టు పెట్టుకోక పోవడం, మైనర్లు డ్రైవింగ్ చేయడం వంటివి ఉన్నాయి. మౌలిక సదుపాయాల లోపాలు కూడా ప్రమాదాలకు ప్రధాన కారణాలు. నాణ్యత లేని రహదారి నిర్మాణం లేదా గుంతలు, గతుకులతోకూడిన రోడ్లు వీటిలో ముఖ్యమైనవి. ఇవి కాకుండా పాదచారుల నిర్లక్ష్యం, వాహనాలలో పరి మితికి మించి ప్రయాణికులను ఎక్కించడం, రోడ్డు నిర్మాణంలో లోపాలు, నిద్ర లేకుండా సుదీర్ఘంగా వాహనాలను నడపడం, కాలం చెల్లిన భద్రతా ప్రమాణాలు లేని వాహనాల్లో ప్రయాణం చేయడం వంటివి ఇతర లోపాలు. అలాగే, ట్రాఫిక్ చిహ్నాలపై అవగాహన లేకపోవడం, వయ స్సు మళ్లిన డ్రైవర్లు, నో పార్కింగ్ జోన్లలో వాహనాలు నిలపడం, స్పీడ్‌బ్రేకర్లపై తెలుపుచారలు గుర్తించకపోవ డం, మలుపుల దగ్గర సైన్‌బోర్డులు ఏర్పాటు చేయకపోవ డం వంటి నిర్వహణ లోపాలు కూడా ప్రమాదాలకు కారణ మవుతున్నాయి. రోడ్డు ప్రమాదాలు కేవలం ప్రాణనష్టాన్ని మాత్రమేకాక, దేశ ఆర్థికవ్యవస్థపై కూడా తీవ్ర ప్రభావం చూపుతాయి. కుటుంబ యజమాని మృత్యువాత పడితే, ఆ కుటుంబాలు తీవ్ర ఆర్థికఇబ్బందులను ఎదుర్కొంటాయి. నైపుణ్యంగలవారు చనిపోతే, వారి సేవలు లభించక దేశ స్థూల జాతీయోత్పత్తిపై ప్రభావం పడుతుంది. సరుకులతో వెళ్తున్నవాహనాలు ప్రమాదానికి గురైతే, యాజమానులు ఆర్థికంగా నష్టపోతారు. వాహనాలు ధ్వంసమై ఉపయోగం కోల్పోతాయి. బీమా సంస్థలకు కూడా భారీగా నష్టం వాటిల్లుతుంది. ప్రమాదాలను నియంత్రించడానికి వ్యక్తులు, అధికారులు, ప్రభుత్వాలు సమన్వయంతో కృషిచేయాలి. వ్యక్తిగతంగా, వాహనదారులు అతివేగంగా వాహనాలునడపరాదు. బ్లూటూత్ మొబైల్ ఫోన్‌వాడుతూ డ్రైవింగ్ చేయరాదు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, కార్లలో ప్రయాణించేవారు సీటు బెల్టుధరించాలి. ఒకే విడతలో ఎక్కువ గంటలు ట్రక్కులు నడపకుండా, తగిన విశ్రాంతి తీసుకోవాలి. జన సమూహం ఎక్కువగా ఉన్నచోట, పాఠశాలల వద్ద నిదానంగా వెళ్లాలి. ఎన్‌ఫోర్స్‌మెంట్ పరంగా చూస్తే రహదారుల వెంబడి మరిన్ని స్పీడ్ గన్స్ ఏర్పాటు చేసి, డ్రంక్ అండ్‌డ్రైవ్ తనిఖీలను ముమ్మరం చేయాలి. మౌలిక సదుపాయాలలోభాగంగా స్పీడ్‌బ్రేకర్స్ మీద రేడియం రంగు (తెలుపు చారలు)వేయాలి. అలాగే మలుపుల దగ్గర, ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉన్నప్రదేశాల్లో సైన్ బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటుచేయాలి. అంతేకాకుండా మైనర్లకువాహనాలు ఇవ్వరాదని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి. మైనర్లు పట్టుబడితే వారిపైనే కాకుండా, ఆ బండి యాజమానులపైనా జరిమానా, లైసెన్సు రద్దు వంటి కఠిన చర్యలు తీసుకోవాలి. లైసెన్స్ విధానాన్ని కఠినతరం చేయాలి. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపేవారిపై జరిమానాతో పాటుగా, 5 సంవత్సరాల వరకు కొత్తగా లైసెన్సులు జారీ చేయకూడదు. ఈ చర్యలు కేవలంఅధికారులు, ప్రభుత్వాలు మాత్రమేచేపట్టలేవు.

# ప్రజావాక్కు



## ప్రమాదకర వ్యసనం మద్యం

మద్యపానం అనేది కేవలం వ్యక్తిగత అలవాటు కాదు కుటుంబాలను, సమాజాన్ని నాశనంచేసే ప్రమాదకర వ్యసనం. మద్యం వల్ల కలిగే అనర్థాలను దృష్టిలో ఉంచుకుని పలురాష్ట్రాలు నిషేధాన్నిఅమలు చేయడానికి ప్రయత్నించినప్పటికీ, ఆచరణలో సవాళ్లు ఎక్కువగా ఎదురవుతున్నాయి. మద్యం ఆరోగ్యాన్నీ, ఆర్థిక స్థితినీ, మానవ సంబంధాలనూ దెబ్బతీస్తుంది. మద్యానికి బానిసైన వ్యక్తి కుటుంబంలో గృహహింస, ఆర్థిక సంక్షోభం, పిల్లల విద్యా హాని వంటి సమస్యలకు కారణమవుతాడు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వేప్రకారం, భారతదేశంలో 25శాతం మహిళలు భర్తల మద్యపాన హింసకు గురవుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ వివరాల ప్రకారం, ఆల్కహాల్ 200కుపైగా వ్యాధులకు కారణమవుతోంది.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## కీర్తి కండూతి

మణిపూర్‌లో హింసచెలరేగి ఆ రాష్ట్రం అతలాకుతలమైంది. రెండుతెగల మధ్యజరిగిన గొడవల్లో ఆస్తులు దగ్ధమయ్యాయి. ఎన్నో అమాయక ప్రాణాలు అనంత వాయువుల్లో కలసిపోయాయి. గిరిజన మహిళలు అవమానపాలయ్యారు. కొన్ని నెలలపాటు ఇలాంటి దారుణ ఘటనలు ఆ రాష్ట్రంలో యధేచ్ఛగా జరిగాయి. అయినా మోడీమణిపూర్ వైపు కన్నెత్తి చూడలేదు. అక్కడ జరుగుతున్న హింసను ఖండించలేదు. బాధిత కుటుంబాలను పరామర్శించటం, ఓదార్పు వంటివి చేయలేదు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఆ రాష్ట్ర ప్రజలకు ఎలాంటి సహాయం అందించలేదు. అసలు మణిపూర్ అనే ఒక రాష్ట్రం దేశంలో లేనట్లు అక్కడంతా ప్రశాంత వాతావరణం ఉన్నట్టు ప్రవర్తించారు. మణిపూర్ ప్రజలు సర్వం కోల్పోయి వారు అనాథలుగా మారాక మణిపూర్ గుర్తొచ్చింది.

- మిథునం, హైదరాబాద్

## వైద్యసౌకర్యాలు కల్పించాలి

మనరాష్ట్రంలో ఇటీవలజరిగిన ప్రసూతిమరణంపై మంత్రివర్గం స్పందన, అధికారులను అప్రమతం చేసి ,ప్రసవ మరణాలు నివారణకు సత్వర వైద్యం అందించేందుకు కావాల్సిన కృషినిపెంచాలని ఆదేశించారు. ప్రసవం వరకు గర్భిణీ స్త్రీలకు నెలవారీ పరీక్షలు, మందులు ,పౌష్టికాహారంతప్పనిసరి. ఆక్రమంలో వారి ఆరోగ్యం బాగుంటుంది.

- బొల్లోజు మేఘానథం, విశాఖపట్నం

## గోతులమయంగా రహదారులు

అధ్వానంగా మారిన రహదారి హనుమకొండ జిల్లా గోపాల్పూర్ చౌరస్తా నుండి గోపాల్పూర్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జంక్షన్ వరకు ఉన్న కిలోమీటన్నర ఉన్న రహదారి అద్వానంగా మారి వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు గోపాల్పూర్ ప్రాంతం దినదినంగా ఎంతో అభివృద్ధి చెందుతుంది గోపాల్పూర్ నుంచి జవహర్ కాలనీకి భీమారం కి కోమటిపల్లికి నిత్యం వేలాది వాహనాలు వెళుతుంటాయి వివిధ పనుల నిమిత్తం ఉద్యోగ ఉపాధ్యాయులు వ్యాపారులు జవహర్ కాలని గోపాల్పూర్ భీమారము ప్రాంతంలోని వివిధ కాలనీ లలో ఉంటారు వివిధ పనుల నిమిత్తం హనుమకొండ చౌరస్తాకు బస్టాండ్ కరీంనగర్ భూపాల్ పల్లి జనగాం వెళ్లే ఈ రహదారి గోతుల మయంగా మారింది.

-కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

## ఇంకెన్నాళ్లు ఈ ప్రచారం

శారీరక దృఢత్వం, ధైర్యం, శౌర్య ప్రతాపాలు, త్యాగగుణం గల వారు సైనికులు. వారు దేశానికి రక్షణగా నిలుస్తారు. దేశానికి సేవచేస్తారు. రాజులు, మహారాజులు చక్రవర్తులు పాలించే కాలంలోను సైనికులు ఇరుగు పొరుగు రాజ్యాలతో యుద్ధాలు చేయవలసి వస్తే ప్రాణాలు లెక్క చేయక శత్రు సైన్యాలతో పోరాడేవారు. తమ శౌర్య ప్రతాపాలతో రాజ్యాన్ని కాపాడేవారు. ఈ ప్రయత్నంలో కొందరు వీర మరణం చెందేవారు. నాటి రాజులు, మహారాజులు చక్రవర్తులు కాలంలోనైనా ప్రధాన మంత్రులు, మంత్రులు పాలనచేస్తున్న ఈ రోజుల్లోనైనా సైనికులు చేసే పనిఅదే. ఆపరేషన్ సింధూర్‌లో కూడా భారతదేశానికి చెందిన త్రివిధదళాలు ఏమిఆశించకుండా తమద్యూటీ తాము చేశాయి.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## తెలంగాణ రైజింగ్

రైజింగ్ తెలంగాణలో ఏమి ఉండాలి అని సర్వే చేస్తున్నారు. మంచిదే చేయాల్సిందే. దానికి అనుగుణంగా పాలసీ రూపకల్పన జరుగవలసిందే. ఇందులో ఏమీ సమస్య లేదు. అయితే రైజింగ్ అంటే ఏమిటి వెలిగిపోతోంది అనే కదా అర్థం. వ్యవసాయ ఆధారితం అయిన రంగంలో వెలిగి పోవాలి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలంగా తయారు కావడానికి కావాల్సిన విధాన నిర్ణయాలుజరగాలి. వ్యవసాయ ఆర్థికనమూనా అమలు కావాలి. ప్రాథమిక రంగం బలంగా ఉంటేనే ఆ రాష్ట్రం ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంటుంది. మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలి.

-భారత అవినాష్, జనగాం

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

25-10Pg5.qxd:25-10Pg5.qxd 1/1/02 5:56 AM Page 1



## రష్యాపై ఆంక్షల ఎఫెక్ట్..
# భారీగా పెరిగిన సూపర్ ట్యాంకర్ల ఛార్జీలు



**మాస్కో, అక్టోబరు 24:** రష్యా ప్రధాన చమురు సంస్థలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. దీంతో ముడిచమురు కొనుగోలుదారులు ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టారు. ఈ క్రమంలో చమురు రవాణా చేసే సూపర్ ట్యాంకర్ల ఛార్జీలు అమాంతం పెరగడం గమనార్హం. మధ్య ప్రాచ్యం-చైనా మార్గంలో ఈ ట్యాంకర్ల ఛార్జీలు ఒక్కరోజే 16 శాతం పెరిగినట్లు తెలుస్తోంది. పుతిన్ అనుచితంగా చేస్తున్న యుద్ధానికి ప్రతిగా రష్యాలోని అతిపెద్ద చమురు కంపెనీలు రాస్‌నెఫ్ట్, లుకాయిల్‌లపై ఆంక్షలను విధిస్తున్నట్లు అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ బుధవారం ప్రకటించారు. దీంతో ఈ సంస్థల నుంచి ప్రధానంగా చమురు కొనుగోళ్లు జరుపుతోన్న భారత, చైనీస్ రిఫైనరీలు అప్రమత్తమయ్యాయి. రష్యా చమురు కొనుగోళ్లు తగ్గించుకోవాలని ఈ కంపెనీలు నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో డిమాండ్‌కు అనుగుణంగా చమురు దిగుమతి కోసం మధ్యప్రాచ్యం వైపు చూస్తున్నట్లు సమాచారం. ఈ పరిణామాలతో మధ్యప్రాచ్యం-చైనా మార్గంలో త్వరలో ముగియనున్న ఫ్రీట్ అగ్రిమెంట్లకు సంబంధించి సూపర్ ట్యాంకర్ల ఛార్జీలు గురువారం 16 శాతం పెరిగినట్లు బాల్టిక్ ఎక్స్ఛేంజీ డేటా వెల్లడించింది. ట్యాంకర్ల ఛార్జీలు ఈ స్థాయిలోకి రావడం 2023 తర్వాత మళ్లీ ఇప్పుడే కావడం గమనార్హం. డిసెంబరు కాంట్రాక్టులకు సంబంధించిన ఛార్జీలు కూడా దాదాపు 13 శాతం పెరిగినట్లు తెలుస్తోంది. రష్యా కంపెనీలు, వాటికి అనుబంధంగా పనిచేసే డజన్ల కొద్దీ కంపెనీలపైనా ఆంక్షలు అమలవుతాయని అమెరికా స్పష్టం చేసింది. అటు ఇయు కూడా ఆర్థిక ఆంక్షలు విధించింది. ఇవన్నీ నవంబరు 21వ తేదీ నుంచి అమలులోకి వచ్చే అవకాశముంది. అంతర్జాతీయ ఇంధన ఏజెన్సీ డేటా ప్రకారం.. రష్యా ఆగస్టులో ప్రతి రోజు 7.3 మిలియన్ బ్యారెళ్ల ఇంధనాన్ని ఎగుమతి చేసింది. ప్రపంచ ముడిచమురు, రిఫైన్డ్ ఇంధన వినియోగంలో ఇది దాదాపు 7 శాతానికి సమానం కావడం గమనార్హం.



# ఎన్డీయే రికార్డు బ్రేక్ విజయం పక్కా

**- ఆర్‌జెడి పాలనలో శాంతిభద్రతలు కరవు - ఆ కూటమి ముఖ్యనేతలంతా బెయిల్‌పై వచ్చిన వ్యక్తులే - త్వరలోనే మావోయిజం నుంచి భారత్‌కు విముక్తి - యువతకు కొత్త ఉపాధి అవకాశాలు సృష్టించాం - బీహార్ ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మోడీ - సమస్తిపుర్‌లో కర్పూరీ ఠాకూర్‌కు ప్రధాని నివాళి**

**పాట్నా, అక్టోబరు 24:** ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నాయకత్వంలో ఎన్‌డిఎ కూటమి విజయం బీహార్‌లో అన్ని ఎన్నికల రికార్డ్‌ను బ్రేక్ చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ధీమా వ్యక్తం చేశారు. అదే సమయంలో ప్రతిపక్ష ఇండియా కూటమికి బెయిల్ పై బయటకు వచ్చిన వ్యక్తులు నాయకత్వం వహిస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగ పుస్తకాన్ని చేతుల్లో పట్టుకొని తిరుగుతున్న నేతలే దేశ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు. విపక్ష ఆర్‌జెడిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. గతంలో ఆర్‌జెడి పాలనలో శాంతి భద్రతలు అదుపుతప్పాయని, దోపిడీ, కిడ్నాప్, హత్యలు వంటివి విపరీతంగా జరిగాయని విమర్శించారు. ఇది రాష్ట్రంలోని తరాలను నాశనం చేసిందని వ్యాఖ్యానించారు. ఆర్‌జెడి, కాంగ్రెస్ పార్టీలు తమ కుటుంబాల రాజకీయ భవిష్యత్తు గురించి మాత్రమే ఆలోచిస్తాయని అన్నారు. వేల కోట్ల స్కామ్‌లు చేసి బెయిల్‌పై బయట తిరుగుతున్న ఆర్‌జెడి, కాంగ్రెస్ నేతలు కూడా భారతరత్న కర్పూరీ ఠాకూర్ లాంటి మహనీయుడి బిరుదును పొందాలని తాపత్రయ పడుతున్నారని మోడీ విమర్శించారు. శుక్రవారం బీహార్‌లోని సమస్తీపూర్‌లోని జరిగిన ఎన్‌డీఏ కూటమి ప్రచార ర్యాలీలో ప్రధాని మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా బహిరంగ సభకు హాజరైన ప్రజలను వారివారి ఫోన్లలోని టార్చ్ లైట్లను ఆన్ చేయమని ప్రధానమంత్రి కోరారు. దీంతో అందరూ ఫోన్లలోని టార్చ్ లైట్లను ఆన్ చేసి చూపించారు. ప్రజలందరి చేతుల్లోకి ఆధునిక గాడ్జెట్లు వచ్చినందున, ఇక లాంతర్లు అక్కర్లేదని మోడీ వ్యాఖ్యానించారు. తద్వారా ఆర్‌జెడి పార్టీ లాంతరు గుర్తుపై సెటైర్స్ వేశారు. '2005 అక్టోబరులో జంగిల్ రాజ్ నుంచి బీహార్‌కు విముక్తి లభించింది. నితీశ్ కుమార్ సారథ్యంలో రాష్ట్రంలో ఎన్‌డిఏ సర్కారు ఏర్పాటైంది. ఆ సమయానికి కేంద్రంలో కాంగ్రెస్- ఆర్‌జెడి కూటమి పాలన ఉండేది. నాటి కేంద్ర ప్రభుత్వం నితీశ్ కుమార్ మార్గంలో చాలా అడ్డంకులను క్రియేట్ చేసింది. అయినప్పటికీ బలమైన సంకల్పంతో నితీశ్ ముందుకు సాగారు. బీహారీలకు సుపరిపాలన అందించారు. నితీశ్ కుమార్‌కు అనుకూలంగా ఓట్లు వేశారనే అక్కసుతో, నాటి కేంద్ర సర్కారులో ఉన్న ఆర్‌జెడి పార్టీ బీహారీలపై ప్రతీకారాన్ని తీర్చుకుంది" అని ప్రధాని మోడీ మండిపడ్డారు. అలాగే వారి పాలనలో నక్సలిజం, ఉగ్రవాదం కూడా పెరిగిపోయిందని ఆరోపించారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత నక్సలిజాన్ని విచ్ఛిన్నం చేశామని, త్వరలో దేశం మొత్తం మవోయిస్టు, ఉగ్రవాదం నుంచి విముక్తి పొందుతుందని హామీ ఇచ్చారు. 2014లో తాము అధికారంలోకి వచ్చాక మావోయిజం వెన్ను విరిచాం. త్వరలోనే మావోయిజం నుంచి భారత్‌కు విముక్తి లభిస్తుంది. ఇది మోడీ ఇస్తున్న గ్యారంటీ అని ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. "పేదలు, దళితులు, మహా దళితులు, బీసిలు, ఇబిసిలకు మేం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. జనరల్ కేటగిరీలోని పేదలకూ 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలనే కీలకమైన నిర్ణయాన్ని మా ప్రభుత్వమే తీసుకుంది. మరో పదేళ్ల పాటు ఎస్‌సి, ఎస్‌టి రిజర్వేషన్లను పొడిగించింది కూడా మా ప్రభుత్వమే. పేదల కోసం దేశంలో మేం కొత్త ఉపాధి అవకాశాలను క్రియేట్ చేశాం" అని ప్రధాని మోడీ వివరించారు. ఇండియా కూటమితో పొత్తు పెట్టుకోవడం తాను చేసిన అతి పెద్ద పొరపాటని, ఆలస్యంగా ఆ తప్పును గ్రహించానని బీహార్ సిఎం నితీశ్ కుమార్ అన్నారు. సమస్తిపుర్ ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నితీశ్ ఆర్‌జెడిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆర్‌జెడి ప్రభుత్వం తమ హయాంలో ముఖ్యంగా లాలూ, రబ్రీదేవి పాలనలో బీహార్ ప్రజల అభివృద్ధి కోసం ఏమీ చేయలేదని విమర్శించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అందిస్తున్న ఉదార సహాయంతో బీహార్ పురోగతి సాధిస్తోందని నితీశ్ ఉద్ఘాటించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఎన్‌డిఏకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# పాకిస్థాన్‌పై తాలిబన్ల వాటర్‌వార్!

## కాబూల్ నదిపై భారీ డ్యామ్ నిర్మాణానికి ప్రణాళికలు



**కాబూల్, అక్టోబరు 24:** భారత్‌తో జల వివాదాలతో ఇప్పటికే సతమతమవుతున్న పొరుగు దేశం పాకిస్థాన్‌కు తాలిబన్ల పాలనలోని ఆఫ్ఘనిస్థాన్ గట్టి షాక్ ఇచ్చింది. పాకిస్థాన్‌కు ప్రవహించే కీలకమైన కునార్ నదిపై భారీ డ్యామ్‌ను నిర్మించి, నీటి ప్రవాహాన్ని నియంత్రించాలని నిర్ణయించింది. ఈ మేరకు డ్యామ్ నిర్మాణ పనులను వీలైనంత వేగంగా ప్రారంభించాలని తాలిబన్ సుప్రీం లీడర్ మోల్వీ హిబతుల్లా అఖుంద్జాదా జల, ఇంధన మంత్రిత్వ శాఖను ఆదేశించారు. ఇరు దేశాల మధ్య ఇటీవలే జరిగిన భీకర సరిహద్దు ఘర్షణల్లో వందలాది మంది మరణించిన కొన్ని వారాలకే అ ఫ్గానిస్థాన్ ఈ సంచలన నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఆఫ్ఘన్ జల, ఇంధన మంత్రిత్వ శాఖ ఈ ప్రాజెక్టును ధ్రువీకరించింది. విదేశీ సంస్థల కోసం ఎదురుచూడకుండా, దేశీయ కంపెనీలతోనే ఒప్పందాలు కుదుర్చుకోవాలని సుప్రీం లీడర్ స్పష్టమైన ఆదేశాలిచ్చినట్లు సమాచార శాఖ ఉప మంత్రి ముహాజెర్ ఫరాహీ ఎక్స్ వేదికగా తెలిపారు. భారత్ తర్వాత, ఇప్పుడు పాకిస్థాన్‌కు నీటి సరఫరాను పరిమితం చేసే వంతు ఆఫ్ఘనిస్థాన్‌కు వచ్చినట్లుందని లండన్‌కు చెందిన ఆఫ్ఘన్ జర్నలిస్ట్ సామి యూసఫ్‌జాయ్ వ్యాఖ్యానించారు. ఆఫ్ఘనిస్థాన్‌లోని హిందూకుష్ పర్వతాల్లో పుట్టే 480 కిలోమీటర్ల పొడవైన కునార్ నది, పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోకి ప్రవేశించి కాబూల్ నదిలో కలుస్తుంది. పాకిస్థాన్‌లో దీనిని చిత్రాల్ నది అని పిలుస్తారు. కాబూల్ నది ఆఫ్ఘన్‌పాక్ మధ్య ప్రవహించే అతిపెద్ద నది. ఇది చివరకు అటోక్ వద్ద సింధు నదిలో కలుస్తుంది. కునార్ నదిపై డ్యామ్ నిర్మిస్తే, దాని ప్రభావం కాబూల్ నదిపై, ఆ తర్వాత సింధు నదిపై పడుతుంది. దీంతో పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వాతో పాటు పంజాబ్ ప్రావిన్స్‌లో కూడా సాగునీరు, తాగునీటి అవసరాలకు తీవ్ర సంక్షోభం తలెత్తే ప్రమాదం ఉంది. భారత్‌తో స్నేహం.. పాక్‌తో కయ్యం2021లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తాలిబన్లు "జల సార్వభౌమత్వం"పై ప్రత్యేక దృష్టి సారించారు. ఇంధన ఉత్పత్తి, సాగునీటి కోసం పొరుగు దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడమే లక్ష్యంగా డ్యామ్‌ల నిర్మాణాన్ని వేగవంతం చేశారు. మరోవైపు, ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్ మధ్య నీటి పంపకాలపై ఎలాంటి అధికారిక ఒప్పందం లేదు. ఆఫ్ఘన్ ఏకపక్ష నిర్ణయాలు ప్రాంతీయంగా తీవ్ర నీటి సంక్షోభానికి దారితీయవచ్చని పాకిస్థాన్ గతంలోనే ఆందోళన వ్యక్తం చేసింది. వారం రోజుల క్రితమే ఆఫ్ఘన్ విదేశాంగ మంత్రి మోల్వీ ఆమిర్ ఖాన్ ముత్తాఖీ భారత్‌లో పర్యటించి, విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య జలవిద్యుత్ ప్రాజెక్టులు, డ్యామ్‌ల నిర్మాణంపై సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయించారు.




# తమిళనాడులోనూ 'సర్' నిర్వహిస్తాం!

## వారంలో ప్రారంభిస్తామని హైకోర్టుకు నివేదన

**చెన్నై, అక్టోబరు 24:** బీహార్‌లో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ రాజకీయంగా తీవ్ర దుమారం రేగిన విషయం తెలిసిందే. దీనిపై ప్రతిపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. 'సర్'కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాయి. ఎస్ఐఆర్ పేరుతో బీహార్‌లో పెద్ద ఎత్తున ఎన్నికల రిగ్గింగ్ జరుగుతోందని ఆరోపించాయి. అయితే, ప్రతిపక్షాల ఆరోపణలను ఈసీ ఖండించింది. అక్రమ వలసదారులను తొలగించడంతో పాటు ఓటరు జాబితాల సమగ్రతను కాపాడడమే సర్ లక్ష్యమని ఈసీ పేర్కొంటున్నది.

# మైనార్టీ తీరిన తర్వాత ఆస్తి విక్రయాలు తిరస్కరించే హక్కులుంటాయ్!

## సుప్రీం కోర్టు సంచలన తీర్పు



**న్యూఢిల్లీ, అక్టోబరు 24:** భారత దేశంలో ఆస్తి హక్కులకు సంబంధించి సుప్రీంకోర్టు ఒక సంచలనాత్మక తీర్పును వెలువరించింది. మైనర్లుగా ఉన్నప్పుడు వారి పేరు మీద ఉన్న ఆస్తులను తల్లిదండ్రులు లేదా సంరక్షకులు అమ్మినా లేదా ఎవరి పేరుమీదకైనా బదిలీ చేసినా ఆ మైనర్లు తమకు 18 ఏళ్లు నిండిన తర్వాత ఆ లావాదేవీలను ఎటువంటి ముందస్తు దావా లేకుండానే కోర్టులో సవాలు చేయవచ్చని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమకు తెలియకుండా జరిగిన ఆస్తి లావాదేవీల విషయంలో మేజర్లుగా మారిన మైనర్లు ఆ ఆస్తులపై స్పష్టమైన చర్యలు తీసుకోవచ్చని సుప్రీం కోర్టు పేర్కొంది. వారు గతంలో జరిగిన లావాదేవీలను రద్దు కూడా చేయవచ్చని చెప్పింది. లేదా తిరిగి తమ పేరు మీదకు బదిలీ చేయించుకోవచ్చు అని తీర్పులో వివరించింది. ఈ మేరకు కర్ణాటకకు చెందిన కేఎస్ శివప్ప వర్సెస్ కే నీలమ్మ కేసులో విచారణ జరిపిన జస్టిస్ మిత్తల్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ కీలకమైన తీర్పును వెలువరించింది. కర్ణాటకలోని శామనూరు గ్రామానికి చెందిన రుద్రప్ప 1971లో తన ముగ్గురు మైనర్ కుమారులు అయిన మహా రుద్రప్ప, బసవరాజ్, మంగేశప్ప పేర్లమీద కొంత ఆస్తి (ప్లాట్‌లు) కొనుగోలు చేశారు. అయితే కోర్టు అనుమతి లేకుండానే రుద్రప్ప తన మైనర్ కుమారుల పేరు మీద ఉన్న ఆ ప్లాట్‌లను ఇతరులకు విక్రయించారు. అయితే రుద్రప్ప కుమారులు పెద్దవారైన తర్వాత (18 ఏళ్లు దాటాకా) వారు ఆ ప్లాట్‌లను శివప్పకు విక్ర యించారు. అంతకుముందే తండ్రి రుద్రప్ప వద్ద ఆ ప్లాట్‌లను కొనుగోలు చేసిన వ్యక్తులు ఆ ఆస్తి తమకే చెందుతుందని పేర్కొనడంతో వివాదం మొదలైంది. ఈ వివాదం కింది కోర్టుల్లో నడిచినప్పుడు తండ్రి జరిపిన పాత విక్రయాలను రద్దు చేయడానికి కుమారులు ముందుగా కోర్టులో దావా వేయాలని తీర్పు ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే ఈ కేసు సుప్రీం కోర్టు ముందుకు వచ్చింది. విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం క్రింది కోర్టుల తీర్పుకు విరుద్ధంగా తీర్పు ఇచ్చింది. ఈ కేసులో రుద్రప్ప కుమారులు ప్రత్యేకంగా దావా వేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. మైనర్లుగా ఉన్నప్పుడు వారి సంరక్షకులు జరిపిన అమ్మకాన్ని వారు మేజర్లుగా మారిన తరువాత నేరుగా తిరస్కరించవచ్చని పేర్కొంది.

# మోహన్‌లాల్‌కు కేరళ హైకోర్టు షాక్!



**తిరువనంతపురం, అక్టోబరు 24:** మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్‌కు, కేరళ ప్రభుత్వానికి హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆయన వద్ద ఉన్న ఏనుగు దంతాల సేకరణను చట్టబద్ధం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను శుక్రవారం కేరళ హైకోర్టు కొట్టివేసింది. దీంతో పాటు మోహన్‌లాల్‌కు జారీ చేసిన లైసెన్స్‌ను కూడా న్యాయస్థానం రద్దు చేసింది. చట్టపరమైన నిబంధనలను అనుసరించి ఈ వ్యవహారంపై కొత్తగా నోటిఫికేషన్ జారీ చేయాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. 2015లో ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల్లో విధానపరమైన లోపాలు ఉన్నాయని, దానిని అధికారిక గెజిట్‌లో ప్రచురించలేదని, అందువల్ల అది చెల్లదని కోర్టు స్పష్టం చేసింది. వన్యప్రాణుల సంరక్షణ చట్టాలకు సంబంధించిన విషయాల్లో ప్రభుత్వాలు నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని వ్యాఖ్యానించింది. కాగా, ఈ తీర్పుపై మోహన్‌లాల్ తరఫు న్యాయవాది స్పందిస్తూ, ఇది కేవలం "సాంకేతిక సమస్య" మాత్రమేనని పేర్కొన్నారు. 2011 డిసెంబర్ 21న కొచ్చిలోని తేవరలో ఉన్న మోహన్‌లాల్ నివాసంలో ఆదాయపు పన్ను శాఖ అధికారులు సోదాలు నిర్వహించారు. ఆ సమయంలో ఆయన ఇంట్లో రెండు జతల ఏనుగు దంతాలను కనుగొన్నారు. దీంతో చట్టవిరుద్ధంగా ఏనుగు దంతాలను కలిగి ఉన్నారన్న ఆరోపణలపై అటవీ శాఖ ఆయనపై కేసు నమోదు చేసింది.

# 112 ఔషధ నమూనాల్లో నాణ్యత లేమి

## సిడిఎస్‌సిఓ విశ్లేషణలో వెల్లడి




**న్యూఢిల్లీ, అక్టోబరు 24:** దేశంలో ఔషధాల నాణ్యత, భద్రతపై సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ ( సీడీఎస్‌సీఓ ) చేపట్టిన నెలవారీ సమీక్షలో తీవ్రమైన లోపాలు బయటికి రావడం తీవ్ర ఆందోళనలు రేకెత్తించింది. సెప్టెంబర్ నెలకు సంబంధించిన నాణ్యతా సమీక్షలో దేశంలోని 112 ఔషధ నమూనాలు నాణ్యత ప్రమాణాలకు సరిపోవని తేలగా ఒక దగ్గు సిరప్ నమూనాను ఏకంగా నకిలీది అని గుర్తించడం కలకలం రేపుతోంది. ఇక ఈ జాబితాలో నిత్యం చిన్న చిన్న వాటికి మనం వేసుకునే సాధారణ మందులు కూడా ఉండటంతో జనం తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన నోట్ ప్రకారం మొత్తం 112 నమూనాల్లో 52 నమూనాలను కేంద్ర ఔషధ ప్రయోగశాలలు.. మిగిలిన 60 నమూనాలను రాష్ట్ర ఔషధ పరీక్షా ప్రయోగశాలలు గుర్తించాయని తెలుస్తోంది. ఈ జాబితాలో పారాసిటమాల్, పెంటాప్రజోల్, మల్టీవిటమిన్ సప్లిమెంట్లు వంటి అనేక రకాల మందులు ఉండటం గమనార్హం. మరోవైపు ఇటీవల మధ్యప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో చిన్నారుల దగ్గు సిరప్‌ల కారణంగా చాలా మంది అమాయక చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన వేళ తాజాగా ఛత్తీస్‌గఢ్‌లోని రాష్ట్ర ఔషధ పరీక్షా ప్రయోగశాల బెస్ట్ కాఫ్ అనే దగ్గు సిరప్ నమూనాను నకిలీగా సీడీఎస్‌సీఓ గుర్తించింది. ఈఫార్మసీ ప్లాట్‌ఫామ్‌లలో ఈ బెస్ట్ కాఫ్ సిరప్‌ను బెస్టోకెమ్ ఫార్ములేషన్స్ ఇండియా లిమిటెడ్ అనే కంపెనీ తయారు చేసిన ఫెనిలెఫ్రిన్, క్లోర్‌ఫెనిరమైన్ మాలియేట్, డెక్స్ట్రోమెథార్ఫాన్ హైడ్రోబ్రోమైడ్‌ల ఫార్ము లేషన్‌గా పేర్కొన్నారు. లేబుల్‌పై ఉన్న దాని ప్రకారం ఈ సిరప్ అసలు తయారీదారు మాత్రం తాము ఆ బ్యాచ్‌ను తయారు చేయలేదని తేల్చి చెప్పడంతో అది నకిలీదని తేలింది. కల్తీ దగ్గుమందుతో ఇప్పటికే పిల్లల మృతి ప్రస్తుతం ఈ నకిలీ మెడిసిన్‌పై దర్యాప్తు జరుగుతున్నప్పటికీ డ్రగ్స్ అండ్ కాస్మొటిక్ చట్టం 1940 ప్రకారం ఒక ఔషధం మరొక ఔషధం పేరుతో తయారు చేయబడి ప్రజలను మోసగించే విధంగా ఉంటే అది నకిలీగా పరిగణిస్తారు. అయితే ఇటీవల మధ్యప్రదేశ్‌లో కోల్డ్‌రిఫ్ అనే దగ్గు సిరప్ కారణంగా 24 మంది పిల్లలు మరణించగా దానికి పక్కనే ఉన్న ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ఈ నకిలీ సిరప్ వెలుగు చూడటం సంచలనంగా మారింది. ఇక ఈ కోల్డ్‌రిఫ్ సిరప్‌లో ఔషధ ప్రమాణాల ప్రకారం 0.1 శాతం మాత్రమే ఉండాల్సిన డైథైలీన్ గ్లైకాల్ అనే విషపూరిత ద్రావకం ఏకంగా 48.6 శాతం ఉన్నట్లు కనుగొన్నారు. ఇక ఈ నెలలోనే మరో రెండు దగ్గు సిరప్‌లైన రెస్పిఫ్రెష్ టీఆర్, రీలైఫ్‌లలో కూడా పరిమితికి మించి డైథైలీన్ గ్లైకాల్ ఉన్నట్లు గుర్తించారు. ఈ 3 బ్రాండ్‌ల విషయంలో సీడీఎస్‌సీఓ ఇచ్చిన అధికారిక సమాచారం మేరకు ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా గ్లోబల్ అలర్ట్ జారీ చేసింది.

# సంక్షిప్తంగా..

## భారత్ సరిహద్దు వద్ద చైనా వైమానిక రక్షణ స్థావరం!



**న్యూఢిల్లీ, అక్టోబర్ 24:** భారతదేశ సరిహద్దు దగ్గర కొత్త వైమానిక రక్షణ స్థావరాన్ని చైనా నిర్మిస్తున్నది. 2020లో ఇరుదేశాల సైనికుల మధ్య ఘర్షణ జరిగిన ప్రాంతానికి సుమారు 110 కిలోమీటర్ల దూరంలో ఈ నిర్మాణాలు ఉన్నాయి. శాటిలైట్ చిత్రాల ద్వారా ఈ విషయం నిర్ధారణ అయింది. టిబెట్‌లోని పాంగోంగ్ సరస్సు తూర్పు భాగం ఒడ్డున కొత్తగా వైమానిక రక్షణ స్థావరాన్ని చైనా నిర్మిస్తున్నది. కమాండ్ అండ్ కంట్రోల్ భవనాలు, బ్యారక్‌లు, రక్షణ వాహనాల కోసం షెడ్‌లు, మందుగుండు సామగ్రి నిల్వ ప్రాంతాలు, రాడార్ స్థావరాలతో ఇది కూడి ఉన్నది. కాగా, వైమానిక రక్షణలో భాగంగా ముడుచుకునే పై కప్పులతో బంకర్లను చైనా నిర్మిస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చైనాకు చెందిన దీర్ఘశ్రేణి హెచ్‌క్యూ 9 సర్ఫేస్ టు ఎయిర్ క్షిపణి వంటి వ్యవస్థలను దాచడం, వాటికి రక్షణ కల్పించడం కోసం ఈ కాంక్రీట్ షెల్టర్లను చైనా నిర్మించినట్లు నిఘా అధికారులు భావిస్తున్నారు.

## 'ఉగ్రవాద నిరోధక చట్టాలను దుర్వినియోగం చేస్తున్న పాక్'



న్యూఢిల్లీ, అక్టోబర్ 24: ఉగ్రవాద నిరోధక చట్టాలను పాక్ దుర్వినియోగం చేస్తోందని మానవహక్కుల సంస్థ 'ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్' ఆందోళన వ్యక్తం చేసింది. ఈ చట్టాలను బలోచ్ ఉద్యమకారుల అణచివేతకు వాడుతోందని ఆరోపించింది. 1997 ఉగ్రవాద నిరోధక చట్టం కింద బలోచ్‌కు చెందిన 32 మందిని పాక్ తన వాచ్‌లిస్ట్‌లో చేర్చడాన్ని తప్పుబట్టింది. వారిలో ప్రత్యేక దేశం కోసం పోరాడే వారిని కూడా చేర్చిందని ఇది వారి హక్కులను పూర్తిగా కాలరాయడమే అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆమ్నెస్టీ దక్షిణాసియా రీజనల్ డైరెక్టర్ బాబూ రామ్ మాట్లాడుతూ ప్రత్యేక దేశం కోసం శాంతియుతంగా పోరాటం చేస్తున్న బలోచ్ ప్రజలను పాక్ ఉగ్రవాదులుగా చిత్రీకరిస్తోందన్నారు. దీనివల్ల వారి స్వేచ్ఛ, గోప్యత, ఉద్యమానికి సంబంధించిన ప్రాథమిక హక్కులు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు.

## భారత్‌పై స్విస్ వ్యాఖ్యలకు జైశంకర్ సీరియస్ కౌంటర్



**న్యూఢిల్లీ, అక్టోబరు 24:** మైనారిటీల రక్షణ, భావ ప్రకటన, మీడియా స్వేచ్ఛా హక్కులను కాపాడేందుకు భారత్ సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల కమిషన్ ఛైర్మన్‌గా ఉన్న స్విట్జర్లాండ్ వ్యాఖ్యానించింది. ఈ వ్యాఖ్యలపై భారత విదేశాంగ మంత్రి జైశంకర్ సీరియస్ కౌంటర్ ఇచ్చారు. ఐక్యరాజ్య సమితి నిర్ణయాలపై ఆయన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. సమితి నిర్ణయాలు ప్రపంచ ప్రాధాన్యతలను ప్రతిబింబించలేవని స్పష్టం చేశారు. ఐక్యరాజ్యసమితి 80వ వార్షికోత్సవం సందర్భంగా పోస్టల్ స్టాంపు విడుదల చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, వివాదాల యుగంలో శాంతి అవశ్యమని జైశంకర్ అన్నారు. ప్రస్తుతం ప్రపంచం క్లిష్ట పరిస్థితుల్లోకి వెళుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి సమయంలో ఐక్యరాజ్య సమితిలో అంతా సరిగా లేదని అన్నారు.

## చెన్నైలో విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టిన ఏనుగు



**చెన్నై, అక్టోబర్ 24:** అటవీ ప్రాంతం నుంచి వచ్చిన ఏనుగు ఒకటి చెన్నైలోని కుప్పేయపాళయం సమీపంలోని రామన్ కుట్టైలో ఒక వ్యవసాయ భూమిలోకి ప్రవేశించింది. అక్కడ తోట వద్ద విద్యుత్ బోర్డు ఏర్పాటుచేసిన హై వోల్టేజ్ విద్యుత్ స్తంభాన్ని ఏనుగు ఢీకొట్టింది. అది కొందపడడంతో లైవ్ విద్యుత్ వైరు తెగి పడింది. వైరు తగలడంతో విద్యుదాఘాతంతో ఏనుగు మరణించింది. ఈ ఘటన తమిళనాడులోని కోయంబత్తూర్ జిల్లాలో జరిగింది. సమాచారం తెలుసుకున్న అటవీశాఖ సిబ్బంది, పశువైద్యులు అక్కడకు చేరుకుని చనిపోయిన ఏనుగుకు పోస్టుమార్టం నిర్వహించారు. విద్యుదాఘాతం వల్ల ఏనుగు చనిపోయినట్లు నిర్ధారించారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నారు.

# 'మూన్‌లైటింగ్'తో భారత సంతతి వ్యక్తి అరెస్టు!

**న్యూయార్కు, అక్టోబరు 24:** అమెరికాలో భారత సంతతికి చెందిన ఓ వ్యక్తి భారీ మోసానికి పాల్పడ్డాడన్న ఆరోపణలపై అరెస్టయ్యాడు. ఒకే సమయంలో రెండు పూర్తిస్థాయి ఉద్యోగాలు చేస్తూ (మూన్ లైటింగ్) ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశాడన్న అభియోగాలపై పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ నేరం రుజువైతే అతనికి 15 ఏళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది. న్యూయార్క్‌లోని సరటోగా కౌంటీలో నివసిస్తున్న 39 ఏళ్ల మేహుల్ గోస్వామిని స్థానిక షెరీఫ్ కార్యాలయం అరెస్ట్ చేసింది. అతను న్యూయార్క్ స్టేట్ ఆఫీస్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సర్వీసెస్‌లో రిమోట్ ఉద్యోగిగా పనిచేస్తూనే, మాల్టాలోని మరో సంస్థలో కూడా పూర్తిస్థాయి ఉద్యోగం చేస్తున్నట్లు దర్యాప్తులో తేలింది. ఈ విధంగా అతను ప్రభుత్వానికి 50,000 డాలర్లకు (సుమారు రూ. 44 లక్షలు) పైగా నష్టం కలిగించాడని అధికారులు ఆరోపిస్తున్నారు. అతనిపై సెకండ్ డిగ్రీ గ్రాండ్ లార్సెనీ కింద కేసు నమోదు చేశారు.

# టారిఫ్ యాడ్స్ ప్రభావం.. కెనడాతో వాణిజ్య చర్చలకు ట్రంప్ బ్రేక్

**వాషింగ్టన్, అక్టోబరు 24:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కెనడాతో నడుస్తోన్న వాణిజ్య చర్చలను నిలిపివేశారు. యుఎస్ టారిఫ్‌లను వ్యతిరేకిస్తూ ఆ దేశం ఇచ్చిన ప్రకటనలే అగ్రరాజ్య అధ్యక్షుడి ఆగ్రహానికి కారణమైంది. ఇది దారుణమైన ప్రవర్తన అని సోషల్ మీడియాలో ట్రంప్ పోస్టు పెట్టారు. 'అమెరికా జాతీయ భద్రత, ఆర్థిక వ్యవస్థకు సుంకాలు చాలా ముఖ్యం. వారి దారుణమైన ప్రవర్తన కారణంగా కెనడాతో అన్ని వాణిజ్య చర్చలు రద్దు చేసుకుంటున్నాం' అని తన పోస్ట్‌లో పేర్కొన్నారు. కెనడాలోని ఒంటారియో ప్రావిన్స్ ప్రీమియర్ డగ్‌ఫోర్డ్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ..'ఒంటారియో కొత్త ప్రకటన ప్రచారం ప్రారంభించింది. మాపై అమెరికా సుంకాలకు వ్యతిరేకంగా మా ప్రచారాన్ని కొనసాగిస్తాం. అందుబాటులో ఉన్న ప్రతీ సాధనాన్ని ఉపయోగిస్తాం. కలిసి పనిచేయడమే ఇరు వర్గాల శ్రేయస్సుకు మంచి మార్గం' అని రాసుకొచ్చారు. మరోవైపు, అమెరికాలో సుంకాలతో ముప్పు పొంచి ఉన్నందున ఆ దేశాన్ని దాటి మిగతా దేశాలతో ఎగుమతులు పెంచుకోవాలనుకుంటున్నట్లు కెనడా ప్రధాని మార్క్ కార్నీ వ్యాఖ్యానించారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే ట్రంప్ మండిపడ్డారు. వాణిజ్య చర్చల నిలిపివేతపై ప్రకటన చేశారు. కెనడా నుంచి దిగుమతి చేసుకుంటున్న వస్తువులపై ట్రంప్ ప్రభుత్వం 35 శాతం టారిఫ్‌లు విధించిన సంగతి తెలిసిందే. అంతేగాకుండా రంగాలవారీగా సుంకాలను ప్రకటించారు. అమెరికా-మెక్సికో-కెనడా అగ్రిమెంట్ కింద కవర్ అయిన వస్తువులకు మాత్రం మినహాయింపు ఇచ్చారు. ఈ టారిఫ్‌ల ప్రకటన తర్వాత నుంచి అమెరికా-కెనడాల మధ్య మాటల యుద్ధం నడిచింది. రెండు దేశాల సంబంధాలు ఒత్తిడికి గురయ్యాయి. అయితే కొన్ని రోజుల క్రితం ట్రంప్‌తో కెనడా ప్రధాని మార్క్ కార్నీ భేటీ అయ్యారు.




25-10pg6exHMNWJQE.qxd OK:25-10pg6exHMNWJQE.qxd 1/1/02 6:01 AM Page 1



## ఏపిలో వరల్డ్ క్లాస్ ఎడ్యుకేషన్ లక్ష్యంగా

# విప్లవాత్మక సంస్కరణలు

### విద్యార్థులను భవిష్యత్ నైపుణ్యాలకు సిద్ధం చేసేందుకు లీప్ విధానం: మంత్రి నారా లోకేష్



స్టడీ మెల్‌బోర్న్, విక్టోరియన్ ఎడ్యుకేషన్, స్కిల్ ఇనిస్టిట్యూషన్స్ ప్రతినిధులతో మంత్రి నారా లోకేష్

విజయవాడ, అక్టోబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో 2029 నాటికి ప్రపంచస్థాయి విద్యా వ్యవస్థను తయారు చేయడమే లక్ష్యంగా పలు విప్లవాత్మక సంస్కరణలు చేపట్టామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఆస్ట్రేలియా ట్రేడ్ అండ్ ఇన్వెస్టిమెంట్ కమిషన్ ఆధ్వర్యాన మెల్‌బోర్న్‌లో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ రౌండ్ టేబుల్ సమావేశానికి మంత్రి లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో స్టడీ మెల్‌బోర్న్, విక్టోరియన్ ఎడ్యుకేషన్, స్కిల్ ఇనిస్టిట్యూషన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... విద్యార్థుల్లో అభ్యసన ఫలితాలను మెరుగుపర్చడమే లక్ష్యంగా లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (లినితిశి) కార్యక్రమాన్ని ఈ ఏడాది నుంచే అమలు చేస్తున్నాం. మేం అమలు చేస్తున్న లీప్ కార్యక్రమం విద్యారంగంలో కొత్త తరానికి మార్గదర్శకత్వం వహిస్తోంది. అంతర్జాతీయస్థాయి ఉత్తమ బోధనా పద్ధతుల ద్వారా విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషిచేస్తున్నాం. 21వ శతాబ్దపు నైపుణ్యాలకు విద్యార్థులను సన్నద్ధం చేయడమే మా లక్ష్యం. సాంప్రదాయ విధానాలకు స్వస్తి చెబుతూ... ఆట ఆధారిత పాఠ్యాంశాలు, ఏఐ ఆధారిత పరిష్కారాలతో బోధనా శిక్షణ, ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ వంటి వినూత్న కార్యక్రమాలను లీప్ ప్రోగ్రామ్ లో అమలు చేస్తున్నాం. ఏఐ, ఇతర అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాల ద్వారా విద్యార్థులను టెక్నికల్, లీడర్ షిప్, రియల్ లైఫ్ నైపుణ్యాలతో సన్నద్ధం చేయడానికి ఫలితాల ఆధారిత విధానం అమలుకు శ్రీకారం చుట్టాం. వినిశి 2020 లక్ష్యాలకు అనుగుణంగా సవరించిన పాఠ్యాంశాలు, భవిష్యత్ నైపుణ్యాలు, డిజిటల్ ఎడ్యుకేషన్ ద్వారా సమగ్ర అభ్యాసం కొత్త విధానంలో అంతర్భాగంగా ఉన్నాయని చెప్పారు. అన్ని స్థాయిల్లో నైతిక విలువలకు పెద్దపీట వేస్తూ ప్రత్యేకంగా పాఠ్యాంశాలు ప్రవేశపెట్టామని మంత్రి లోకేష్ తెలిపారు. స్టడీ మెల్‌బోర్న్ ప్రతినిధులు మాట్లాడుతూ... ప్రతి ఏటా 170 దేశాల నుంచి 1.75 లక్షల మందికి పైగా అంతర్జాతీయ విద్యార్థులు విద్యాభ్యాసం కోసం విక్టోరియా వస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా చైనా, భారత్, వియత్నాం, నేపాల్ నుంచి పెద్దసంఖ్యలో విద్యార్థులు వస్తున్నట్లు చెప్పారు. వీరిద్వారా విక్టోరియా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు 12.6 బిలియన్ల ఆదాయం లభిస్తుందని అన్నారు. ఆస్ట్రేలియాలో పోస్ట్ స్టడీ పని అవకాశాలను కోరుకునే విద్యార్థులకు విక్టోరియా గమ్యస్థానంగా ఉందని తెలిపారు. ఆవిష్కరణ, పరిశోధన, సృజనాత్మకతలకు పెద్దపీట వేస్తూ... విక్టోరియాలో చదువుతో పాటు స్కాలర్ షిప్‌లు, పని అవకాశాలు వంటి ప్రోత్సాహకాలు అందిస్తున్నామని చెప్పారు. ఆస్ట్రేలియా అంతర్జాతీయ విద్యార్థులకు విక్టోరియా నెం.1 గమ్యస్థాంగా ఉంది. హైక్వాలిటీ ఎడ్యుకేషన్, కల్చరల్ డైవర్సిటీ, ఉత్సాహభరితమైన జీవనశైలి తమ ప్రత్యేకతలని తెలిపారు. వరల్డ్ మోస్ట్ లివబుల్ సిటీల్లో మెల్ బోర్న్ నెం.1 ర్యాంకు సాధించిందని స్టడీ మెల్‌బోర్న్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెల్‌బోర్న్ యూనివర్సిటీ, మోనాష్ యూనివర్సిటీ, స్విన్ బర్న్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ, ఆర్ఎంఐటీ యూనివర్సిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# జగన్‌వన్నీ ఫేక్ ప్రచారాలు

- శవ రాజకీయాలు చేయడంలో ఆయనే దిట్ట
- అదానీ డాటా సెంటర్ తెచ్చింది మేమే
- గూగుల్‌ను తన ఖాతాలోకి వేసుకోవాలని తాపత్రయం
- మంత్రి పయ్యావుల కేశవ్ ధ్వజం



అనంతపురం, అక్టోబరు 24 ప్రభాతవార్త బ్యూరో: రాష్ట్రంలో ఫేక్ ప్రచారాలు, శవాల మీద రాజకీయం చేయడంలో వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిట్ట అని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ధ్వజమెత్తారు. గూగుల్ డేటా సెంటర్‌ను సీఎం చంద్రబాబునాయుడు ఏపికి తీసుకొస్తే ప్రపంచమే నివ్వెర పోతోందని, వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం అది కూడా తనఖాతాలోకి వేసుకునేందుకు యత్నించడం శోచనీయమన్నారు. శుక్రవారం అనంతపురంలో తాగునీటి సలహా మండలి సమీక్ష సమావేశం ముగిసిన తర్వాత జిల్లా పరిషత్ ఆవరణంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తెల్లవారు జామున జరిగిన కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు ప్రమాదం బాధాకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు విదేశీ పర్యటనలో ఉన్నప్పటికీ అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారని, దీనిని కూడా కొన్ని ఛానెళ్లు శవరాజకీయాలు చేయడం బాధాకరమని పయ్యావుల కేశవ్ అభిప్రాయ పడ్డారు. పక్కనున్న కర్ణాటక రాష్ట్రం బస్సుకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఉందని, బస్సు ప్రమాదం జరిగిన కూటమి ప్రభుత్వం అన్ని సహాయక చర్యలు చేపట్టామని ఆయన వివరించారు. పింక్ డైమండ్, నారా రక్త చరిత్ర, బాబాయ్ హత్య, మామిడి కాయల స్టోరీ ఇలా ఫేక్ రాజకీయాలు చేయడంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిట్ట అని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో అదాని డేటా సెంటర్‌ను 2019 ఫిబ్రవరి 12వ తేదిన తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే రాష్ట్రంలో అంకురార్పణ జరిగిందని ఆయన వెల్లడించారు. అధాని డేటా సెంటర్ విస్తరణ చర్యలు టిడిపి ప్రభుత్వంలో మొదలైతే ఆ తర్వాత వైసిపి ప్రభుత్వం కూడా దాన్ని కొనసాగించిందని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం కూడా ఆ సెంటర్‌ను కొనసాగిస్తూ వస్తోందన్నారు. అదాని డేటా సెంటర్‌కు సంబంధించి తెలుగుదేశం ప్రభుత్వమే తీసుకొచ్చిందని ఇందుకు సంబంధించి మా వద్ద ఆధారాలు జీవోల రూపంలో ఉన్నాయని, ఆ జీవోలు కూడా అవసరమైతే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పంపిస్తామని ఆయన వెల్లడించారు. అదాని డేటా సెంటర్ వేరు, గూగుల్ డేటా సెంటర్ వేరని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. అధాని డేటా సెంటర్ కొనసాగింపే గూగుల్ డేటా సెంటర్ అని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పడంలో అర్థం లేదన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు గూగుల్ డేటా సెంటర్‌ను 1000 మెగా వాట్లతో కూటమి ప్రభుత్వం తీసుకొస్తే ప్రపంచమే నివ్వెర పోయిందని ఆయన వెల్లడించారు. రూ.1.50 లక్షల కోట్లతో గూగుల్ డేటా సెంటర్‌ను విశాఖలో ఏర్పాటు చేస్తున్నారని అందులో మొదటి దశ కింద రూ.87వేల కోట్లను వెచ్చిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గూగుల్ డేటా సెంటర్‌ను తీసుకొచ్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలపై హర్షం వ్యక్తం అవుతోందన్నారు. అయితే గూగుల్ డేటా సెంటర్‌ను తానే తీసుకొచ్చానని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెబుతున్నారని, జగన్ తీసుకొచ్చింది బూంబూం బీర్లు, ప్రెసిడెన్సీ మోడల్ లాంటి కల్తీ మద్యాన్ని తీసుకొచ్చాడని కేశవ్ ఎద్దేవా చేశారు. దేశంలో ఎక్కడా లేని బ్రాండ్లను తీసుకొచ్చి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడారని మంత్రి పయ్యావుల కేశవ్ ఆరోపించారు. కోడిగుడ్డు, అల్లం పరిశ్రమలను తీసుకొచ్చే ఐటి మినిస్టర్‌ను వైసిపి ప్రభుత్వంలో పెట్టుకుంటే ఇలాగే ఉంటుందన్నారు.

అక్రమ మద్యంతో సంబంధం ఉన్న వారిని కూటమి ప్రభుత్వం ఉక్కుపాదంతో అణచివేస్తుందన్నారు. అక్రమ మద్యాన్ని వెలుగులోకి తీసుకొచ్చింది మీరు కాదు మేమే అని మాజీ సీఎం వైఎస్.జగన్‌ను ఉద్దేశించి మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. వైసిపి హయాంలో సరఫరా అయిన మద్యంలో ప్రాణానికి హానికరమైన రసాయనాలు ఉన్నాయని ల్యాబ్ రిపోర్టులు వచ్చాయన్నారు. కల్తీ మద్యం కుంభకోణంలో ఉన్నవారంతా ప్రస్తుతం ఏం అవుతున్నారో అందరికీ తెలుసన్నారు. కూటమి ప్రభుత్వం కల్తీ మద్యాన్ని నివారించడానికి క్యూఆర్ కోడ్‌ను తీసుకొచ్చామని ప్రజల ఆరోగ్యమే తమకు ముఖ్యమని అందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని ఆయన వెల్లడించారు. విలేకర్ల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్రబాబు, దగ్గుపాటి వెంకటప్రసాద్, జెసి అస్మిత్‌రెడ్డి, బండారు శ్రావణి, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## బాలకృష్ణపై జగన్ విమర్శలు సరికాదు

విజయవాడ, అక్టోబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి: అసెంబ్లీకి రాకుండా బాలకృష్ణ గురించి మాజీ ముఖ్యమంత్రి జగన్ మాట్లాడటం మంచిది కాదని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి వ్యాఖ్యానించారు. భూసంస్కరణలపై మంత్రివర్గ ఉప సంఘం సమావేశం సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ సహచర శాసనసభ్యుడు గురించి జగన్ ఇష్టానుసారంగా మాట్లాడటం మంచి పద్ధతి కాదన్నారు. బాలకృష్ణ బాడీ లాంగ్వేజ్ ఎలా ఉంటుందో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునన్నారు. విశాఖపట్నంలో డేటా సెంటర్ ఎవరూ తెచ్చారో ప్రజలకు తెలుసునని అన్నారు. 2020లో అదానీ.. డేటా సెంటర్ ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. ఏపీకి రాకుండా అదానీ కంపెనీ పారిపోయిందని విమర్శించారు.

## అర్హులైన వారందరికీ ఇళ్లు, ఇల్ల స్థలాలు ఇస్తాం




అమరావతి, అక్టోబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలు అందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశం అనంతరం మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ గత ప్రభుత్వం సెంటు, సెంటున్నర స్థలాలని నివాస యోగ్యం కాని, నిర్మాణాలకు అనువుకాని ప్రాంతాల్లో స్థలాలను ఇచ్చి ప్రజలకు గుదిబండల్లా మార్చడం జరిగిందన్నారు. ఎక్కడైతే నిర్మాణాలు జరుగలేదో అటు వంటి లేఅవుట్ల లో లబ్దిదారులను ఒప్పించి చట్టపరంగా వాటిని రద్దు చేసి వారికి మళ్లీ రెండు, మూడు సెంట్లు ఇచ్చే అవ కాశాన్ని నేటి సమావేశంలో చర్చించడం జరిగిందన్నారు. చాలా చోట్ల ఈ లేఅవుట్ల నిర్మాణాలకై ప్రైవేటు భూములను సేకరించి, భూ యజమానులకు సొమ్మును చెల్లించకపోవడం వల్ల లబ్దిదారులకు పట్టాలను కూడా అందజేయడం జరుగలేదన్నారు. అదే విధంగా భూ యజమానులకు డబ్బులు కూడా అందక పలు ఇబ్బందులకు గురవ్వడమే కాకుండా తీవ్రంగా నష్టపోవడం జరిగింద న్నారు. ఈ సమస్యను పరిష్కరించి ఏ విధంగా లబ్దిదారులకు న్యాయం చేయాలనే కోణంలో మంత్రివర్గ ఉప సంఘం సమావేశంలో సుదీర్ఘంగా చర్చించడం జరిగిందన్నారు. ఈ అంశంపై అధికారుల స్థాయిలో కూడా మరొకసారి సమావేశాన్ని నిర్వహించిన తదుపరి మంత్రివర్గ ఉప సంఘం భవిష్యత్ కార్యాచరణ ప్రణాకపై తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్లు నిర్మించి ఇవ్వాలనేది తమ ప్రభుత్వ విధానమని తెలిపారు. అయితే సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో లీగల్‌గా ఉన్న అడ్డంకులను అధిగమించి జర్నలిస్టు లకు ఇళ్ల స్థలాలు ఇచ్చే అవకాశాన్ని పరిశీలించేందుకు అడ్వకేట్ జనరల్‌తో సంప్రదిస్తామని, వారి అభిప్రాయ తదుపరి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో చర్చించి తదుపరి సమావేశంలో తగు నిర్ణయాన్ని తీసుకుంటామన్నారు.

## జన్మభూమికి అనపర్తిలో హాల్టింగ్

గుంతకల్లు రైల్వే, అక్టోబరు 24 ప్రభాతవార్త: విశాఖ పట్నం-లింగంపల్లి మధ్య తిరిగే నెంబర్ 12805/06 జన్మభూమి రైలు సర్వీసులకు అనపర్తి స్టేషన్‌లో హాల్టింగ్ కల్పించేందుకు రైల్వే బోర్డు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రయాణీకుల సౌకర్యార్థం రాష్ట్రంలోని అనపర్తి స్టేషన్‌లో నిలపాలని దగ్గుబాటి పురంధేశ్వరి రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌ను కోరిన విషయం తెలిసిందే.



## విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించాలి

గన్నవరం(కృష్ణా), అక్టోబరు 24 ప్రభాతవార్త: విద్యార్థుల్లో నైపుణ్య, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కేంద్ర ప్రభారీ అధికారి నేలపట్ల అశోక్‌బాబు సూచించారు. వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు వీలుగా ఉమ్మడి కృష్ణా జిల్లాలోని ఇబ్రహీంపట్నం, పెనుగంచిప్రోలు మండలాలను ఆకాంక్షితబ్లాక్ కార్యక్రమానికి ఎంపికచేసి పథకాల అమలుతీరును మదింపు చేస్తున్నారు. ఇందులో భాగంగా అఖిల భారత సర్వీసు అధికారులు తరచు ఈ మండలాల్లో పర్యటించి ప్రభుత్వ పథకాల అమలు తీరును పరిశీలించి అభివృద్ధిని నమోదు చేస్తున్నారు. ఈ మేరకు అశోక్‌బాబు గురు, శుక్రవారాల్లో రెండురోజులపాటు ఈ రెండు మండలాల్లో పర్యటించి పలు అంశాలను పరిశీలించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశాతో కలిసి ఇబ్రహీంపట్నం మండలంలో పర్యటించిన ఆయన కాచవరం గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంను సందర్శించి ప్రజలకు అందుతున్న వైద్యసేవలను పరిశీలించి రోగుల అభిప్రాయాలను సేకరించారు. కేతనకొండలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు అందుతున్న పూర్వప్రాథమిక విద్యా ప్రణాళికను, విద్యార్థుల గ్రోత్‌రికార్డులను పరిశీలించారు. అనంతరం మూలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించిన ఆయన వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషిచేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఏ సబ్జెక్టుల్లో విద్యార్థులు వెనుకబడుతున్నారో గుర్తించి ఆ సబ్జెక్టుల్లో ప్రగతి సాధించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పాఠశాల్లో మధ్యాహ్నభోజన పథకం అమలుతీరును పరిశీలించిన అశోక్‌బాబు అనంతరం కొండపల్లి బొమ్మల తయారీ విధానాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 2023నుండి ఆకాంక్షితబ్లాక్ కార్యక్రమం 500బ్లాక్‌ల్లో అమలు అవుతుండగా, కృష్ణా జిల్లాలో పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నంలోనూ అమలు చేస్తున్నట్లు చెప్పారు. విద్య, వైద్య ఆరోగ్యం, వ్యవసాయ, మౌలికవసతులు, సామాజిక అభివృద్ధి తదితర మొత్తం 40అంశాల్లో ప్రగతిని ఎప్పటికప్పుడు మదిస్తూ మెరుగైన ప్రణాళిక అమలు చేస్తూ ముందుకు సాగుతున్నట్లు వివరించారు. ఈ రెండు మండలాల్లో మొదటి దశ సంపూర్ణతా అభియాన్‌ను విజయవంతంగా అమలు చేసారని త్వరలో సంపూర్ణతా అభియాన్ 2.0 ప్రారంభమవుతుందని అశోక్‌బాబు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కోఆర్డినేటర్ పి.శ్రీనివాస్, విజయవాడ ఆర్డీఓ కావూరి చైతన్య, డిఈఓ యూవీ.సుబ్బారావు, డిఎంహెచ్ఓ డాక్టర్ యం.సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వాయర్లకు జలకళ

- భారీగా వరదనీరు... నిండుకుండల్లా కనువిందు
- తిరుమల భక్తులకు తీరిన తాగునీటి సమస్య






తిరుమల, అక్టోబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమలలో గత నెలరోజుల నుండి అడపాదడపా కురుస్తున్న వర్షాలకు తోడు అల్పపీడనంతో గత మూడురోజులు కురిసిన కుండపోత వానలకు ఐదు ప్రధాన జలాశయాలకు భారీగా వరదనీరు వచ్చిచేరింది. జలాశయాలన్నీ దాదాపు పూర్తిస్థాయి నీటిసామర్థ్యం వరకు వరదనీటితో నిండిపోయి నిండుకుండను తలపింపజేస్తున్నాయి. తిరుమలలో ప్రధాన తాగునీటి జలాశయమైన గోగర్భండ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 2,894 అడుగులు అయితే నిల్వ సామర్థ్యం 2,833లక్షల గ్యాలన్ల నీరు. ప్రస్తుతం 2,804.89 లక్షల గ్యాలన్లు నీరు ఉంది. గోగర్భమ్ డ్యామ్‌లో వున్న నీటితో తిరుమల అవసరాలకు ఐదునెలల వరకు సరిపడే నీరు చేరింది. పాపవినాశనం 697.14అడుగులు అయితే నిల్వ సామర్థ్యం 5,240లక్షలు గ్యాలన్లు. ప్రస్తుతం నిల్వ 4,890.65 లక్షల గ్యాలన్లు నీరు ఉంది. ఇక ఒకరోజు భారీగా వర్షం కురిస్తే పాపవినాశనం గేట్లు తెరిచి నీటిని బయటకు విడుదల చేయాల్సిన అవసరం వుందని నీటివిభాగం అధికారుల సమాచారం. ఆకాశగంగ జలాశయం 865లక్షల గ్యాలన్ల నీటి సామర్థ్యం. నిల్వ సామర్థ్యం 685లక్షల గ్యాలన్లు. ప్రస్తుత నిల్వ 537లక్షల గ్యాలన్లు. తిరుమలలో మరో రెండు ప్రధాన పెద్దజలాశయాలు కుమారధార, పసుపుధార తీర్థాలు. పసుపుధార 2,833లక్షల గ్యాలన్ల నీటి సామర్థ్యం (898.24 మీటర్లు). నిల్వ సామర్థ్యం 1,287.51 లక్షల గ్యాలన్లు. ప్రస్తుత నిల్వ 548.16 లక్షల గ్యాలన్లు. కుమారధారతీర్థం 4,258లక్షల గ్యాలన్లు నీటి సామర్థ్యం (898.24 మీటర్లు). నిల్వ సామర్థ్యం 4,258.98 లక్షల గ్యాలన్లు. ప్రస్తుత నిల్వ 3,739.05 లక్షల గ్యాలన్లు. కొండపై ఉన్న ఐదు జలాశయాలు కలిపి 14,304.49 లక్షల గ్యాలన్ల నీటి సామర్థ్యం ఉంటుంది. అయితే ఈ ఐదు జలాశయాలు పూర్తిస్థాయిలో 12, 886,49లక్షల గ్యాలన్ల నీటితో కళకళ లాడుతున్నాయి. రానున్న ఏడునెలల వరకు నీటిసమస్య తలెత్తే అవకాశం లేదు. ఇక తెలుగుగంగ నుంచి కూడా తిరుమలకు 20లక్షల గ్యాలన్ల నీటిని సరపరా చేసుకుంటున్న టిటిడి అవసరాల మేరకు వినియోగించుకోంటోంది. జలాశయాలన్నీ నీటితో నిండటంతో టిటిడి అధికారులు కొంత సంతోషం వెలిబుస్తున్నారు. ఇంకా ఐదారు రోజులు బలమైన వానలు కురిస్తే అన్ని జలాశయాలు పూర్తిస్థాయిలో నిండితే ఏడాదివరకు నీటిసమస్య తలెత్తదనేది టిటిడి అధికారుల అభిప్రాయం.



కళాశాల వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

### అన్ని పరిశీలించారు... ప్రారంభానికి అనుమతిచ్చారు

## లాబ్స్ లేవని కలికిరి వెళ్ళమంటే ఎలా?

### స్కిట్ కళాశాలలో చేరిన విద్యార్థుల తల్లిదండ్రుల ఆవేదన

శ్రీకాళహస్తి, అక్టోబరు 24 ప్రభాతవార్త: శ్రీకాళహస్తిలోని జెయన్‌టియు అనంత శ్రీకాళహస్తీశ్వరాలయ ఇంజనీరింగ్ కళాశాలలో చేరిన విద్యార్థుల పరిస్థితి త్రిశంకు స్వర్గంగా మారింది. ఇక్కడ సుమారు ఏడేళ్ల పాటు మూతపడ్డ ఇంజనీరింగ్ కళాశాలను పునః ప్రారంభానికి అనంతపురంలోని జెయన్‌టియుకి అప్పగించుటకు సుమారు మూడు నెలల పాటు పరిశీలనలు జరిపారు. అంతా ఒకే అని నిర్ధారించారు. రెండవ కౌన్సెలింగ్‌లో విద్యార్థులకు ఆప్షన్ ఇచ్చారు. విద్యార్థులు 68 మంది ఇక్కడ చేరటానికి ముందుకు వచ్చారు. వీరిలో 40 మంది చేరారు. వారిలో 20 మంది బాలికలు, 20 మంది బాలురు ఉన్నారు. శుక్రవారం నుంచి ఇక్కడ చేరిన మొదటి సంవత్సరం తరగతులను ప్రారంభం కావాల్సి ఉంది. అయితే ఇక్కడ ప్రిన్సిపల్‌గా వచ్చిన అధికారి శుక్రవారం చల్లగా ఇక్కడ సరైన లాబ్స్ లేదు. కాబట్టి మీరందరూ కలికిరిలోని జెయన్‌టియు కళాశాలకు వెళ్ళాలని ప్రకటించటంతో తల్లిదండ్రులు ఖంగు తిన్నారు. ఇదేమి మా పిల్లలకు స్కిట్ అందుబాటులో ఉంటుందని భావించి చేర్పిస్తే ఇలా జరిగిందేమిటని లబోదిబో అంటున్నారు. సుమారు పాతికేళ్ళ పాటు శ్రీకాళహస్తీశ్వరాలయ దేవస్థానం పర్యవేక్షణలో సాగిన స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలను జెయన్‌టియుకు అప్పగిస్తూ ప్రభుత్వం జిఓ జారి చేసింది. ఉన్నత విద్యాశాఖ మండలి, జెయన్‌టియు నివేదికల ఆధారంగా జెఎన్‌టియు -అనంతపురంకు అప్పగించారు. ఇక మీదట జెఎన్‌టియుఏ-శ్రీకాళహస్తీశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పేరుతో పిలువబడుతుందని పేర్కొన్నారు.

### శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి

# మూడు ముక్కలాట!

- ఎవరికి వారు ప్రమాణ స్వీకారాలు
- నవ్వుకుంటున్న జనం
- 26న జనసేన సమావేశం

శ్రీకాళహస్తి, అక్టోబరు 24 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వంలో నామినేట్ చేసిన శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారాలు మూడు ముక్కలాటగా మారింది. సాధారణంగా పాలకమండలి నియమించినపుడు ఒకేసారి ప్రమాణ స్వీకారాలు చేయటం జరుగుతుంది. ఎవరైనా అనివార్య కారణాలతో రాలేకపోతే తరువాత ప్రమాణం చేయటం జరుగుతుంది. అయితే శ్రీకాళహస్తీశ్వరాలయానికి నియమించిన ధర్మకర్తల మండలిలో తెలుగుదేశం, బిజెపి, జనసేనలకు అవకాశం కల్పించారు. అయితే శుక్రవారం చోటు చేసుకున్న ప్రమాణ స్వీకారాలకు సంబంధించి పరిశీలిస్తే ఇదేమీ చోద్యం అని పరిశీలకులు ముక్కున వేలేసుకుంటున్నారు.

శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన సభ్యుల ప్రమాణ స్వీకారాల మహోత్సవాలు ఎవరి తిథి ప్రకారం వారు ప్రమాణ స్వీకారాలు చేయటానికి నిర్ణయించుకున్నారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం 7గంటలకు బిజెపి సభ్యురాలు కోలా విశాలాక్షి ప్రమాణ స్వీకారం చేసారు. కాగా తెలుగుదేశం పార్టీకి చెందిన వారు వారి పేర్ల ప్రకారం తిథి మేరకు శుక్రవారం సాయంత్రం 5గంటలకు శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సారథ్యంలో ప్రమాణ స్వీకారం నిర్వహించారు. కాగా జనసేన పార్టీ తరఫున చైర్మన్‌గా ప్రకటించిన కొట్టేసాయి తన పేరు బలం ప్రకారం ఈ నెల 26న ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలిపారు. నవంబర్ 3న ఇతర ప్రాంతాలవారు, తెలంగాణాకు చెందిన వారు వచ్చేనెల 10వ తేది ప్రమాణ స్వీకారం చేయటానికి నిర్ణయించినట్లు సమాచారం.

### కూటమిలో విభేదాల్లేవు: ఎమ్మెల్యే



శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారాల్లో తేడాలు విభేదాల్లేవని శాసన సభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి స్పష్టం చేసారు. శుక్రవారం సాయంత్రం విలేకరుల సమావేశంలో ఆయన స్పష్టం చేసారు. ఎవరి జన్మదిన తేదీలు, తిథుల ప్రకారం ప్రమాణాలు చేస్తున్నారని, అయితే ఈ నెల 26న అందరం కలసి చైర్మన్‌ను ఎన్నుకుంటారని వివరణ ఇచ్చారు. పేరు బలాల ప్రకారం ప్రమాణం చేసుకున్నంత మాత్రాన విభేదాలున్నట్లా? అని ప్రశ్నించారు.

## భోళాశంకరుని అభిషేకం టిక్కెట్లపై ఆంక్షలెందుకు?

### ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్



శ్రీకాళహస్తి, అక్టోబరు 24 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే అభిషేక సేవలకు సంబంధించిన టిక్కెట్లుపై ఆంక్షలెందుకని మాజీ ధర్మకర్తల మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రశ్నించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఒక వేళ అభిషేకం టిక్కెట్లును ఆన్‌లైన్‌లోనే బుక్ చేసుకోవాలన్నపుడు కోట్లు వెచ్చించి ఎందుకు టిక్కెట్ కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఆన్‌లైన్‌లో ఏర్పాటుకు తాము వ్యతిరేకించటం లేదని అలాగే ఆఫ్‌లైన్‌లో కూడా అవకాశం కల్పించాలని కోరారు. ఈ సమస్యపై శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి స్పందించాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు, పాలకులు స్పందించి నిర్ణయాలు తీసుకుంటే బాగుంటుందన్నారు. మూడో కాల అబిషేకాన్ని కూడా భక్తులకు అవకాశం కల్పించాలని శ్రీనివాసులు కోరారు.

## గుల్బర్గా- బెంగళూరు మధ్య ప్రత్యేక రైళ్లు

గుంతకల్లు రైల్వే, అక్టోబరు 24 ప్రభాతవార్త: ప్రస్తుత పండుగల సీజన్‌లో ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వేశాఖ రాయలసీమ జిల్లాల మీదుగా ప్రస్తుతం నడుపుతున్న గుల్బర్గా నుంచి బెంగళూరు కంటోన్మెంట్‌కు ప్రత్యేక రైలు సర్వీసులను నేటి నుంచి మరికొన్ని రోజుల పాటు నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. బెంగళూరు కంటోన్మెంట్ నుంచి గుల్బర్గా వెళ్ళే నెంబర్ వెళ్ళే నెంబర్ 06203 ప్రత్యేక రైలు ఈనెల 25న శనివారం బెంగళూరు కంటోన్మెంట్ నుంచి బయలుదేరి గుల్బర్గా వెళుతుంది. గుల్బర్గా నుంచి యశ్వంతపూర్ వెళ్ళే నెంబర్ 06204 ఎక్స్‌ప్రెస్ ఈనెల 26 ఆదివారం గుల్బర్గా నుంచి బయలుదేరి యశ్వంతపూర్ వెళుతుంది. బెంగళూరు కంటోన్మెంట్ నుంచి గుల్బర్గా వెళ్ళే నెంబర్ 06207 ఎక్స్‌ప్రెస్ ఈనెల 27 సోమవారం బెంగళూరు నుంచి గుల్బర్గా వెళుతుంది. తిరుగు ప్రయాణంలో గుల్బర్గా నుంచి బెంగళూరు కంటోన్మెంట్ వెళ్ళే నెంబర్ 06208 ఎక్స్‌ప్రెస్ ఈనెల 28న మంగళవారం గుల్బర్గా నుంచి బయలుదేరుతుంది. బెంగళూరు కంటోన్మెంట్ నుంచి గుల్బర్గా వెళ్ళే నెంబర్ 06209 ఎక్స్‌ప్రెస్ ఈనెల 28న మంగళవారం బెంగళూరు కంటోన్మెంట్ నుంచి బయలుదేరుతుంది. తిరుగు ప్రయాణంలో గుల్బర్గా నుంచి బెంగళూరు కంటోన్మెంట్ వెళ్ళే నెంబర్ 06210 ఎక్స్‌ప్రెస్ ఈనెల 29న బుధవారం గుల్బర్గా నుంచి బెంగళూరు కంటోన్మెంట్‌కు బయలుదేరుతుంది. ఈ రైళ్ల మార్గమధ్యంలో యలహంక, హిందూపురం, ధర్మవరం, అనంతపురం, గుంతకల్లు, ఆదోని, మంత్రాలయం, రాయచూరు, క్రిష్టా, యాద్గీర్, వాడి, షాహ్బద్ స్టేషన్లలో నిలుస్తాయి.

24-9-TERA PAGE 8.qxd:24-9-TERA PAGE 8.qxd 1/1/02 6:07 AM Page 1



# 'మోగ్లీ' మంచి విజయాన్ని అందుకోవాలని కోరుకుంటున్నా సాంగ్ ఈవెంట్‌లో కీరవాణి



రోషన్ కనకాల, సాక్షి మడోల్కర్, సందీప్ రాజ్, టిజి విశ్వ ప్రసాద్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, మోగ్లీ 2025 ఫస్ట్ సింగిల్ సయ్యారే రిలీజ్‌బబుల్గమ్ తో సక్సెస్ ఫుల్ డెబ్యు చేసిన యంగ్ హీరో రోషన్ కనకాల తన సెకండ్ మూవీ 'మోగ్లీ 2025' తో వస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత, కలర్ ఫోటో ఫేమ్ సందీప్ రాజ్ దర్శకత్వంలో, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించిన మోగ్లీ 2025 అడవి నేపథ్యంలో యూనిక్ రొమాంటిక్ యాక్షన్ డ్రామా. ఈ సినిమా గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. మేకర్స్ ఫస్ట్ సింగిల్ సయ్యారేను విడుదల చేసి మ్యూజిక్ జర్నీ ప్రారంభించారు. కాల భైరవ అందమైన ఆర్కెస్ట్రేషన్‌తో అద్భుతమైన ట్యూన్ ను కంపోజ్ చేశారు. ఆస్కార్ విన్నర్ చంద్ర బోస్ హార్ట్ టచ్చింగ్ లిరిక్స్ అందించారు. ఈ పాట చెవిటి, మూగ అమ్మాయి, సౌండ్ నిరోధించే డివైజ్ ని ధరించి తన వినికిడి సామర్థ్యాన్ని త్యాగం చేయడానికి నిర్ణయించుకున్న అబ్బాయి చుట్టూ తిరుగుతుంది. ఎమోషనల్ అతను ఆమెకు ఒక లేఖ రాస్తాడు, ఆమెను ప్రేమిస్తానని ప్రామిస్ చేస్తాడు. ఐశ్వర్య దారురితో కలసి కాల భైరవ స్వయంగా ఈ పాటకు సోల్ ఫుల్ వోకల్స్ అందించాడు. రోషన్ కనకాల మెచ్యూర్ పెర్ఫార్మెన్స్‌తో ఆకట్టుకున్నాడు. సాక్షి మడోల్కర్‌తో అతని ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ ఎట్రాక్టివ్‌గా వుంది. అద్భుతమైన కంపోజిషన్, అర్థవంతమైన సాహిత్యం, సోల్‌ఫుల్ వోకల్స్‌తో సయ్యారే సాంగ్ సినిమా మ్యూజిక్ జర్నీకి పర్ఫెక్ట్ బిగినింగ్. ఈ సినిమాలో బండి సరోజ్ కుమార్ విలన్ పాత్రలో నటించగా, హర్ష చెముడు కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రానికి రామ మారుతి ఎం సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. స్క్రీన్ ప్లేను రామమారుతి ఎం, రాధాకృష్ణ రెడ్డి రాశారు. కోదాటి పవన్ కళ్యాణ్ ఎడిటర్‌గా, కిరణ్ మామిడి ఆర్ట్ డైరెక్టర్‌గా, నటరాజ్ మాదిగొండ యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ అందిస్తున్నారు. మోగ్లీ 2025 డిసెంబర్ 12న థియేటర్లలో విడుదల కానుంది. సాంగ్‌లాంచ్ ఈవెంట్‌లో ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి మాట్లాడుతూ, కలర్ ఫోటో తర్వాత వచ్చిన అతి పెద్ద నిశ్శబ్దాన్ని శబ్దంగా మార్చబోతున్న సందీప్‌కి శుభాకాంక్షలు. విశ్వప్రసాద్ నాకు చిరకాల మిత్రులు. కాలభైరవ మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని నాకు ఎప్పుడూ ఉంటుంది. కానీ ఈ వేడుకకి సుమతో ఉన్న ఆత్మీయ అనుబంధంతో రోషన్‌ని ఆశీర్వదించ డానికి వచ్చాను. సయ్యారే పాట చాలా బాగుంది. టీమ్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ, . రోషన్ తొలి సినిమా బబుల్ గమ్ మేం ప్రజెంట్ చేశాము. ఆ సమయంలోనే రోషన్ తో కలిసి మరో ప్రాజెక్ట్ చేయాలని అనుకున్నాము. ఈ సినిమా చాలా పెద్ద స్పాన్‌వుంటుంది. కంట్రోల్ బడ్జెట్లో క్వాలిటీ ఏమాత్రం మిస్ అవకుండా పెద్ద స్పాన్‌లో తీసిన సినిమా ఇది. ఫారెస్ట్ బ్యాక్ డ్రాప్ లో ఉండే లవ్ స్టోరీ ఇది. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది. హీరో రోషన్ కనకాల మాట్లాడుతూ, మీడియా మిత్రులకు నమస్కారం. మా ఈవెంట్‌కి ముఖ్య అతిథిగా విచ్చేసిన కీరవాణికి ధన్యవాదాలు. ఆయన మా సాంగ్‌ని లంచ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. విశ్వ ప్రసాద్‌ఈ సినిమాని ఎక్కడ తగ్గకుండా చాలా ఘనంగా నిర్మించారు. మాకు సపోర్ట్ చేసిన ఆయనకి కృతజ్ఞతలు. కాలభైరవ ఈ పాటని చాలా ప్రేమతో కసితో చేశాడు. సందీప్ కాలభైరవ కాంబినేషన్ ఐదేళ్ల తర్వాత వస్తుంది. .చంద్రబోస్ తన లిరిక్స్ తో సినిమాకి పాటకి ప్రాణం పోశారు. సందీప్ అద్భుతంగా తీశారు. సాక్షి చాలా నేచురల్‌గా పెర్ఫామ్ చేసింది. హర్ష నేను మా ఇద్దరి కెమిస్ట్రీ అద్భుతంగా ఉండబోతుంది. ఈ సినిమాలో చాలా ఇంపార్టెంట్ రోల్ ప్లే చేసిన బండి సరోజ్‌కి ధన్యవాదాలు. డిసెంబర్ 12న సినిమా రిలీజ్ అవుతుంది. మీరు అంతా సినిమాని ప్రేమిస్తారని కోరుకుంటున్నాను. హీరోయిన్ సాక్షి మాట్లాడుతూ, మీ అందరిని కలుసుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఇది నా ఫస్ట్ సినిమా. నా లైఫ్ లో మెమొరబుల్ డే. ఇది నా డ్రీమ్ ప్రాజెక్ట్. సయ్యారే పాట నా మనసుకు చాలా దగ్గర అయింది. మా డైరెక్టర్‌కి, నిర్మాత విశ్వప్రసాద్‌కి హీరో రోషన్‌కి థాంక్యూ సో మచ్.




# 'అఖండ2' బ్లాస్టింగ్ రోర్.. మరో గ్లింప్స్ రిలీజ్

గాడ్ ఆఫ్ ది మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను పవర్ ఫుల్ కొలాబరేషన్ లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ డివైన్ యాక్షన్ ఎక్స్‌ట్రావగాంజా 'అఖండ 2: తాండవం'. ఇది వారి సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ అఖండకు సీక్వెల్. రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఎం తేజస్విని నందమూరి సగర్వంగా చిత్రాన్ని సమర్పిస్తున్నారు.



ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్స్ ద్వారా లెజెండ్ అఖండ పాత్రను పరిచయం చేసిన ఫస్ట్ టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఇప్పుడు బాలకృష్ణ మరో పాత్రను పరిచయం చేయడానికి మేకర్స్ అఖండ 2: బ్లాస్టింగ్ రోర్ టైటిల్ తో మరో ఎలక్ట్రిఫైయింగ్ గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఈ వీడియోలో బాలకృష్ణ పూర్తి స్థాయి మాస్ అవతార్‌లో హైవోల్టేజ్ యాక్షన్‌తో అదరగొట్టారు. బోయపాటి శ్రీను తన సిగ్నేచర్ స్టైల్‌లో బాలయ్యని లార్జర్ దెన్ లైఫ్ మూమెంట్స్‌తో అద్భుతంగా ప్రజెంట్ చేశారు. బాలయ్య గర్జన సింహంలా వినిపించగా, ఆయన డైలాగ్ డెలివరీ, యాక్షన్ బ్లాక్స్ అదిరిపోయాయి. చివర్లో ఆయనకాలు మోపగానే గుర్రాలు భయంతో దూకడం పక్కా మాస్ ఎలివేషన్. "సౌండ్ కంట్రోల్‌లో పెట్టుకో. ఏ సౌండ్‌కి నవ్వుతానో, ఏ సౌండ్‌కి నరుకుతానో నాకే తెలియదు. ఊహకి కూడా అందదు అని బాలకృష్ణ చెప్పిన డైలాగు గూజ్ బంప్స్ తెప్పించింది. రామ్‌లక్ష్మణ్ మాస్టర్‌ల యాక్షన్ కొరియోగ్రఫీ అద్భుతంగా ఉండగా, ఎస్.థమన్ అందించిన బిజిఎమ్ పవర్‌ఫుల్‌గా ఉంది. విజువల్స్, ప్రొడక్షన్ వాల్యూస్ అత్యున్నత స్థాయిలో వున్నాయి. ఈ కొత్త టీజర్‌తో, అఖండ 2: తాండవం కోసం అంచనాలు మరింత పెరిగాయి. ఈ చిత్రంలో సంయుక్త ముఖ్యపాత్రలో నటిస్తున్నారు. ఆది పినిశెట్టి ఓ పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. హర్షాలి మల్హోత్రా కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రానికి సి.రాంప్రసాద్, సంతోష్‌సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, తమ్మిరాజు ఎడిటర్. ఎఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్. పవర్ ఫుల్ టీం, భారీ అంచనాలతో రూపొందుతున్న 'అఖండ 2:తాండవం' డివైన్ యాక్షన్ ఎక్స్‌ట్రావగాంజాగా అలరించబోతోంది. అఖండ 2: తాండవం డిసెంబర్ 5, 2025న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. నటీనటులు: గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, సంయుక్త, ఆది పినిశెట్టి, హర్షాలి మల్హోత్రాసాంకేతిక సిబ్బంది:రచన, దర్శకత్వం: బోయపాటి శ్రీను, నిర్మాతలు: రామ్ ఆచంట, గోపి ఆచంటబ్యానర్: 14 రీల్స్ ప్లస్, సమర్పణ: ఎం తేజస్విని నందమూరి, సంగీతం: థమన్ ఎస్, డిఒపి: ది రాంప్రసాద్, సంతోష్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కోటి పరుచూరి, ఆర్ట్: ఏఎస్ ప్రకాష్, ఎడిటర్: తమ్మిరాజు, ఫైట్స్: రామ్‌లక్ష్మణ్, పిఆర్ఒ వంశీశేఖర్, మార్కెటింగ్: ఫస్ట్ షో .

# 'సంతాన ప్రాప్తిరస్తు'
## చాందినీ చౌదరి బర్త్‌డే పోస్టర్ రిలీజ్



యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ "సంతాన ప్రాప్తిరస్తు" మూవీ నుంచి యంగ్ టాలెంటెడ్ హీరోయిన్ చాందినీ చౌదరి బర్త్ డే పోస్టర్ రిలీజ్, నవంబర్ 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతున్న సినిమాకలర్ ఫోటో, గామి వంటి పలు హిట్ చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది యంగ్ టాలెంటెడ్ హీరోయిన్ చాందినీ చౌదరి. ఆమె హీరోయిన్‌గా నటిస్తున్న కొత్త మూవీ "సంతాన ప్రాప్తిరస్తు" యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో కళ్యాణి ఒరుగంటి అనే క్యారెక్టర్ లో చాందినీ ఆకట్టుకోనుంది. ఈరోజు చాందినీ చౌదరి పుట్టినరోజు సందర్భంగా బర్త్ డే విశెస్ చెబుతూ ఓ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్. పెళ్లి కూతురిగా ముస్తాబైన చాందినీ స్టిల్ తో డిజైన్ చేసిన ఈ పోస్టర్ ఆకట్టుకుంటోంది. విక్రాంత్ హీరోగా నటిస్తున్న "సంతాన ప్రాప్తిరస్తు" సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే అందించారు. "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా నవంబర్ 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. నటీనటులు: విక్రాంత్, చాందినీ చౌదరి, వెన్నెలకిషోర్, తరుణ్ భాస్కర్, అభినవ్‌గోమటం, మురళీధర్‌గౌడ్, హర్షవర్ధన్, బిందు చంద్రమోళి, జీవన్‌కుమార్, సత్యకృష్ణ, తాగుబోతు రమేష్, అభయ్ బేతిగంటి, కిరీటి, అనీల్‌గీల, సద్దాం తదితరులు. టెక్నికల్ టీమ్ డైరెక్టర్: సంజీవ్‌రెడ్డి ప్రొడ్యూసర్స్ మధుర శ్రీధర్ రెడ్డి, నిర్విహరిప్రసాద్ రెడ్డిస్టోరీ, స్క్రీన్ ప్లే సంజీవ్ రెడ్డి, షేక్ దావూద్, మ్యూజిక్ డైరెక్టర్ సునీల్ కశ్యప్, బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ అజయ్ అరసాడ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఎ మధుసూదన్ రెడ్డి, సినిమాటోగ్రఫీ, మహిరెడ్డి పండుగుల డైలాగ్స్ కళ్యాణ్ రాఘవ్‌కొరియోగ్రాఫర్ లక్ష్మీ కాళహస్తి కాస్ట్యూమ్ డిజైనర్స్ అశ్వత్ భైరి, కె ప్రతిభ రెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్ శివకుమార్ మచ్చడిజిటల్ హౌస్‌ఫుల్ డిజిటల్ మార్కెటింగ్, ప్రమోషన్స్ కన్సల్టెంట్, విష్ణు కోమల్ల, లిరికల్ కంపోజిషన్ రైట్ క్లిక్ స్టూడియో.

# శ్రీలంకలో 'పెద్ది' సాంగ్ షూటింగ్


మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, జాన్వీకపూర్ 'పెద్ది' శ్రీలంకలో సాంగ్ షూటింగ్
మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హైలీ యాంటిసిపేటెడ్ రూరల్ యాక్షన్ డ్రామా 'పెద్ది' చిత్రీకరణ శరవేగంగా కొనసాగుతోంది. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ ప్రతిష్టాత్మకంగా సమర్పిస్తున్నాయి. తాజాగా రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సానా, యూనిట్ సభ్యులు నెక్స్ షెడ్యూల్ కోసం శ్రీలంకకు బయలుదేరారు. రేపటి నుంచి ప్రారంభమయ్యే ఈ షెడ్యూల్‌లో అందమైన ప్రదేశాల్లో రామ్ చరణ్ – జాన్వీ కపూర్‌లపై ఒక అద్భుతమైన పాటను చిత్రీకరించనున్నారు. ఆస్కార్ అవార్డు విజేత ఏ.ఆర్. రహమాన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. బుచ్చిబాబు సానా అత్యంత ప్రెస్టీజియస్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో రామ్ చరణ్‌ను పూర్తిగా కొత్త లుక్‌లో, ఇప్పటివరకూ ఎన్నడూ చూడని గెటప్‌లతో ప్రజెంట్ చేస్తున్నారు. రామ్‌చరణ్ ఈ పాత్ర కోసం కంప్లీట్ మేకోవర్స్ అవుతూ హై ఆక్టేన్ స్టంట్స్ చేయబోతున్నారు. కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ కీలక పాత్రలో నటిస్తుండగా, జగపతిబాబు, దివ్యేందు శర్మా ముఖ్యపాత్రల్లో కనిపించనున్నారు. టాప్ టెక్నీషియన్లు ఈ ప్రాజెక్ట్ కోసం పనిచేస్తున్నారు. సినిమాటోగ్రఫీ ఆర్.రత్నవేలు, నేషనల్ అవార్డు విన్నర్ నవీన్ నూలి ఎడిటర్, పెద్ది చిత్రం 2026 మార్చి 27న పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కి సిద్ధమవుతోంది.
తారాగణం: గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్, జాన్వీకపూర్, శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందుశర్మ
సాంకేతిక సిబ్బంది:రచన, దర్శకత్వం: బుచ్చిబాబు సాన
సమర్పణ: మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్: వృద్ధి సినిమాస్
నిర్మాత: వెంకట సతీష్ కిలారు, సహ నిర్మాత ఇషాన్ సక్సేనా, సంగీతం: ఏఆర్ రెహమాన్ డిఒపి: ఆర్ రత్నవేలు, ప్రొడక్షన్ డిజైన్: అవినాష్ కొల్లా, ఎడిటర్: నవీన్ నూలి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: వి.వై.ప్రవీణ్ కుమార్‌మార్కెటింగ్: ఫస్ట్ షో, పిఆర్ఓ: వంశీశేఖర్ .



# 'స్కై' సినిమా నుండి లిరికల్ సాంగ్ రిలీజ్



ఫీల్ గుడ్ రొమాంటిక్ ఎంటర్ టైనర్ 'స్కై'సినిమా నుంచి 'పోయేకాలం నీకు' లిరికల్ సాంగ్ రిలీజ్, త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతున్న మూవీ మురళీ కృష్ణంరాజు, శృతి శెట్టి, ఆనంద్ ప్రధాన పాత్రల్లో వేలార్ ఎంటర్ టైన్ మెంట్ స్టూడియోస్ బ్యానర్ పై నాగిరెడ్డి గుంటక, శ్రీలక్ష్మి గుంటక, మురళీ కృష్ణంరాజు, పృథ్వీ పెరిచర్ల నిర్మిస్తున్న సినిమా "స్కై". పృథ్వీ పెరిచర్ల దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంతో శివ ప్రసాద్ అనే కొత్త మ్యూజిక్ డైరెక్టర్ ఇండస్ట్రీకి పరిచయమవుతున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటున్న "స్కై" సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. తాజాగా ఈ చిత్రం నుంచి 'పోయేకాలం నీకు..' అనే లిరికల్ సాంగ్ ను రిలీజ్ చేశారు. ఈ పాటకు పృథ్వీ పెరిచెర్ల లిరిక్స్ రాయగా, యదు కృష్ణన్, వల్లవన్ పాడారు. శివప్రసాద్ క్యాచీ ట్యూన్ తో కంపోజ్ చేశారు. 'పోయేకాలం నీకు..' పాట ఎలా ఉందో చూస్తే 'పోయేకాలం నీకు ముందుందని చెబుతుంటే, సచ్చిపోతున్నారు వినవే వినను అంటుంటే, రాంగే రైటై పోదని చెబుతూ నేను ఉంటున్నా, రైటే రైటంటు వేగంగా నువ్వు పోతున్నావ్, నీకోసం పోరి వస్తుంటే పో పో పొమ్మని తరిమేశావ్, చాల్లే నీకు నా గొడవే, ఎందుకు లే నన్ను వదిలేసెయ్. అంటూ సాగుతుంది పాట. "స్కై" చిత్రం నుంచి ఇప్పటికే రిలీజ్ చేసిన 'తపనే తెలుపగ.' సాంగ్ ప్రేక్షకాదరణ పొంది మిలియన్ వ్యూస్ రీచ్ అయింది, ఇప్పుడు ఈ పోయేకాలం నీకు.. సాంగ్‌కు కూడా మంచి రెస్పాన్స్ వస్తుందని మేకర్స్ భావిస్తున్నారు. నటీనటులు మురళీ కృష్ణంరాజు, శృతి శెట్టి, ఆనంద్ భారతి, రాకేశ్ మాస్టర్, ఎంఎస్, కేఎల్ కే మణి బమ్మ, తదితరులు. టెక్నికల్ టీమ్: బ్యానర్ వేలార్ ఎంటర్‌టైన్‌మెంట్ స్టూడియోస్ స్క్రీన్ ప్లే, డైరెక్షన్ పృథ్వీ పెరిచెర్ల డీవోపీ రసూల్ ఎల్లోర్ తదితరులు.



రామ్ చరణ్, ఉపాసన కామినేని కొణిదెల వారి జీవితంలో మరో అందమైన అధ్యాయాన్ని ఆరంభించారు. ఈ జంట రెండోసారి తల్లిదండ్రులు కానున్నారు. త్వరలో ట్విన్స్‌కు (కవలలు) జన్మనివ్వనున్నారు. ఒక క్యూట్ వీడియోను పోస్ట్ చేసిన ఉపాసన.. ఈ దీపావళి మా జీవితంలో డబుల్ సెలబ్రేషన్, డబుల్ లవ్, డబుల్ బ్లెసింగ్స్‌తో ఆనందాన్ని రెట్టింపు చేసిందని ఈ గుడ్‌న్యూస్‌ను షేర్ చేశారు. ఉపాసన బేబీషవర్ వేడుక అద్భుతంగా జరిగింది. ప్రేమ, ఆనందం, కుటుంబ స్నేహం నిండిన ఆ క్షణాలు మెమరబుల్‌గా నిలిచాయి. బేబీ షవర్ వేడుక కుటుంబం, స్నేహితులు, సన్నిహిత వాతావరణంలో కన్నుల పండగలా జరిగింది. మెగాస్టార్ చిరంజీవి, నాగార్జున, వరుణ్ తేజ్ వంటి ప్రముఖులు ఈ వేడుకకు హాజరై తమ ఆశీర్వాదాలను అందించారు. ఉపాసన, రామ్‌చరణ్ కూమార్తె క్లిన్ కారా కొణిదెల జూన్ 20, 2023న జన్మించింది. ఇది వారి జీవితాల్లో ఒక కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. ఆమె పుట్టినప్పటి నుండి ఈ జంట తల్లిదండ్రుల గురించి, అది వారి బంధాన్ని ఎలా మరింతగా పెంచిందో, వారి జీవితాలకు కొత్త అర్థాన్ని జోడించిందో చెప్పారు. ఇప్పుడు కవలలు రాబోతున్నందున ఈ జంట తమ కుటుంబంలోకి ఇద్దరు కొత్త సభ్యులను స్వాగతించడానికి ఉత్సాహంగా ఉన్నారు. అభిమానులు కూడా ఈ కొత్త సంతోషాన్ని ఎంతో ఉత్సాహంగా స్వాగతిస్తున్నారు.

# త్వరలో ట్విన్స్‌కు జన్మనివ్వనున్న రామ్‌చరణ్ దంపతులు..

# ప్రొడక్షన్ నం.3లో హీరోయిన్‌గా నయన సారిక




కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీ విష్ణు, యదునాథ్ మారుతీ రావు, సుమంత్ నాయుడు .
ప్రొడక్షన్ నంబర్ 3 లో హీరోయిన్‌గా నయన్ సారిక
కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీ విష్ణు యూనిక్ అండ్ ఎక్సయిటింగ్ సబ్జెక్ట్స్ చేస్తూ ప్రతి సినిమాతో ప్రేక్షలకు అద్భుతమైన ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తున్నారు. ప్రస్తుతం కొత్త దర్శకుడు యదునాథ్ మారుతీ రావు దర్శకత్వంలో క్రేజీ ఎంటర్టైనర్ చేస్తున్నారు.
ఈ చిత్రాన్ని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నంబర్3గా సుమంత్ నాయుడు జి నిర్మిస్తుండగా హేమ షాలిని ఈ చిత్రాన్ని సమర్పిస్తారు, సుబ్రహ్మణ్యం నాయుడు జి, రామాచారి ఎంసహ నిర్మాతలు.
ఈ చిత్రం సక్సెస్ ఫుల్ హీరో శ్రీవిష్ణు సరసన నయన్‌సారిక హీరోయిన్‌గా నటించనున్నారని మేకర్స్ అనౌన్స్ చేశారు. ఆమెకు బర్త్ డే విషెష్ అందిస్తూ ఒక స్పెషల్ వీడియోని రివిల్ చేశారు. ఈ వీడియో చాలా ఎంటర్టైనింగ్‌గా వుంది.
ఈ చిత్రం ఒంగోలు పట్టణం నేపథ్యంలో సాగనుంది. ఈ క్రేజీ ఎంటర్‌టైనర్‌లో శ్రీవిష్ణు హిలేరియస్ క్యారెక్టర్‌లో కనిపిస్తారు. తన సిగ్నేచర్ చార్మ్‌తో అలరించనున్నారు.
ఈ చిత్రంలో సత్య, బ్రహ్మాజీ, ప్రవీణ్, శ్రీకాంత్ అయ్యంగార్, గోపరాజు రమణ, ప్రమోదిని కీలక పాత్రల్లో నటించారు. స్టార్ టెక్నిషియన్స్ ఈసినిమాని పని చేస్తున్నారు. సాయి శ్రీరామ్, డీవోపీ కాగా రధన్ సంగీతం సమకూరుస్తారు. ఎ రామాంజనేయులు ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తారు.
తారాగణం: శ్రీవిష్ణు, నయన్ సారిక, సత్య, బ్రహ్మాజీ, ప్రవీణ్, శ్రీకాంత్ అయ్యంగార్, గోపరాజు రమణ, ప్రమోదిని, సాంకేతిక సిబ్బంది:
రచన, దర్శకత్వం: యదునాథ్, మారుతీరావు,
ప్రొడక్షన్ హౌస్: శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్, నిర్మాత: సుమంత్ నాయుడు
జి.సహనిర్మాతలు: సుబ్రమణ్యం నాయుడు. జి.రామాచారి ఎం
డీవోపీ: సాయి శ్రీరామ్,
సంగీతం: రధన్, ఆర్ట్ డైరెక్టర్: ఎ.రామాంజనేయులు, లిరిక్స్: రామజోగయ్య శాస్త్రి, కొరియోగ్రఫీ: భాను మాస్టర్
పీఆర్వో: వంశీశేఖర్.

# ఓటమిపై అంతర్మథనం





## ఫీల్డింగ్‌తో భారత్ ఔట్

### రాహుల్, సిరాజ్, అక్షర్ భారీ తప్పిదాలు

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాతో ఆడిలైడ్ ఓవల్‌లో జరిగిన రెండో వన్డేలో భారత బ్యాటర్లు పేలవ ప్రదర్శన చేసి నిరాశపరిచినా, ఫీల్డింగ్ వైఫల్యాలు టీమిండియా పరాజయానికి ప్రధాన కారణంగా నిలిచాయి. ఓటమిపై బిసిసిఐ అంతర్మథనం చేస్తోంది. ఈ మ్యాచ్‌లో కీలక ఆటగాళ్లైన కెఎల్ రాహుల్, మహ్మద్ సిరాజ్, అక్షర్ పటేల్ వంటి సీనియర్లు చేసిన ఘోర తప్పిదాలు ఆసీస్‌కు అనుకూలంగా మారాయి. ఈ ముగ్గురు ఆటగాళ్లు చేజార్చిన కీలకమైన క్యాచ్‌లు, రన్‌అవుట్ వల్ల ఆస్ట్రేలియా విజయం సులభమై భారత్ సిరీస్ కోల్పోవడానికి కారణమైంది. ఆసిస్ లక్ష్య ఛేదనలో ఆ జట్టు టాప్ ఆర్డర్ బ్యాటర్ మ్యాథ్యూ షార్ట్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించాడు. అయితే, అతనికి భారత ఫీల్డర్ల నుండి పదే పదే లైఫ్ లభించింది. ఆసిస్ ఇన్నింగ్స్ 16వ ఓవర్‌లో నితీశ్ వేసిన బంతికి, పాయింట్ ఏరియాలో ఉన్న అక్షర్ పటేల్ మ్యాథ్యూ షార్ట్ క్యాచ్‌ను నేలపాలు చేశాడు. ఆ సమయంలో షార్ట్ కేవలం 24 రన్స్‌కే ఆడుతున్నాడు. ఒకవేళ ఆ క్యాచ్ పట్టుకుని ఉంటే, మ్యాచ్ భారత్ వైపు మొగ్గు చూపడానికి వీలుండేది. అలాగే సీనియర్లు కెఎల్ రాహుల్, మహ్మద్ సిరాజ్ కూడా ఫీల్డింగ్‌లో నిరాశపరిచారు. 29వ ఓవర్‌లో వాషింగ్టన్ సుందర్ బౌలింగ్‌లో మరోసారి మ్యాథ్యూ షార్ట్ అవుట్ అయ్యే అవకాశం వచ్చింది. పాయింట్ వద్ద నిలబడి ఉన్న సిరాజ్ ఇది చాలా సులభమైన క్యాచ్ అయినప్పటికీ దానిని చేజార్చాడు. ఈతప్పిదమే టీమిండియాకు భారీ నష్టాన్ని కలిగించింది. ఒకానొకసమయంలో మ్యాథ్యూ షార్ట్‌ను రన్‌అవుట్ చేసే అవకాశం కూడా భారత్‌కు వచ్చింది. మ్యాట్ రెన్‌షా మొదటి పరుగు తీస్తున్నప్పుడు అతనికి, షార్ట్‌కుమధ్య పరుగుల విషయంలో గందరగోళం ఏర్పడింది. కానీ రాహుల్ స్ట్రైకర్‌ఎండ్‌లో బంతిని సేకరించడానికి కూడా రాలేదు. దీంతో షార్ట్‌కు మరోలైఫ్ వచ్చింది. మ్యాథ్యూ, షార్ట్ (74) చివర్లో బ్యాటింగ్ చేసిన కొనోలి, ఓవెన్ ఈ అవకాశాలను పూర్తిగా సద్వినియోగం చేసుకున్నారు. ఫీల్డింగ్ మెరుగ్గా ఉండి ఉంటే, ఈ మ్యాచ్ ఫలితం భారత జట్టుకు అనుకూలంగా వచ్చే అవకాశం ఉండేది. ఇలా ఈ మ్యాచ్‌లో టీమ్ ఇండియా మొత్తం 3 క్యాచ్‌లు, ఒక రన్‌అవుట్‌ను చేజార్చింది.



## ఆసియా గేమ్స్‌లో..

# కబడ్డీ డబుల్ గోల్డ్

### టైక్వాండో, అథ్లెటిక్స్‌లో డబుల్ కాంస్యం

**న్యూఢిల్లీ:** ఆసియా యూత్ గేమ్స్‌లో భారత కబడ్డీ జట్లు స్వర్ణం, ట్రాక్ అండ్ ఫీల్డ్ మెరుపులు మెరిపించాయి. భారత కబడ్డీ జట్లు డబుల్ స్వర్ణాలు సాధించగా, టైక్వాండో మరియు అథ్లెటిక్స్ చారిత్రాత్మక పతకాలను జోడించాయి. ఈ రోజుతో 10 పతకాలతో (2 స్వర్ణాలు, 3 రజతాలు, మరియు 5 కాంస్యాలు)లతో భారత్ ముగించింది. మొత్తం పతకాల పట్టికలో ఐదవ స్థానానికి చేరుకుంది. కబడ్డీలో మహిళల, పురుషుల జట్లు స్వర్ణాలు సాధించాయి. బాలుర జట్టు ఉత్కంఠభరితమైన ఫైనల్‌లో ఇరాన్‌ను 35-32 తేడాతో ఓడించి గేమ్స్‌లో రెండు మ్యాచ్‌ల్లో రెండు విజయాలు సాధించింది. అలాగే బాలికల జట్టు ఆధిపత్య ప్రదర్శన చేసి, ఫైనల్‌లో ఇరాన్‌ను 75-21 తేడాతో ఓడించి టాప్ పోడియం ఫినిషింగ్‌ను కైవసం చేసుకుంది. మరోపక్క టైక్వాండో, అథ్లెటిక్స్ చారిత్రాత్మక పతకాలు లభించాయి. దేబాసిష్ దాస్ టైక్వాండోలో దేశం తరపున తొలి పతకాన్ని గెలుచుకుంది. బాలుర వ్యక్తిగత గుర్తింపు పొందిన పూమ్సే విభాగంలో కాంస్యం. ఆ తర్వాత వెంటనే, యశ్విని సింగ్, శివాంషు పటేల్ మిక్స్‌డ్ జోడీ మరో కాంస్య పతకాన్ని సాధించింది. ఇది భారతదేశం రెండవ టైక్వాండో పతకాన్ని నమోదు చేసింది. ట్రాక్‌లో బాలికల 100 మీటర్ల హర్డిల్స్‌లో శౌర్య అంబురే రజతం గెలుచుకుంది, 13.73 సెకన్లలో కొత్త వ్యక్తిగత ఉత్తమ సమయాన్ని నమోదు చేసింది, ఈ ఈవెంట్‌లో భారతదేశం తరపున రెండవ ట్రాక్ పతక విజేతగా నిలిచింది. ఫీల్డ్ ఈవెంట్లలో, జాస్మిన్ కౌర్ షాట్ పుట్‌లో 14.86 మీటర్ల వ్యక్తిగత ఉత్తమ త్రోతో కాంస్యం గెలుచుకుంది, ఈ పోటీలో భారత్ యొక్క మొట్టమొదటి ఫీల్డ్ పతకాన్ని సాధించింది.

## ఫ్రెంచ్ ఓపెన్‌లో రోహాన్-శివాని ఓటమి



**న్యూఢిల్లీ:** ఫ్రెంచ్ ఓపెన్‌లో భారత జట్టు నిరాశతో ప్రచారాన్ని ముగించింది. సెస్సన్ సెవిగ్నేలో జరిగిన మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో, రోహన్ కపూర్-గద్దె రుత్విక శివాని కూడా స్థానిక ఫేవరెట్‌లు థామ్ గిక్వెల్ మరియుడెల్ఫిన్ డెల్రూతో మూడు గేమ్‌ల పోరాటం తర్వాత నిష్క్రమించారు. భారత జంట మొదటి గేమ్‌ను 23 -21 తేడాతో గెలిచినా కానీ ఆ జోరును కొనసాగించలేకపోయింది. చివరికి 23-21, 8-21, 17-21 తేడాతో ఓడిపోయింది. టోర్నమెంట్‌లో ముందుగా ఓడిపోయిన భారత అగ్రశ్రేణి పురుషుల డబుల్స్ జోడీ చిరాగ్ శెట్టి-రాంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్ నిష్క్రమంచింది. అలాగే మహిళల సింగిల్స్ ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లో ప్రపంచ 2వ ర్యాంక్ క్రీడాకారిణి చైనాకు చెందిన వాంగ్ జియా చేతిలో ఓడిపోయి భారత షట్లర్ ఉన్నతి హుడా ఫ్రెంచ్ ఓపెన్ సూపర్ 750 నుండి నిష్క్రమించింది. 39 నిమిషాల పాటు జరిగిన పోటీలో 14-21, 11-21 తేడాతో ఓడిపోయిన 18 ఏళ్ల భారత క్రీడాకారిణి రెండవ సీడ్ క్రీడాకారిణి వేగం మరియు ఖచ్చితత్వాన్ని సమం చేయడం కష్టమైంది. మునుపటి రౌండ్లలో ఆశావహుల మెరుపులను ప్రదర్శించిన హుడా, వాంగ్‌యొక్క స్థిరమైన షాట్‌మేకింగ్, కోర్టు నియంత్ర ణకు వ్యతిరేకంగా పోరాడటంలో వైఫల్యం చెందింది. ఈ సంవత్సరం ప్రారం భంలో సింగపూర్ ఓపెన్‌లో జరిగిన మ్యాచ్ తర్వాత, వాంగ్ చేతిలో హుడా వరుసగా ఇది రెండో ఓటమి. ఈ మ్యాచ్‌లో ఒక గేమ్ గెలిచి, తదుపరి ఆ మ్యాచ్‌లో పరాజయం చెందింది.

## భారత్‌లో జరిగే హాకీ వరల్డ్‌కప్ నుంచి పాక్ ఔట్



**న్యూఢిల్లీ:** భారత్‌లో జరగనున్న జూనియర్ హాకీ వరల్డ్ కప్ నుంచి పాకిస్థాన్ వైదొలగినట్లు అంతర్జాతీయ హాకీ ఫెడరేషన్ ధృవీకరించింది. నవంబరు 28 నుంచి డిసెంబర్ 28వ తేదీ వరకు జూనియర్ హాకీ వరల్డ్‌కప్ జరగాల్సి ఉన్నది. /0258దేశంలోని చెన్నై, మధురై వేదికల్లో ఈ మ్యాచ్‌లు జరగనున్నాయి. అయితే పాకిస్థాన్ తప్పుకున్న నేపథ్యంలో ఆ స్థానంలో మరో జట్టును ప్రకటించనున్నట్లు హాకీ ఫెడరేషన్ పేర్కొన్నది. వాస్తవానికి టోర్నీలోని గ్రూప్ బీలో పాకిస్థాన్ ఉన్నది. ఆ గ్రూపులోనే భారత్, చిలీ, స్విట్జర్లాండ్ దేశాలు ఉన్నాయి. కాగా భారత్‌లో జరుగుతున్న టోర్నీల నుంచి పాకిస్థాన్ వైదొలగడం ఇదే రెండో సారి. గతంలో బీహార్‌లోని రాజ్‌గిర్‌లో జరిగిన పురుషుల ఆసియా కప్ తర్వాత పాకిస్తాన్ భారతదేశంలో ఇప్పుడు మరోసారి టోర్నీ నుండి తప్పుకుంది. ఇటీవల మెన్స్ ఆసియాకప్ నుంచి కూడా పాక్ టీమ్ తప్పుకున్నది. బీహార్‌లోని రాజ్‌గిర్‌లో ఆ టోర్నమెంట్ ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ ఏడవ తేదీ వరకు జరిగింది. పెహల్గామ్ ఉగ్రదాది తర్వాత రెండు దేశాల మధ్య క్రీడా సంబంధాలు బలహీనపడిన విషయం తెలిసిందే. జూనియర్ హాకీ వరల్డ్‌కప్ నుంచి పాకిస్థాన్ తప్పుకున్న విషయంపై తమకు సమాచారం లేదని హాకీ ఇండియా పేర్కొన్నది. కాగా పాకిస్తాన్ హాకీ సమాఖ్య కార్యదర్శి రాణా ముజాహిద్ ఈ నిర్ణయాన్ని ధృవీకరించారు. ఇటీవల జరిగిన ఆసియా కప్ క్రికెట్ ఈవెంట్ భారతదేశం పాకిస్తాన్ పట్ల తీవ్ర భావోద్వేగాలను కలిగి ఉందని నిరూపించిందన్నారు. అలాగే ఇటీవల జరిగిన క్రికెట్ మ్యాచ్‌ల్లో భారత్ ఆటగాళ్ళు మా ఆటగాళ్లతో కరచాలనం చేయలేదని పేరొకన్నారు. అంతేకాకుండా మొహ్సిన్ నఖ్వీ నుండి ట్రోఫీని స్వీకరించడానికి భారత్ నిరాకరించిందని చెప్పారు.

## వరల్డ్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్.. ప్రియా మాలిక్‌కు కాంస్యం



**న్యూఢిల్లీ:** ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ అండర్-23 విభాగంలో ప్రియా మాలిక్ పతకాన్ని దక్కించుకుంది. సెర్బియాలో జరిగిన 76 కిలోల కాంస్యంతో మహిళల ఫ్రీస్టైల్‌లో భారత పతకాల జాబితాను ప్రారంభించింది. అమెరికాకు చెందిన ఛాంపియన్ కైలీ వెల్కర్ చేతిలో తన తొలి రౌండ్ బౌట్‌ను కోల్పోయిన తర్వాత, ఆమె అద్భుతంగా పుంజుకుని కెనడాకు చెందిన నైలా బర్గెస్‌పై 10-0 తేడాతో తన రిపీచేజ్ బౌట్‌ను గెలుచుకుంది. ఆ తర్వాత, ఆమె కాంస్య పతక పోరులో మెక్సికోకు చెందిన ఎడ్నా జిమెనెజ్ విల్లాల్బాను 8-1 తేడాతో ఓడించి, అండర్ 20 వరల్డ్స్‌లో రజతం తర్వాత ఈ సంవత్సరంలో తన రెండవవయస్సు గ్రూప్ పతకాన్ని గెలుచుకుంది. మొత్తం మీద, ఈ ప్రియాకు ఇది ఆరవ ప్రపంచ పతకం. ఇప్పటికే ఆమె రెండు అండర్ 17 ప్రపంచ టైటిళ్లు, మూడు అండర్ 20 పతకాలు సాధించకగా, తాజాగా ఇప్పుడు ఒక అండర్ 23 పతకాన్ని కూడా కైవసం చేసుకుంది. ప్రియా ఈ సంవత్సరం సీనియర్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లలో కూడా పోటీ పడింది. కానీ పతకానికి ఒక్కటి మాత్రమే దూరంలో ఉంది.

# ఇవి కార్ల మార్కెట్‌లో లీడర్ 'బివైడి'

### టెస్లాను వెనక్కినెట్టేసిన చైనా సంస్థ



**న్యూఢిల్లీ, అక్టోబరు 24:** ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) గ్లోబల్ మార్కెట్‌లో పెను మార్పు చోటు చేసుకుంది. ఏళ్లుగా అగ్రగామిగా కొనసాగుతున్న అమెరికా దిగ్గజం టెస్లా ఆధిపత్యానికి తెర దించుతూ, చైనాకు చెందిన ఆటోమొబైల్ తయార్డీ సంస్థ బీవైడీ అమ్మకాల్లో నంబర్ 1 స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ ఏడాది తొలి తొమ్మిది నెలల గణాంకాలే ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. తాజాగా విడుదలైన వివరాల ప్రకారం, 2025 జనవరి నుంచి సెప్టెంబర్ వరకు బీవైడీ సుమారు 16.1 లక్షల ప్యూర్ ఎలక్ట్రిక్ వాహనాలను విక్రయించింది. ఇదే సమయంలో టెస్లా అమ్మకాలు 12.2 లక్షల యూనిట్లుగా నమోదయ్యాయి. దీంతో తన ప్రత్యర్థి కంటే బీవైడీ దాదాపు 3. 88లక్షల వాహనాల భారీ ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ఈ గణాంకాలతో ఈవీ మార్కెట్‌లో బీవైడీ తిరుగులేని శక్తిగా అవతరించింది. గతేడాది వాహనాల ఉత్పత్తిలో బీవైడీ స్వల్పంగా టెస్లాను అధిగమించింది. ఆ ఏడాది బీవైడీ 17.77 లక్షల వాహనాలను ఉత్పత్తి చేయగా, టెస్లా కంటే ఇది 4,500 యూనిట్లు మాత్రమే ఎక్కువ. అయితే, అమ్మకాల విషయంలో మాత్రం టెస్లానే ఆధిక్యంలో నిలిచింది. 2024లో టెస్లా 17.9 లక్షల కార్లను అమ్మగా, బీవైడీ 17.6 లక్షల యూనిట్లతో రెండో స్థానంతో సరిపెట్టుకుంది. కానీ 2025లో మాత్రం పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ప్రస్తుత అమ్మకాల సరళిని బట్టి చూస్తే, ఈ ఏడాది బీవైడీ 20 లక్షల యూనిట్ల విక్రయాల మైలురాయిని సులువుగా దాటుతుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మరోవైపు, టెస్లా ఈ మార్కును చేరాలంటే గత ఏడాది నాలుగో త్రైమాసికంతో పోలిస్తే ఈసారి తన అమ్మకాలను 50 శాతానికి పైగా పెంచుకోవాల్సి ఉంటుంది. ఇది టెస్లాకు పెద్ద సవాలుగా మారే అవకాశం ఉంది.

# ఆరురోజుల లాభాలకు బ్రేక్

### స్వల్ప నష్టాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ




**ముంబయి, అక్టోబరు 24:** ఆరురోజుల లాభాలకు ఈక్విటీమార్కెట్లలోబ్రేక్‌పడింది. సానుకూల దిశగానే మార్కెట్లుప్రారంభం అయినా చివరి వరకూ ఊగిసలాటనే కొనసాగింది. మెటల్, టెలికాం షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లు కూడా ఒత్తిడిలోనే ముగిసాయి. అంతర్జాతీయ పరిణామాలు, త్రైమాసిక ఫలితాలు, ఫెడ్‌రిజర్వు నిర్ణయాలు వంటివి భారీ ప్రభావంచూపించాయి. నిఫ్టీ 50సూచీ 96.25 పాయింట్లు నష్టంతో 25,795.15 పాయింట్లవద్దముగిసింది. బిఎస్‌ఇ సెన్సెక్స్ 344.52 పాయింట్లు క్షీణించి 84,211.88 వద్ద ముగిసింది. గడచిన ఆరు సెషన్లలోసెన్సెక్స్ 3.07శాతం, నిఫ్టీ 2.96శాతం లాభపడిన సంగతి తెలిసిందే. హిందూస్థాన్ యూనిలీవర్ 3.2, ఆదాని 1.65, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 1.41శాతం దిగజారాయి. మిడ్‌క్యాప్‌సూచీ 0.26శాతం, స్మాల్‌క్యాప్ సూచీలు 0.19శాతం క్షీణించాయి. మార్కెట్ల పరంగా బిఎస్‌ఇలో 1853 కంపెనీలు పెరిగితే 2323 కంపెనీల షేర్లుక్షీణించాయి. 169 కంపెనీలషేర్లు స్థిరంగా నిలిచాయి. ఇక మార్కెట్‌లో కాల్గేట్ పామోలివ్ 2.23శాతం, ఎల్ అండ్‌టి 0.28శాతం, సాగర్ సిమెంట్స్ 5.85 శాతం క్షీణించాయి. రెఫెక్స్ ఇండస్ట్రీస్ 2.59 శాతం పెరిగింది. పిటిసి ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ 13.48శాతంపెరిగింది. సౌత్ ఇండియా పేపర్‌మిల్స్ 16.14శాతం, క్రాంప్టన్ అండ్‌గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ 0.95శాతం పెరిగాయి. ఆదిత్యబిర్లా సన్‌లైన్ ఎఎంసి 2.14శాతం పెరిగింది. టిటాన్ ఇన్‌టెక్ ఐదు శాతం ఎగువ సర్క్యూట్‌లో ముగిసింది. ఇక గ్లోబల్‌మార్కెట్లపరంగాయూరోపియన్ మార్కెట్లు దిగువన ముగిసాయి. ఆసియా మార్కెట్లు కొంతమేర గరిష్ఠంగా కొనసాగాయి. ఈవారంలోనే ట్రంప్, జిన్‌పింగ్‌ల భేటీ ఉంటుందన్న ప్రకటనలతో ఆసియా మార్కెట్లు ఊపందుకున్నాయి. ఎస్‌అండ్‌పి 500 0.58శాతంపెరిగితే డౌజోన్స్ పారిశ్రామిక సగటు 144.20 పాయింట్లు పెరిగింది. నాస్‌డాక్ కాంపోజిట్ 0.89శాతం పెరిగినట్లు గణాంకాలు చెపుతున్నాయి. ఎన్వీడియా, బ్రాడ్‌కామ్, అమెజాన్‌ల నుంచి వీటికి మద్దతు లభించింది.

# సెబీ నిబంధనల అతిక్రమణ

### 13 సంస్థలు, వ్యక్తులపై బహిష్కరణ వేటు

**న్యూఢిల్లీ, అక్టోబరు 24:** స్టాక్ ఎక్స్ఛేంజిల నియంత్రణ సంస్థ సెబీ తాజాగా 13 సంస్థలు, వ్యక్తులను సెక్యూరిటీస్ ట్రేడింగ్‌నుంచి మూడేళ్లపాటు పాల్గొనకుండా ఆంక్షలు విధించింది. బహిరంగం చేయని సమాచారంతో ఫ్రంట్‌రన్నింగ్‌ట్రేడింగ్ నిర్వహించారన్న ఫిర్యాదుల ఆధారంగా ఉత్తర్వులు అమలు చేసారు. 2021 జనవరి నుంచి 2022 అక్టోబరువరకూ మూడు కుటుంబ ట్రస్టులు భారత్ కనైయలాల్ సేఠ్ కుటుంబట్రస్టు, రవి కనయ్యలాల్‌సేథ్ కుటుంబట్రస్టు, అర్జున్ విచక్షణాత్మక ట్రస్టులు ఈ లావాదేవీలు నిర్వహించాయని బిగ్‌క్లైయింట్‌గా ఈమూడు సంస్థలు సమిష్టిట్రేడింగ్ నిర్వహించాయి. విచారణలో సెబీ ఈ సంస్థలు ట్రేడింగ్ బిగ్‌క్లయింట్‌ట్యాగ్‌ను బహిరంగంగా లేని సమాచారంతోనిర్వహించి ట్రేడింగ్ యాక్సెస్‌చేసినట్లు విచారణలో తేలింది. ఈ ట్రేడింగ్ విధానంవల్ల సెబీ మౌలికసూత్రాలను ఉల్లంఘించినట్లయిందని సెబీ పేర్కొంది. శంకర్ తుకారామ్ వడాత్కర్, సాక్షి శంకర్ వడాత్కర్, దీపేష్ మెహతా, పియూష్ మెహతా మరికొందరు వారు సొంతపేర్లతో కాని లేదా హిందూ అవిభాజ్య కుటుంబాలు, వారి భార్యల పేరిట కానీ ట్రేడింగ్ నిర్వహించారని తేలింది. సెబీ చట్టంలోని సెక్షన్ 12ఎ(ఎ)(బి),(సి), (ఇ)తోపాటు పిఎఫ్‌యుటిపి చట్టంపరిధిలోని 3,4 అధికారణాల ప్రకారం వారు శిక్షార్హులేనని తేల్చింది. ఒక మధ్యవర్తి ఉద్యోగిద్వారా నాన్ పబ్లిక్ సమాచారం సాధించి ఈ సంస్థలతో అనుసంధానించారని సెబీకి ఫిర్యాదులు వెళ్లాయి. సెబీ విచారణలో 424 సార్లు ఇలా అవకత వకలకు పాల్పడి రెండుకోట్లమేర అనుచిత లబ్దిని పొందినట్లు గుర్తించింది. అంతకుముందు ఆరుగురు నిందితులు తమ కేసును 2024లో సెటిల్ చేసుకున్నారు. అలాగే ఆరునెలలపాటు మార్కెట్ బ్యాన్‌కూడా వీరిపై విధించారు. ఏంజెల్‌వన్ లిమిటెడ్ స్టాక్‌బ్రోకర్ ఎక్కువ ట్రేడింగ్ నిర్వహించింది. 21,64,500 రూపాయలు చెల్లించడం ద్వారా కొంతమేర బయటపడింది. అయితే మరో 13 మంది నిందితులను కూడా కొనుగోళ్లు, అమ్మకాల లావాదేవీలనుంచి బహిష్క రించింది. ఏడాది నుంచి మూడేళ్లపాటు ఈ ఉత్తర్వులు అమలులో ఉంటాయి.

# డాక్టర్ రెడ్డీస్ నికరలాభం 1437.2 కోట్లు

**ముంబయి, అక్టోబరు 24:** హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న మేజర్ ఫార్మాసంస్థ డాక్టర్ రెడ్డిల్యాబ్స్ రెండోత్రైమాసికంలో నికరలాభం రూ.1437.2కోట్లుగా ఉందని ప్రకటించింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన 1255.3 కోట్లకంటే 14శాతం నికరలాభాలుపెరిగినట్లు కంపెనీ ప్రకటించింది. కంపెనీ కార్యకలాపాల ద్వారా రాబడులు 8805.1కోట్లుగా ఉంది. గత ఏడాది 8016.2 కోట్లనుంచి చూస్తే 9.8శాతం పెరిగింది. క్రమానుగతంగాచూస్తే మూడుశాతం పెరిగింది. రెండోత్రైమాసికంలో ఎక్కువగా బ్రాండెడ్ మార్కెట్లనుంచే రాబ డులుపెరిగాయి. నికోటిన్ రీప్లేస్‌మెంట్ థెరపీ పోర్టుఫోలియో రాణించింది. అమెరికాలో లెనాలి డోమైడ్ సేల్స్ విక్రయాలను ఈ ఎన్నార్టీ కవర్ చేసిందని కంపెనీ చెపుతోంది. కంపెనీకి యూరోప్ దేశాలనుంచి 1376కోట్లు రాబడి వస్తే 138శాతం ఎరిగింది. భారత్‌లో బిజినెస్ 1578 కోట్లుగా ఉంది. అంటే 13శాతంపెరిగింది. వర్ధమాన మార్కెట్లనుంచి 1655 కోట్లుగా అంటే 14శాతం పెరిగింది. ఎబిటిడా ప్రకారంచూస్తే ఈ త్రైమాసికంలో 2351.1 కోట్లుగా ఉది. గత ఏడాది కంటే 3శాతం పెరిగింది. ఎబిటిడా మార్జిన్ కూడా 26.7జవాతంగా ఉంది. ఆపరేషన్స్ ద్వారా రాబడులు 8805.1 కోట్లురాగా నికర లాభం 1437.2 కోట్లు, ప్రతి వాటాకు రాబడులు 17.26 రూపాయలుగా ఉంది.

# వాణిజ్యప్రకటనల సృష్టికర్త కన్నుమూత

### పీయూష్ పాండే అంటేనే అడ్వర్టయిజ్‌మెంట్ దిగ్గజం అని పేరు



**న్యూఢిల్లీ, అక్టోబరు 24:** అడ్వర్టైజింగ్ దిగ్గజం పీయూష్ పాండే మృతిచెందారు. ఆయన వయసు 70 ఏళ్లు. ఫెవికాల్, క్యాడ్‌బరీ, ఏషియన్ పేయింట్స్ లాంటి ప్రఖ్యాత బ్రాండ్‌లకు ఆయన యాడ్స్ రూపొందించారు. గత కొన్నాళ్ల నుంచి ఆయన ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్నారు. శనివారం ఆయన భౌతిక కాయానికి అంత్యక్రియలు నిర్వహించనున్నారు. సుమారు నాలుగు దశాబ్ధాల నుంచి ఆయన అడ్వర్టైజింగ్ పరిశ్రమలో ఉన్నారు. ఓగ్లివీ యాడ్ కంపెనీలో చీఫ్ క్రియేటివ్ ఆఫీసర్, ఎగ్జిక్యూటివ్ చైర్మెన్‌గా చేశారు. 1982లో ఓగ్లివీ కంపెనీలో పాండే చేరారు. సన్‌లైట్ డిటర్జెంట్ కోసం ఆయన తొలిసారి యాడ్ రాశారు. ఆరేళ్ల తర్వాత కంపెనీ క్రియేటివ్ శాఖలో చేరాడు. ఆ తర్వాత ఎన్నో పాపులర్ యాడ్స్‌ను ఆయన రూపొందించారు. ఫెవికాల్, క్యాడ్‌బరీ, ఏషియన్ పేయింట్స్, లూనా మోపెడ్, ఫార్చ్యూన్ ఆయిల్‌తో పాటు అనేక బ్రాండ్లకు యాడ్స్‌ను తయారు చేశారు. ఓగ్లివీ ఇండియా యాడ్ ఏజెన్సీ ఆయన నాయకత్వంలో వరుసగా 12 ఏళ్ల పాటు నెంబర్ వన్ స్థానంలో కొనసాగింది. పాండే ఎన్నో అవార్డులను గెలుచుకున్నారు. 2016లో ఆయన్ను పద్మశ్రీ వరించింది. సినిమాల్లో కూడా ఆయన నటించారు. 2013లో రిలీజైన మద్రాస్ కేఫ్‌లో నటించారు. జాతీయ సమగ్రత కోసం రూపొందించిన మిలే సుర్ మేరా తుమారా పాటకు సాహిత్యాన్ని ఆయనే అందించారు. భోపాల్ ఎక్స్‌ప్రెస్ అనే చిత్రానికి ఆయన స్క్రీన్‌ప్లే సహకారం అందించారు. పీయూష్ పాండే మృతిపట్ల అనేక మంది సెలబ్రిటీలు, నేతలు సంతాపం తెలిపారు. భారతీయ అడ్వర్టైజింగ్ రంగంలో ఆయన లెజెండ్ అని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. పీయూష్ పాండే సృజనాత్మకత అద్భుతమని ప్రధాని మోడీ అన్నారు. ఆయన మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు.



# ఎస్‌బిఐకి రెండు గ్లోబల్ అవార్డులు

**న్యూఢిల్లీ,అక్టోబరు 24:** ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి వార్షిక సమావేశాల్లో నిర్వహించిన ప్రత్యేక ఈవెంట్లలో న్యూయార్క్ గ్లోబల్ ఫైనాన్స్‌నుంచి భారతీయ స్టేట్‌బ్యాంకు రెండు ప్రతిష్టాత్మక అవార్డులు సాధించింది. ప్రపంచఉత్తమ వినియోగదారుని బ్యాంకు-2025, భారత్‌లో అత్యుత్తమ బ్యాంకు-2025 పురస్కారాలు సాధించింది. అంతర్జాతీయ బ్యాంకింగ్ దిగ్గజంగా స్టేట్‌బ్యాంకు స్థానాన్ని ఈ అవార్డులు మరింత బలపరిచాయని ఎస్‌బిఐ చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి అన్నారు. తమ బ్యాంకు పరిధిలో రోజుకు 65వేల కొత్త ఖాతాలు ప్రారంభిస్తున్నామని, డిజిటల్‌ఫస్ట్, కన్స్యూమర్‌ఫస్ట్ బ్యాంకుగా తమ మొబైల్ అప్లికేషన్ 10 కోట్లమందికిపైగా కస్టమర్లకు సేవలందిస్తోందన్నారు. అలాగే రోజువారి యూజర్లు కూడా కోటిమందికిపైగా ఉన్నారన్నారు. 30లక్షల మందికి హోం లోన్ అందించామని, ఈ విభాగంలోనే ఇప్పటి వరకూరూ.8.50లక్షలకోట్లురుణాలిచ్చినట్లు ప్రకటించారు.జూన్ 2025నాటికి బ్యాంకుడిపాజిట్లు రూ.54.73లక్షలకోట్లు మార్క్‌ను అధిగమించింది.అడ్వాన్సులుకూడారూ.42.54లక్షల కోట్లుగాఉన్నాయి.ప్రపంచంలోనే అత్యంత నమ్మకమైన బ్యాంకుల్లో ఎస్‌బిఐ 4వ స్థానంలో నిలిచింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.



## మాకవరపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి స్పీకర్ అయ్యన్నపాత్రుడు చొరవ


10లో

**కళాశాల పూర్వ వైభవానికి తన వంతుగా రూ. ఒక లక్ష విరాళం, మరో రూ.40 లక్షల నిధుల సమీకరణకు హామీ**

# విశాఖ టూ అమెరికా!



**గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు వల్ల ఎన్నో ఉపయోగాలు -ఆర్థికాభివృద్ధితో పాటు ఐటీ రంగం అభివృద్ధి -గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ ఎన్నో వివరించారు : రుషికొండ ఐటి సెజ్ ఉపాధ్యక్షులు, 'సింబయోసిస్' అధినేత ఓ.నరేష్ కుమార్ స్పష్టం**

(ప్రభాతవార్త -విశాఖపట్నం)

గూగుల్ డేటా సెంటర్ విశాఖ రావడం వల్ల కేవలం ఐటీ రంగం అభివృద్ధే కాదు, ఆర్థికాభివృద్ధి కూడా పరుగులు పెడుతుందని ఐటీ రంగ నిపుణులు, సింబయోసిస్ సంస్థ అధినేత ఓ. నరేష్‌కుమార్ స్పష్టం చేశారు. గూగుల్ సెంటర్ ఏర్పాటు వల్ల ఎన్నో అనార్థాలొస్తాయని చెబుతున్నది అవగాహన లేనివాళ్ళని, నిపుణులతో చర్చ పెడితే గూగుల్ సెంటర్ ఏర్పాటు వల్ల కలగబోయే ఉపయోగాలు చెబుతారన్నారు. విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు ఇప్పటికే 50వరకు కంపెనీలు క్యూ కట్టాయని, ఈ 13 నెలల్లో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ అనేక సంస్థలతో చర్చలు జరిపారని గుర్తు చేశారు. కోట్లాది రూపాయల పెట్టుబడి పెట్టేందుకు గూగుల్ విశాఖ వస్తోందంటే అదేమీ ఆశామాషీ కాదని, నేరుగా ఆ సంస్థ సీఈవో సుందర్ పిచాయ్ ప్రధాని మోడీతో అనేక అంశాలపై తీవ్ర స్థాయిలో చర్చలు జరిపారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సాయంతో ఏపీకి గూగుల్ డేటా సెంటర్ సాధించేందుకు కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. విశాఖలో రుషికొండలో 25ఏళ్లగా తాను ఐటీ రంగంలో స్థిరపడ్డాడని, ఎవరో చెప్పింది నమ్మొద్దని, విశాఖకు గూగుల్ వస్తే దాని సేవలు అంతా ఇంత కాదన్నారు.

### అదో ఏఐ హబ్ కావచ్చు

గూగుల్ తొలి నుంచీ దేశంలో ఉపయోగకర ప్రాజెక్టులు నిర్మిస్తోందని, ఏఐ హబ్‌గా తీర్చిదిద్దేందుకు గూగుల్ ప్రయత్నిస్తోందని నరేష్ కుమార్ తెలిపారు. ఈ దేశాన్ని ముందుకు నడిపించేందుకు ప్రధాని మోడీ ఎంతో ప్రయత్నిస్తున్నారని, అందులో భాగంగానే సౌతిండియా, విశాఖను అభివృద్ధి చేసేందుకు ముందు కొచ్చారన్నారు. గూగుల్ వస్తోంది కేవలం 8నుంచి 10బిలియన్లు కాదు, 15బిలియన్ డాలర్ల పెట్టుబడితో వస్తోందన్నారు. ఎనర్జీ ఉత్పత్తే కాదని, సోలార్, గాలి నుంచి, పంప్డ్ స్టోరేజీ ద్వారా కూడా గూగుల్ తన సేవల్ని కొనసాగిస్తుందన్నారు. మనకు యూపీఎస్ ఎలాంటిదో గూగుల్ ద్వారా డేటా భద్రపర్చుకోవడం కూడా అలాంటిదేనన్నారు. కరెంట్ పోకూడదని మనం ఎలా కోరుకుంటామో గూగుల్ కూడా అలాగే తనకు కరెంట్ పోకుండా ఉండాల్సిందే. అందుకే ఎనర్జీ స్టోరేజీ, ట్రాన్సమిషన్ వంటి వాటిని ఉపయోగించుకుంటోంది. అవన్నీ రాయలసీమలో మనకు ఉన్నాయి. వాటిని రాయలసీమ నుంచి విశాఖ వరకు అదానీ సంస్థల ద్వారా కేబులింగ్ సాయంతో విశాఖ వస్తాయనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదన్నారు.

### జాతీయ రహదారి వల్ల లాభం ఎంటి అంటే?

చాలా మంది గూగుల్ సెంటర్ వల్ల ఏం లాభం అంటున్నారని, ఎక్కడ్కైనా జాతీయ రహదారి వేస్తే ఎలాంటి లాభాలొస్తాయి. కానీ ఆ రహదారి వల్ల ఎన్నో గ్రామాలకు కనెక్టివిటీ లభిస్తుంది. అలాగే గూగుల్ సెంటర్ వల్ల కూడా భవిష్యత్తులో అంతగా కనెక్టివిటీ లభిస్తుందని నరేష్ తెలిపారు. కొన్నింటిలో లాభం చూడ కూడదని, భవిష్యత్తును చూడాలన్నారు. అమెరికా నుంచి మనకు సముద్రం ద్వారా కేబులింగ్ ఉంటుంది. అమెరికా వెలుపల క్లీన్ ఎనర్జీ ద్వారా మనకు ఓ అద్భుత అవకాశం దక్కనుందని సుందర్ పిచాయ్ చెప్పారని నరేష్ గుర్తు చేశారు. లోకల్కైజేషన్ లా ప్రకారం మన డేటా బయటకు వెళ్లకూడదనే లక్ష్యంతో ఈ సెంటర్ ఏర్పాటు కానుందన్నారు. ఇండియన్ సర్వర్లలో ప్రపంచ వ్యాప్తంగా డేటాను దాచి ఉంచుతారన్నారు.

### చదువు లేని వారి మాట అది

గూగుల్ వల్ల ఏం లాభం అనేది చదువు లేని వారి మాట అని అదో 'ఏ హబ్ ఆఫ్ సూపర్ కంప్యూటర్స్' అని చెప్పవచ్చని నరేష్ కుమార్ స్పష్టం చేశారు. క్వశ్చన్ అడగ్గానే ఆ సెంటర్ జవాబు చెబుతుందని, ఏఐకి ఈ సెంటర్ బాగా ఉపయోగపడుతుందన్నారు. డేటా దాయడం, డేటాను బయటకు తీయడం, డేటాను భద్రపర్చడం వంటి వాటిని ఈ గూగుల్ సెంటర్ చేస్తుందన్నారు. అదే విధంగా కొంతమంది ఈ సెంటర్ వస్తే నీటిని తాగేస్తుందని, కరెంట్ చార్జీలు పెరిగిపోతాయని, విశాఖ వాసులకు ఇక్కట్లు తప్పవని చెబుతున్నారని అది చాలా తప్పన్నారు. గూగుల్ సెంటర్ ఏర్పాటైతే దాని ఉత్తత్తి, ఖర్చు, బాధ్యత అన్నీ ఆ కంపెనీయే చేసుకుంటుంది, అందుకోసం అన్నీ ప్లాన్ చేసుకుందన్నారు. విశాఖ వాసులకు ఈ సెంటర్ ఏర్పాటు వల్ల ఎలాంటి ముప్పు ఉండదని నరేష్ చెబుతున్నారు. వైసీపీ అధినేత గతంలో శంకుస్థాపన సమయంలో హామీ ఇచ్చినట్టు అదానీ డేటా సెంటర్ వస్తే ఏడేళ్లలో 40ఏళ్ల ఉద్యోగాలన్నారని, ఎక్కడా ఆ ఉద్యోగాలని ప్రశ్నించారు. అదే విధంగా నేరుగా భూమిలోపల బోరు వేసి నీరు తీసేయడం కాదని, సముద్రంలో వృథాగా కలిసిపోయే నీటినే గూగుల్ సెంటర్ వాడుకుంటుందన్నారు.

### ఎన్నో కంపెనీలు..ఎన్నో ఉద్యోగాలు

గూగుల్ వస్తే ఉద్యోగాలెన్ని అంటున్నారని, అయితే విశాఖలో ఇప్పటికే అనేక కంపెనీలొచ్చి 5వేల మంది వరకు ఉద్యోగాలిచ్చేందుకు సిద్ధమయ్యాయని, వాటికి గూగుల్ ఉద్యోగాలు 10వ పేజీలో

# దూసుకొస్తున్న తుపాను



**ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం -ఆదివారం సాయంత్రానికి వాయుగుండంగా, సోమవారం నాటికి తుపానుగా మారే అవకాశం**

విశాఖపట్నం, అక్టోబర్24, ప్రభాతవార్త

ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని, దీని ప్రభావంతో భారీ అధికారి వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది. ఈ అల్పపీడనం క్రమంగా బలపడి ఆదివారం సాయంత్రానికి వాయుగుండంగాను సోమవారం నాటికి తుపానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావంతో 4 రోజుల పాటు రాష్ట్రంలోని తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, బాపట్ల గుంటూరు, కృష్ణా జిల్లాలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు, ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల వారిని సురక్షితంగా తరలించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ అల్పపీడనం సోమవారం నాటికి తుపానుగా బలపడుతుందని, శనివారం భారీ వర్షాలు, ఎల్లుండి అతిభారీ వర్షాలు ఉంటాయని అధికారులు తెలిపారు. సోమ, మంగళవారాల్లో అత్యంత భారీ వర్ష సూచన ఉంటుందని, తుపాను తీవ్రతను అంచనా వేసి ప్రభావిత జిల్లాలను అలెర్ట్ చేయాలని అధికారులు నిర్ణయించారు. అలానే ముందస్తు జాగ్రత్త చర్యలు పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. ఇంకా ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని, తుపాను సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలని చెప్పారు. ఏదైనా ఆపద వస్తే విపత్తుల నిర్వహణ సంస్థ కంట్రోల్ రూమ్ నంబర్లు 112, 1070, 18004250101 ఇచ్చారు.

## 'గ్రేటర్' అభివృద్ధి పనులపై మంత్రి నారాయణ సమీక్ష


10లో

## ప్రభుత్వంపై నమ్మకం ఉంచండి..

**ఎవరిని ఇబ్బంది పెట్టాలన్న ఆలోచన లేదు: "జిల్లా కలెక్టర్"... మీ అభిప్రాయాలు ప్రభుత్వానికి నివేదిక ఇస్తా.. ఈ ప్రాంతంలో పనులు జరగవు.. ఏ కంపెనీకి అనుమతి ఇవ్వలేదు: జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ .. ప్రశాంతంగా మత్స్యకారులతో ముఖాముఖి**





(నక్కపల్లి, ప్రభాతవార్త)

ప్రభుత్వంపై నమ్మకం ఉంచండి ఎవరిని హింసించాలని గాని కష్టం వచ్చినట్లు వ్యవహరించాలని గాని ప్రభుత్వ అధికారులు కానీ ప్రభుత్వం వ్యవహరించే తీరు కూడా కాదని మీకు న్యాయం జరిగేటట్లు ఎప్పుడు ప్రయత్నిస్తాదని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ స్పష్టం చేశారు. శనివారం మండలంలోని రాజయ్యపేట ప్రాంతంలో బల్క్ పార్క్ ఏర్పాటు విషయమై మత్స్యకారులు చేస్తున్న శాంతియుత ఆందోళన పై స్పందించిన జిల్లా కలెక్టర్ మత్స్యకారులతో ముఖాముఖిగా మాట్లాడేందుకు ఒక వేదిక ఏర్పాటు చేసుకున్నారు. ఆ వేదిక వద్ద మత్స్యకారులతో బల్క్ పార్క్ విషయంలో ఉన్న పూర్తిస్థాయి అభిప్రాయాలను వారితో మాట్లాడారు. జాతీయ రహదారి దిగ్బంధన విషయంలో మత్స్యకారులకు ఇచ్చిన మాట ప్రకారం కొన్ని అనివార్య కారణాల వల్ల ఎందుకు రాలేకపోయానని ముందుగా జిల్లా కలెక్టర్ మత్స్యకారులకు తెలియజేశారు. మీ బిడ్డని.. మీ కుటుంబంలో ఒక సభ్యురాలు అంటూ ..మీ సమస్యలు తెలుసుకోవడానికి జిల్లాస్థాయిలో అన్ని విభాగాలకు చెందిన జిల్లా స్థాయి అధికారులను తీసుకొని వచ్చాను అంటూ.. జిల్లా కలెక్టర్ ముందుగా వారందరికీ పరిచయం చేసుకుంటూ స్పష్టమైన తెలుగులో వారితో ముఖాముఖిగా మాట్లాడారు. ఈ సందర్భంగా బల్క్ పార్క్ విషయంలో మత్స్యకారులు వారి అభిప్రాయాలను తెలియజేసేందుకు ముందుగా పెద్ద ఎత్తున హాజరయ్యారు. వారి అభిప్రాయాలను నేరుగా తెలుసుకునేందుకు మత్స్యకారులకు ప్రాతినిధ్య వహిస్తున్న కొంత మందికి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అవకాశం కల్పించారు. మత్స్యకారు నాయకులు జడ్పిటిసి సభ్యురాలు గోసల కాసులమ్మ, ఎంపీటీసీ పిక్కి సత్తయ్య, మాజీ ఎంపీటీసీ తాతయ్యలు, చొక్కా కాశి ,చేపల సోమేష్, గోసల స్వామి, చోడుపిల్లి కాశి ,బొందు బాబ్జి, మహేష్ ,మైలపల్లి బైరాగిరాజు, గోశల రాజశేఖర్, దైల పల్లి కృష్ణ ,బొంది కామేశ్వరి, కోటి ,బొందు, రాజులమ్మ, మాధవ, గోసల కామేశ్వరి, మైలపల్లి అప్పలరాజు ,పాస్టర్ బంగారు రాజు తదితరులు మాట్లాడుతూ బల్క్ పార్క్ పూర్తిగా రద్దు చేయాలని, ఏ ప్రాంతంలో పెట్టలేని పార్కు ఈ ప్రాంతంలోని ఎందుకు తీసుకొస్తున్నారని ,ఈ బల్క్ పార్క్ వలన మా ప్రాంతం పూర్తిగా నష్టపోవడమే కాకుండా మత్స్య సంపద పూర్తిగా దెబ్బతింటుందని, ఒక రాజయ్య పేట గ్రామమే కాకుండా 15 గ్రామాలకు ఈ ప్రమాదం ఉందని, బల్క్ పార్క్ కోసం ఇచ్చిన భూములు తక్షణమే వెనుకకు తీసుకొని, వేరే కంపెనీని ఇక్కడ ఏర్పాటు చేయాలని ,అంతేతప్ప బల్క్ పార్క్ ను ఏర్పాటు చేయడానికి వీలులేదని ,దీన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని ముక్తకంఠంతో మత్స్యకారులు, మత్స్యకారు మహిళలు మాట్లాడారు. ప్లే కార్డులు పట్టుకొని రాజయ్యపేట ముద్దు -బల్క్ పార్క్ వద్దంటూ సభలో మత్స్యకారులు మాట్లాడుతున్న సమయంలో నినాదాలు చేశారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో వచ్చిన పరిశ్రమల వలన సముద్రంలో విడిచి పెడుతున్న వ్యర్థ జలాల కారణంగా మత్స్య సంపద పూర్తిగా లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బైరాగిరాజు మాట్లాడుతూ పరిశ్రమలు కాలుష్యం వలన చిన్న వయసులోనే క్యాన్సరు, కిడ్నీ వంటి వ్యాధులకు గురవుతున్నామని, బల్క్ పార్క్ వస్తే పూర్తిగా వ్యాధులు బారిన పడాల్సిందేనని మాట్లాడారు. పర్యవరణ అధికారులకు సంబంధించి పూర్తిస్థాయిలో మాకు నమ్మకం లేదని ,వైద్య శాఖ అధికారులు ఇచ్చిన నివేదిక తప్పుడు నివేదికని మహేష్ తో పాటు పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సభలో 10వ పేజీలో

## విశాఖలో అందుబాటులోకి..
# సైంటిఫిక్ డ్రైవింగ్ ట్రాక్


10లో

# రోజ్ గార్ మేళాలో ఉద్యోగ పత్రాలు పంపిణీ

**ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలి : విశాఖ ఎంపీ శ్రీభరత్**



10లో

# విశాఖలో తగ్గిన నేరాలు

**పోలీసుల ముందస్తు చర్యలతో నేరాలు కట్టడి -గత సెప్టెంబర్‌లో నమోదైన 79 కేసుల్లో 56 కేసులు ఛేదించిన క్రైమ్ పోలీసులు -64 మంది నేరస్తులు అరెస్ట్ -రూ.1,10,10,050లు చోరి సొత్తును స్వాధీనం -చాట్బాట్ / సీఈఆర్ ల ద్వారా 427 సెల్ ఫోన్లను రికవరి -పలు ప్రాంతాల్లో 257 సీసీ కెమెరాల ఏర్పాటు -202 అవగాహన సమావేశాల నిర్వహణ -రికవరీ మేళాలో పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి**



10లో

# పిట్టలదొరను తలపించిన జగన్

**గూగుల్ డేటా సెంటర్ వ్యాఖ్యలపై ఎక్స్ వేదికగా గంటా విమర్శ**



(ప్రభాతవార్త -విశాఖపట్నం)

జగన్మోహన్ రెడ్డి భ్రమ యుగంలో విహరిస్తూ రాష్ట్ర ప్రజలకు పిట్టల దొరను.. కొమ్మ దాసరి వాడిని.. గుర్తుకు తెస్తున్నారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ప్రకటించి దాదాపు రెండు నెలలు గడిచిన తర్వాత ఆయన గాఢ నిద్రలో నుంచి లేచి ఆ ప్రాజెక్టు ముమ్మాటికీ తాను వేసిన విత్తనమే అంటూ ఈరోజు చేసిన హంగామా జబర్దస్త్ స్కిట్‌ను తలపించింది. "అదానీకి, గూగుల్‌కు వ్యాపార సంబంధాలున్నాయి.. వైసీపీ హయాంలో అదానీ డేటా 10వ పేజీలో



ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల ప్రజా ఉద్యమం లో భాగంగా పెందుర్తి నియోజకవర్గం సబ్బవరం మండలం సబ్బవరం మేజర్ పంచాయతీలో జరిగిన రచ్చబండ కార్యక్రమం లో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్ రాజ్.
(ప్రభాతవార్త -విశాఖపట్నం)

# జీవీఎంసీలో 27 మందికి కారుణ్య నియమాపక పత్రాలు

## విధులు పట్ల అంకిత భావంతో పనిచేయండి : విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు



విశాఖపట్నం అక్టోబర్ 24, ప్రభాతవార్త

జీవీఎంసీలో కారుణ్య నియామకాల ఉద్యోగాలు పొందిన ఉద్యోగులు విధులు పట్ల అంకితభావంతో పనిచేసి ఉత్తమ ప్రతిభలను కనబరుస్తూ జీవీఎంసీ అభివృద్ధికి సేవలను అందించాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆయన చాంబర్లో జీవీఎంసీ లో వివిధ విభాగాలలో విధులు నిర్వహిస్తూ అకాల మరణం పొందిన వారి కుటుంబంలోని ఒకరికి కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగ నియామక పత్రాలను జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి, ఎస్. ఎస్. వర్మలతో కలిసి అందించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ కారుణ్య నియమామకాల లో ఉద్యోగం పొందిన ప్రతి ఒక్కరూ విధులు పట్ల నిర్లక్ష్యం వహించకుండా ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించి జీవీఎంసీ కి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని, జీవీఎంసీ అభివృద్ధికి సేవలను అందించాలని తెలిపారు. జీవీఎంసీలో సుదీర్ఘకాలం విధులు నిర్వహించి అకాలమరణం పొందిన ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులైన 27 మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందించామని, వారిలో మజ్దూర్లకు- 7, ఆఫీస్ సబర్డినేటర్లకు-5, పీ.హెచ్.వర్కర్స్‌కు-6, పీ.హెచ్. మేస్త్రిలకు-4, వర్క్ ఇన్స్పెక్టర్లకు-3, ఎలక్ట్రికల్ హెల్పర్‌లకు-02 ఉద్యోగాలకు ఉద్యోగ నియామపక పత్రాలను అందించామని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎ.అప్పలనాయుడు పర్యవేక్షకులు రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో సీఐల బదిలీ

## వన్ టౌన్ సీఐ జీడి బాబు ఎయిర్ పోర్టు ప్రోటోకాల్‌కు బదిలీ -ఎయిర్పోర్ట్ సీఐ ఉమామహేశ్వరరావు సిటీ విఆర్ 3కు బదిలీ

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో పలువురు సిఐలకు బదిలీ జరిగింది. సిటీ విఆర్ 3లో ఉన్న ఎస్ రామకృష్ణను స్పెషల్ బ్రాంచ్‌కు అటాచ్ చేస్తూ ఎయిర్పోర్ట్ ఇమిగ్రేషన్‌కు, అక్కడ ఉన్న జి అర్జునను సిటీ విఆర్ 4కు అటాచ్ చేస్తూ సీ అండ్ పోర్టు ఇమిగ్రేషన్కు, అక్కడ ఉన్న వి.శ్రీనివాసరావును సిటీ విఆర్ 4కు, ఎయిర్పోర్ట్ ప్రోటోకాల్‌లో ఉన్న మలిరెడ్డి నాగేశ్వరరావును స్పెషల్ బ్రాంచ్ 3కు, రేంజ్ నుంచి వచ్చిన వీ వరప్రసాద్‌ను వన్ టౌన్ లా అండ్ ఆర్డర్‌కు, అక్కడ ఉన్న జీడీ బాబును ఎయిర్పోర్టు ప్రోటోకాల్‌కు, ఎయిర్పోర్ట్ లా అండ్ ఆర్డర్లో ఉన్న జి.ఉమామహేశ్వరరావును సిటీ విఆర్ 3కు, సిసిఎస్ 3లో బి.శంకరనారాయణను ఏర్పోర్ట్ లా అండ్ ఆర్డర్‌కు బదిలీ చేస్తూ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

# వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం జోన్-1 కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ద్రోణంరాజు శ్రీవత్సవ్

(విశాఖపట్నం-ప్రభాతవార్త)



వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం ఉత్తరాంధ్ర జిల్లాల(జోన్-1) కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ద్రోణంరాజు శ్రీవత్సవ్‌ను నియామకం చేస్తూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం శుక్రవారం ప్రకటనను విడుదల చేసింది. ఉత్తరాంధ్ర జిల్లాల(జోన్-1) పరిధిలోకి శ్రీకాకుళం, పార్వతీ పురం-మన్యం, విజయనగరం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం వస్తాయి. ఈ జిల్లాలకు విద్యార్థి విభాగం కార్య నిర్వాహక అధ్యక్షుడిగా శ్రీవత్సవ్ కొనసాగనున్నారు. శ్రీవత్సవ్.. తన తండ్రి ద్రోణంరాజు శ్రీనివాసరావు మృతి చెందిన అనంతరం రాజకీయ అరంగేట్రం చేసి.. పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషిచేస్తున్నారు. అటువంటి యువనేత శ్రీవత్సవ్‌కు సముచిత స్థానం కల్పించాలని యోచించిన వైసీపీ అధినాయకత్వం ఎట్టకేలకు విద్యార్థి విభాగం ఉత్తరాంధ్ర జిల్లాల(జోన్%-%1) కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియామకం చేసింది.

# ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

విశాఖపట్టణం, అక్టోబర్ 24, ప్రభాతవార్త



గ్రామీణ మండలం చినగదిలిలో ఉన్న ఈవీఎం గోదాములను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తనిఖీ చేశారు. నెలవారీ తనిఖీల్లో భాగంగా శుక్రవారం ఉదయం గోదాములను సందర్శించిన ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. సీసీ కెమెరాల పనితీరును, ప్రధాన ద్వారానికి ఉన్న సీళ్లను పరిశీలించారు. భద్రతా ప్రమాణాలపై అక్కడ అధికారులకు, భద్రతా సిబ్బందికి పలు సూచనలు చేశారు. పర్యటనలో భాగంగా విజిటింగ్ రిజిస్టర్లో సంతకం చేశారు. స్థానిక రెవెన్యూ, ఎలక్షన్ సెల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# నాగులచవితి సందర్భంగా విఎంఆర్‌డిఏ పార్క్‌ల్లో ఉచిత ప్రవేశం

విశాఖపట్టణం, అక్టోబర్ 24, ప్రభాతవార్త



నాగుల చవితి సందర్భంగా నగర వాసుల సౌకర్యార్థం శనివారం విఎంఆర్‌డిఏకు చెందిన అన్ని పార్కుల్లో ఉచిత ప్రవేశం కల్పిస్తున్నట్లు విఎంఆర్‌డిఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. నాగుల చవితి పురస్కరించుకొని పుట్టల్లో పాలు పోసేందుకు కుటుంబసభ్యులతో విఎంఆర్‌డిఏకు చెందిన అన్ని పార్క్ లకు పెద్ద సంఖ్యలో నగర వాసులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున అందరికీ ఉచిత ప్రవేశం కల్పిస్తున్నామని తెలిపారు. బీచ్ రోడ్‌లోని విఎంఆర్‌డిఏ పార్క్, సెంట్రల్ పార్క్, కైలాసగిరి, తెన్నేటి పార్క్ లలో ప్రవేశ రుసుము ఉండదని, ఈ అవకాశం నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా అందరికీ నాగుల చవితి సందర్భంగా విఎంఆర్‌డిఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ శుభాకాంక్షలు తెలిపారు.

# గురునానక్ దేవ్ జీ 556వ జన్మదినాన్ని భారీ స్థాయిలో జరుపుకోనున్న సిక్కులు

విశాఖపట్టణం, అక్టోబర్ 24, ప్రభాతవార్త

ప్రపంచవ్యాప్తంగా సిక్కుల అతి ముఖ్యమైన మరియు ప్రధాన పండుగ, మత సామరస్యం యొక్క సందేశాన్ని వ్యాప్తి చేసిన వారి మొదటి గురువు, సిక్కు మత స్థాపకుడు గురునానక్ దేవ్ జీ జన్మదిన వేడుకలు. ఈ సందర్భంలో విశాఖపట్నం సిక్కు సమాజం 26 అక్టోబర్ 2025 ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు సీతమ్మధారలోని గురుద్వారా సద్ సంగత్ నుండి గొప్ప రంగురంగుల పవిత్ర ఊరేగింపు (నగర్ కీర్తన)ను తీసుకువెళుతుంది, దీనిని పోలీస్ కమిషనర్ శ్రీ శంకరత బాగ్చి జెండా ఊపి ప్రారంభిస్తారు. గురుద్వారా సాధ్ సంగత్ అధ్యక్షుడు డాక్టర్ డి.ఎస్. ఆనంద్ (షాజీ) మాట్లాడుతూ, "పవిత్ర ఊరేగింపు మధ్యాహ్నం 2 గంటలకు సీతమ్మధారలోని గురుద్వారా సాధ్ సంగత్ నుండి ప్రారంభమై సాయంత్రం 6 గంటలకు నగరంలోని ప్రధాన ప్రాంతాల గుండా గురుద్వారాకు తిరిగి చేరుకుంటుంది. గురు గ్రంథ్ సాహిబ్ (సిక్కుల గౌరవనీయమైన పవిత్ర గ్రంథం) అందంగా అలంకరించబడిన వాహనంపై మతపరమైన జెండాలతో (నిషాన్ సాహిబ్) ఊరేగింపు పొడవునా తీసుకువెళతారు. గురుద్వారా కమిటీ అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని అభ్యర్థిస్తోంది.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ "రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్" మెంబర్‌గా జనాబ్ ఐ.హెచ్. ఫారూఖీ

విశాఖపట్టణం, అక్టోబర్ 24, ప్రభాతవార్త

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ "రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్" మెంబర్‌గా నియమితులైన జనాబ్ ఐ.హెచ్. ఫారూఖీ"కి మైనార్టీ సభ్యులంతా సన్మానించడం జరిగింది పదవికి ఎంపిక చేసినందుకుగాను మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డికి ముస్లిం సభ్యులంతా కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఎం.డి. మక్బూల్ విశాఖ తూర్పు నియోజకవర్గం మైనార్టీ సెల్ విభాగం అధ్యక్షుడు. "షేక్ బాబ్జి విశాఖ జిల్లా ఉత్తర నియోజకవర్గం సమాచార హక్కు చట్టం అధ్యక్షుడు. ఎం.డి.షరీఫ్.జీ.వీ.ఎం.సీ. కో -ఆప్షన్ మెంబర్. మరియు ఎం.డి. నిజాముద్దీన్ విశాఖ జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మరియు "ఎం.డి.జహంగీర్" 11వ వార్డు మైనార్టీ సెల్ అధ్యక్షులు "ఎం.డి.ఫిరోజ్ హుస్సేన్" 16వ వార్డు మైనార్టీ సెల్ అధ్యక్షుడు మరియు "ఎం.డి.కరీం" 15వ వార్డు మైనార్టీ సెల్ అధ్యక్షుడు .ఎం.డి లతీఫ్ .ఆలీ. అజీజ్. షేక్ సుభాని. అలీ అబ్బాస్ , మాబువలి. యాసిన్. ఎండి షబ్బీరు తదితరులు పాల్గొన్నారు.



# విశాఖ టూ అమెరికా!

9వ పేజీ తరువాయి ..

అదనం అని ఎందుకు అర్థం చేసుకోకూడదని నరేష్ కుమార్ ప్రశ్నించారు. టాటా పవర్, మెగా, ఎన్‌హెచ్‌పీసీ వంటి సంస్థల ద్వారా మూడున్నర లక్షల కోట్లతో అనేక రకాల కసరత్తు జరుగుతోందన్నారు. అదే విధంగా విద్యుత్ చార్జీలు పెరిగే అవకాశం లేదని, ఇతర దేశాల్లో గూగుల్‌ను తరిమేశారని చెప్పడం కూడా కరెక్టు కాదన్నారు. సోలార్, విండ్ పవర్ వాడకం వల్ల విద్యుత్ ధరలు కూడా తగ్గుతాయని, అందుకోసం సీఎం చంద్రబాబు, లోకేష్ ఎంతగానో ప్రయత్నిస్తున్నారన్నారు. ఏపీలోనూ విద్యుత్ ధరలు తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. రాయలసీమ నుంచి గ్రిడ్‌లైన్‌ను విశాఖకు తెస్తారని, దీనివల్ల నష్టమేమీ ఉండదని, మొత్తమ్మీద గూగుల్ డేటా సెంటర్ 80శాతం రెన్యూవబుల్ ఎనర్జీ ద్వారానే నడుస్తుందని, ప్రపంచ డేటా మొత్తం ఇక్కడే భద్రపరుస్తారన్నారు.

## సీ లొకేషన్ ద్వారా..

సీ లొకేషన్ ద్వారా దుబాయ్ తరహా సీ వాటర్‌ను డీశాలినేషన్ చేస్తారని, కృష్ణా, గోదావరి నుంచి సముద్రం లోకి వృథాగా పోయే నీటిని ఏలేరు ద్వారా ద్వారా మనం ఎలా నీటిని భద్రపరుచుకుంటున్నామో గూగుల్ కూడా అలాగే నీటిని సేవ్ చేసుకుంటుందని నరేష్ స్పష్టం చేశారు. అదే విధంగా అదనపు నీటిని మనం పోలవరంలో ఏ విధంగా స్టోర్ చేసుకుంటున్నామో గూగుల్ డేటా సెంటర్ కూడా అనేక ప్రాజెక్టుల ద్వారా ప్రజలమీద భారం లేకుండా, జనాలకు ఇబ్బందులు కలిగించకుండా డేటాను భద్రపరిచేందుకు అనేక ప్రణాళికలు చేపట్టిందన్నారు. డేటా సెంటర్, ట్రన్సమిషన్, ఐఏ క్లౌడ్ సిస్టం, సెక్యూరిటీ వంటివి భవిష్యత్తు ద్వారా వరల్డ్ మొత్తం ఇక్కడి నుంచి డేటా తెలుసుకోవచ్చు. కాలిఫోర్నియా, న్యూయార్క్, సింగపూర్ మాదిరి ఇక్కడ కూడా హైస్పీడ్ డేటా, కంప్యూటర్స్, ఎకో సిస్టం అభివృద్ధి చెందుతాయన్నారు. ఇంటర్నెట్ కనెక్టివిటీ వస్తుందని, స్టాక్ ఎక్సేంజీలు, ఆర్థిక వ్యవస్థ పరిరక్షణ వంటివి గూగుల్ డేటా సెంటర్ కారణంగా బలోపేతం అవుతాయన్నారు.

## గతంలో ఎలా ఇచ్చారో అలానే..

టీసీఎస్ ఎలా అయితే రూ.1లక్షా80వేల కోట్ల పెట్టుబడితో వస్తుందో, గూగుల్ కూడా 15బిలియన్ డాలర్ల పెట్టుబడితో విశాఖ వస్తుందని నరేష్ కుమార్ తెలిపారు. ఇప్పటికే అనేక కంపెనీల వల్ల ఇక్కడ ఉద్యోగాలు లభిస్తున్నాయని, దానికి గూగుల్‌ను జత చేసుకోవచ్చన్నారు. గూగుల్ ఇంకా రాకముందే ఇంత అభివృద్ధి కనిపిస్తుంటే సిఫీ వంటి సంస్థల ఏర్పాటుతో మరింత లాభాలున్నాయన్నారు. గూగుల్ ఏర్పాటు వల్ల వైజాగ్ టూ అమెరికా అంటూ రీసెర్చ్, హెల్త్ కేర్, బీమా రంగాల్లో అభివృద్ధి కనిపిస్తుందన్నారు. గూగుల్ వల్ల ఉద్యోగాలు కాదు, గూగుల్ వల్ల అనేక కంపెనీలు వస్తాయని దానిపై మనం దృష్టి సారించాలన్నారు. అలాంటి కంపెనీల వల్ల ఉద్యోగాలొస్తాయని, దేశంలోనే సురక్షిత ప్రాంతం విశాఖ అనే విషయాన్ని ఇప్పటికే అనేక సంస్థలు గుర్తించాయన్నారు. బ్రాండ్ న్యూ ఎయిర్‌పోర్టు, న్యూ రైల్వే జోన్, పోర్టుల అభివృద్ధి, వల్ల మాస్టర్ ప్లాన్ అభివృద్ధి జరుగుతుందని మెట్రో రైల్ వంటి ప్రాజెక్టులు ఊపిరి పోసుకుంటున్నాయని, గూగుల్ కూడా రూ.1.30వేల కోట్ల పెట్టుబడడితో విశాఖ వైపు చూస్తోందన్నారు. జగన్ వల్లే విశాఖలో తమ సెంటర్ ఏర్పాటు అని గూగుల్ ఎప్పుడ్కెనా స్టేట్‌మెంట్ ఇచ్చిందా అంటూ ఒక ప్రశ్నకు నరేష్ సమాధానమిచ్చారు. మొత్తానికి విశాఖలో గూగుల్ సెంటర్ ఏర్పాటు కారణంగా అనేక ఉపయోగాలే తప్ప నష్టాలేమీ ఉండవని ఆయన కుండ బద్ధలు కొట్టారు.

# మాకవరపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ..

విశాఖపట్నం, అక్టోబర్ 24 ప్రభాతవార్త

మాకవరపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు నడుం బిగించారు. కళాశాల ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. శుక్రవారం కళాశాలను స్వయంగా సందర్శించిన ఆయన, విద్యార్థుల సంఖ్య తగ్గడం, కనీస సౌకర్యాల కొరత వంటి అంశాలను పరిశీలించి, అక్కడి పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు. కళాశాల గురించి తెలుసుకున్న వెంటనే తాను పరిశీలించడానికి వచ్చానని స్పీకర్ తెలిపారు. రెండు సంవత్సరాలకు కలిపి కేవలం 161 మంది విద్యార్థులు మాత్రమే ఉండటం ఆందోళనకరమన్నారు. "ఒక ప్రాథమిక పాఠశాల లో కూడా ఇంతకంటే ఎక్కువ మంది ఉంటారు" అని ఆయన వ్యాఖ్యానించారు. కళాశాలలో మెరుగైన వస తులు, పరిశుభ్రమైన వాతావరణం కల్పిస్తే విద్యార్థులు ప్రక్కనున్న నర్సీపట్నం, అనకాపల్లి వంటి ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదని అన్నారు. ?ఈ సందర్భంగా, ఈ ప్రాంతంలో విద్యాభివృద్ధికి తాను గతంలో చేసిన కృషిని ఆయన గుర్తుచేశారు. "1983లో తాను తొలిసారి ఎమ్మెల్యే అయినప్పుడు, దివంగత ఎన్టీ రామారావు ఏమి కావాలో కోరుకోమంటే, నాకోసం ఏమీ అడగకుండా నర్సీపట్నంకు కాలేజీ కావాలని అడిగాను. ఆనాటి కృషితోనే ఈ ప్రాంతం విద్యా కేంద్రంగా (ఎడ్యుకేషన్ హబ్) మారింది. ఇప్పుడు ఆ కళాశాలలను కాపాడుకుని, మరింత అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది," అని అన్నారు. కళాశాల అభివృద్ధి అనేది రాజకీయాలకు అతీతమైన అంశమని, అందరి పిల్లల భవిష్యత్తుకు సంబంధించిందని స్పీకర్ పేర్కొన్నారు. తక్షణ చర్యగా, భవనాల మరమ్మతులు, గ్రౌండ్ లెవలింగ్ వంటి పనుల నిమిత్తం తన వంతుగా లక్ష రూపాయలు విరాళంగా ప్రకటించారు. దీనికి అదనంగా, దాతల నుంచి సుమారు రూ. 10 లక్షల వరకు విరాళాలు సేకరించాలని, మిగిలిన రూ.40 లక్షల నిధులను కళాశాల అభివృద్ధికి అందిస్తానని హామీ ఇచ్చారు. ఉన్నతమైన విద్య అందిస్తేనే మాకవరపాలెంకు రాష్ట్రస్థాయిలో మంచి పేరు వస్తుందని, భవిష్యత్తు తరాలకు ఇది ఎంతో ముఖ్యమని స్పీకర్ అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. కళాశాలను కాపాడుకునే బాధ్యత స్థానిక ప్రజలు కూడా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అధికారులు, కళాశాల సిబ్బంది, మండల నాయకులు పాల్గొన్నారు.

# విశాఖలో తగ్గిన నేరాలు

(విశాఖ క్రైమ్ -ప్రభాతవార్త)

విశాఖ నగరంలో పోలీసుల ముందస్తు చర్యల కారణంగా నేరాలు తగ్గుముఖం పట్టాయి.. ఈ ఏడాది జూలై, ఆగస్టు నెలల కన్నా సెప్టెంబర్ లో నేరాలు బాగా తగ్గినట్టు,డెకాయిటీ, దోపిడీ ఇళ్ల చోరీలు, స్నాచింగ్స్, వాహనాల దొంగతనాలను ఛేదించడానికి ప్రత్యేక బృందాలను రంగంలోకి దించి నేరస్తులను జల్లెడేసి పట్టుకున్నట్టు పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం పోలీస్ సమావేశ మంది రంలో రికవరీ మేళ నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. ఈ సెప్టెంబర్ నెలలో నగరంలో మొత్తం 79 ఆస్తి నేరాలు నమోదైనట్టు సీపీ తెలిపారు. సాంకేతిక పద్ధతులను ఉపయోగించి కేసులను అన్ని కోణాల్లో దర్యాప్తు చేశామన్నారు. ఈ మేరకు 64 మంది నేరస్తులను అరెస్టు చేసి వారి నుండి రూ.కోటి 10 లక్షల విలువైన చోరి సొత్తును స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఛేదించిన 56 కేసుల్లో ఒక రోబరీ, 3 పగటిపూట ఇంటి చోరీ,4 రాత్రి ఇళ్ల చోరీలు, 12 స్నాచింగ్ లు,12 మోటార్ సైకిల్ దొంగతనాలు,ఒక వైరు దొంగతనం ,23 ఇతర దొంగతనాలుగా తెలిపారు. ప్రత్యేక బృందాల కృషి కారణంగా నేరస్తులను అరెస్ట్ చేయగలిగామని చెప్పారు. అలాగే నగరంలో దొంగతనాల నివారణకు అనేక చర్యలను చేపడుతున్నట్టు చెప్పారు. నివారణ చర్యల్లో భాగంగా సెప్టెంబర్ నెలలో నగరంలో వివిధ ప్రదేశాలలో 257 సిసి కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. అలాగే క్రైమ్ పోలీసులు 202 అవగాహన సమావేశాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. నేరాలు జరిగే ప్రాంతాల్లో రాత్రి సమయంలో నగరంలోని వివిధ ప్రాంతాల్లో క్రైమ్ బృందాలతో ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహించామని తెలిపారు. అలాగే చాట్బాట్ / సీఈఆర్ ల ద్వారా దొంగిలించబడిన కోల్పోయిన మొబైల్స్ ను రికవరీ చేసినట్టు చెప్పారు.ఈ నెలలో రూ.64.05 లక్షలు విలువజేసే 427 సెల్‌ఫోన్లను రికవరి చేశామన్నారు. ఇప్పటి వరకు రికవరి రూ.11.39 కోట్లు విలువజేసే 7591 మొబైల్ ఫోన్లను రికవరి చేసినట్టు తెలిపారు.

# పిట్టలదొరను తలపించిన జగన్

9వ పేజీ తరువాయి ..

సెంటర్ వచ్చింది.. దాని కొనసాగింపే గూగుల్ డేటా సెంటర్.. ఈ ప్రాజెక్టులో అదానీ రూ.87 వేల కోట్ల పెట్టుబడి పెడుతున్నారు.. అదానీ డేటా సెంటర్ నిర్మించి గూగుల్ కు అప్పగిస్తారు.. అదానీకి థాంక్స్ చెప్పండి.. వైసీపీకి క్రెడిట్ ఇవ్వడం ఇష్టం లేక సీఎం చంద్రబాబు నాయుడు విషయాలన్నీ దాస్తున్నారు.." అంటూ ఏవేవో చెప్పి ప్రజలకు ఉచిత వినోదాన్ని పంచారు. డేటా సెంటర్ వల్ల ఎలాంటి ఉపయోగం లేదంటూ నిన్నటి వరకూ గోబెల్స్ ప్రచారం చేసిన బ్లూ మీడియా జగన్మోహన్ రెడ్డి గారి యూ టర్న్ మాటలతో విశాఖకు గూగుల్ తో పాటు టీసీఎస్.. కాగ్నిజెంట్.. యాక్సెంచర్.. సత్వా.. సిఫీ.. వంటి అంతర్జాతీయ ఐటీ కంపెనీలు కూడా వైసీపీ తెచ్చిందేనంటూ ప్రచారం మొదలుపెట్టినా ఆశ్చర్యపొనక్కర్లేదు.

# రోజ్ గార్ మేళాలో ఉద్యోగ పత్రాలు పంపిణీ

విశాఖపట్నం అక్టోబర్ 24, ప్రభాతవార్త:

ప్రభుత్వ ఉద్యోగం పొందిన వారు సర్వీస్ కాలంలో అంకితభావంతో పనిచేయాలని విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు శ్రీ భరత్ అన్నారు. శుక్రవారం ఉదయం సిరిపురం లో గల బాలల థియేటర్ లో తపాల శాఖ ఆధ్వర్యంలో రోజ్గార్ మేళా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శ్రీ భరత్ పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా రోజ్గార్ మేళాలో 50 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేయడం విశేషమన్నారు. వేలమందికి ఉద్యోగం నియామక పత్రాలు కల్పించినందుకు ప్రధానమంత్రి మోడీకి ధన్యవాదాలు తెలిపారు. విశాఖపట్నంలో పోస్టల్ విశాఖపట్నంలో పోస్టల్, కస్టమ్స్, రైల్వే, నేవీ లలో సుమారు 100 మందికి ఉద్యోగం నియమాక పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారులి.

## కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన నాయుడు మేళా ఉద్దేశించి ఢిల్లీ నుంచి సందేశం..

యువత సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం యొక్క చంచలమైన నిబద్ధత రోజ్ గార్ మేళ ఒక ప్రకాశవంతమైన నిదర్శనం అన్నారు. ఇప్పటికే 10 లక్షల మందికి పైగా యువత ప్రభుత్వ ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందారు. ఈరోజు 50 వేల మందికి పైగా పొందబోతున్నారు. యువతకు సాధికారత కల్పించడానికి, ప్రతిభను వెలికి తీయడానికి, టీమిండియా బలోపేతం చేయడానికి రోజ్గార్ మేళాలు ప్రతిబింబించాయన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇంత బలంగా సాధికారత కల్పించలేదు. భారతదేశ యువతను సమర్థవంతంగా వినియోగిస్తుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి డబల్ ఇంజన్ నాయకత్వం భద్రతతో కూడిన భవిష్యత్తును కల్పిస్తున్నారు. కర్మయోగి భారత ఉద్యమంలో భాగమే. వికసిత్ భారత్ 2047 కలిసి నిర్మిద్దాం అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, మేయర్ పీలా శ్రీనివాసరావు, విశాఖ పోస్ట్ మాస్టర్ జనరల్ వీ ఎస్ రవిశంకర్ , తపాలశాఖ సీనియర్ సూపరింటెండెంట్ గజేంద్ర కుమార్ పాల్గొన్నారు.

# ప్రభుత్వంపై నమ్మకం ఉంచండి..



9వ పేజీ తరువాయి ..

వారు మాట్లాడడానికి వీలు లేదని స్పష్టం చేశారు. వీరితో పాటు మహిళలు మాట్లాడుతూ 40 రోజులుగా ఆందోళన చేస్తున్న కారణంగా జీవనోపాధి లేక ఇబ్బందులు పడుతున్నామని వచ్చిన పరిశ్రమల కారణంగా పుట్టిన బిడ్డలు అవిటివారిగా పుడుతున్నారని, పూర్తిస్థాయిలో స్త్రీలు అనారోగ్యాలకు గురవుతున్నారని పలువురు మహిళలు కన్నీరు పెట్టుకున్నారు. భవిష్యత్తులో బల్క్ పార్క్ వస్తే పూర్తిగా మేము నష్టపోతామని, మా ప్రాణాలైనా తీసేయండి గాని బల్క్ పార్క్ మాత్రం ఇక్కడ పెట్టవద్దని కలెక్టర్ కోరారు. పిక్కి స్వామి తో పాటు పలువురు నాయకులు మాట్లాడుతూ మత్స్యకారులు చేస్తున్న శాంతియుత పోరాటానికి మద్దతు పలికేందుకు వస్తున్న సిపిఎం, సిపిఐ, వైకాపా, ఇతర నాయకులను గృహనిర్బంధాల ఉంచడం ఎంతవరకు భావ్యమని కలెక్టర్ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. కేసులు తీసివేయాలని డిమాండ్ చేశారు. ముక్తకంఠంతో బల్క్ పార్క్ వద్దంటూ వేదిక వద్దకు వచ్చిన మత్స్యకారులు మహిళలు కోరారు. ఈ కంపెనీలు కారణంగా కాలుష్యం వెదజల్లడమే కాకుండా ఇచ్చిన మాట ప్రకారం స్థానికులకు ఉద్యోగాల అవకాశాలు ఇవ్వకుండా ప్రయత్నిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ ప్రజలకు కష్టం వచ్చినట్లు ప్రభుత్వం ఏమాత్రం కూడా ప్రయత్నించదని చెప్పారు. రాజయ్యపేట గ్రామంలో సిపిడబ్ల్యూ స్కీం ద్వారా త్రాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నూటికి నూరు శాతం పరిశ్రమలకు సంబంధించిన వాళ్ళు వ్యర్థ జలాలను సముద్రంలోకి విడిచిపెట్టడానికి వీలు లేదని, అందుకు ముందుగానే ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఈ పరిశ్రమలకు సంబంధించి మత్స్యకారులు కలుగుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఒక అత్యున్నత నిపుణుల కమిటీని ఏర్పాటు చేశారని ,100 రోజులు కమిటీ ఇప్పటికే ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవడానికి సిద్ధమయ్యారని, వారి సమస్యలు ఏ విధంగా పరిష్కరించాలి, తీర ప్రాంతంలో మత్స్యకారులకు ఏ విధంగా అవకాశాలు కల్పించాలి అనేది ఈ కమిటీ పూర్తిస్థాయిలో నివేదిక తయారు చేయబోతుందని, ఇప్పటికే 22 రోజులు ఈ నిపుణులు కమిటీ కలుస్తూ వస్తుందని, కొద్ది రోజుల్లో ఈ నివేదిక రాబోతుందని వచ్చిన తర్వాత పూర్తిస్థాయి వివరాలు మీకు తెలియజేయడం జరుగుతుందని చెప్పారు. బల్క్ పార్క్ అనేది భారతదేశంలో గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ తో పాటు మన రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం నెలకొల్పబోతుందని అందుకు సంబంధించి భూ సేకరణ చేశామని చెప్పారు. ఈ బల్క్ పార్క్ అనేది కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ప్రారంభమవుతుందని ,ఆగస్టు 6న జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ అవసరమైన భూమి సేకరణ కోసం చేయడం జరిగిందని, ఆ ప్రజాభిప్రాయ సేకరణలో తెలియజేసిన ప్రతి అంశాన్ని రికార్డ్ చేయడం జరిగింది. చేసిన రికార్డు వివరాలను కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగిందని, ఇప్పుడు ఈ సభలో మీరు మాట్లాడింది కూడా మీ అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలియజేయడం జరుగుతుందని, ప్రభుత్వం నుంచి వచ్చిన నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఏది ఏమైనప్పటికీ ఎవరికీ అన్యాయం జరగదని ,న్యాయమే జరుగుతుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. రాజయ్యపేట పరిసర ప్రాంతాల్లో ఎట్టి పరిస్థితిలో పనులు జరగవని ,పనులు చేయవద్దని ఆదేశించడం జరుగుతుందని చెప్పారు. ఈ ప్రాంతంలో బల్క్ పార్క్ తప్ప ఏ కంపెనీ పెడతామనేది ఇంకా అనుమతులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. అధికారులను గౌరవించండి ఏ అధికారులు కూడా మిమ్మల్ని ఇబ్బంది పెట్టరని కలెక్టర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నివేదిక ఆధారంగా మీకు పూర్తిస్థాయి వివరాలు తెలియజేయడం జరుగుతుందని, బల్క్ పార్క్ అనేది గవర్నమెంట్ ఏర్పాటు చేసే పార్క్ అని చెప్పారు. ఈ సభలో మాట్లాడిన ప్రతి మాట పూర్తిస్థాయి వివరాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, హోం మంత్రి తదితరులకు ఈ నివేదికలను తెలియజేయడం జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. బల్క్ పార్క్ వ్యతిరేకంలో భాగంగా 39 రోజులుగా మత్స్యకారులు చేస్తున్న ఆందోళన పై స్పందించి మత్స్యకారులతో ముఖాముఖిగా మాట్లాడడానికి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ నిర్వహించిన కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. అనంతరం మత్స్యకారులు బల్క్ పార్క్ సంబంధించి జరిగే నష్టాలను పూర్తిస్థాయిలో పరిశీలించి బల్క్ పార్క్ ప్రక్రియను పూర్తిస్థాయిలో నిలుపుదల చేయాలని కోరుతూ సభ అనంతరం జడ్పిటిసి గోసలకాసులమ్మ ,బాబ్జి, మహేష్, తాతీలు ,స్వామి, పైడితల్లి లతోపాటు మత్స్యకారులు వినతి పత్రం అందజేశారు. ఈ ముఖాముఖి కార్యక్రమంలో ఆర్డీవో వివి రమణ ,జిల్లా అధికారులు సచ్చితాదేవి ,విజయ, జిల్లా వైద్య శాఖ అధికారి కాలుష్య నియంత్రణ మండలి అధికారులు తాసిల్దార్ ఆర్ .నరసింహమూర్తి లతోపాటు పలువురు ఉన్నారు.

# విశాఖలో అందుబాటులోకి..

( ప్రభాతవార్త - విశాఖపట్నం )

మహా విశాఖ పరిధి గంభీరంలోని ఆర్టీఓ కార్యాలయం వద్ద సైంటిఫిక్ డ్రైవింగ్ ట్రాక్ అందుబాటులోకి వచ్చింది. ప్రమాదాల నివారణలో భాగంగా, ప్రతి చోదకుడు నిబంధనలు తెలుసుకొని డ్రైవింగ్ చేసి లైసెన్సు పొందేందుకు ఈ సైంటిఫిక్ డ్రైవింగ్ ట్రాక్ ను అందుబాటులోకి తీసుకొచ్చారు. సిఫార్సులకు ఎటువంటి ఆస్కారం లేకుండా ఈ ట్రాక్ ఉపయోగపడుతుంది. డ్రైవింగ్ లైసెన్స్ పొందాలంటే.. నిబంధనలకు అనుకూలంగా డ్రైవింగ్ చేస్తేనే.. ఆ వ్యక్తికి డ్రైవింగ్ లైసెన్స్ లభిస్తుంది. ఇదిలా వుండగా.. ట్రాక్ లో సైంటిఫిక్ పరిజ్ఞానం అనుసంధానం, సీసీ కెమెరాలు, ట్రాక్ కు హై-టెక్ సెన్సార్ అనుసంధానం చేశారు. దీంతో ట్రాక్ లో ఏర్పాటు చేసిన సెన్సార్లకు తగలకుండా డ్రైవింగ్ చేయాల్సి ఉంటుంది. ట్రాక్లో డ్రైవింగ్ చేస్తున్న వ్యక్తి రోడ్డు చివర తాకినా, డివైడర్ను ఢీకొట్టినా, మలుపులు సక్రమంగా తిప్పకపోయినా సెన్సార్ ద్వారా కంప్యూటర్ పసిగట్టి, తక్షణమే డ్రైవింగ్ పరీక్షలో చోదకుడిని అనర్హుడిగా తేల్చేస్తుంది. ఈ సెన్సార్ విధానం అమల్లో ఉండడంతో రవాణా శాఖ అధికారులు ఎవరికీ ఎలాంటి సహకారం అందించే పరిస్థితి ఉండదు. ఈ పరీక్షలకు అధికారులు ఆన్లైన్ లి వీక్షిస్తూ సందేహమున్న అభ్యర్థులకు వీడియో ఫుటేజీని చూపనున్నట్లు తెలుస్తుంది.

# 'గ్రేటర్' అభివృద్ధి పనులపై మంత్రి నారాయణ సమీక్ష

(విశాఖపట్నం-ప్రభాతవార్త)

మహా విశాఖలోని మురుగునీటి పారుదల వ్యవస్థను మరింత మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టినట్టు రాష్ట్ర మునిసిపల్ మంత్రి నారాయణ వివరించారు. శుక్రవారం ఇక్కడ పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ ఈఎన్ సీ ప్రభాకర్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, సీఈ సత్యనారాయణరాజు తదితర అధికారులతో మురుగునీటి పారుదల వ్యవస్థ, జీవీఎంసీలో చేపడతున్న అభివృద్ధి పనులపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ అధికారులు మహా విశాఖ నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, పెండిరగ్‌లో వున్న పనులు.. భవిష్యత్‌లో మురుగునీటి నుంచి ఎదుర్కోనున్న ముంపుకు పరిష్కారం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. నగరంలో వివిధ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున పక్కాగృహాలు నిర్మాణం అవుతున్నాయని, ఈ నేపథ్యంలో ట్రీట్‌మెంట్ ప్లాంట్ పరిధిని పెంచాల్సిన అవసరం వుందని జీవీఎంసీ మాజీ ఎస్‌ఈ, నిపుణులు కెఎల్‌ఎన్ రవి వివరించారు. ప్రస్తుతం నగరంలో నెలకొన్న పరిస్థితిని పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించడంతో పాటు.. అందుకు పరిష్కార మార్గాలను కూడా మంత్రి నారాయణ దృష్టికి తీసుకొనివచ్చారు.

# పేదలు పెదవాడిగా ఉండాలి అనేది చంద్ర బాబు నాయుడు నైజం..

## వై.ఎస్.ఆర్.సి.పి విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు కె.కె రాజు

విశాఖపట్నం అక్టోబర్ 24, ప్రభాతవార్త



వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు విశాఖ ఉత్తర నియోజకవర్గం మురళీనగర్, ఎన్జీజీవోస్ కోలని జంక్షన్ వైభవ్ ఫంక్షన్ హాల్లో మెడికల్ కాలేజీల ప్రవేటికరణకు వ్యతిరేకంగా ఈ నెల 28న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలకు సంబంధించి వై.యస్.ఆర్.సి.పి "ప్రజా ఉద్యమం" పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం విశాఖ ఉత్తర నియోజకవర్గంలో విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు,విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర కె.కె రాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈసందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుంది వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ చేసిన పోరాటాలు వలనే అరకొర హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే జగన్ ఇచ్చిన పథకాలు కంటే ఎక్కువ పథకాలు ఇస్తామని బూటకపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాలంటరీ వ్యవస్థను, ఇంటి ఇంటికి రేషన్ పంపిణీ లాంటి వ్యవస్థలను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత 100 సంవత్సరాలు చరిత్రను తిరగరాసి ఈ రాష్ట్రనికి 17 మెడికల్ కాలేజీలు పర్మిషన్ తీసుకువచ్చి 8,700 కోట్ల రూపాయలు సెక్షన్ చేస్తే ఆమెడికల్ కాలేజీలు నిర్మాణం పూర్తి చేస్తే జగన్ గారికి ప్రజల్లో ఎక్కడ మంచి పేరు వస్తుందని పి.పి.పి పద్ధతి ద్వారా మెడికల్ కాలేజ్‌లు కూటమి ప్రభుత్వం ప్రవేటికరణ చేస్తుందని మెడికల్ కాలేజీలు ప్రైవేటికరణ జరిగితే భవిష్యత్ తరాల భవిష్యత్తు శూన్యం అవుతుంది. రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర రావు, స్టాండింగ్ కమిటీ మెంబర్ సాడి పద్మారెడ్డి,కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు, వావిలపల్లి ప్రసాద్, రెయ్యి వెంకటరమణ,బర్కత్ అలీ,కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, జిల్లా అను బంధ సంఘాల అధ్య క్షులు పేడాడ రమణికుమారి,నీలి రవి,కర్రీ రామారెడ్డి,మాజీ కార్పొరేటర్ జి.వి రమణి, జిల్లా అధికార ప్రతినిధి మల్లీశ్వరి, వార్డు అధ్యక్షులు గుజ్జు వెంకటరెడ్డి,పైడి రమణ,దుప్పలపూడి శ్రీనివాస రావు, బొడ్డేటి కిరణ్,బలిరెడ్డి గోవింద్,సుకుమార్,ఐ.రవికుమార్,వేణు,చిరంజీవి,జక్కపూడి సత్య నారాయణ, ఎర్రంశెట్టి శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు తుల్లి చంద్రశేఖర్,పైడి శ్రీను,సబ్బవరపు శ్రీనివాస రావు, జిల్లా కార్యదర్శులు రేవతిరావు, తిరుమలరావు,నూకరాజు,పద్మాశేఖర్, నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్య క్షులు ముమ్వల సంతోష్, రత్నం, లక్ష్మణరావు,అప్పారావు మాస్టర్,బద్రి,రాఘవులు,సారిపిల్లి సంతోష్,హరి,బాధ శ్రీను,బిలాల్, సొండి సురేష్,హరిపట్నాయక్,కొట్యాడ సూర్య,అనిల్ శర్మ, సీనియర్ నాయకులు కె.సుశీల, గంగా మహేష్, బోగవల్లి గోవింద్,కె.చిన్న,పాతపట్నం రామ్మోహన్,హనుమంతు,అమర్ రెడ్డి, కె.సత్య నారాయణ రెడ్డి, మహదాస్య గోపి, శివప్రసాద్,చందురెడ్డి,జామి దాసు,డోప్ప శ్రీను,చైతన్య,సీపాన రాము, ఢిల్లీరావు, చిన్నారావు, ఈశ్వరవు, బొట్ట రాజు,పావని, నిజామ్,సీతయ్యరెడ్డి, రామారావు,అప్పలరెడ్డి, యన్.వి రమణ,జె.శ్రీనివాసరెడ్డి, శ్యామ్,కరుణ, కృపా, గౌస్,బంగారి సురేష్,రమేష్, రవి,పి.అప్పారావు, పి.పద్మా, మోహన్, రాజేష్,శ్రీను,నరసయ్య, లావణ్య,జయ, మౌనిక రెడ్డి,మంగ,సత్యవేణి,కనక,బాబ్జి,నాగరాజు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమమే మా ధ్యేయం

### ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక కాంగ్రెస్ జోనల్ ప్రెసిడెంట్ జె.సంపత్ కుమార్



మాధవధార, అక్టోబర్24, ప్రభాతవార్త

కార్మికుల సంక్షేమమే మా ధ్యేయమని ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక కాంగ్రెస్ జోనల్ ప్రెసిడెంట్ జె. సంపత్ కుమార్ అన్నారు. శుక్రవారం ఉదయం మర్రిపాలెం ఎలక్ట్రికల్ లోకో షెడ్‌లో నూతనంగా సెంట్రల్ ఆఫీస్ బేరర్‌గా ఎన్నికైన మూల మహేశ్వరరావుకు ఈఎల్ఎస్ ఎకోఆర్సీఎస్ కార్యవర్గం సన్మానం చేసే కార్యక్రమంలో సంపత్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్మికులకు వ్యతిరేకంగా యాజమాన్యం తీసుకునే ప్రతి నిర్ణయాన్ని వ్యతిరేకిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ కోఆర్డినేటర్ టీ.మౌళేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ తమ్మినేని నర్సింగ్ రావు ఇతర సెంట్రల్ ఆఫీస్ బ్యారర్స్, బ్రాంచ్ ప్రెసిడెంట్ ఎస్.రాజశేఖర్, ఎన్ఎఫ్ఐఆర్ వర్కింగ్ కమిటీ మెంబర్ పి పాపారావు, బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ మూర్తి, కిరణ్ కుమార్, రవిశంకర్, సురేష్ కుమార్, రమేష్ బాబు, శ్యామల, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు. అనంతరం మహేష్ కు గజమాలతో సత్కరించారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి అండగా ఉంటాం



మాధవధార, అక్టోబర్24, ప్రభాతవార్త

జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులు అని 50వ వార్డు సీనియర్ బీజేపీ నాయకురాలు, హ్యూమన్ రైట్స్ సభ్యురాలు బగాది శ్యామల అన్నారు.అటువంటి జర్నలిస్టుల సంక్షేమానికి అండగా ఉంటామన్నారు. మాధవధార స్థానిక వార్త సీనియర్ జర్నలిస్ట్ సీపాన ప్రసాద్ కుమార్తెకు ఇటీవల జన్మించిన ద్వితీయ కుమారుడుకి బగాది శ్యామల గురువారం నాడు వారి ఇంటికి వెళ్లి ఆశిస్సులు అందించారు. ఇందులో భాగంగా సుమారు ఐదు వేల రూపాయల విలువ గల బేబీ కిట్‌ను అందించారు. ఏళ్ల తరబడి పత్రిక రంగంలో సీపాన ప్రసాద్ చేస్తున్న సేవలను ఆమె కొనియాడారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో, ఇన్స్పెక్టర్ కె.వి.సతీష్ కుమార్ సూచనల మేరకు, ట్రైనింగ్ సబ్ ఇన్స్పెక్టర్లు చినబాబు, జిలాని ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా విద్యార్థుల కోసం వ్యాసరచన పోటీలు, డిబేట్ కాంపిటీషన్లు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఫస్ట్, సెకండ్, థర్డ్ స్థానాలు సాధించిన విద్యార్థులు తదుపరి జోన్ వైస్ పోటీలలో పాల్గొంటారు. అక్కడ గెలుపొందిన విద్యార్థులు తరువాత కమిషనర్ ఆఫీస్ పరిధిలో జరిగే ఫైనల్ పోటీలకు హాజరై పాల్గొంటారు. ఫైనల్ రౌండ్‌లో విజేతలైన విద్యార్థులకు సీపీ చేతుల మీదుగా బహుమతులు అందజేయబడతాయని పోలీసులు తెలిపారు. పోలీస్ అమరవీరులు సమాజ రక్షణ కోసం తమ ప్రాణాలు అర్పించిన ధీరులని భావిస్తూ, వారి త్యాగాన్ని తరతరాలకు చాటి చెప్పేందుకు ఇటువంటి పోటీలు, కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నది.

## విధి నిర్వహణలో వీరమరణం పొందిన వడ్డాది శ్రీనివాసరావు చిత్రపటానికి పూల పూలమాలలు వేసి నివాళులర్పించిన వన్ టౌన్ సీఐ జీడి బాబు



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు వన్ టౌన్ సీఐ జిడి బాబు ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా కొత్త రెల్లి వీధిలో ఉంటూ, విధి నిర్వహణలో వీరమరణం పొందిన వడ్డాది శ్రీనివాసరావు చిత్రపటానికి పూల పూలమాలలు వేసి నివాళులర్పించారు. జోహార్లు జోహార్లు వడ్డాది శ్రీనివాసరావు అని వన్ టౌన్ పోలీస్ బృందం నినాదాలు చేశారు.అనంతరం వారి సేవలను కొనియాడారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు నిత్యవసర సరుకులను, పండ్లను అందించారు. ఈ సందర్భంగా సీపీ బాగ్చికి కొత్త రెల్లి వీధి వాసులు, వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

## రక్షణ గోడ కూలి కోతకు గురవుతున్న హైస్కూల్ క్రీడామైదానం..విద్యార్థులకు ఇక్కట్లు



ఆనందపురం, అక్టోబర్ 24, ప్రభాతవార్త

ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రక్షణ గోడ గతేడాది కురిసిన వర్షాలకు శిథిలమై కూలి పోగా ఇప్పటివరకు ఎటువంటి పునరుద్ధరణ చర్యలు చేపట్టక పోవడంతో పాఠశాల క్రీడామైదానం పూర్తిగా కోతకు గురవుతోంది. రక్షణ గోడ లేక పోవడంతో వర్షపు నీరు నేరుగా మైదానంలోకి నుండి ప్రవహించడంతో మట్టి కొట్టుకు పోయి సమీప బీసీ కాలనీ వైపు చేరడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొండ ప్రాంతంలో ఉన్న ఈ పాఠశాల ఆవరణలోకి వర్షం నీరు చేరి శిథిలమైన రక్షణ గోడ దిశగా ప్రవహించడంతో మైదానం ప్రాంతం కోతకు గురవుతోంది. పీఎంశ్రీగా ఎంపికైన ఈ పాఠశాల క్రీడామైదానాన్ని ప్రధానోపాధ్యాయులు శ్రమదానంతో కొంత మేర తీర్చిదిద్దారు. అయినా చాలా చోట్ల వర్షం నీరు నిల్వ ఉండి పోతోంది. దీంతో శుక్రవారం స్థానిక కాలనీవాసులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి వర్షపు నీరు పోవడానికి తాత్కాలికంగా కాలువను ఏర్పాటు చేశారు. ఇప్పటి కైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## తక్కువ పెట్టుబడి ఎక్కువ రాబడిలకు ప్రజలు నమ్మొద్దు

### రైస్ పుల్లింగ్ గ్యాంగ్ -ఉచ్చులో మహిళా డాక్టర్.. -చాకచక్యంగా ముగ్గురును అదుపులో తీసుకున్న ఆరిలోవ పోలీసులు

ఆరిలోవ, అక్టోబర్ 24, ప్రభాతవార్త



తక్కువ పెట్టుబడికి ఎక్కువ రాబడి అంటూ మోసపూరిత మాటలు నమ్మి మోసపోవద్దని ద్వారక ఏసిపి అన్నెపు నరసింహమూర్తి అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆరిలోవ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ నరసింహమూర్తి, సిఐ హెచ్. మల్లేశ్వరరావు మాట్లాడుతూ హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న ప్రియాంక అనే మహిళ వృత్తిరీత్యా డాక్టర్. ఆమె రైస్ పుల్లింగ్ గ్యాంగ్ ఉచ్చులో పడి సుమారుగా కోటిన్నర పోగొట్టుకోవడంతో ఈ నెల 19న ఆరిలోవ పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించింది. దీంతో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు సీఐ మల్లేశ్వరరావుతో పాటు సిబ్బంది రంగంలోకి దిగి అరకు చెందిన కొర్రా బంగారు రాజు, కర్నాటి ప్రసాద్ అలియాస్ గుంటూరు ప్రసాద్, పెందుర్తికి చెందిన వనుము శ్రీనివాసులను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. వీరు వద్ద నుండి 2,41,400 నగదును రికవరీ చేశారు. ఒక చెంబు చూపించి ఈ చెంబుకు చాలా శక్తులు ఉన్నాయని సుమారు 30 కోట్లు విలువ చేస్తాదని మీరు పెట్టుబడిగా కొంత డబ్బులు పెట్టినట్లయితే మీకు రెట్టింపు డబ్బులు వస్తాయని చెప్పడంతో ప్రియాంక మోసపోయినట్లు ఏసీపీ తెలిపారు. మన నమ్మకం మోసగాడికి పెట్టుబడి అని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అయితే ఈ కేటుగాళ్లు ఉచ్చులో ఇంకెంత మంది బాధితులు ఉన్నారో విచారణ చేపట్టనున్నామని, ఈ ముగ్గురు నిందితులు వాడుతున్న సెల్ ఫోన్స్, బ్యాంకు డీటెయిల్స్ తీసుకొని విచారణ జరుపుతున్నామని తెలిపారు. ఆరిలోవలో ఉన్న లార్సిన్ హోటల్, ఎస్ వి ఎ హోటల్‌లో నగదు లావాదేవీలు జరిపినట్లు పోలీసులు వెల్లడించారు.

## నిద్రలో వచ్చే తీవ్ర అనారోగ్యాలకు చెక్

### మెడికవర్‌లో నూతన స్లీప్ ల్యాబ్ ప్రారంభం

ఆరిలోవ, అక్టోబర్ 24, ప్రభాతవార్త

అత్యాధునిక స్లీప్ ల్యాబ్‌ను ఎంవీపీ కాలనీలో ఉన్న మెడికవర్ హాస్పిటల్‌లో అధికారికంగా ప్రారంభించినట్లు మెడి కవర్ యాజమాన్యం తెలిపారు. నిద్ర సంబంధిత శ్వాసకోశ రుగ్మతల నిర్ధారణ, నిర్వహణ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. అబ్‌స్ట్రక్టివ్ స్లీప్ అప్నియా వంటి నిద్రా సమస్యలు పెరుగుతున్న విస్తృతిని దృష్టిలో ఉంచుకుని, ఈ కొత్త ల్యాబ్‌ను అత్యంత అధునాతన సాంకేతిక పరికరాలతో ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక యూనిట్, ఖచ్చితమైన రోగ నిర్ధారణను అందించడానికి, రోగుల కోసం వ్యక్తిగతీకరించిన,ప్రభావవంతమైన చికిత్సా పద్ధతులను రూపొందించడానికి సమగ్రమైన, నాన్-ఇన్వాసివ్ నిద్రా అధ్యయనాలను అందిస్తుంది. పల్మనాలజీ విభాగాధిపతి డాక్టర్ ప్రేమ్ కుమార్ ఈ కొత్త సదుపాయం యొక్క క్లినికల్ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రేమ్ కుమార్‌తో పాటు పల్మనాలజిస్ట్ డా.సుధీర్, డా.సత్య పద్మజ, డా.మోనిష, సెంటర్ హెడ్ డా.అరుణ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## తప్పించుకు తిరుగుతున్న లిక్విడ్ గంజాయి నేరస్తుడుని చాకచక్యంగా అరెస్ట్ చేసిన ఎమ్మార్ పేట సీఐ దివాకర్ యాదవ్ టీమ్



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

గంజాయిని వివిధ తరహాలో స్మగ్లింగ్? చేసి అడ్డదారిలో సంపాదించడమే కాకుండా యువకుల జీవితాలను నాశనం చేస్తున్న ముఠాలు పెరిగిపోతున్నారు. ఈ మేరకు విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి గంజాయి స్మగ్లింగ్‌ను అరికట్టేందుకు ఉక్కుపాదం మోపారు. విశాఖలో అడుగడుగునా చెక్?పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు ముమ్మరం చేశారు. స్మగ్లర్ల కొత్త ఎత్తుగడలను చిత్తు చేస్తూ నేరస్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.. ఇదే తరహాలో మహారాణిపేట పోలీసు స్టేషన్ పరిధిలో కూడా గంజాయి స్మగ్లర్లపై పోలీసులు నిఘా వేసి ఈ ఏడాది జులై 30వ తేదీన లిక్విడ్ గంజాయి ని రవాణా చేసిన గూడే వెంకట రమణ,పతకం శెట్టి శంకర్, పొట్నూరు కౌశిక్ లను అరెస్ట్ చేసి జైలుకు తరలించారు.. అలాగే అదే కేసులో ప్రధాన సూత్రదారుడైన పైలా సురేష్, గూడే దిలీప్ కుమార్ లలో పైలా సురేష్ ను ఈ ఏడాది ఆగస్టు రెండో తేదీన అరెస్ట్ చేశారు. అయితే ఆ కేసులో మరో ప్రధాన పాత్రధారి గూడే దిలీప్ కుమార్ పోలీసు లకు దొరక కుండా చాలా రోజులుగా తప్పించుకుని తిరుగుతున్నాడు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించకుండా తప్పించుకొని గోవాలో తల దాచుకున్నట్టు పోలీసులు గుర్తించారు. ఇదిలా ఉండగా ఎం ఆర్ పేట సిఐగా దివాకర్ యాదవ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత పోలీసుల నుంచి తప్పించుకుని తిరుగుతున్న పలువురు నేరస్థులపై నిఘా వేసి చాకచక్యంగా వారిని అరెస్టు చేస్తున్నారు.. అందులో భాగంగా లిక్విడ్ గంజాయి రవాణా కేసులో ప్రధాన సూత్రధారైనా గూడె దిలీప్ కుమార్ పై ఎమ్మార్పేట సీఐ దివాకర్ యాదవ్ స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ మేరకు గంజాయి నేరస్తుడు గూడే దిలీప్ కుమార్ అలియాస్ దీపు శుక్రవారం విశాఖ వచ్చినట్టు సమాచారం అందుకున్న సీఐ దివాకర్ యాదవ్ నేతృత్వంలోని సిబ్బంది హెడ్ కానిస్టేబుల్స్ సురేష్, చంద్రశేఖర్ కానిస్టేబుల్ నాగేంద్ర లుఎంతో శ్రమించి చాకచక్యంగా గంజాయి నేరస్థుడిని అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన ఎమ్మార్పేట పోలీసు బృందాన్ని పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, ఇంచార్జ్ డి.సి.పి-1 మేరీ ప్రశాంతి, ఏసీపీ ఈస్ట్ లక్ష్మణమూర్తిలు అభినందించారు.

## డిప్యూటీ కలెక్టరుగా పదోన్నతి పొందిన తహశీల్దారును సత్కరించిన ఎంపీపీ

పద్మనాభం,అక్టోబరు 24, ప్రభాతవార్త



డిప్యూటీ కలెక్టరుగా పదోన్నతి పొందిన పద్మనాభం తహాశీల్దారు కె.ఆనందరావును శుక్రవారం ఎంపీపీ కె.రాంబాబు తహాశీల్దారు కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. నిస్వార్థంగా ప్రజలకు సేవలందించిన ప్రతి ఒక్కరూ అత్యున్నత స్థానాలకు ఎదుగుతారనేది ఆనందరావు చూపించారని ఎంపీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోని చైతన్య పాల్గొన్నారు.

## నవంబరు 19న అనంతపద్మనాభస్వామి కొండమెట్ల కోటి దీపోత్సవం



పద్మనాభం,అక్టోబరు 24, ప్రభాతవార్త

పద్మనాభం పుణ్యక్షేత్రంలో వేంచేసియున్న అనంతపద్మనాభస్వామి కొండమెట్ల కోటి దీపోత్సవం నవంబరు 19న జరగనున్నట్లు ఆలయ అధికారులు, అర్చకులు తెలిపారు. ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో చివరన రానున్న కార్తీక బహుళ అమావాస్య రోజున కొండమెట్ల కోటి దీపోత్సవం జరపడం పూర్వం నుండి వస్తున్న సాంప్రదాయం. అయితే ఈ ఉత్సవం నిర్వాహణకు ముందుస్తుగా నవంబరు ఒకటివ తేదీన భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నాయకులతో ఆలయంలో సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు చెప్పారు.

## 28న మెడికల్ కాలేజీల ప్రవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్సీపీ ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ

విశాఖపట్నం,అక్టోబరు 24, ప్రభాతవార్త



ఎన్జీజీవోస్ కోలని వైభవ్ ఫంక్షన్ హాల్లో పార్టీ అధ్యక్షులు, మాజీ సీఎం వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు కెకె రాజు ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రవేటికరణకు వ్యతిరేకంగా అక్టోబర్-28తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలకు సంబంధించి" వైఎస్సార్సీపీ ప్రజా ఉద్యమం" పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, రాష్ట్ర, పార్లమెంట్, పార్టీ మండల అధ్యక్షులు, సిటీ నాయకులు, సీనియర్ నాయకులు, వార్డు అధ్యక్షులు, మాజీ రాష్ట్ర, మాజీ బిసి కార్పొరేషన్ చైర్మన్ అండ్ డైరెక్టర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, కార్యకర్తలు ఇతర ప్రజా ప్రతినిధులతో కలసి పాల్గొన్న వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి పాల్గొన్నారు.

## చెరువుగా మారిన వెల్లంకి సర్వీసు రోడ్డు..!!.. ప్రయాణీకులకు అవస్థలు



ఆనందపురం, అక్టోబర్ 24, ప్రభాతవార్త

తగరపువలస నుండి విశాఖకు వెళ్లే రాష్ట్ర రహదారి సర్వీస్ రోడ్డు ఆనందపురం మండలం వెల్లంకి వద్ద పూర్తిగా అధ్వానంగా మారింది. రిద్దంటా నీటితో నిండిపోవడంతో చెరువును తలపించింది. అసలు రోడ్డు కనబడక పోవడంతో వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడ్డారు. పూర్తిగా వరద నీటితో నిండిపోయి అధ్వాన్న పరిస్థితి నెలకొనడంతో స్థానిక నాయకులు ఆ ప్రాంతానికి శుక్రవారం వెళ్లి పరిశీలించారు. సర్వీస్ రోడ్డుపై నీరు ఎందుకు వస్తుంది, ఎలా వస్తుంది అనే అంశంపై క్షుణ్ణంగా పరిశీలించారు. వాహనదారుల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని సమస్యపై పూర్తిగా తెలుసుకున్నారు. ఇక్కడికి సమీపంలో గల రెండు చెరువులు గండి కొట్టడంతో ఆ నీరు సర్వీసు రోడ్డుపైకి చేరుతుందని గమనించారు. అలాగే విశాఖకు చెందిన ఒక బడా బాబు చెరువు నీరు పోయే గెడ్డను ఆక్రమించి లేఅవుట్ వేయడంతో సమస్య ఇంతవరకు వచ్చిందని స్థానికుల ద్వారా తెలుసుకున్నారు. ఈ సమస్యను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, అతని తనయుడు గంటా రవితేజ దృష్టికి తీసుకొని వెళ్లగా పరిష్కారానికి హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. నేషనల్ హైవే అధికారులు, రెవెన్యూ సిబ్బందితో మాట్లాడి సమస్యను ఒక కొలిక్కి తీసుకువచ్చేటట్లు చర్యలు తీసుకుంటామని వారు తెలిపారని టిడిపి సీనియర్ నాయకులు కాకర వెంకటరమణ, వెల్లంకి సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు తెలిపారు. వారు స్థానికులతో కలిసి రోడ్డు పరిస్థితిని స్వయంగా పరిశీలించారు.

## ఆసుపత్రి ప్రాంగణంలో ప్రైవేట్ వాహనాలు తీయకపోతే చర్యలు తప్పవు

### జోన్-2 జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి

ఆరిలోవ, అక్టోబర్ 24, ప్రభాతవార్త

వార్త ప్రభావం



ఇష్టానుసారంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పార్కింగ్... సచివాలయాలకు వెళ్లే దారి లేక నానా అవస్థలు.. అనే వార్త శుక్రవారం వార్త దినపత్రికలో ప్రచురించడంతో జూన్ 2 జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి స్పందించారు. శుక్రవారం మధ్యాహ్నం సచివాలయాలకు, యూపీహెచ్సీ ఆసుపత్రికు వెళ్లి ఆసుపత్రి ఎదురుగా ఉన్న కార్లు పార్కింగ్ చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రికి వచ్చిన రోగులు, అదేవిధంగా సచివాలయంకి వచ్చిన వాళ్ళ వాహనాలు ఎక్కడ పార్కింగ్ చేసుకుంటారని, నడిచేందుకు వీలు లేకుండా ఈ విధంగా పార్కింగ్ చేయడమేమిటి అని సచివాలయం, ఆసుపత్రి సిబ్బందికి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తక్షణమే రెండు రోజుల్లో ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న వాహనాలు తరలించాలని, లేని పక్షాన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కమిషనర్ ఆఫ్ పోలీస్ కు పిర్యాదు చేయాలనీ ఆస్పత్రి, సచివాలయం సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. సచివాలయాలకు వెళ్లి సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు.

## నేడు భక్తి వేదాంత స్వామి ప్రభు తిరోభావ దినోత్సవం



ఆనందపురం, అక్టోబర్ 24, ప్రభాతవార్త

హరే కృష్ణ మూవ్ మెంట్ ఆధ్వర్యంలో శనివారం దామోదర దీపోత్సవాలలో భాగంగా హరే కృష్ణ మూవ్ మెంట్ ఉద్యమ వ్యస్థాపకులు శ్రీ భక్తి వేదాంత స్వామి ప్రభు పాదుల వారి 48 వ తిరోభావ దినోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీ రాధా మధన మోహన్ మందిరంలో సాయంత్రం 6 గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నామని అంబరీష దాస తెలిపారు. ఈ సందర్భంగా సంకీర్తనల నడుమ భక్తులు లయబద్ధంగా శ్రీ దామోదర అష్టకం పాడుతూ శ్రీ కృష్ణ భగవానునికి నెయ్యి దీపాలతో స్వయంగా హారతి సమర్పించారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిద్దాము

### జోన్ 3 కమిషనర్ శివప్రసాద్ వెల్లడి

విశాఖపట్నం,అక్టోబరు 24, ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిద్దామని జోన్ 3 కమిషనర్ కె శివప్రసాద్ అన్నారు. జీవీఎంసీ జోన్ 3 పరిధిలోగల ప్రతీ వ్యాపార కేంద్రాలు రైతుబజార్‌ల్లో గత కొద్ది రోజులుగా శానిటరీ సూపర్‌వైజర్లు, సిబ్బంది ప్లాస్టిక్‌పై వ్యాపారులకు అవగాహన కల్పిస్తున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో జీవీఎంసీ ప్రథమ స్థానంలో నిలిపేందుకు అందరు సహకరించాలని అన్నారు. ఈసందర్భంగా జీవీఎంసీ 23వ ఆర్డు లో ఉన్నస్టిక్కరింగ్ షాపులు, కార్ డెకార్స్ షాపులను తనిఖీ చేశారు. ప్లాస్టిక్ వినియెఆగంతోపాటు డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేయకపోవడంతో 1500 రూపాయలు జరిమానా విధించారు. అలాగే కేఆర్ఎం కాలనీ చైతన్యనగర్, వద్ద గల వ్యాపారులకు ప్లాస్టిక్ వినియెఆగంపై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వినియెఆగిస్తే జరిమాన విధిస్తామని తెలిపారు.

## మంత్రి కొల్లు రవీంద్ర చేతుల మీదుగా నాయి బ్రాహ్మణ సంఘం నియామక పత్రాలు అందజేత



గాజువాక,అక్టోబర్ 24,ప్రభాతవార్త

విశాఖ జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం గాజువాక నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. నూతనంగా ఎన్నికైన సభ్యులకు ఏపీ టీడీపీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు,రాష్ట్ర ఎక్సైజ్ భూగర్భ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర,ఎమ్మెల్సీ చిరంజీవ రావు చేతుల మీదుగా నాయి బ్రాహ్మణ నియామక పత్రాలు అందజేశారు. విశాఖ జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘము అధ్యక్షులు దేవగుప్త రమేష్, ప్రధాన కార్యదర్శి ఆతవ సుబ్బారావు, కోశాధికారి వీరేశ్వర త్రినాధ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిగురువలస పోలారావు, జిల్లా ఉపాధ్యక్షులు కొడమంచిలి, జిల్లా ఉపాధ్యక్షులు కింతాడ శ్రీనివాసరావు, జిల్లా సంఘం గౌరవ సభ్యులు కోరిబిల్లి గోవింద్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ కందికొండ చిరంజీవి, జిల్లా ప్రచార కమిటీ ఉపాధ్యక్షులు గులిమి రాజు, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి రామేశ్వరపు మహేష్, ఇతర కార్యవర్గ సభ్యులు నియామక పత్రాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ప్రసాదుల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పురస్కారాల పోస్టర్ ఆవిష్కరణ : వైసిపి జిల్లా అధ్యక్షులు కేకే రాజు

విశాఖపట్నం, అక్టోబర్ 24 ప్రభాతవార్త



న్యూ హోప్ ఫౌండేషన్ పదవ వార్షికోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో సేవలందించిన వారికి జీవన సాఫల్య జాతీయపురస్కారాలు అందజేయనున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ మంచ నాగమల్లేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా వార్షికోత్సవ పోస్టర్ ను విశాఖ జిల్లా వైసీపీ అధ్యక్షులు కె.కె. రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కళా, సాహితీ, పారిశ్రామిక, రాజకీయ, సేవా రంగాలలో విశిష్ట సేవలు అందించిన వారికి అవార్డులు ఇవ్వడం ఎంతో అభినందనీయం అని తెలిపారు. ఇటువంటి గొప్ప కార్యక్రమం ప్రతియేటా నిర్వహిస్తున్న మల్లేశ్వరికి తప్పక అభినందనలు తెలుపుతూ, ప్రస్తుత యువత మల్లేశ్వరిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఆసక్తిగలవారు 99126 33336 ఫోన్‌లో తమ పేరు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మల్లేశ్వరి కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, వైసీపీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## టిడిఆర్‌లపై ఆరోపణలు సరికావు..

విశాఖపట్నం, అక్టోబర్ 24, ప్రభాతవార్త

విశాఖపట్నం వేపగుంట గ్రామంలో ఉన్న భూమిని జివిఎంసి మాస్టర్ ప్లాన్ మౌలిక సదుపాయాల కల్పన నిమిత్తం తీసుకుంటున్నారని, అందుకు పరిహారంగా నగదు కాకుండా టిడిఆర్‌లు ఇచ్చేందుకు జివిఎంసీ అధికారులు సన్నాహాలు చేస్తున్నారని ఆ భూమిపై తప్పుడు టిడిఆర్‌లు తీసుకోవడానికి కుట్ర జరుగుతోందని ఓ కార్పొరేటర్ ఆరోపించడం సరికాదని భూయాజమానుల తరపున గారపాటి శరత్‌చంద్ర అన్నారు. గురువారం విజేఎఫ్ క్లబ్ వద్ద ఆయన మీడియాతో ఆయన మాట్లాడారు. 1970లో ఈ భూమిని సదరం అప్పల నాయుడు నుంచి చందవాడ వీరభద్రరావు కొనుగోలు చేశారని ఆ తర్వాత ఆయన చనిపోగా అతని వారసులకు భూమి దఖలు పడిరదని చెప్పారు.

## కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతున్న లాంగ్ పెండింగ్ ఎన్బిడబ్ల్యూ నిందితుడు అరెస్ట్



### వన్ టౌన్ పోలీసులకు ప్రశంసలు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

కోర్టుకి హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతున్న లాంగ్ పెండింగ్ ఎన్బిడబ్ల్యూ నేరస్తుడిని వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. వన్ టౌన్ సిఐ జీడి బాబు తెలిపిన వివరాల ప్రకారం అబ్దుల్ నజీర్ అనే వ్యక్తి ఓ కేసులో 2013 సంవత్సరం నుండి కోర్టుకు హాజరవ్వకుండా తప్పించుకుని తిరుగుతున్నాడు. దీంతో సదరు నిందితునిపై కోర్ట్ నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేశారు. నేరస్థుడి ఆచూకీ కోసం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ జీ.డి.బాబు ఎంతో శ్రమించి కనీసం ఎటువంటి టెక్నికల్ ఎవిడెన్స్(మొబైల్) ఉపయోగించకుండా సుమారు రెండు సంవత్సరాల నుండి కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతున్న నాన్ బెయిలబుల్ వారెంట్ ముద్దాయి అబ్దుల్ నజీర్‌ను చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ మేరకు శుక్రవారం నేరస్తుడ్ని సంబంధిత కోర్టులో హాజరు పరిచారు. సీఐ జీ.డి.బాబు నేరస్తులను పట్టుకోవడంలో చూపిస్తున్న ప్రతిభను ఉన్నతాధికారులు ప్రశంసిస్తున్నారు.

## ఐదేళ్ల క్రితం కిడ్నాప్ కేసును ఛేదించిన ఫోర్త్ టౌన్ పోలీసులు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



డబ్బు కోసం జరిగిన కిడ్నాప్ కేసులో పరారీలో ఉన్న ముద్దాయిని ఫోర్త్ టౌన్ పోలీసులు పట్టుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలు ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఈస్ట్ ఏసిపి కె లక్ష్మణ్ మూర్తి వివరాలు వెల్లడించారు. 2020 జూలై 5వ తేదీన జామి సురేష్ అనే రియల్ ఎస్టేట్ వ్యాపారిని పల్లపు ప్రసాద్ భరత్నేని రామ్ రెడ్డి అలియాస్ ప్రతాపరెడ్డి బోయిన విష్ణు ఎండి లాయక్ కలిసి కిడ్నాప్ చేసి జామ్ సురేష్ ను ఐదు కోట్లు డిమాండ్ చేయగా చివరగా 70 లక్షలు ఇవ్వడానికి ఒప్పుకున్నారు. తన దగ్గర అంత డబ్బు లేదని జామ్ సురేష్ తన భార్యకు ఫోన్ చేసి సైట్ విషయంలో లోన్ తీసుకోవాల్సి ఉందని ఇంటి వద్ద ఉన్న గోల్డెన్ తీసుకొని సీతంపేట లో గల ఐ ఎఫ్ ఎల్ దగ్గరకు రమ్మని తెలిపారు. సురేష్ భార్య కుమారుడు ఈ విషయాన్ని 100 డైలీ తెలియజేయగా పోలీసులు అక్కడికి చేరుకోవడంతో వీరంతా పరారిపోయారు. ఈ విషయంపై ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు.నిందితులు పల్లపు ప్రసాదు ప్రతాప్ రెడ్డిలను పోలీసులు అదే ఏడాది జులై 10వ తేదీన అరెస్టు చేసారు. ఈ కేసులో పరారీలో ఉన్న ముద్దాయిలు విష్ణు ఎండి లాయక్ కోసం గాలింపు చర్యలు చేపట్టి స్పెషల్ టీంను నియమించారు. విష్ణు కోసం వచ్చిన సమాచారం ప్రకారం హైదరాబాద్ అత్తాపూర్ ఏరియాలో విష్ణును పట్టుకున్నారు. నాలుగో ముద్దాయి లాయక్ గురించి విచారించిన 2021లో ఇతను ఉత్తరప్రదేశ్లో హత్యకు గురైనట్లు తెలుసుకున్నారు. కేసు విషయంపై ముద్దాయిలని పట్టుకోవడంలో నాలుగో ముద్దాయిలనిపట్టణ పోలీసులు తీరును నగర పోలీస్ కమిషనర్ డీసీపీ సీను పోలీసులను అభినందించినట్లు ఏసిపి లక్ష్మి మూర్తి తెలిపారు. ఈ సమావేశంలో సీఐ ఉమాకాంత్ ఎస్సైలు వెంకట్రావు, బాలకృష్ణ, చిన్నమ్మ నాయుడు సిబ్బంది పాల్గొన్నారు.

## జివిఎంసి టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 19 వినతులు

### - జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకరరావు



విశాఖపట్నం అక్టోబర్ 24, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌లో 19 వినతులు వచ్చాయని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకర రావు తెలిపారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో సిపిలు, డీసీపీలు, ఏసీపీలతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ జీవీఎంసీ లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించేందుకు గానూ ప్రత్యేకంగా ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 19 వినతులు స్వీకరించడం జరిగినదని, అందులో ముఖ్యంగా 2వ జోన్‌కు 3, 3వ జోన్‌కు 5, 4వ జోన్‌కు 1, 5వ జోన్‌కు 3, 6వ జోన్‌కు 2, 8వ జోన్‌కు 5 వినతులు వచ్చాయని తెలిపారు. స్వీకరించిన వినతులను /ఫిర్యాదులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆదేశించడమైనదన్నారు. పట్టణ ప్రణాళికా విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమంలో ప్రజలు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.

Main tab page 12_Main tab page 12.qxd 10/24/2025 11:50 PM Page 1






## వినతుల పరిష్కారం వేగవంతం చేయాలి

**- పీజీఆర్ఎస్ కు 166 అర్జీలు - జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్**



**పాడేరు,అక్టోబర్ 24, (ప్రభాతవార్త)**

సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు 166 వినతులు వచ్చాయి. జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్, ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, పాడేరు ఐ టి డి ఏ పి ఒ తిరుమణి శ్రీ పూజ, అసిస్టెంట్ కలెక్టర్ కె. సాహిత్, డిఆర్ఓ కె. పద్మలత, పాడేరు ఇంచార్జ్ ఆర్ డి వో ఎస్. వి. ఎస్ లోకేశ్వరరావు సంయుక్తంగా వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. అర్జీదారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించు కోవాలి, అర్జీలు నేరుగా పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసు కోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవ డానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్) వెబ్సైట్ ను సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. పెదబయలు మండలం కుంతుర్ల పంచాయతీ కుంతుర్ల గ్రామస్తురాలు బి. జానకమ్మ వితంతు పింఛను మంజూరు కొరకు అర్జీ పెట్టారు. జి కె వీధి మండలం దేవరపల్లి పంచాయతీ దేవరపల్లి గ్రామస్తులు కె. రామలింగం, కె. పోతురాజు, డి.పద్మ, గ్రామస్తులు బి టి రోడ్డు ,ఆర్ వో ఎఫ్ ఆర్ పట్టాలు, డి పట్టాలు, సి సి రోడ్లు, స్కూల్ భవనం , అంగన్వాడీ భవనం మంజూరు కొరకు అర్జీ పెట్టారు.. అరకువ్యాలీ మండలం పద్మాపురం పంచాయతీ పద్మాపురం గ్రామ సర్పంచ్ పి. సుస్మిత పద్మావతి గార్డెన్ దగ్గర వాహనాల పార్కింగ్ కొరకు దరఖాస్తు చేసియున్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు పి.బి. పరిమళ, జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బి ఎస్ నంద్, డీఆర్డిఎ పిడి వి మురళి, రహదారులు భవనాల శాఖ ఈఈ బాల సుందర బాబు, గ్రామ వార్డ్ సచివాలయ నోడల్ ఆఫీసర్ పి ఎస్ కుమార్, డిపివో కె.పి. చంద్ర శేఖర్, జిల్లా ఖజానా శాఖాధికారి ప్రసాద్ బాబు, డివిజనల్ డెవలప్మెంట్ అధికారి ఎ. జయప్రకాష్, జిల్లా పరిశ్రమల అధికారి ఆర్. వి రమణారావు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పి. ప్రసాద్ పలువురు తాహసిల్దార్లు తదితరులు ఉన్నారు.

## సర్పంచ్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం



**ముంచంగిపుట్టు, అక్టోబర్ 24, (ప్రభాతవార్త)**

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో గల వనబసింగి పంచాయతీ కొత్తూరు జంక్షన్ వద్ద పంచాయతీ సర్పంచ్ వి. లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కె. ధర్మారావు, డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.సత్యనారాయణ పర్యవేక్షణలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. పరిసర ప్రాంతాల్లో చెత్తను తొలగించి శుభ్రపరిచారు. ఇందులో భాగంగా జంక్షన్ వద్ద శుభ్రపరిచి, ప్లాస్టిక్ ని సేకరించి, దుకాణ యజమానులతో సమావేశం ఏర్పాటు చేసి పారిశుద్ధ్యం పై అవగాహన కల్పించారు. అదేవిధంగా ప్రతి షాపు వద్ద ప్రత్యేక డస్ట్ బిన్ లు ఏర్పాటు చేసి అందులో మాత్రమే చెత్త వెయ్యాలని సూచించారు. అనంతరం చిప్పాపుట్టు గ్రామంలో రైతులకు మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం సర్పంచ్ వండేలు. లక్ష్మణ్ తో పాటు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె .ధర్మ రావు, డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి సూర్యనారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ మాలన్న పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల వారోత్సవాలు సందర్భంగా వ్యాసరచన పోటీలు



**రంపచోడవరం, అక్టోబర్ 24, (ప్రభాతవార్త)**

అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు రంపచోడవరం డిఎస్పీ సాయి ప్రశాంత్, సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసి నాయుడు ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల వారోత్సవాలు పురస్కరించుకుని శుక్రవారం రంపచోడవరం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజ్ మరియు స్కూల్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. అమరులైన పోలీసుల యొక్క త్యాగాలు గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భూషణం, ట్రైనింగ్ ఎస్పీ రాజ్ కోటి, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏఎంసి చైర్మన్ లక్ష్మీకి ఘన సత్కారం

**- అభివృద్ధి కార్యక్రమాలపై విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు దేవదాసు చర్చ**



**అరకులోయ, అక్టోబర్ 24, ప్రభాతవార్త**

అరకులోయ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొరి బొరి లక్ష్మిని శుక్రవారం విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు వంతల దేవదాసు ఘనంగా సత్కరించారు. ఈ మేరకు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన బొరి బొరి లక్ష్మి దంపతులను జిల్లా విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు వంతల దేవదాసు ఘనంగా సత్కరించారు. చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన లక్ష్మిని విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు వంతల దేవదాస్ మర్యాదపూర్వకంగా కలుసుకొని అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ముఖ్యంగా క్రయ, విక్రయ విధానాలు, మార్కెట్ లో పలు వ్యాపార కార్యకలాపాలు, రైతులకు అందించాల్సిన మౌలిక వసతులు, యార్డ్ లోపల సీసీ రోడ్డు వంటివి ప్రధాన అంశాలుపై చర్చ జరిగింది. అరకు మార్కెట్ యార్డు కేవలం స్థానిక గిరిజన రైతులకు మాత్రమే కాకుండా, ఒరిస్సా ప్రాంతానికి చెందిన రైతులకు కూడా వ్యాపార కేంద్రంగా నిలుస్తోందని, ఈ నేపథ్యంలో మార్కెట్ యార్డును అన్ని విధాల అభివృద్ధి చేసి రైతులకు గిట్టుబాటు ధర, సులభతర లావాదేవీలు, మరియు వ్యవసాయ పంటల విక్రయానికి అనుకూల వాతావరణం ఏర్పడేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. రైతులకు మద్దతుగా ప్రభుత్వ విధానాల అమలు, మార్కెట్ యార్డు యొక్క సమగ్ర అభివృద్ధి, స్థానిక ప్రజలకు కలసి వచ్చే లబ్ధి కోసం ఒక దిశానిర్దేశకంగా నిలపాలని, ప్రజాప్రతినిధులు, సేవకులు ఈ తరహా చర్చలు జరిగేట్టు చొరవ తీసుకొని గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో కీలకంగా వ్యవహరించాలన్నారు. మార్కెట్ యార్డ్ అభివృద్ధే తన లక్ష్యమని ఈ సందర్భంగా చైర్మన్ లక్ష్మి స్పష్టం చేశారు.

## ఉపాధి కల్పనే లక్ష్యంగా జాబ్ మేళాలు

**- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి అధికారి రోహిణి**



**అరకులోయ, అక్టోబర్ 24, ప్రభాతవార్త**

అరకులోయ ఆర్ ఐ టి ఐ లో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి అధికారి డాక్టర్ పి రోహిణి మాట్లాడుతూ చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించటమే ప్రభుత్వం లక్షయమని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు నైపుణ్యాలను అభివృద్ధి మెరుగుపరచుకోవాలని తెలిపారు. కాగా ఈ జాబ్ మేళ కి 132 మంది అభ్యర్థులు హాజరు కాగా వీరిలో పలు కంపెనీలకు 54 మంది ఉద్యోగాల కు ఎంపికయ్యారు. ఇంటర్వ్యూ లో ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు 10 వేల నుండి 20 వేల వరకు జీతం ఇవ్వటం జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో అరకు ఆర్ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ ఉమా శంకర్ రావు, ఏపీ ఎస్ ఎస్ డి సి సిబ్బంది పాల్గొన్నారు.

# హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వద్దే..వద్దు

**- పాడేరు హైడ్రో పవర్ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా అరణ్య గర్జన ర్యాలీ**

**- జిల్లా కలెక్టరేట్ ముట్టడిలో సిపిఎం పార్టీ కేంద్రకం సభ్యులు కె.లోకనాథం డిమాండ్**






**పాడేరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి జిల్లాలోని పాడేరు ప్రాంతంలో హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణానికి వ్యతిరేకంగా గిరిజన సంఘం నిర్వహించిన అరణ్య గర్జన ర్యాలీ విజయవంతమైంది. పాడేరు ప్రభుత్వ జూనియర్ కాలేజ్ మైదానం నుంచి ఐటీడీఏ కార్యాలయం వద్ద రోడ్డు దిగ్బంధం చేసి, జిల్లా కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది గిరిజనులు, నాయకులు పాల్గొని, "హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వద్దు... వద్దు" అనే నినాదాలతో మారుమ్రోగింది. పాడేరు ప్రభుత్వ జూనియర్ కాలేజ్ మైదానం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరిగిన ముట్టడిలో గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. బాలదేవ్ అధ్యక్షత జరిగిన ముట్టడి సభలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యుడు కె. లోకానాదం ప్రధాన వక్తగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలతో చేసుకున్న అక్రమ హైడ్రో ఒప్పందాలు, జీఓ నంబర్ 51 మరియు 13,02ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ ఆయన చేశారు. ఈ జీఓలు గుజ్జిలి, పెదకోట, చిట్టం వల్లలోని అనంతగిరి మండలంలో, ఎర్రవరం, సీలేరు లో 7400 మెగావాట్ల హైడ్రో పవర్ ప్రాజెక్టులను నిర్మాణానికి కార్పొరేట్ కంపెనీ లకు అనుమతి ఇచ్చాయి, ఇది 20 వేల ఎకరాల అటవీ భూమిని ధ్వంసం చేస్తుంది. ఈ ప్రాజెక్టుల వల్ల 50 వేల మంది గిరిజనులు, 250 గ్రామాలు మునిగిపోయే ప్రమాదం ఉందని, ఇది దారుణమైన జలసమాధి అని లోకనాథం హెచ్చరించారు. గ్రామసభల ఆమోదం లేకుండా ఈ ప్రాజెక్టులు అమలు చేయడం అక్రమమని, ఉద్యోగాలు, ఉపాధి పేరిట ప్రభుత్వం మబ్బు పెడుతోందని అయన ఆరోపించారు. రాజ్యాంగపరమైన దృక్పథంతో ప్రభుత్వం వ్యవహారం లేదని,ఈ ప్రాజెక్టులు భారత రాజ్యాంగం స్ఫూర్తి కి విరుద్ధమైనవి. ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతాలైన అల్లూరి సీతారామరాజు జిల్లాలో గిరిజనుల భూములు, అటవీలు రక్షించాల్సిన బాధ్యత రాష్ట్రంపై ఉంది (పెసా) గ్రామసభల అనుమతి లేకుండా భూములు బదిలీ చేయకూడదు. అటవీ హక్కుల చట్టం, 2006 (ఎఫ్ఆర్ఏ) గిరిజనులకు అటవీ భూములపై వ్యక్తిగత హక్కులు ఇస్తుంది,కానీ ఈ ప్రాజెక్టులు దాన్ని ఉల్లంఘిస్తున్నాయి. గ్రామసభల ఆమోదం లేకుండా అదానీ, నవయుగ, మెగా, శిరిడి సాయి వంటి కార్పొరేట్‌లకు 20 వేల ఎకరాల అటవీ భూములు కేటాయించడం చట్టవిరుద్ధం మరియు అన్యాయం. సుప్రీం కోర్టు తీర్పులు స్పష్టంగా పర్యావరణ రక్షణ, గిరిజన హక్కులను ప్రాధాన్యతగా ఉన్న ప్రభుత్వం కావాలని ఉల్లంఘిస్తుందన్నారు. అభివృద్ధి పేరుతో ఆదివాసి ప్రాంతాన్ని ధ్వంసం చేయొద్దని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పి. అప్పలనర్స, గిరిజన సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె. సురేంద్ర, అనంతగిరి జెడ్‌పీటీసీ దీసరి గంగరాజు, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్‌బీఐ పోతురాజు, వి. ఉమామహేశ్వరరావు, గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాగిన్న ధర్మానపాడల్, పొద్దు బాల్‌దేవ్, జిల్లా నాయకులు తాపుల పుల కృష్ణారావు, హైడ్రోపవర్ ప్రాజెక్టు వ్యతిరేక కమిటీ నాయకులు మజ్జి సురేశ్ కుమార్, కొర్ర స్వామి, భూరిడి దశరథు, నోబో, బస్కి, సర్పంచ్ రమేష్, అరకు వెళ్ళి మండలం వైస్ ఎంపీపీ రామన్న, సుంకరమెట సర్పంచ్ గేమ్మిలి చిన్నబాబు, శ్రీవెరి కొండలరావు, భూర్జ ఎంపీటీసీ హరి తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి నిర్మూలన కొరకు ప్రత్యేక చర్యలు

**- ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి**



**రంపచోడవరం, అక్టోబర్ 24, ప్రభాతవార్త**

ఏజెన్సీ లో గంజాయి పంటలు నిర్మూలించే బాధ్యత మనందరిపై ఉందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో డివిజనల్ అధికారులతో ఏజెన్సీ లో గంజాయి పంటలు నిర్మూలించే విధంగా ప్రాజెక్ట్ అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ఏజెన్సీ లో గంజాయి పంటలు వేయకుండా గ్రామ సభల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఏజెన్సీ లో అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో డ్రగ్స్ అలవాటున్న వారిని ఎంతమందిని రక్త నమూనాల ద్వారా గుర్తించింది ఆరా తీశారు. గతంలో ఎక్కడైనా గంజాయి పంటలు వేసిన వారిని ఎంతమంది గుర్తించింది ఆయా భూములలో గంజాయి పంటలు మానివేసిన రైతులు ప్రస్తుతము ఏ పంటలు వేయుచున్నది ఆయన ఆరా తీశారు. ఏజెన్సీ లో గిరిజన ఆశ్రమ పాఠశాలలో, మండల పరిషత్ పాఠశాలలలో ఎంతమంది పిల్లలు డ్రాప్ అవుట్ అయింది గత ఐదు సంవత్సరాల నివేదికలు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. సమావేశంలో ఏపీవో జనరల్ డి ఎన్ వి రమణ, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ. శ్రీనివాసరావు, ఏడిఏ కే సావిత్రి, పీహెచ్ఓ దేవదానం,అడిషనల్ డిఎంహెచ్వో సరిత, ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ యన్. ఇంద్రజిత్, సబ్ ఇన్స్పెక్టర్లు రాజ్ కోటి, భూషణం, ఎంపీడీవోలు బాపన్న దొర, రవికుమార్, కిషోర్ కుమార్, సాల్మన్ రాజ్, యాదగిరి, యంఇఓలు సత్యనారాయణ, తాతబ్బాయి, హర్టికల్చర్ అధికారి ముత్తయ్య, ఏపీయంలు పాల్గొన్నారు.

## దొన్ను దొరను కలిసిన సన్యాసమ్మ

**ముంచంగిపుట్టు, అక్టోబర్ 24, ప్రభాతవార్త**



అరుకువేలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొరను ముంచంగిపుట్టు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసారు. శుక్రవారం ఆమె కూటమి నాయకులతో కలిసి శానిటేషన్ కార్మికులు ఎమ్మన నిర్వహిస్తున్న శిబిరానికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి వద్ద నుంచి వినతిపత్రం స్వీకరించారు. అనంతరం అరకు వ్యాలీలో దొన్నుదొరను మర్యాదపూర్వకంగా కలిసి శానిటైజేషన్ కార్మికుల, సమస్య లను ఆయనకు వివరించి సమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు., ఈ సమస్యలు తెలుసుకున్న దొన్ను దొర త్వరలోనే ఈ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో, సినియర్ నాయకులు మాజీ సర్పంచ్ వంతల రామస్వామి, పంచాయతీ అధ్యక్షుడు కోచో కామరాజు, శివ, తదితరులు పాల్గొన్నారు.

## చింతూరు పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**చింతూరు అక్టోబర్ 24 ప్రభాతవార్త**



పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్స వాలను పురస్కరించుకొని శుక్రవారం చింతూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు లైంగిక వేధింపుల నుండి మహిళలు, పిల్లల రక్షణలో విద్యార్థుల పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా చింతూరు ఎస్ఐ పి రమేష్ మాట్లాడుతూ పోలీసుల సేవ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం యొక్క విశిష్టత గురించి విద్యార్థులకు వివరిస్తూ వారి యొక్క త్యాగాన్ని స్మరించుకోవడం విధి నిర్వహణలో, దేశ అంతర్గత భద్రతను కాపాడటంలో తమ ప్రాణాలను అర్పించిన వేలాది మంది అమర పోలీసుల త్యాగాలను ప్రతి ఏటా అక్టోబర్ 21న స్మరించుకుంటామన్నారు పోలీసు వారి సేవలు - శాంతి భద్రతల పరిరక్షణ, పోలీస్ వ్యవస్థ సమాజానికి అందిస్తున్న నిస్వార్థ సేవలను గురించి విద్యార్థులకు వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100/112 ద్వారా ఎటువంటి ఆపద వచ్చినా, అందరికంటే ముందు స్పందించి ప్రజలకు సహాయం అందించేవారు పోలీసులేనన్నారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థులలో దేశభక్తి, పోలీసుల పట్ల గౌరవం పెరగాలని యస్ ఐ కోరారు.

## పార్వతిపురం ఘటనను వైసిపి రాజకీయం చేయడం తగదు

**- ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర**

**అరకులోయ, అక్టోబర్ 24, ప్రభాతవార్త :**




పార్వతీపురం ఆర్టీసీ కాంప్లెక్స్ పార్సిల్ కౌంటర్ వద్ద ఈనెల 18వ తేదీన జరిగిన మందు గుండు సామగ్రి పేలుళ్ళు ఘటన చాలా బాధాకరమని, అయితే దీనిని వైసిపి రాజకీయం చేయడం తగదని ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర అన్నారు. శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ విజయనగరం నుండి ఫ్యాన్సీ ఐటమ్ పేరుతో పార్వతీపురం ఆర్టీసీ పార్సిల్ కౌంటర్ కి వచ్చిన బాక్స్ లో ఉన్న మందు గుండి సామాగ్రి పేలిన ఘటన చాలా బాధాకరమన్నారు. ఈ ఘటనలో గాయాలకు గురైన నలుగురి క్షతగాత్రులకు ఆర్టీసీ యాజమాన్యం, స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వం మెరుగైన వైద్యాన్ని అందిస్తుందని తెలిపారు. దురదృష్టవుశాస్తు జరిగిన ఈ ఘటనను వైసిపి రాజకీయం చేస్తుందని ఆరోపించారు. బాక్స్ లో ఉన్న సామాగ్రి ఫ్యాన్సీ ఐటమ్ పేరుతో వచ్చిందని, కావాలనే ఎవరు ప్రమాద వస్తువులను బస్సు లో లోడింగ్ చేయరని చెప్పారు. ఈ దుర్ఘటనలో రెండు కళ్ళు దెబ్బతిన్న వ్యక్తికి ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించి శస్త్ర చికిత్స చేయిస్తుందని, అంతేకాకుండా ఆ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించేందుకు ఆర్టీసీ ఎండి తో కూడా మాట్లాడడం జరిగిందన్నారు. గత వైసిపి పాలనలో కూడా అనేక దుర్ఘటనలు జరిగాయని, ఆ విషయాన్ని వైసిపి నాయకులు గుర్తించుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వం పై వైసిపి నిందారోపణలు చేయడం మానుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు దండపాడు రాము, కిల్లో శ్యామ్, సర్పంచ్ శ్రీనివాసరావు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించు కోవాలి

**- లేదంటే గిరిజనులతో వైసిపి ఉద్యమం**

**- పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మీ హెచ్చరిక**

**పాడేరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త**




గిరిజనులకు గుండెకాయగా ఉన్నటువంటి ఏకైక కార్పొరేషన్ ఏదైన ఉన్నది అంటే అది గిరిజన సహకార కార్పొరేషన్ మాత్రమే అని వైసీపీ రాష్ట్ర ఎస్టి సెల్ అధ్యక్షురాలు, పాడేరు మాజీ శాసనసభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మీ అన్నారు. శుక్రవారం భాగ్యలక్ష్మి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 1956వ సంవత్సరంలో స్థాపించిన గిరిజన సహకార కార్పొరేషన్ (జి సి సి) ఇప్పటి వరకు దినదినగా అభివృద్ధి చెంది వేయి మందికి పైగా ఉపాధి అందించిన సంస్థ జీసీసీ ఇలాంటిది ఇప్పుడు 300 మంది మాత్రమే పనిచేస్తున్నారు. ఇది ఎంతదారుణంగా ఉందో చుడండనీ ఆమె అన్నారు. ఇప్పుడు ఉన్న కూటమి రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు గుండెకాయగా ఉన్న గిరిజన సహకార కార్పొరేషన్ ను ఈరోజు రెవెన్యూ డిపార్ట్మెంట్ కు అప్పచెప్పటంపై వైసిపి తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఖండిస్తున్నామన్నారు. ఈరోజు మన గిరిజన ప్రాంతానికి చెందిన జీసీసీ చైర్మన్ గా ఉన్న మాజీ మంత్రి కిడారి శ్రవణ్ కుమార్ ఏమిచేస్తున్నారనీ ..?ఒక గిరిజనుడుగా ఉండి గిరిజన సహకార సంస్థను రెవెన్యూ డిపార్ట్మెంట్‌కు రాష్ట్ర ప్రభుత్వం తాకట్టు పెడుతావుంటే జీసీసీ చైర్మన్ ఎందుకు నోరువిప్పటం లేదు అని మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ప్రశ్నించారు.చైర్మన్ పదవి కాపాడుకోవడానికి తప్ప జీసీసీ సంస్థను కాపాడాలన్నా ఆలోచన లేదా ?అంటూ భాగ్యలక్ష్మి తీవ్ర స్థాయిలో విమర్శించారు. అల్లూరి జిల్లాలో కాశీపట్నం,చింతపల్లి,జిజేవీధి, జి.మాడుగుల, కేడి పేట,ముంచంగిపుట్టు,పెదబయలు, చింతూరు, మారెడిమిల్లి, రంపచోడవరం, రాజవొమ్మంగి వరకు సుమారు 13 జీసీసీ గోడౌన్ లను పూర్తిగా రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ కు పై ఏం.ఎల్ ఎస్ పాయింట్లు అప్పగించడానికి ఆదేశాలు జారీ చేసిందని దీనిని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకుని యదావిధిగా జి సి సి ఆధీనంలోనే వీటి నిర్వహణ కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి డిమాండ్ చేశారు. తక్షణమే జి సి సి ఏం.ఎల్ ఎస్ పాయింట్లు జిల్లా పౌర సరఫరాల సంస్థలో విలీనాన్ని ప్రభుత్వం విరమించి కావాలని లేదంటే గిరిజనులతో కలిసి వైసిపి పెద్ద ఎత్తున ఉద్యమిస్తుందని వైసీపీ రాష్ట్ర ఎస్టి సెల్ అధ్యక్షురాలు, పాడేరు మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి అల్లూరి జిల్లా అధ్యక్షులు, పాడేరు శాసనసభ్యులు మత్స్యారాస విశ్వేశ్వరాజు పాల్గొన్నారు

## అమ్మవారి ఆలయంలో భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం

**పాడేరు,అక్టోబర్24, ప్రభాతవార్త**



పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.దీంతో అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పాఠశాల చుట్టూ వర్షపు నీరే.. చదువు సాగేది ఎలా..

**రాజవొమ్మంగి, అక్టోబరు 24, ప్రభాతవార్త**



వర్షం వస్తే బడికి వెళ్ళాలంటే భయపడే పరిస్థితి ఏర్పడింది. చికిలింత పంచాయితీ కరుదేవపాలెం గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉంది. ప్రస్తుతం 32 మంది గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు విద్యాభ్యాసాన్ని చేస్తున్నారు. ఒకే గదిలో ఒక ఉపాధ్యాయుడు ఐదు తరగతుల విద్యార్థులకు బోధన చేస్తున్నారు. పాఠశాల ఆవరణలో రెండు భవనాల్లో ఒకటి పూర్తిగా శిదిలావస్థ స్థితికి చేరింది. ఆ భవనంలోకి విద్యార్థులు వెళ్లకుండా చుట్టూ కప్పివేశారు. రెండో భవనం చుట్టూ వర్షపునీరు నిల్వ ఉంది. పాఠశాలలోకి వెళ్లాలంటే వర్షపు నీరు ఉంది. నీటి నిల్వ వల్ల అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది.

## నేడు మూడు మండలాలకు విద్యుత్ అంతరాయం: ఇఇ వెంకటరమణ

**రాజవొమ్మంగి, అక్టోబరు 24, ప్రభాతవార్త**

రంపచోడవరం విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మత్తులు వలన శనివారం మూడు మండలాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఇఇ బి. వెంకటరమణ తెలిపారు. అడ్డతీగల, రాజవొమ్మంగి, వై. రామవరం మండలాలకు ఉదయం 9 గం. నుండి మధ్యాహ్నం రెండు గంటలు వరకూ విద్యుత్ ఉండదని అన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరుతున్నారు.

## రూ. 5 కోట్లతో ఆర్ అండ్ బి రహదారులు: ఏ.ఇ ప్రదీప్

**రాజవొమ్మంగి, అక్టోబరు 24, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలంలో రెండు ప్రాంతాల్లో రూ. 5 కోట్ల వ్యయంతో ఆర్ అండ్ బి నూతన రహదారులను నిర్మించడం జరుగుతుందని ఏ. ఇ ప్రదీప్ తెలిపారు. జడ్డంగి నుండి కొమరాపురం వరకూ రూ. 3 కోట్లు నాబార్డు నిధులతో నూతనంగా నిర్మించే ఈరహదారి మధ్యలో రెండు కల్వర్టులు కూడా చేయడం జరుగుతుందని అన్నారు. ఇప్పుడు ఉన్న రోడ్డు పైనే నూతనంగా వేస్తామన్నారు. రోడ్డుకు ఇరుప్రక్కల గ్రావెల్ వేయడం జరుగుతుందని అన్నారు. చెరుకుంపాలెం నుండి వైకుంఠపురం వరకూ 8.800 కి. మీ బి. టి. నూతన రహదారి నిర్మాణానికి ఎస్. డి. యం. ఎఫ్ నిధులు రూ. 2 కోట్లు వ్యయంతో పూర్తి చేయాల్సి ఉందని అన్నారు. రోడ్డుకు ఇరుప్రక్కల గ్రావెల్ వేయడం జరుగుతుందన్నారు. టెండర్ ద్వారా జరిగే ఈపనుల్లో కాంట్రాక్టర్ వర్షాలు కారణంగా పనులు ఆగాయన్నారు.

## ప్రభుత్వ గృహ పథకంలో ధరకాస్తు చేసుకోని వారుంటే చేసుకోండి..

**రాజవొమ్మంగి, అక్టోబరు 24, ప్రభాతవార్త**



గృహ నిర్మాణ శాఖ ఆవాస్ 2024 సం.లో భాగంగా గతంలో సర్వే చేసి వివరాలు తీసుకోవడం జరిగిందని, అప్పుడుఅర్జీ చేసుకోని వారు సమీప సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ వివరాలను అందించాలని రాజవొమ్మంగి గృహ నిర్మాణశాఖ ఏ. ఇ అడపా శ్రీకాంత్ తెలియజేస్తున్నారు. లబ్ధిదారులు ఆధార్, రేషన్ కార్డులు జిరాక్స్ లు, ఉపాధిహామీ జాబ్ కార్డు, బ్యాంకు ఖాతా, ఎస్టీ కులధ్రువ పత్రం జిరాక్స్ లను అందించాలన్నారు. నవంబరు ఐదో తేదీ వరకూ ఆన్ లైన్ కు అవకాశం ఉందని అన్నారు. 8500346741 కాని వర్క్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్ నెంబర్ 9441788433 కు సంప్రదించవచ్చునని అన్నారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 10/24/2025 11:49 PM Page 1






# ప్రజా ఉద్యమాలకు మద్దతు పలకండి : వైసీపీ జిల్లా అధ్యక్షులు అమర్

**అనకాపల్లి, అక్టోబర్ 24, ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై చేపడుతున్న ప్రజా ఉద్యమాలకు మద్దతు పలకాలని అనకాపల్లి జిల్లా వైసీపీ అధ్యక్షులు గుడివాడ అమర్ అన్నారు. శుక్రవారం రింగ్ రోడ్డులో గల వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా 28 న వైఎస్సార్సీపీ ప్రజా ఉద్యమం చేపట్టిందని అన్నారు. మెడికల్ కాలేజీలలో ప్రైవేటీకరణ చేయడం ప్రజా వ్యతిరేక చర్య అని ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఈనెల 28న రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గోడపత్రికను ఆవిష్కరించారు. మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నా మన్నారు. 28న జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో పెద్ద ఎత్తున ర్యాలీలు ఆ నియోజకవర్గ సమన్వయకర్తలతో కలసి ప్రజా ఉద్యమంగా ముందుకు వెళ్తాం అన్నారు. ఈ నెల 9న నర్సీపట్నం మెడికల్ కాలేజీ సందర్శనకు జగన్ వస్తే ప్రజా మద్దతు ఎలా ఉందో ఈ ప్రభుత్వానికి తెలిసిందన్నారు. 17 మెడికల్ కాలేజీల్లో ఐదు కాలేజీల్లో 65 పీజీ సీట్లకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. దేశవ్యాప్తంగా మెడికల్ కాలేజ్లు ప్రైవేట్ పరం కాకూడదని ఉద్యమాలు జరుగుతున్నాయన్నారు. మెడికల్ కాలేజీల్లో ప్రైవేట్ సీటుకు గవర్నమెంట్ స్వీట్ కు ఉన్న తేడా ఒక మెరిట్ విద్యార్థి సీటు సాధిస్తే ప్రభుత్వ మెడికల్ కాలేజీలో 15వేల రూపాయలు మాత్రమే అవుతాయి అన్నారు. అదే ప్రైవేట్ కాలేజీలో అయితే మూడున్నర లక్షలు కట్టాలి అన్నారు. ఇంతటి ప్రజా వ్యతిరేక చర్య ఉన్నప్పుడు అసలు ఈ ప్రభుత్వం ప్రైవేటీకరణ ఎందుకు మొగ్గు చూపుతోందో



చైతన్యం గల ప్రతి ఒక్కరు ఆలోచించాలని ఆలోచించి రేపు 28న జరగబోవు ప్రజా ఉద్యమానికి చేయూతనివ్వాలని అమర్నాథ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సమన్వయ కర్త బొడ్డేడ ప్రసాద్, పార్లమెంటు మాజీ సభ్యురాలు డాక్టర్ బీవీ సత్యవతి, మాజీ ఎమ్మెల్యేలు అన్నంరెడ్డి అదీప్ రాజ్, కరణం ధర్మశ్రీ, పెట్ల ఉమాశంకర్, కంబాల జోగులు, మహిళా విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్లె అనూరాధ, పార్టీ నాయకులు దంతులూరి దిలీప్ కుమార్, మందపాటి జానకి రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## భూలోకమాంబ,, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మహోత్సవం సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు. సీఐ ధనుంజయ్ రావు..

**ఎలమంచిలి, అక్టోబర్ 24, ప్రభాతవార్త**



పట్టణంలోని భూలోకమాంబ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పంచ రాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వాహకులు ఉత్సవాలు వీక్షించడం వచ్చే చుట్టుపక్క గ్రామాల ప్రజలకు సీఐ ధనుంజయరావు కొన్ని సూచనలు చేశారు. ప్రధానంగా అనకాపల్లి నుండి ఎలమంచిలి వచ్చే ప్రజలు వారి యొక్క వాహనాలను నాయుడు పెట్రోల్ బంక్ వద్ద చెరుకులుకాట వద్ద ఉన్న ఖాళీ స్థలములో, చైతన్య స్కూల్ దగ్గర వాహనాలను పార్కింగ్ చేసుకోవాలని సూచించారు. తుని వైపు నుండి ఎలమంచిలి వచ్చే ప్రజలు వారి యొక్క వాహనాలను విజయలక్ష్మి పెట్రోల్ బంక్ దగ్గర ఉన్న ఖాళీ స్థలము నందు పార్టీ చేసుకోవాలని సూచించారు. అచ్చుతాపురం వైపు నుండి ఎలమంచిలి వచ్చు ప్రజల వారి యొక్క వాహనాలను కల్తీ పెట్రోల్ బంక్ పక్కన ఉన్న బ్యాంకులో ఫ్యాక్టరీ ఖాళీ ప్రదేశంలో పోలీస్ శాఖ చూపించిన స్థలంలో పార్కింగ్ చేసుకోవాలని సూచించారు. ఎస్ రాయవరం నుండి ఎలమంచిలి వచ్చు ప్రజలు వారి వాహనాలను రామచంద్రమ్మ గుడి వద్ద ఖాళీ స్థలమునందు పార్కింగ్ చేసుకోవాలని సూచించారు. పట్టణంలోకి శనివారం ఉదయం 11:00 నుండి భారీ వాహనములకు, పట్టణంలోకి వచ్చుటకు అనుమతి లేదని హైవే మీదుగా అనకాపల్లి వైపు మళ్ళించడం జరుగుతుందని తెలిపారు. వివిధ కంపెనీలకు వెళ్లి బస్సులు ఉదయం 11 గంటల నుండి లారీలు అచ్చుతాపురం మీదుగా అనకాపల్లి హైవే కి దారి మళ్లించడం జరుగుతుందని, అనకాపల్లి నుండి తునువైపు వెళ్ళు ఆర్టీసీ బస్సులు మధ్యాహ్నం ఒంటిగంట వరకు మాత్రమే అనుమతించబడునని తెలిపారు. తాత్కాలిక బస్టాండ్ విజయలక్ష్మి పెట్రోల్ బంకు వద్ద ఖాళీ స్థలంలో ఏర్పాటు చేయడమని జాతరకు వచ్చే ప్రజలు, భక్తులు తమ యొక్క విలువైన వస్తువులను జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ఎవరైనా వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే దగ్గరలో ఉన్న పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీస్ శాఖ వారికి సహకరించవలసిందిగా కోరారు.

## రాజయ్యపేట మంచినీటి సరఫరా పై జిల్లా కలెక్టర్ ఆరా.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని రాజయ్యపేట గ్రామానికి సంబంధించి మంచినీరు ఏ విధంగా సరఫరా జరుగుతుంది అనేది ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు, ఆర్డబ్ల్యూజేఈ శివప్రసాదులను జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అడిగి తెలుసుకున్నారు. మంచినీటికి సంబంధించి పైప్ లైన్లో ద్వారా నే కాకుండా సిపిడబ్ల్యు స్కీం ద్వారా సరఫరా చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. అందుకు సంబంధించిన పూర్తిస్థాయి వివరాలను వివరించారు. మంచినీటి విషయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు.

## ఏకగ్రీవంగా ఏపీపీఎఫ్ మండల నూతన కార్యవర్గం.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఏపీటీఎఫ్ నక్కపల్లి మండల నూతన కార్యవర్గం శుక్రవారం రాత్రి జిల్లా అధ్యక్షులు కేవీఎల్ ఎన్ ధర్మారావు సమక్షంలో ఏకగ్రీవంగా జరిగింది. నక్కపల్లిలో సుబ్బిరామిరెడ్డి కళ్యాణమండపంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి. వెంకటపతి రాజు, రాష్ట్ర కౌన్సిలర్ గణపతి , ఎస్. రాయవరం మండల బాధ్యులు నక్కపల్లి మండల ఏపీటీఎఫ్ కార్యకర్తలు, ఉపాధ్యాయులు సమక్షంలో జరిగింది. ఏపీటీఎఫ్ నక్కపల్లి మండల శాఖ అధ్యక్షులుగా ఎదిద కృష్ణ,ప్రధాన కార్యదర్శిగా చొక్కా అప్పలరాజు, గౌరవ అధ్యక్షులుగా సగరపు పాల్గొనారావు లను ఎన్నుకున్నారు. నక్కపల్లి మండల ఉపాధ్యక్షులుగా దేవర నరసింహారావు, అమలకోట ఏసు, దేవుడు, కె. చిన్నారావు, ఉదయభాను లు ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా కానీనాడ నాగేశ్వర రావు, దవలసింగి నాగేశ్వరరావు, బిక్కిన రవి,కె. సూర్యారావు, కృష్ణవేణిలను ఎన్నుకొన్నారు. జిల్లా కౌన్సిలర్లుగా కెల్లాడ శ్రీనివాసరావు, బండారి శ్రీనివాసరావు ,కూరాకుల రంగబాబు, బొండాడ శ్రీనివాసరావు, బొడ్డా సురేష్, ఎన్ విజయశ్రీ, షహనాజ్ లను ఎన్నుకొన్నారు. ఆడిట్ కమిటీ కన్వీనర్గా పంపన బోయిన వెంకటరావు, ఆకడమిక్ సెల్ కన్వీనర్గా ఎల్లపు గణేష్, జీపీఎఫ్ కమిటీ కన్వీనర్గా పి నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా కె .రాజేష్, మండల కార్యవర్గ సభ్యులుగా మోహన్ రావు, సురేష్, కె జగదీష్, సిహెచ్ సతీష్, ఎం. సత్తిబాబు, ఎం .శిరీష్ కుమార్, ఎస్. శ్రీను, పి. నానాజీ, అనురాధ, రాజ్యలక్ష్మి, లావణ్య, కాసు, శాంతి, కుమారి ,వీరబాబు, మురళీకృష్ణ, చందు వారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇటీవల స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర పాఠశాలల అవార్డులో జడ్పీహెచ్ఎస్ వేంపాడుకు అనకాపల్లి జిల్లా ఉత్తమ పాఠశాల అవార్డును కైవసం చేసుకోవడం వల్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరలక్ష్మి, 2023 వ సంవత్సరానికి గాను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ఏపీటీఎఫ్ కార్యదర్శి చొక్కా అప్పలరాజు, 2025 జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కవల రాజేష్ కవిత అవార్డును రాజమండ్రిలో అందుకున్నటువంటి కె .చిన్న రావు(దోశలపాడు)ని,ఇటీవల చిన్నదొడ్డి గల్లు జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు విచ్చేసిన సహాయక మండల శాఖ ఘనంగా సత్కరించింది.

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా అంబలం పూజ

**నక్కపల్లి, ప్రభాతవార్త**





నక్కపల్లి పట్టణంలో ఉన్న స్థానిక నూకాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద పంచాయతీ ఆరవ వార్డు సభ్యులు అల్లాడ కొండబాబు, వీరలక్ష్మి కుటుంబీకులు అయ్యప్ప స్వామి అంబలం పూజ అత్యంత భక్తి శ్రద్ధలతో అంబరాన్ని అంటే విధంగా నిర్వహించారు. కార్తీక మాసం శుభ సమయంలో యమద్వితీయ పర్వదినం పురస్కరించుకొని అయ్యప్ప స్వామి చిన్ ముద్ర ట్రస్ట్ జాతీయ అధ్యక్షులు చంటి స్వామి ఆధ్వర్యంలో వేద పండితులు సమక్షంలో స్వామి వారి లక్ష బిల్వార్చన, విశేషఅభిషేకాలు, విశేష పూజ, పూర్వక మహా అంబలం పూజ నిర్వహించారు.వేద మంత్రోర్చన తో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఈ పూజ కార్యక్రమానికి మండలం చుట్టుపక్కల అయ్యప్ప స్వామి భక్తులు, శివ మాల భక్తులు, భవాని దీక్ష పరులు, భారీ ఎత్తున పాల్గొన్నారు.

## నవంబర్ 8, 9 తేదీల్లో జైహో 3వ జాతీయ సమ్మేళన కార్యక్రమం

**నర్సీపట్నం,అక్టోబర్ 24,ప్రభాతవార్త**



జైహో హిందు ముస్లిం ఏక్ హో..జైహో సబ్ హిందుస్థానీ ఏక్ హో అనే నినాదంతో నవంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్లోని జైభారత్ కేంద్ర కార్యాలయం వద్ద జైహో 3వ జాతీయ సమ్మేళనం జరుగుతుందని జైభారత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖదిజ్ఞాసి జీవీ.రమణ తెలిపారు. శుక్రవారం నర్సీపట్నం జామియా మసీదు వద్ద ముస్లింలతో కలిసి ఈ సమ్మేళనంకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం జీవీ.రమణ మాట్లాడుతూ నవంబర్ 8వ తేదీ ఉదయం 9 గంటలకు జైభారత్ కేంద్ర కార్యాలయం ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ భవన్ నుంచి సమైక్యతా ప్రదర్శన ఉంటుందన్నారు. జాతీయోద్యమం స్ఫూర్తితో జాతిని ఏకం చేసేందుకు, మనోన్మాదాన్ని నిర్మూలించేందుకు, స్వామి వివేకానంద కలలుగన్న వేదాంత మేధస్సు, ఇస్లాం శరీరంతో ఉజ్వల భారతదేశాన్ని నిర్మించేందుకు జైభారత్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్మాణమవుతున్న దేశ భక్తియుత విశాల ప్రజాఉద్యమం జైహోని బలపర్చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జైహో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖదిజ్ఞాసి త్రిమూర్తులు, స్థానిక ముస్లింలు ఎండీ. అన్వర్, ఎస్కె. జిలానీ, షేక్ షాజహాన్, ముజీబ్, షేక్ హన్నా, సయ్యద్ ఖాలీషా తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు జూనియర్ అధ్యాపకులకు న్యాయం చేయాలి

**మాకవరపాలెం అక్టోబర్ 24 ప్రభాతవార్త**



జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు జూనియర్ అధ్యాపకులకు న్యాయం చేయాలని స్పీకర్ అయ్యన్నపాత్రకు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల సందర్శించిన సందర్భంగా కాంట్రాక్టర్ అధ్యాపకులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 20 సంవత్సరాలుగా కాంట్రాక్టు పద్ధతిలో జూనియర్ అధ్యాపకులుగా పనిచేస్తున్నట్లు స్పీకర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్రంలో 3572 మంది విద్యార్థులుగా పని చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో సర్వీసును క్రమబద్ధీకరించేందుకు జీవో జారీ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల కోడ్ కారణంగా ప్రక్రియ నిలిచిపోయిందని ఎప్పటికైనా తమ సమస్యలు పరిష్కరించే దిశగా న్యాయం చేయాలని స్పీకర్ అయిన పాత్రులను కాంట్రాక్టు అధ్యాపకులు కోరారు. ఈ సందర్భంగా పలు సమస్యలతో కూడిన విడత పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల అధ్యాపకులు పి త్రిమూర్తులు, సత్యలత,కుమారి వెంకటేశ్వరరావు,నీరజ, కృష్ణవేణి, రవిశంకర్, సత్యనారాయణ, సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల నిర్బంధంలో వైఎస్ఆర్సిపి నేత "సీరం"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ముందస్తు చర్యలో భాగంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు సీరం నరసింహమూర్తిని గృహ నిర్బంధంలో ఉంచారు. బల్క్ పార్క్ విషయంలో రాజయ్యపేట వద్ద జరిగే మత్స్యకారులతో జిల్లా కలెక్టర్ ముఖాముఖి కార్యక్రమానికి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న నరసింహమూర్తిని పోలీసులు అదుపులో ఉంచుకున్నారు. ఇది చాలా దారుణం అని నరసింహమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు.

## సూక్ష్మ కళాకారుడు రవి ప్రతిభ.!

**నక్కపల్లి,ప్రభాతవార్త**





మండలంలోని చిన్నదొడ్డి గళ్ళు గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు దార్ల రవి నాగుల చవితి సందర్భంగా చెక్కతో నాగేంద్ర ను పుట్టను తయారు చేశాడు. ఇది తయారు చేయడానికి గంటన్నర సమయం పట్టిందని దార్ల రవి తెలిపారు. ఈ విధంగా ఇంత వరకు ఏ ఒక్కరు కూడా తయారు చేయలేదని చూసిన పలువురు రవిని అభినందించారు.

## విద్యతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలి...

### ।- స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వాలీబాల్ చెస్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్....

**ఎలమంచిలి, అక్టోబర్ 24, ప్రభాతవార్త**



నియోజకవర్గం అచ్చుతాపురం మండలం జగన్నాథపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 14,17 బాల బాలికల వాలీబాల్ చెస్ పోటీలను ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అధికారం చేపట్టినప్పటి నుండి విద్యావ్యవస్థలో అనేక సంస్కరణలు చేశారని, పాఠశాల స్థాయిలో చదివే విద్యార్థులకు తమ చిన్నతనం నుంచే క్రీడలపై ఆసక్తి చూపే విధంగా చర్యలు చేపట్టారని అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్ని వర్గాల వారి సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడుతున్నారని కొనియాడారు. విద్యార్థులు క్రీడల్లో గెలుపు ఓటములతో సంబంధం లేకుండా పోటీల్లో పాల్గొనాలని అప్పుడే తమలో ఉన్న ప్రతిభ బయటకు వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలాల పాఠశాలల సిబ్బంది విద్యార్థులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరం... ఉచితంగా మందులు పంపిణీ..

**ఎలమంచిలి, అక్టోబర్ 24, ప్రభాతవార్త**



నియోజకవర్గం రాంబిల్లి మండలం మూలజంప గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు వేగి రాము, రాంబిల్లి మండల యూనిట్ ఇన్చార్జ్ అందుకూరి ప్రసాద్ అసిస్టెంట్ డైరెక్టర్ గంగాధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ చికిత్స శిబిరంలో సుమారు 100 పశువులకు అనేక రకములైన వ్యాధులకు, డాక్టర్లు చికిత్సలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేసి, పశువులకు వ్యాధులు రాకుండా ఎలా కాపాడుకోవాలో విషయంపై రైతులకు సమగ్రంగా వివరించారు. కార్యక్రమంలో రాంబిల్లి, పంచదారల, దిమిలి, పశు వైద్యులు రఘునాథ్, మాధురి, శిరీష, సౌజన్య, ప్రియాంక పాల్గొన్నారు.

## సబ్ జైలును సందర్శించిన ఆర్ సన్యాసినాయుడు..

**ఎలమంచిలి, అక్టోబర్ 24, ప్రభాతవార్త**



పట్టణంలో గల సబ్ జైలును డి ఎల్ ఎస్ ఏ సివిల్ జడ్జ్ ఆర్ సన్యాసినాయుడు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా సబ్ జైల్లో ఉన్న నిందితులకు అందుతున్న వసతులను గురించి అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్య ఉన్నచో తను దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా సన్యాసినాయుడు మాట్లాడుతూ ఎవరికైనా న్యాయ విజ్ఞానానికి సంబంధించిన సూచనలు కావలసిన తెలియజేస్తామని అన్నారు. జీవితంలో తప్పు చేసిన వారు మరల తప్పు చేయకుండా క్రమశిక్షణతో ముందుకు నడవాలని సూచించారు. ఈ సందర్భంగా జైలు ఆవరణలో లైట్లను మున్సిపల్ అధికారులు వెంటనే వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెంట్, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిన వైసిపి నేడు అదే భ్రమలో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం

### - మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు తారక వేణుగోపాల్

**గొలుగొండ అక్టోబర్ 24, ప్రభాతవార్త**



గడచిన ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసి నేడు ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నంలో బ్రమ బ్రతుకుతుందని మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు చిటికెలు తారక వేణుగోపాల్ అన్నారు. మండల పరిషత్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చింది నిధులను దారి మళ్లించి పంచాయతీలను నిర్వీర్యపరిచిందన్నారు. పంచాయతీలకు అంతే నిధులను కాజేసి మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఆర్థిక సంఘం నిధులను దొడ్డిదారిలో మళ్ళించి స్థానిక సంస్థలను కోలుకోలేని దెబ్బతీశారు అన్నారు. మాకవరపాలెంలో నిర్మించి తలపెట్టిన మెడికల్ కాలేజ్ మీ ప్రభుత్వంలోనే ప్రారంభించి నీ ప్రభుత్వంలోనే పనులు ఆపేసారని గుర్తు చేశారు. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తూ దొంగసారా కాస్తూ కల్తీ మద్యాన్ని తయారు చేస్తుందని ఫేక్ ప్రచారం చేస్తున్నారన్నారు. వైసిపి పార్టీ నాయకులు అడ్డంగా దొరికి నేడు వితండవాదానికి దిగుతున్నారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలు ప్రభుత్వ మజ్జిగ దుకాణాలను నడిపి కల్తీ మద్యాన్ని ప్రోత్సహించిందని నేడు అదే చేద్దాం అంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ప్రస్తుతం అన్ని రంగాల్లో అభివృద్ధితోపాటు సంక్షేమం కూడా సమానంగా ముందుకు నడిపిస్తూ రాష్ట్రానికి గ్రీన్ ఎనర్జీని ఓటమి ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈ యాదాది కాలంలో 15వ ఆర్థిక సంఘం నిధులు సక్రమంగా జనాభా ప్రాతిపదికన ఆయా స్థానిక సంస్థలకు చేరుతున్నాయని మీ ప్రభుత్వంలో గెలిచిన సర్పంచ్ లే ఆ నిధులను వినియోగిస్తున్నారని గుర్తు చేశారు.

## అయ్యన్న చొరవతో.. గ్రామీణ రోడ్లకు మహర్ద

**గొలుగొండ, అక్టోబర్ 24 ప్రభాతవార్త**



స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు చొరవతో మండలంలో గ్రామీణ రోడ్లకు మహర్దశ పట్టిందన్నారు. నాలుగు రోడ్ల ఆధునికరణకు 2 కోట్ల 75 లక్షలు నిధులు మంజూరు అయ్యాయని మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు చిటికెల తారక వేణుగోపాల్ అన్నారు. దారమఠం, సాలిక మల్లవరం రోడ్లు ఆధునీకరణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో రోడ్లు అద్వానంగా మారాయని గత ఐదేళ్లలో రోడ్లు గుంతలు కూడా పోర్చలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పల్లెల్లో సిసి రోడ్ల నిర్మాణం పూర్తయ్యాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాలకు లింకు రోడ్లుగా ఉన్న రోడ్లను కూడా స్పీకర్ ఆధునికరించినందుకు పూనుకున్నారన్నారు. ఇందులో భాగంగానే రెండు కోట్ల 75 లక్షలతో దారమటం, సాలికమల్లవరం, అమ్మపేట, చోద్యం విప్పలపాలెం రోడ్డు ఆధునికరించినందుకు నిధులు మంజూరు అయ్యాయి అన్నారు. ప్రజలు ఇబ్బందులను గుర్తించి అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసే విధంగా ప్రభుత్వం ముందడుగు వేస్తుందని తెలిపారు. ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఎలా అయితే ఆదరించారో ప్రభుత్వం కూడా అలానే ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక వసతులు సమకూరుస్తుంది అన్నారు. కల్లబొల్లి మాటలు కాకుండా అభివృద్ధి చేసి చూపిస్తుందని అన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ మాజీ అధ్యక్షుడు అడిగరు అప్పలనాయుడు చోద్యం సర్పంచ్ ఆధపరెడ్డి గోపాలకృష్ణ, జోగుంపేట మాజీ సర్పంచ్ సుర్ల బాబ్జి,పాత మల్లంపేట సర్పంచ్ మామిడి ఆదిలక్ష్మి, యూత్ ఉపాధ్యక్షుడు గండేపల్లి రాము, పారేపల్లి నాగేశ్వరరావు,కొల్లాన కొండలరావు, గడ్డం ఆనంద్, నానాజీ,ప్రాజెక్ట్స్ డి ఈ సత్యనారాయణ, జె ఇ డైజీ, స్థానిక నాయకులు సిబ్బంది పాల్గొన్నారు.

## రుణాలు పంపిణీ

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని రైతుల శ్రేయస్సు దృష్టి లో ఉంచుకొని పిఎసిఎస్ ద్వారా మంజూరైన వ్యవసాయ రుణాలు అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి చేతుల మీదుగా 9 మంది రైతులకు 4,72,500/, చెక్కులను అందజేశారు. వ్యవసాయం అభివృద్ధి కొరకు ఆరుగురు రైతులకు ఒప్పందపు రుణాలు 25,80,000/ రైతుల వ్యక్తి గత అవసరాలు కొరకు ఇంటి తనకా రుణాలు ఇద్దరు రైతులకు 10లక్షల రూపాయలు చొప్పున 40,52,000/ రుణాలను అందజేశామని అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కోసూరి శ్రీను, సంఘ సీఈవో శ్రీనివాస్, సిబ్బంది ఖాన్ తదితరులు ఉన్నారు.

## పోలీసులు నిర్బంధంలో సిపిఎం నాయకులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి మండలం, రాజయ్య పేట గ్రామంలో బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు కు వ్యతిరేకంగా గత నలభై ఒక్క రోజుల గా మత్స్యకారులు చేస్తున్న ఆందోళన నేపథ్యంలో రాజయ్య పేట మత్స్యకారులతో మాట్లాడటానికి అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ శుక్రవారం రాజయ్య పేట వచ్చిన సందర్భంగా రాజయ్య పేట మత్స్యకారులు చేస్తున్న పోరాటానికి మొదటి నుండి మద్దతు గా నిలుస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు ను రాజయ్య పేట వెళ్లనీయకుండా, ఎస్.రాయవరం మండలం, ధర్మవరం అగ్రహారం గ్రామంలో గడిచిన రాత్రి నుండి ఎస్.రాయవరం సబ్ ఇన్స్పెక్టర్ విభూషణరావు ఆధ్వర్యంలో ఇంటి వద్దనే ఉంచారు. ముందస్తు చర్యలో భాగంగా ఇంటి వద్ద ఉంచడం జరిగిందని పోలీసులు తెలిపారు. పోలీసు ఉన్నతాధికారులు ఆదేశాలు మేరకు ఉదయం నుండి సెల్ ఫోన్తో కూడా ఎవరుతోనూ మాట్లాడకుండా ఆంక్షలు విధించడం దారుణమని అప్పలరాజు ఆవేదన వ్యక్తం చేశారు

## ఒకేషనల్ విద్యార్థులకు పారిశ్రామిక సందర్శన

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలం లోని గొడిచెర్ల జిల్లా పరిషత్ పాఠశాలలోని 9,10 తరగతుల విద్యార్థులకు ఒకేషనల్ ఎడ్యు కేషన్లో భాగంగా శుక్రవారం ఇండస్ట్రియల్ విజిట్ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా తుని దగ్గర గల భారత్ సంచార నిగమ్ లిమిటెడ్ సంస్థను సందర్శించారు. సబ్ డివిజనల్ ఆఫీసర్ శివ కుమార్ కమ్యూనికేషన్ నెట్వర్క్ గురించి వివరించారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సత్య కుమార్ మాట్లాడుతూ ఒకేషనల్ టెక్నికల్ కోర్సెస్ ద్వారా ఉన్నత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు త్వరగా లభిస్తాయన్నారు. వృత్తి విద్య ఉపాధ్యాయులు యం. సాయి చందు, బి. లలిత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

Main tab page 8_Main tab page 8.qxd 10/24/2025 11:50 PM Page 1



## ఈ నెల 28న నర్సీపట్నంలో వైసీపీ ప్రజాఉద్యమ కార్యక్రమం

**నర్సీపట్నం, అక్టోబర్ 24, ప్రభాతవార్త**



ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 28న నర్సీపట్నం నియోజకవర్గంలో వైసీపీ ప్రజా ఉద్యమ కార్యక్రమం నిర్వహిస్తునట్లు నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ తెలిపారు. శుక్రవారం నర్సీపట్నం మున్సిపాలిటీ పెదబొడ్డేపల్లిలోని వైసీపీ క్యాంపు కార్యాలయంలో ఈకార్యక్రమ పోస్టర్లను నియోజకవర్గంలోని వైసీపీ శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైయస్. జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఇప్పటికే కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా ఈ నెల 28న ప్రజాఉద్యమ కార్యక్రమం చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వైసీపీ శ్రేణులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో నర్సీపట్నం మున్సిపాలిటతోపాటు నాలుగు మండలాల నాయకులు, సర్పంచ్లు, ఎంపిటిసిలు, ఎంపిపిలు పాల్గొన్నారు.

## కోటి సంతకాల ప్రజా ఉద్యమ పోస్టర్‌ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కంబాల, వైసిపి రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావు

**పాయకరావుపేట, అక్టోబర్ 24, ప్రభాతవార్త**





రాష్ట్ర వైఎస్ఆర్సిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావు ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రం వై జంక్షన్ వద్ద గల వైసిపి కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ జోగులు ఆ పార్టీ శ్రేణులతో కలిసి మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టి నప్రజా ఉద్యమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ జోగులు మాట్లాడుతూ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి రచ్చబండలో చేపట్టిన ప్రజా ఉద్యమ ఆందోళన కార్యక్రమాలు విజయవంతమైనట్లు తెలిపారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావు తన ప్రసంగంలో వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమం దిగ్విజయంగా జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో జడ్పీటీసీ లంక సూర్య నారాయణ, ఎంపీపీ ఇసరపు పార్వతి తాతారావు, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి కె.సుందర లత,జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబా, పాయకరావుపేట, నక్కపల్లి,ఎస్. రాయవరం మండలాల వైసిపి అధ్యక్షులు గెడ్డమూరి శ్రీనివాసరావు , శీరం నరసింహ మూర్తి, ఎస్ఏఎన్ మధు వ ర్మసీనియర్ నాయకులు దనిశెట్టి బాబురావు, ఉప సర్పంచ్ జగత భవాని శ్రీనివాస్, రాష్ట్ర మత్స్యకార సంస్థ మాజీ డైరెక్టర్ చోడిపల్లి శ్రీనివాస్,ఆ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు ధనిశెట్టి మహేష్, సర్పంచ్ లు, ఎంపీటీసీలు వైఎస్ఆర్సీపీ అనుబంధ విభాగాల ప్రతినిధులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## ఊపిరి పీల్చుకున్న పోలీసులు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**

బల్క్ పార్క్ వ్యతిరేకంగా జరుగుతున్న శాంతియుత ఆందోళనలో భాగంగా మత్స్యకారులను నేరుగా కలుసుకొని వారి సమస్యలను తెలుసుకునేందుకు ముఖాముఖిగా చర్చించేందుకు రాజయ్యపేటకు వచ్చిన జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పర్యటన ప్రశాంతంగా సాగడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. గత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పర్యటన నేపథ్యంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అడుగడుగునా ప్రతి ఒక్కరిని పరిశీలించారు. స్వచ్ఛందంగా వచ్చిన మత్స్యకారులు వారి సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో సభ ప్రశాంతంగా జరగడం ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా ఉండటంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

## పంచాయితీలు అభివృద్ధికి స్థానిక వనరులు సమకూర్చుకోవాలి

**గొలుగొండ అక్టోబర్ 24, ప్రభాతవార్త**



పంచాయతీలు అభివృద్ధిలో స్థానిక వనరులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గజ్జలపు మణికుమారి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులకు,పంచాయతీ కార్యదర్శులకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ఒక్కరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. పి ఎ ఐ ద్వారా పంచాయతీ ఆదాయాన్ని పెంపొందించుకునే విధానంపై ఈ శిక్షణా తరగతుల్లో వివరించారు. స్థానికంగా ఉన్న వనరులను గుర్తించి తద్వారా ఆదాయాన్ని సమకూర్చే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. పి ఎ ఐ పంచాయితీ అడ్వెంచర్ ఇండెక్స్ కార్యక్రమాన్ని నూతనంగా ప్రవేశ పెట్టారని అన్నారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ఆదాయ వనరులు పెంపొందించడమే లక్ష్మన్నారు. ప్రతి పంచాయతీకి అనువైన స్థలాలు, కమర్షియల్ గా కాంప్లెక్సు నిర్మిస్తే ఆదాయం వస్తుందని నిర్ధారించుకుంటే అందుకు తగిన చర్యలు తీసుకోవచ్చు అన్నారు. ఇప్పటికే ఉన్న వనరులను ఆచరణలోకి తీసుకువచ్చి స్వయంగా ఆదాయాన్ని పెంపొందించుకునే అవకాశాలు సృష్టించుకోవాలని ఇన్చార్జి ఎంపిడిఓ ఉలబాల శ్రీనివాసరావు అన్నారు. ఇందుకు అన్ని శాఖల సమన్వయం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లుకు పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరంగా తెలియజేశారు.

## పోలీసులు నిర్బంధంలో రాష్ట్ర వైకాపా నేత "వీసం"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



బల్క్ పార్క్ విషయమై మత్స్యకారులతో మాట్లాడడానికి జిల్లా కలెక్టర్ పర్యటన భాగంగా ముందస్తు చర్యలో భాగంగా రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ లను శుక్రవారం ఉదయం నుంచి పోలీస్ గృహ నిర్బంధంలో ఉంచారు. మత్స్యకారుల కోసం మాట్లాడేందుకు అవకాశం లేకుండా ఈ విధంగా నిర్బంధన ఉంచడం సరైన పద్ధతి కాదని రామకృష్ణ అన్నారు.

## మందుగుండు తయారీలో ప్రమాదం.. మహిళకు తీవ్ర గాయాలు



**చోడవరం, అక్టోబర్ 24, ప్రభాతవార్త**

అనకాపల్లి జిల్లా చోడవరం మండలం అంకుపాలెం గ్రామంలో మందుగుండు సామాగ్రి తయారీలో జరిగిన ప్రమాదంలో ఒక మహిళ తీవ్రంగా గాయపడ్డారు. వివరాలు పరిశీలిస్తే గ్రామంలోని దానిబోయిన నాగేంద్ర ఇంటి వద్ద కూలి పని నిమిత్తం మందుగుండు తయారు చేయడానికి వెళ్లిన ద్వారపూడి లక్ష్మీ (50) అనే మహిళ, మందుగుండు తయారు చేస్తుండగా ప్రమాదవశాత్తు మంటలు చేలరేగడంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్పందించిన స్థానికులు క్షతగాత్రురాలైన లక్ష్మీని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన గురించి తెలుసుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ అక్రమ మందుగుండు తయారీపై పోలీసులు కేసు నమోదు చేసి తదుపరి విచారణ చేస్తున్నారు. మందుగుండు తయారీ కేంద్రాలపై నియంత్రణ, భద్రతా ప్రమాణాల విషయంలో అధికారులు మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉంది

## గిరిజన భూములకు ప్రత్యామ్నాయ భూములు ఇవ్వాల్సిందే: కలెక్టర్

**పాడేరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త**



పోల వరం ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు, గిరిజనులకు ప్రత్యామ్నాయ భూములివ్వాల్సిందేనని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. శుక్రవారం కలెక్టరేట్ నుండి రంపచోడవరం, చింతూరు డివిజన్ అధికారులు, తాహశీల్దారులు, పోలవరం పరిపాలనాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.రైతులకు ప్రత్యామ్నాయ భూముల సేకరణ, పునరావాసం, పునరేర్పాట్లుపై సమీక్షించారు. నేటికీ చేపట్టిన పనులపై ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ భూ సేకరణ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలన్నారు. సమస్యలు ఏమైనా ఉత్పన్నం అయితే పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. పునరావాస కాలనీలకు ప్రజలను తరలించడానికి చర్యలు చేపట్టాలని సూచించారు. పునరావాస కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు. పునరావాస కాలనీలకు, విద్యుత్, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. రైతులకు వ్యవసాయం చేయడానికి అనువుగా ఉన్న భూములను సమీకరించాలని చెప్పారు. పునరావాస కాలనీలకు దూరంగా రైతులకు భూములు కేటాయిస్తే ప్రయోజనం ఉండదని, గ్రామాలకు రెండు మూడు కిలోమీటర్ల దూరం వ్యవసాయానికి భూములను కేటాయించాలని సూచించారు. ఈ సమావేశంలో పోలవరం పరిపాలనాధికారి వి. అభిషేక్, రంపచోడవరం ఐటిడిఎ పిఓ బచ్చు స్మరణ్ రాజ్, సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్, ప్రత్యేక ఉప కలెక్టర్ అంబేద్కర్, చింతూరు, రంపచోడవరం డివిజన్ల పరిధిలో పలువురు తాహశీల్దారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆచార సాంప్రదాయాలకు నిలయం..అల్లూరి మన్యం..

**ముంచంగిపుట్టు, అక్టోబర్ 24, ప్రభాతవార్త**





ఆచార సాంప్రదాయాలకు నిలయం అల్లూరి జిల్లా అనే చెప్పుకోవాలి. ఎందుకంటే మన్యం జిల్లాలో ఆదివాసి గిరిజన బిడ్డలు వారి ఆచార సాంప్రదాయాలను గౌరవిస్తూ సాంప్రదాయాలను విస్మరించకుండా ప్రతి ఏడాది కాలాలకు అనుగుణంగా సాంప్రదాయ పండుగలను అత్యంత వైభవీతంగా నిర్వహిస్తూ ఉంటారు. అందులో భాగంగా అనాది కాలంగా పూర్వికుల నుండి వస్తున్న ఆచారాలు, సాంప్రదాయాలకు కట్టుబడి దీపావళి స్నానాలు ఆచరిస్తారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో గల దారేల, సుజనకోట, కించాయి పుట్టు, గ్రామాలలో దీపావళి పండుగను పురస్కరించుకొని అనురాధ నక్షత్రంలో గ్రామల సావడి వద్ద శుక్రవారం గ్రామ నాయుడు, పెద్దంధరి, గ్రామ పూజారి, గ్రామ పెద్దల సమక్షంలో దీపావళి సామూహిక స్నానాల పండుగను ఘనంగా నిర్వహించారు.పూర్వికుల నుండి ఆనవాయితీగా వస్తున్న పండుగను ఎంతో భక్తిశ్రద్ధ తో ప్రతి ఇంటి నుండి నీళ్ల బిందెను సావడి వద్దకు తెచ్చి దీపావళి స్నానాలకు వచ్చిన బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు స్నానాలు ఆచరిస్తారు. దీపావళి పండుగ పండుగ మూడు రోజుల తరువాత జరుపుకునే అతి ముఖ్యమైన పండుగగా ఆయా గ్రామాల గిరిజనుల శుభప్రదంగా నమ్మకంగా భావిస్తారు. ఈ పండుగ కొన్ని గ్రామాలలోనే ఆనవాయితీగా పూర్వికులు వారికి ఇచ్చిన సాంస్కృతి సాంప్రదాయాలను కొనసాగిస్తూ ఎంతో ఘనంగా పండుగ ను జరుపుతారు. గ్రామ పెద్దలు, పాంగి వైకుంఠ రావు, పాంగి మన్మధరావు, అడికటియ ఈశ్వరరావు, పాంగి మత్స్యరాజు, చెండా శేషయ్య, లోహితాసు, నీలకంఠం,సుందర్ రావు, ప్రసాదరావు,భాస్కర్ రావు, మోహన్ రావు లతోపాటు స్థానిక సర్పంచ్ పాండురంగ స్వామి, గోపాలం, ఆనందరావు, బంధుమిత్రులు కుటుంబ సభ్యులు, మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పొలంకని వెళ్లి శవమై తిరిగొచ్చాడు..!

**- చాపరాయిపైనుండి జారిపడి గిరిజనుడు మృతి..!**

**కొయ్యూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త**



పొలంలో పడే జంతువులను నిరోధించేందుకు వెళ్లిన ఓ గిరిజనుడు శవమై తిరిగి వచ్చిన విషాదకర సంఘటనపై మంప ఎస్సై శంకర్రావు తెలియజేసిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని మంప పంచాయతీ రాళ్ళగడ్డ దొడ్డవరం గ్రామానికి చెందిన మొట్టడం శ్రీనివాసరావు (50) ప్రతిరోజు లాగానే తన పొలాన్ని పందుల నుండి, కోతుల నుండి కాపాడడం కోసం రాత్రి సమయంలో వెళ్లేవాడు. యధా ప్రకారం గురువారం రాత్రి ఇంటి వద్ద భోజనంచేసిన అనంతరం పొలానికి వెళ్లి మరుసటి రోజు 24వ తేదీ శుక్రవారం ఉదయాన్నే ఇంటికి తిరిగి వస్తూ చాపరాయి మీదుగా నడుస్తుండగా రాయి మీద నాచు ఉండడంవల్ల ప్రమాదవశాత్తు కాలు జారి పడినట్లు కుటుంబీకులు తెలిపినట్లు ఎస్సై వివరించారు. తలకు వెన్నుముకకు తీవ్ర గాయాలు కావడంతో సమీప వై.రామవరం ప్రభుత్వ ఆసుపత్రికి కుటుంబీకులు తరలించగా వైద్యులు పరీక్షించి ఆసుపత్రికి తీసుకువచ్చే దారిలోనే మరణించినట్లు తెలిపారన్నారు. ఈ విషయమై కేసు నమోదు చేసి చట్టపరమైన విచారణ కొనసాగిస్తామని ఎస్సై శంకర్రావు తెలిపారు. ఈ ఘటనలో ఎటువంటి అనుమానాస్పద పరిస్థితులు లేవని కుటుంబ సభ్యులు తెలిపినట్లు ఎస్సై వివరించారు.

## దీపావళి శుక్ల స్నానాల కార్యక్రమంలో పాల్గొన్న పాండురంగ స్వామి

**ముంచంగిపుట్టు, అక్టోబర్ 24, ప్రభాతవార్త**




దారెల పంచాయతీ కేంద్రంలో శుక్రవారం గిరిజన ఆచార సంప్రదాయాల కార్యక్రమంలో భాగంగా దీపావళి శుక్ల స్నానాల కార్యక్రమాన్ని గ్రామ పెద్దల సమక్షంలో గ్రామస్తులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పంచాయతీ సర్పంచ్ టిడిపి డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి పాల్గొన్నారు. గిరిజన సంప్రదాయాలను గౌరవిస్తూ చిన్నారులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా దారెల సర్పంచ్ పాండురంగ స్వామి మాట్లాడుతూ పూర్వపు గిరిజన సాంప్రదాయ ఆచారాలను గ్రామంలో తూచ తప్పకుండా పాటించటం చాలా సంతోషకరమని ఈ ఆచర సాంప్రదాయాలను చూడ్డానికి ఆచారాలను గౌరవిస్తూ పంచాయతీలో ఉన్న ప్రజలందరూ వచ్చి సాంప్రదాయాలను గౌరవిస్తూ ఆచారాలను పాటిస్తూ ఉంటారని మన సాంప్రదాయాలు కాపాడుకోవటం మన అందరి బాధ్యత అని పెద్దల స్నానానికి అలాగే శుక్లా స్నానానికి వచ్చిన చిన్నారులను పంచాయతీ ప్రజలను అందర్నీ ఆయన అభినందిస్తున్నానని ఈ సందర్భంగా సర్పంచ్ పాండురంగస్వామి అన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ పెద్దంధర్ అడికటీయ,ఈశ్వరరావు గ్రామ పెద్దలు చెట్టి, లైటర్, పంతులు,పాంగి మత్యారాజ్, గడుతుల, ఆనంద్రావు, గోప్నాల, వార్డ్ మెంబర్ పాంగి మన్మధరావు, మోహన్ మాస్టర్, చెట్టి,భాస్కర్, చెండా తిరుపతి, సేసయ్య సమారెడ్డి కోటిబాబు,దేవరాజ్ కూడా బాబురావు బుజ్జి, దాన యువరాజ్ చెట్టి చేత్రపాత్రుడు చవిత్య దామోదరం తదితరులు పాల్గొన్నారు.

## స్వదేశీ ఉత్పత్తులే ముద్దు.. విదేశీ ఉత్పత్తులు వద్దు..!

**- బిజెపి నియోజకవర్గ కన్వీనర్ కూడా కృష్ణారావు**


**కొయ్యూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త**



స్వదేశీ ఉత్పత్తులను వినియోగిస్తూ దేశ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడదామని బిజెపి పాడేరు నియోజకవర్గ కన్వీనర్, రాష్ట్ర ట్రైకార్ డైరెక్టర్ కూడా కృష్ణారావు పిలుపునిచ్చారు. మండల పదాధికారుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కృష్ణారావు మాట్లాడుతూ ఆత్మనిర్భర్ భారత్ పథక ముఖ్యోద్దేశాన్ని వివరించారు. స్వదేశీ ఉత్పత్తుల వినియోగం వల్ల దేశీయంగా కంపెనీలు అభివృద్ధి చెందడంతో పాటు దేశ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తువుల్ని కొనుగోలు చేయాలని సూచిస్తూ స్వదేశీ వస్తువులు వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలు విదేశీ వస్తువులు వాడకం వల్ల జరిగే నష్టం, కలిగే ఇబ్బందులను ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సంపరి శివకుమార్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ మంగతల్లి, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, ఓబీసీ మోర్చా అధ్యక్ష ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం, చక్రరావు మండల ప్రధాన కార్యదర్సులు పద్మరాజు, సన్యాసిరావు, పిఏసిఎస్ డైరెక్టర్ చంద్రరావు, వెంకటేశ్వరరావు, డివిడి ప్రసాద్ పలువురు పాల్గొన్నారు.

## లైంగిక వేధింపులు అరికట్టడం ప్రతిఒక్కరి బాధ్యత

**రాజవొమ్మంగి, అక్టోబరు 24, ప్రభాతవార్త**



జడ్డంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీస్ స్మారక వారోత్సవాలు సందర్భంగా హెచ్. యం ప్రసన్నకుమారి అధ్యక్షతన జడ్డంగి ఎస్. ఐ చినబాబు ఆధ్వర్యంలో శుక్రవారం "స్త్రీలు మరియు బాలలను లైంగిక వేధింపులు నుండి రక్షించడంలో విద్యార్థుల పాత్ర" అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. లైంగిక వేధింపులు, దాన్ని అరికట్టడంలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంత ముఖ్యమో వారు తమ వ్యాసాల్లో పేర్కొన్నారు. విద్యార్థులు సమాజంలో అవగాహనతో బాధితులకు ధైర్యం చెప్పడంలో ఇలాంటి ఘటనలు ఎదురైనప్పుడు తక్షణమే పెద్దలకు పోలీసులకు తెలియజేయడంలో తమ పాత్ర పై వివరించారు. ఎంత అవసరమో వ్యాసరచనలో పేర్కొన్నారు. 8, 9, 10 తరగతులకు చెందిన 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఎస్.ఐ చినబాబు, హెచ్.సి సుబ్బారావు, కానిస్టేబుల్ దేవుడు, ఉపాధ్యాయులు దేవుడు, వెంకన్నదొర, చోడి శ్రీనివాస్, జి. సూర్యనారాయణ, సింహాద్రి, సి. హెచ్. దేవుడమ్మ, చిన్నబ్బాయి, లక్ష్మణకుమార్ పాల్గొన్నారు.

## ఆసుపత్రి పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**- ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్**

**అరకులోయ, అక్టోబర్ 24, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లాలో పాడేరు, అరకులోయ, ముంచంగిపుట్టు, చింతపల్లి ప్రభత్వ ఆసుపత్రిల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాల్ దేవ్ చేశారు. సమస్యల పరిష్కారం కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె బాట పట్టిన కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపిన ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కాంట్రాక్ట్ కార్మికులకు కనీసవేతనం ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కారం చేయాలన్నారు. ఆసుపత్రి పారిశుధ్య కార్మికులు మూడు రోజులుగా సమ్మె చేస్తున్నారని తక్షణమే వారి న్యాయమేనా డిమాండ్లను నెరవేర్చాలన్నారు. 2024 నవంబర్ లో పెంచిన కొత్త వేతనం 18600 రూపాయలు చెల్లించాలని, కొత్తగా చేరిన కార్మికులకు పీఎఫ్ అమలు చేయాలని, ఈఎస్ఐ కార్డులు ఇవ్వాలని, ఎఫ్ ఆర్ ఎస్ జీతంతో ముడిపెట్టే విధానం రద్దు చేయాలని, అదనపు పనులు అప్పగించవద్దని, టెండర్ విధానం రద్దు చేయాలని, పాతవారికి నాలుగు నెలల బకాయి జీతం, కొత్తవారికి సంవత్సరం నుండి బకాయి వేతనాలు చెల్లించాలని, గ్రూప్ ఇన్స్యూరెన్స్ చెల్లించాలని, పని పరికరాలు రక్షణ కవచాలు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి పారిశుధ్య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జి రఘు, నాయకులు బాలన్న, సూర్య, రమేష్, సుశీల, కార్మికులు పాల్గొన్నారు.

## పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో డ్రోన్ల సహాయంతో ఏరియల్ సర్వే

**ముంచంగిపుట్టు, అక్టోబర్ 24, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ ఆదేశాలు మరియు పాడేరు డీఎస్పీ పర్యవేక్షణలో ముంచిగిపుట్టు పోలీస్ స్టేషన్ పరిధిలో ముంచంగిపుట్టు ఎస్సై జె రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం ఆంధ్ర ఒడిశా రాష్ట్ర బోర్డర్ లో డ్రోన్ ల సహాయం తో ఏరియల్ సర్వే నిర్వహించారు. గతం లో గంజా పండించిన అన్ని ప్రాంతాలలో లో ఈ సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు, ఎవరైనా గంజాయి సాగు చేసి నట్లు తెలిస్తే వారిపై ఎన్డీపీఎస్ చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి రిమాండ్ కి తరలించడం తో పాటు వారిపై పిట్ ఎన్డీపీఎస్ ఆక్ట్ కూడా ప్రయోగించడం జరుగుతుందని ఎస్సై జె. రామకృష్ణ తెలిపారు. అలాంటి వారిపై ఎవరికైనా సమాచారం ఉంటే లోకల్ పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు.

## ఏళ్ల తరబడి అర్ధాంతరంగా నిలిచిన పాఠశాల భవన నిర్మాణం

**- శిధిలావస్థకు చేరుకున్న పట్టించుకొనే నాధుడే కరువాయే... పాఠశాల భవనం లేక ఉపాధ్యాయులు గైర్హాజరు**

**గూడెం కొత్త వీధి, అక్టోబర్ 24, ప్రభాతవార్త**



గూడెం కొత్త వీధి మండలం దేవరపల్లి పంచాయితీ లక్కవరం గ్రామంలో స్కూలు పరిస్థితి చాలా అధ్వానంగా ఉంది. గ్రామంలో పాఠశాల లేక విద్యార్థులు చదువుకోటానికి చాలా ఇబ్బంది పడుతున్నారు. పాఠశాల భవనాన్ని సగం వరకు పూర్తి చేసి పైన రేకులు వేయకుండా వదిలేసారు. అది ప్రస్తుతం తుప్పలు మొలిచి శిధిలావ్యవస్థకు చేరుకుంది. అరకొరగా నిర్మించి వదిలేయటంతో పాఠశాల భవనం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో చదివే విద్యార్థులు చెడు మార్గంలోకి వెళ్ళకూడదని ఉద్దేశంతో పిల్లల తల్లితండ్రులు అక్కడ ఒక రేకుల షెడ్ సొంత నిధులతో ఏర్పాటు చేశారు. అందులోనే విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. పాఠశాల భవనం లేకపోవడంతో ఉపాధ్యాయులు కూడా గైరుహాజరు అవుతున్నారని గ్రామస్తులు వివరించారు. గత ప్రభుత్వ హయాంలో భవన నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ప్రభుత్వం మారిపోయింది కానీ పాఠశాల భవనం పూర్తి చేయలేదని, అయితే కూటమి ప్రభుత్వం వచ్చి ఒకటిన్నర సంవత్సరాల అవుతున్న పరిస్థితి మారలేదని గ్రామస్తుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల భవనం నిర్మాణం పూర్తి చేయకుండా వదిలేసిన వారిపై పై చర్యలు తీసుకోవాలని, పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి తక్షణమే పాఠశాల నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## గంజాయి వల్ల అనర్థాలపై విద్యార్థినులకు అవగాహన

**రాజవొమ్మంగి, అక్టోబరు 24, ప్రభాతవార్త**



గంజాయి వల్ల వచ్చే అనర్థాలపై రాజవొమ్మంగి సి. ఐ గౌరీశంకర్ గురుకుల కళాశాల విద్యార్థినులకు అవగాహన కల్పించారు. శుక్రవారం రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో ప్రిన్సిపాల్ షీలా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సి. ఐ గౌరీశంకర్ మాట్లాడుతూ డబ్బు ఆశ చూపి గంజాయి రవాణాకు చిన్నారులను ఎక్కువగా స్మగ్లర్లు వినియోగిస్తారని అన్నారు. గంజాయితో పట్టుబడితే ఉజ్వలమైన భవిష్యత్ పాడయి జైలు జీవితాన్ని గడపాల్సి వస్తాదన్నారు. కుటుంబానికి చెడ్డ పేరు మిగులుతుందన్నారు. గంజాయి త్రాగుతున్నట్లు కాని, రవాణా, సాగు ఏ విషయం తెలిసినా టోల్ ఫ్రీ నెంబర్ 9381123100 కు ఫోన్ చేసి చెప్పవచ్చునని అన్నారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. కళాశాలలో ప్రత్యేకంగా ఈగల్ టీమ్ ను ఏర్పాటు చేశారు. పోలీసులు సహాయం అవసరమైతే 9440900764, 9440900765 కు ఫోన్ చేసి తెలియజేయవచ్చునని అన్నారు. ప్రణాళికాబద్ధంగా చదివి అత్యున్నత స్థాయికి ఎదగాలని సి. ఐ అన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ షీలా, రాజవొమ్మంగి ఎస్. ఐ శివకుమార్, వార్డెన్ సమతాజోషి, వెంకట్రావు, 250 మంది విద్యార్థినులు పాల్గొన్నారు.

## మండల టిడిపి ఎస్టీ సెల్ అధ్యక్షులుగా కరక సర్వేశ్వరరావు

**కూనవరం, అక్టోబర్ 24, ప్రభాతవార్త**



కూనవరం మండలంలో తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘాల ఎంపిక కొనసాగుతుంది. శుక్రవారం రోజున పార్టీ కార్యాలయంలో ఎస్టీ సెల్ మండల కమిటీ ఎన్నిక నిర్వహించారు. మండల ఎస్టీసెల్ అధ్యక్షులుగా కరక సర్వేశ్వర రావు, ఉపాధ్యక్షులుగా సోడే మహేష్, మడెం సీతారాముడు, ప్రధాన కార్యదర్శిగా శీలం వెంకటేశ్వర్లు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా అలిగె విజయబాబు, రావి రాజేష్, మడకం వెంకటరావు, కార్యదర్శులుగా వడం రాజు, తాటి బాలకృష్ణ, దానే ఆనంద్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి పొడియం అప్పారావు, మండల ఉపాధ్యక్షులు చెలకాని ఉమామహేశ్వరరావు, పారి సోమయ్య, తదితరులు పాల్గొన్నారు. రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీషా దేవి ఆదేశాల ప్రకారం, మరియు జిల్లా నాయకుల ఆదేశానుసారం ఎంపిక నిర్వహించినట్లు స్థానిక నాయకులు వెల్లడించారు.

## ఎస్సీసెల్ అధ్యక్షులుగా బర్ల నాగరాజు



కూనవరం మండలంలో తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా బర్ల నాగరాజు, ఉపాధ్యక్షులుగా గంపల కృపానందం, సూదిపాక అశోక్, ప్రధాన కార్యదర్శిగా మారపాక శ్రీను, కార్య నిర్వహణ కార్యదర్శులుగా కు చ్చర్లపాటి చంటి, గద్దం బాబురావు, బల్లెం వెంకటేశ్వర్లు, కార్యదర్శులుగా పసుపులేటి శ్రీను, మేడిపల్లి చంద్రం, కోడిసాకులు ఎన్నికయ్యారు. మండల కమిటీలో 10 మంది సభ్యులను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాప్ లకు ప్రోత్సహిస్తే చర్యలు తప్పవు: దొన్నుదొర

**హుకుంపేట, అక్టోబరు 24,ప్రభాతవార్త**



హుకుంపేట మండల మద్యం దుకాణంను (వైన్ షాప్) గురువారం రాత్రి అరకు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ఆర్టీసీ విజయనగరం జోనల్ రీజినల్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. కల్తీ మద్యమ కాదా అని తెలుసుకోవడానికి క్యూఆర్ కోడ్‌ను పరిశీలించాలని ప్రజలను అవగాహన కల్పించారు. మందు విక్రయాలపై ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో నకిలీ మద్యానికి అధికార ముద్ర వేసి ఏరులా పారించి సొంత బ్రాండ్లు తెచ్చి వాటిని ప్రమోట్ చేశారన్నారు. జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్లు ఏపీలో లేకుండా చేసి బలవంతంగా డిస్టిలరిలు స్వాధీనం చేసుకొని అక్రమ నేరసామ్రాజ్యం సృష్టించి కల్తీ మద్యంలో నిందితులుగా ఉన్న వైసిపి ఎంపీ మిధున్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డినీ వైసిపి పార్టీ నుంచి జగన్ రెడ్డి ఎందుకు సస్పెండ్ చేయలేదు వీరు మాఫియాలో భాగస్వాములు కాబట్టే కదా గత ఐదేళ్ల కల్తి మద్యంతో దోసుకున్న డబ్బులతో ఆఫ్రికాలో సునీల్ రెడ్డి, చెవిరెడ్డి ద్వారంపూడి వైసీపీ నేతలు వ్యాపారాలు చేశారని ఆయన ధ్వజమెత్తారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు శతక బొంజుబాబు అరకు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సూర్య కాంతం జనసేన నియోజవర్గ నాయకులు సత్తిబాబు స్థానిక ఎంపీటీసీ కొమ్మ రమ్మ ఏ ఎం సి డైరెక్టర్ చిట్టిబాబు ఎంపీటీసీ బాలకృష్ణ, మాదల సర్పంచ్ శ్రీనివాస రావు శితిద్బి పిఏసి ఎస్ మాజీ చైర్మన్ కోములు నాయుడు కొట్నాపల్లి గ్రామకమిటి అధ్యక్షులు బాబురావు, మత్స్య రాజు, క్లస్టర్ ఇంచార్జ్ నూకరాజు వెంకట రమణ, కొర్ర నర్సింగ్ రంగిలిసింగి గ్రామ కమిటీ అధ్యక్షులు పాంగి దాసుబాబు ఆనందరావు వంతల వెంకటరావు అరకు అసెంబ్లీ కో ఆర్డినేటర్ బాలుదొర పాల్గొన్నారు.

## త్రాగునీటి చేతిపంపులు మరమ్మతులకు గురైతే తెలుపండి.. ఎంపిడిఓ

**రాజవొమ్మంగి, అక్టోబరు 24, ప్రభాతవార్త**



మండలంలో గల అన్ని గ్రామాల్లో త్రాగునీటి చేతిపంపులు మరమ్మత్తులకు గురైతే మండల పరిషత్ కార్యాలయానికి తెలుపాలని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు అన్నారు. పిర్యాదులు పుస్తకంలో గ్రామం, చేతిపంపు ప్రాంతం, పిర్యాదు చేస్తున్న వారి ఫోన్ నెంబర్ తో నమోదు చేయాలన్నారు. గ్రామాల్లో మెకానిక్ లు వచ్చినప్పుడు సహకారం అందించాలన్నారు. పిర్యాదు ప్రకారం మరమ్మత్తులు వరుసగా చేయడం జరుగుతుందని వెల్లడించారు. శుక్రవారం జడ్డంగి పంచాయితీలో జడ్డంగి, చిన్నయ్యపాలెం, జమ్మి చావిడి గ్రామాల్లో నాలుగు చేతి పంపులు మరమ్మత్తులు సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, మండల కొ ఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు పర్యవేక్షణలో చేశారన్నారు.



## డివిజనల్ స్థాయి అండర్ 14 17 యోగ చెస్ షటిల్ ఎంపిక

బొబ్బిలి అక్టోబర్ 24 ప్రభాతవార్త

జిల్లా స్కూల్ గేమ్స్ అండ్ 14 అండర్ 17 యోగ చెస్ షటిల్ డివిజనల్ స్థాయి ఎంపికలు జరిపామని నిర్వాహక పిడి నల్ల వెంకట నాయుడు తెలియజేశారు. ఈ కాంపిటీషన్ సంస్థానం పాఠశాలలో యోగా షటిల్ బ్యాట్మెంటన్ కాంపిటీషన్స్ బాల బాలికలతో నిర్వహించి ఎంపిక చేశారు క్రీడాకారులు 200 మంది పాల్గొనగా వీరిలో యోగ షటిల్ చెస్ టీములను ఎంపిక చేయడం జరిగింఎన్నారు. అప్పలనాయుడు కిషోర్ శ్రీనివాస్ జలగం సహాయ సహకారాలతో ఈ పోటీలు ఎంపికలు సక్రమంగా జరిగిందని తెలియజేశారు.

## 2025 ఎడుఐకాన్ అవార్డు గ్రహీత శ్రీజన్ గ్లోబల్ పాఠశాలల కరస్పాండెంట్

పార్వతీపురం, అక్టోబర్24, ప్రభాతవార్త:



విద్యారంగానికి సంబంధించి ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ ఐకాన్ అవార్డును స్థానిక శ్రీజన్ గ్లోబల్ పాఠశాలల కరస్పాండెంట్ ఉప్పిలి శ్రీనుకు లభించింది. ప్రతిష్టాత్మక మైన ఈ అవార్డును స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్, నిషా, అపుస్మా, ట్రస్మాతో కలసి మల్లబ్యూరో ఆఫ్ చైల్డ్ ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ వారు దేశవ్యాప్తంగా అందిస్తారు. గురువారం విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమంలో ఆయనకు ఈ అవార్డు లభించింది. ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో తన కృషికి ఫలితమే ఈ అవార్డుని, ఈ అవార్డు విద్యారంగం పట్ల తన బాధ్యతను పెంచిందని అన్నారు. విశాఖ పార్లమెంట్ సభ్యులు భరత్, నిసా అధ్యక్షులు కులభూషణ్ శర్మ, అపుస్మా చీఫ్ మెంటార్ కృష్ణారెడ్డి, అధ్యక్షులు తులసి విష్ణు ప్రసాద్, ట్రస్మా అధ్యక్షులు మధు, మల్లు బ్యూరో ఆఫ్ చైల్డ్ డెవలప్మెంట్ అధ్యక్షులు మల్లు రామునాయుడు, మల్లు శ్రీవాణి చేతులమీదుగా అవార్డు అందుకోవటం జరిగింది.



## ఇన్చార్జిలతో పశు వైద్య సేవలు

దత్తిరాజేరు అక్టోబర్ 24 ప్రభాతవార్త

మండలంలోని దత్తిరాజేరు పెదమానాపురం పశు చికిత్సలయంలో వైద్యుల కొరత వెంటాడుతుంది ఇన్చార్జీలతో వైద్య సేవలు మమ అనిపిస్తున్నారు వారానికి మూడు రోజులు ఇక్కడ మూడు రోజులు అక్కడ అను వైద్యులు అంటున్నారు పశు వులకు అత్యవసర సమయంలో వైద్యం అందడం లేదని పాటి రైతులు ఆందోళన చెందుతున్నారు సచివాలయంలో పనిచేసిన గ్రామ వెటర్నరీ సహాయకులు సేవలు అంతంత మాత్రంగా పనిచేస్తున్నారని గ్రామాల్లో ఆరోపణలు వినిపిస్తున్నాయి దత్తిరాజేరు లో పనిచేసిన డాక్టర్ అవినాష్ గజపతినగరం మండలం మరుపల్లి పశు చికిత్స కార్యాలయానికి బదిలీపై వెళ్లిపోవడంతో మానాపురం పశు చికిత్సలయానికి ఇన్చార్జి డాక్టర్ గా విధులు నిర్వహిస్తున్నానని మానాపురం పశు చికిత్సలయలో పనిచేసిన డాక్టర్ దినేష్ కుమార్ భోగాపురం మండలానికి బదిలీపై వెళ్లడంతో గజపతినగరం మండలం తుమ్మకాపల్లి పశు వైద్య కేంద్రంలో పనిచేసిన డాక్టర్ సుధీర్ కుమార్ దత్తరాజేరు పశు చికిత్స కేంద్రానికి ఇన్చార్జి డాక్టర్గా బాధ్యతలు చేపడుతున్నారు ఇద్దరు డాక్టర్లు ఇన్చార్జిలు అవ్వడం వల్ల మండలంలో ఉన్న పాడిపశువులకు అరకోర వైద్యంతో పాడి రైతులుకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు ఇప్పటికైనా అధికారుల స్పందించి మండలానికి రెగ్యులర్ డాక్టర్లు నియమించాలని మండలంలో ఉన్నపాడి రైతులు ఇబ్బంది పడుతున్నామన్నారు ఇ ప్పటికైనా అధికారుల స్పందించి మండలానికి రెగ్యులర్ డాక్టర్లు నియమించాలని మండల ప్రజలు కోరుచున్నారు.

## శివారు ప్రాంతాల చెక్పోస్టులను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ

పార్వతీపురం, అక్టోబర్24, ప్రభాతవార్త:



గంజాయి,నాటుసారా రవాణా, అసాంఘిక కార్యక్రమాల నియంత్రకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎల్విన్ పేట, బత్తిలి పోలీసు స్టేషను పరిధిలో గల చెక్ పోస్టులను శుక్రవారం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేసారు. చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీలు ఏవిధంగా చేపడుతున్నది, విధుల్లో ఉన్న సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు. చెక్ పోస్ట్ వద్ద నిర్వహిస్తున్న రికార్డులును తనిఖీ చేసారు. చెక్పోస్ట్ వద్ద, ఇతర రాష్ట్రాల నుండి వచ్చే వాహనాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, తనిఖీలను క్షుణ్ణంగా నిర్వహించి వాహన రిజిస్ట్రేషన్ నంబర్ ఆ వాహనాని దేనా, ఎక్కడి నుండి ఎక్కడికి వెళ్తున్నారు, ఏమి రవాణా చేస్తున్నారు సరుకుల వివరాలు సరిగ్గా ఉన్నాయా లేదా వంటి అంశాలకు సంబంధించి ఆరా తీయాలని, చెక్ పోస్ట్ చుట్టుపక్కల వున్న రహదారుల మీద కూడా దృష్టి సారించాలని సిబ్బందిని జిల్లా ఎస్పీ ఆదేశించారు. చెక్ పోస్ట్ వద్ద ఏర్పాటు చేసిన సిసి కెమేరాలను, వాటి పనితీరును పర్యవేక్షించారు. ఎస్పీ వెంట ఎల్విన్పేట సిఐ హరి, చెక్ పోస్ట్ సిబ్బంది ఉన్నారు.

## నేత్ర శస్త్ర చికిత్సల అనంతరం తనిఖీలు : డా.నగేష్ రెడ్డి

కురుపాం, అక్టోబర్25 ప్రభాతవార్త



కార్పోరేట్ కంటి ఆసుపత్రిలో శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారికి వారంతర చికిత్సలు నిర్వహించినట్లు నేత్ర వైద్యాధికారి నగేష్ రెడ్డి అన్నారు.శుక్రవారం కురుపాం సామజిక ఆరోగ్య కేంద్రంలో 15 మందికి నేత్ర వైద్య తనిఖీలు నిర్వహించారు. దృష్టి పరీక్షలు నిర్వ హించి ఉచితంగా మందులు, కళ్ల జోళ్లు పంపిణీ చేశారు. పరీక్షలు అనంతరం తీసుకోవాలసిన జాగ్రత్తలు, ఏమి ఆహారం తీసుకోవాలి తదితర జాగ్రత్తలు కోసం సూచిం చారు. కురుపాం, గుమ్మలక్ష్మిపురం మండలం పరిధిలో వున్న సచివాలయంల పరిధిలో వున్న గ్రామాలలో గతంలో నిర్వహించిన నేత్ర పరీక్షలలలో కేటరాక్ట్(అంతర కుసుమం)టెరిజియం(కొయ్యకండ) ఉచితంగా చేసిన శస్త్ర చికిత్సలు అనంతరం మన్యం జిల్లా కంటి వెలుగు సెల్ నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి వీరందరికీ ఉచిత రవాణా,వసతి, భోజనం, కళ్ళ జొల్లు,మందులు సౌకర్యాలు కల్పించామని చెప్పారు. శస్త్ర చికిత్సలు చేయిం చుకున్న రోగులకు సూచనలు, జాగ్రతలు వివరించారు. ఆరోగ్యమిత్ర సురేష్, ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైద్యాన్ని అమ్ముకుంటున్న కూటమి పాలకులు : మాజీ ఎంపీ బెల్లాన

చీపురుపల్లి అక్టోబర్ 24, ప్రభాతవార్త



పేద ప్రజలకు అవసరమైన వైద్యాన్ని కూడా కూటమి పాలకులు కార్పొరేట్ యజమానులకు అమ్ముకుంటున్నారని మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ ధ్వజమెత్తారు. శుక్రవారం నాడు చీపురుపల్లి పట్టణంలోని విజయ కాలనీ లావేరు రోడ్డు తదితర ప్రాంతాల్లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచితంగా వైద్యాన్ని అందించాలని వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి పాలకులే గుర్తించారన్నారు. జిల్లా వైస్సార్ పార్టీ జనరల్ సెక్రటరీ ఇప్పిలి అనంతం,జిల్లా పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు,మండల వైస్సార్ పార్టీ అధ్యక్షులు మీసాల వరహాలనాయుడు,యూత్ అధ్యక్షులు బెల్లాన వంశీ,జిల్లా వైఎస్సీపీ పటేవాద రామారావు, ఎంపీటీసీ కొండపు రామారావు,గెడెలి రామదాసు, ముఖ్య పైడిరాజు, గవిడి సురేష్, వార్డ్ మెంబర్ లు గవిడి కల్ప జీవన్, కంచుపల్లి అశోక్, అంబటి లోకేష్, సింహాచలం, రౌతు పైడిరాజు, మజ్జిగంపూటి శ్రీనివాస్, మొండేటి శ్రీను,శివ, మురళీ, వెంకీ,రాంకీ, పంచాయతీ లో గల వైఎస్సీపీ నాయకుల కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## లక్ష దీపార్చన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

చీపురుపల్లి అక్టోబర్ 24,ప్రభాతవార్త

కార్తీకమాసమును పురస్కరించుకొని మహాదేవుడైన శివపార్వతుల కళ్యాణ మహోత్సవం సందర్భముగా నంబర్ 10వ తేదీన ఏర్పాటుచేసిన లక్ష దీపార్చన కార్యక్రమాన్ని భక్తులంతా విజయవంతం చేయాలని నిర్వాహకులు సూరు కుమార్, సోమిశెట్టి శ్రీనివాసరావు, రెడ్డి లక్ష్మణ, ఎస్ వి జి శ్రీనివాసరావు, అమర శ్రీనివాసరావు, ఎస్ ఆర్ ఎస్ లైటింగ్, సుంకరి తిరుమలరావు శివాలయం అర్చకులు మణిబాబు తదితరులు వివరించారు. శివపార్వతుల కళ్యాణ మహో త్సవం పూజ్యశ్రీ శ్రీనివాసానంద సరస్వతి ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని వారు తెలిపారు. శ్రీనివా సానంద సరస్వతి పర్యవేక్షణలో జరుగుతుంది కావున భక్తులు పాల్గొనవలసిందిగా వారు కోరారు.

## పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి : జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు మజ్జి రాంబాబు

రామభద్రపురం, అక్టోబర్ 24,ప్రభాతవార్త



రామభద్రపురం మండల కేంద్రంలో ఈ ఏడాది పత్తి కొనుగోలు కేం ద్రం ఏర్పాటు చేయాలని జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షులు మజ్జి రాం బాబు కోరారు. మండల పరిధిలోని మిర్తివలస గ్రామంలో గురువారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. ప్రభుత్వం పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడం వలన రైతులు దళారీలను నమ్మి పెద్ద ఎత్తున మోసపోతున్నారని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రామభద్రపురం వెంటనే పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పత్తి రైతులు కూడా పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలు : డీఆర్డీఎ.పి.డి.సుధారాణి

పాచిపెంట, అక్టోబర్ 24,ప్రభాతవార్త



నిరుద్యోగ యువత (సెల్ఫ్ హెల్ప్ (గ్రూప్) మహిళల సంఘాలకు బ్యాంకు లింకేజ్ కింద జిల్లాలో రూ.800 కోట్ల రుణ సదుపాయం ప్రభు త్వ లక్ష్యంగా 50% రుణాల పంపిణీ చేసినట్టు మిగిలిన 50% రుణాలు లబ్ధిదారులు అవసరాలు మేరకు దరఖాస్తులు చేసుకుంటే రుణాలు మంజూరు చేస్తామని డిఆర్డిఏ పి.డి సాలూరు నియోజకవర్గం రెవెన్యూ క్లినిక్ ప్రత్యేక అధికారి ఎం.సుధారాణి తెలిపారు. బ్యాంకు రుణాలు మీద 90 పైసలు వడ్డీ బ్యాంకు లింకేజీ రుణాలకు రూపాయి వడ్డీ చెల్లించవలసి వస్తుందని అవగాహన కల్పించారు. శుక్రవారం మండల కేంద్రమైన పాచిపెంట రెవెన్యూ తహసిల్దార్ కార్యాలయంలో సందర్శించారు. ఆమె రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో భాగంగా తహసిల్దార్ రవితో రెవెన్యూ భూ సమస్యలపై సమీక్షించారు. అలాగే గ్రామాలలో ఉన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించారు. ఆమె వెంట వెలుగు ఏపిఎం సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో మద్యం అమ్మిన వారిపై కఠిన చర్యలు ఎస్సై రాజేష్

దత్తిరాజేరు అక్టోబర్ 24 ప్రభాతవార్త



మండలంలోని ఎస్ బూర్జవలస పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల్లో బెల్ట్ దుకాణం ద్వారా మద్యం అమ్మకాలు జరిపితే అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రాజేష్ తెలిపారు ఎస్ బూర్జవలస పోలీస్ స్టేషన్లో శుక్రవారం విలేఖర్లతో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అనుమతులు లేకుండా బెల్ట్ షాపులు కోసం ఊర్లో వేలంపాట వేసిన మద్యం అమ్మకాలు జరిపిన దొరికిన వ్యక్తిపై కఠినంగా చర్యలు తీసుకుని కేసు నమోదు చేసి జైలుకు పంపిస్తామన్నారు.

## బుకాయించకు.. జగన్! : డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున

చీపురుపల్లి, అక్టోబర్ 24, ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకటనలు చూస్తుంటే హాస్యస్పదంగా ఉందని అటువంటి అబద్ధాలతో బొకాయించకూడదని డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున అన్నారు. శుక్రవారం చీపురుపల్లిలో పాత్రికేయులతో ఆయన మాట్లాడారు. మీ అబద్ధాలు వింటే నవ్వొస్తోంది. పారిశ్రామిక వేత్తలను భయపెట్టి తరిమేసిన చరిత్ర వైసిపి పాలనకే దక్కుతుందన్నారు. డేటా సెంటర్ మీ క్రెడిట్ అంటూ చెప్పుకోవడం సిగ్గు చేటుగా ఉందన్నారు. విశాఖను ఐటీ హబ్గా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ కృషి ప్రపంచ దేశాలు గుర్తించాయి అన్నారు. దేశ, విదేశాల్లో పారిశ్రామిక వేత్తలతో భేటీ చంద్రబాబు, లోకేష్ కృషి ఫలితంగానే నేడు రాష్ట్రానికి పెట్టుబడుల వరద వస్తుందన్నారు. నకిలీ మద్యం పైనా, ఉద్యోగుల సంక్షేమం పైనా మీరు మాట్లాడటం హాస్యాస్పదం అన్నారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్పై జగన్ చెప్పిన అబద్ధాలు వింటే నవ్వొస్తోందని అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా చేసి.. పారిశ్రామిక వేత్తలను భయపెట్టి పారిపోయేలా చేసిన గత ముఖ్యమంత్రి.. విశాఖ కు గూగుల్ డేటా సెంటర్ తానే తెచ్చానని చెప్పుకోవడానికి సిగ్గుగా లేదా? అని ప్రశ్నించారు.విశాఖకు డేటా సెంటర్ రావడానికి తానే కారణమైనట్లు, వైకాపా ప్రభుత్వ హయాంలో తానే దానిని విశాఖకు తెచ్చినట్లు ప్రకటనలు చేయడం హాస్యస్ పదం అన్నారు.వాస్తవానికి విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటుకు 2019 జనవరి 9న తెదేపా ప్రభుత్వ హయాంలోనే బీజం పడిందని నాగార్జున గుర్తు చేశారు. అప్పట్లోనే అదానీ గ్రూప్, ఏపీ ప్రభుత్వాల మధ్య ఒప్పందం కుదిరిందని.. రూ.70 వేల కోట్ల వ్యయంతో 20 ఏళ్ల వ్యవధిలో 5 గిగావాట్ల హైపర్స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తామని, దశలవారీగా లక్ష మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తామని అదానీ సంస్థ పేర్కొందని చెప్పారు. తర్వాత వచ్చిన వైకాపా ప్రభుత్వం ఆ ఒప్పందాన్ని తుంగలో తొక్కిందని తెలిపారు. అనేక మెలికలు, బెదిరింపులకు పాల్పడిన జగన్.. 2023 మే 3న అదానీ డేటా సెంటర్కు సీఎం హోదాలో మళ్లీ శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు.నకిలీ మద్యం పైనా జగన్ మాట్లాడుతుండడం విడ్డూరంగా ఉందని నాగార్జున అన్నారు. వారి ప్రభుత్వ హయాంలో ఐదేళ్లు నకిలీ మద్యాన్ని విచ్చలవిడిగా విక్రయించారని, సొంత బ్రాండ్లతో వ్యాపారం చేసుకుంటూ ప్రజల ఆరోగ్యాన్ని కబళించారని గుర్తు చేశారు. ఉద్యోగులకు సైతం ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

## బాణసంచా పేలుడు బాధితులను ఆదుకోండి : ఆర్టీసీ ఎండీని కోరిన ఎమ్మెల్యే బోనెల

పార్వతిపురం, అక్టోబర్ 24, ప్రభాతవార్త



దీపావళికి ముందు జిల్లా కేంద్రం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో చోటు చేసుకున్న బాణసంచ పేలుడు ఘటనలో తీవ్రంగా గాయాలు పాలైన నలుగురు వ్యక్తులు నిరుపేదలని వారిని ఆర్టీసీ శాఖ పరంగా ఆదుకొని మెరుగైన వైద్య సేవలు అందేలా తక్షణ చర్యలు చేపట్టాలని స్థానిక నియోజకవర్గ ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు కోరారు. శుక్రవారం రాజధాని ఆర్టీసీ కార్యాలయంలో ఎండి ను కలిసి ఘటనపై వినతిపత్రం అందించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితి ఆయా కుటుంబ ఆర్థిక పరిస్థితులు వివరిస్తూ తక్షణమే మెరుగైన వైద్య సహాయం అందేందుకు వీలుగా శాఖ పరంగా ఆర్థిక సహకారం అందించాలని కోరినట్లు తెలిపారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆర్టీసీ ఎండీ బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకొని బాధిత కుటుంబానికి తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దీనిపై రవాణాశాఖ మంత్రితో కూడా మాట్లాడామని బాధితులకు త్వరలోనే ఆర్ధిక సాయమందుతుందని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గ ప్రజల సమస్యల పట్ల ఎమ్మెల్యే చూపిస్తున్న చొరవ తీసుకుంటున్న చర్యలపై బాధిత కుటుంబాలు హర్షం వ్యక్తం చేశారు. అలాగే బాధితుల కుటుంబాలకు పెద్దదిక్కులా నిలిచి వారి ఆరోగ్యం మెరుగుపడేందుకు వీలుగా మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఎమ్మెల్యే మరింత చొరవ చూపించాలని పలువురు కోరుకుంటున్నారు.

## ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజలకు వివరించాలి

### టీడీపీ బలోపేతానికి కృషి చేయాలి : మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు కరణం విజయభాస్కరరావు

రామభద్రపురం, అక్టోబర్ 24, ప్రభాతవార్త



రామభద్రపుమండలంలోని టీడీపీ కమిటీల్లో అవకాశం పొందిన కార్యకర్తలు గ్రామీణ ప్రాంతాల్లో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని విస్తృతంగా ప్రచారం చేయాలని మండల టీడీపీ అధ్యక్షులు కరణం విజయ భాస్కరరావు కోరారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ పార్టీ బలోపేతం చేసే విధంగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో రాష్ట్రప్రభుత్వం ఎన్నో విప్లవాత్మకమైన సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని, వీటిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే జీఎస్టీ 2.0 వలన కలిగే లబ్దిని కూడా ప్రచారం చేయాలన్నారు.రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి వైసీపీ నాయకులు ఓర్వలేకపోతున్నారని వీటిని ప్రతీ ఒక్కరూ తిప్పికొట్టాలని సూచించారు. టీడీపీ కార్యకర్తలు బెల్లాన సత్యనారాయణ, తౌడు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

కురుపాం, అక్టోబర్ 24, ప్రభాతవార్త



పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాలు సందర్భంగా విద్యార్థుల కు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు నీలకంఠాపురం సబ్ ఇన్స్పెక్టర్ నీలకంటా రావ్ తెలిపారు. శుక్రవారం మండలంలో నీలకంఠాపురం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల లో పోలీస్ విధి నిర్వాహణ, వారు త్యాగాలపై విద్యార్థులకు వ్యాసరచన డిబేట్ పోటీలను నిర్వహించా మన్నారు. అలాగే సమాజ రక్షణ కోసం పోలీసుల ధైర్య సాహసాలను తెలిపే చిత్రాలను ప్రదర్శించారు. అలాగే అమరులైన పోలీస్ జీవిత గాధలను విద్యార్థులకు ఎస్సై వివరించారు.



## ఫోర్ట్ సిటీ పాఠశాలకు ఉత్తమ సేవల అవార్డు

విజయనగరం, అక్టోబర్ 24 ప్రభాతవార్త ప్రతినిధి

నగరంలోని ఫోర్ట్ సిటీ పాఠశాల యాజమాన్యం విద్యావిధానంలో సరికొత్త మార్పులతో విద్యార్థులకు సేవలు అందిస్తున్నందుకు గాను మల్లా బ్యూరో ఆఫ్ చిల్డ్రన్ డెవలప్మెంట్ (విశాఖపట్టణం) సంస్థ ప్రతినిధులు ఫోర్ట్ సిటీ పాఠశాల యాజమాన్యానికి అవార్డులను అందజేసారు. ఈ ఎడ్యు ఐకాన్ 2025 అవార్డును విశాఖపట్నంలో జరిగిన ఓ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ సభ్యులు శ్రీ భరత్ చేతుల మీదుగా ఫోర్ట్ సిటీ పాఠశాల డైరెక్టర్ మధు అందుకున్నారు. ఈ విధంగా విద్యావిధానంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా పాఠశాల యాజమాన్యం ఎప్పుడూ సేవలు అందిస్తుందని దానికి తగిన విధంగా పాఠశాల విద్యార్థులకు అవసరమైన పరికరాలను సమకూరుస్తుందని పాఠశాల చైర్మన్ కె.ఎ.పి. రాజు(శివ) అన్నారు. ఈ విధంగా ఆవార్డు రావడం చాలా గర్వకారణంగా వుందని వైస్ చైర్మన్ చంటి, ప్రిన్సిపల్ డాక్టర్ రోయినాఖాన్, డైరెక్టర్లు అశోక్, నీలిమ అన్నారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యం కి అభినందనలు తెలయ జేసారు.

## తోటపల్లి పాత, కొత్త ఈవోలకు ఘన సన్మానం

### ఈవో సూర్య నారాయణకు సన్మానించిన డాక్టర్ పారినాయుడు - నూతన ఈవో శ్రీనివాస్కు ఘన సన్మానం ఆలియా అభివృద్ధిని కృషి : టీటీడీ ఎస్టి వ్యవస్థాపకులు డాక్టర్ పారినాయుడు

గరుగుబిల్లి, అక్టోబర్ 24, ప్రభాతవార్త



తోటపల్లిలో వేంచేసి ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం, ఉత్తరాంధ్రలో చిన తిరుపతిగా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానం ఇంతవరకు పనిచేసిన కార్యనిర్వహణ అధికారితో పాటు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కార్యనిర్వహ ణాధి కారికి గురువారం ఆలయ ప్రాంగణంలో తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ డొల్లు పారినాయుడు, సభ్యులు ఘనంగా సన్మానించారు. తోటపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ కార్యనిర్వహణ అధికారిగా ఇంతవరకు పనిచేసిన వి.వి. సూర్యనారాయణ బదిలీపై వెళ్లిన నేపథ్యంలో శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయ కార్య నిర్వహణ అధికారిగా పని చేస్తున్న బండ్లమూడి శ్రీనివాస్కు తోటపల్లి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ కార్యనిర్వహణ అధికారిగా దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు నియమించారు. ఈమేరకు బదిలీపై వెళ్లిన కార్యనిర్వహణాధికారి వి.వి. సూర్యనారాయణకు తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ వ్యవ స్థాపకులు డా.డొల్లు పారి నాయుడు, సభ్యులు మార్కొండ వాసుదేవరావు, మార్కొండ పకీరు నాయుడు, తామాడ దుర్గారావు, సంబంగి సత్య నారాయణ శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా తోటపల్లి దేవస్థానం నూతన కార్య నిర్వా హణాధికారిగా బాధ్యతలు స్వీకరించిన బండ్లమూడి శ్రీనివాస్కు టిటిడి ఎస్టి ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ డొల్లు పారినాయుడు, సభ్యులు మార్కొండ వాసుదేవరావు, మార్కొండ పకీరు నాయుడు తదితరులు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన ఈవో శ్రీనివాసు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. దేవస్థానం సిబ్బంది మార్కొండ మురళీ నాయుడు పాల్గొన్నారు.

## తిరుమల సాయి హైస్కూల్కు ఎడి ఐకాన్ అవార్డ్

కురుపాం, అక్టోబర్24 ప్రభాతవార్త



2025 నకు ఎడ్యుకేషన్, డెవలప్మెంట్ ఐకాన్ అవార్డ్ తిరుమల సాయి ఉన్నత పాఠశాలకు లభించినట్లు కరస్పాండెంట్ వెంకటరమణ తెలిపారు. ప్రతిష్టాత్మకమైన అవార్డు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు 25 సంవత్సరాలు గా వివిధ పోటీపరీక్షలకు శిక్షణ ఇచ్చి వారినీ ఉత్తమ విద్యావంతులుగా తయారు చేసి ,వివిధ రంగాలలో ఉన్నత స్థాయిలో స్థిరపడినందుకు విశేషమైన కృషి చేసినందుకు గుర్తింపుగా పెద మేరంగి జంక్షన్ లో గల తిరుమల సాయి హైస్కూల్కు ఈ అవార్డ్ లభించింది. 2025 సంబీ నకు దేశ వ్యాప్తంగా అందించే అవార్డ్ను విశాఖపట్నంలో గల ఫెయిర్ ఫీల్డ్ మారి ఎట్ హొటల్ లో విశాఖ పట్నం పార్లమెంట్ సభ్యులు భరత్ మళ్ళా బ్యూరో ఆఫ్ చైల్డ్ డెవలప్మెంట్ అధ్యక్షులు మల్లా రాము నాయుడు, మల్లా శ్రీవాణి, స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ విశాఖ పట్నం వారు చేతులు మీదుగా అవార్డ్ ప్రధానం చేయడం జరిగిందిన్నారు. రెండేళ్ల క్రితం ఇదే పాఠశాలకు హైదరాబాద్లోని హైటెక్స్ సిటీలో స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డ్ పొందడం జరిగిందిన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ అన్ ఎయిడెడ్ ప్రైవేట్ పాఠశాలలు అధ్యక్షులు తులసి ప్రసాద్, ముని ఇంటర్నేషనల్ స్కూల్స్, డిల్లీ నిషా అధ్యక్షులు కులభూషణ్ డిల్లీ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, వివిధ రాష్ట్రాల ప్రైవేట్ పాఠశాలలు కరస్పాండెంట్ లు విద్యావేత్తలు పాల్గొన్నారు. ఈ అవార్డు పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతివాడ శంకరరావు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తల్లీ ఈ అభినందనలు తెలిపారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## ఆచరించి చూపిస్తే ప్రతి ఒక్కరూ అమలు చేస్తారు

### ప్రకృతి వ్యవసాయ కార్యకర్తల పనితీరుపై సమీక్ష - రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ టి బాబురావు నాయుడు : డాక్టర్ పారినాయుడు అధ్యక్షతన సమావేశం

గరుగుబిల్లి, అక్టోబర్ 24, ప్రభాతవార్త



ప్రకృతి వ్యవసాయ విధానముకు సంబంధించి ఆచరించి చూపిస్తే ప్రతి ఒక్కరూ అమలు చేస్తారని రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా.టి.బాబురావునాయుడు అన్నారు. మండల పరిధిలోని తోటపల్లి జట్టు ట్రస్ట్ కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయ కార్యకర్తల పనితీరుపై జట్టు ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ డాక్టర్ డొల్లు పారినాయుడు అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎగ్జి క్యూటివ్ డైరెక్టర్ బాబురావునాయుడు మాట్లాడారు. గుమ్మలక్ష్మీపురం, కురుపాం, జియ్యమ్మవలస, మక్కువ, పాచి పెంట, సాలూరు మండలాల ప్రకృతి వ్యవసాయ కార్యకర్తల పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రాష్ట్రంలోని ప్రప్రథమ నూరుశాతం ప్రకృతి వ్యవసాయ బయోగ్రామంగా మార్చిన కొండ బారిడి గ్రామ కార్యకర్త పత్తిక నరేష్ను అభినందించి నగదు ప్రోత్సాహకాన్ని అందించి సత్కరించారు. జట్టు వ్యవస్థాపకులు డాక్టర్ డొల్లు పారి నాయుడు మాట్లాడుతూ అందరూ అకుంఠిత దీక్షతో కలిసి పని చేయాలని కోరారు. కాస్త దృష్టి పెడితే అనుకున్న లక్ష్యాలను సాధించడం ఏమంత కష్టం కాదని డా.పారినాయుడు కార్యకర్తలకు సూచిం చారు. కొత్తగా నియమితులైన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బాబురావునాయుడు రాకతో ప్రకృతి వ్యవసాయానికి దిశ నిర్దేశం చేసేలా ఉందని ఆశా భావం వ్యక్తం చేశారు. పార్వతీపురం మన్యం జిల్లా ప్రకృతి వ్యవసాయం డీపీఎం శ్రావణ్కుమార్ నాయుడు మాట్లాడుతూ కార్యకర్తలు వారి లోటు పాట్లును ఏవైనా ఉంటే సవరించుకోవాలని కోరారు. సామాజిక సంస్కరణలో అనుభవాన్ని బాబురావునాయుడు గడించారన్నారు. జట్టు ట్రస్ట్ ఎగ్జి క్యూటి వ్ డైరెక్టర్ ఎస్ ప్రహరాజ్, సిలబస్ కన్సల్టెంట్ టి.శివాజీ, రైతు సాధికార సంస్థ స్టేట్ రిసోర్స్ పర్సన్ పి.దేవుళు ్ళ, ఉత్తరాంధ్ర రీజినల్ టెక్నికల్ ఆఫీసర్ జి.హేమసుందర్, ప్రకృతి వ్యవసాయ సాహిత్య రచయిత రౌతు వాసు దేవరావు, మార్కొండ నూకమునాయుడు, గోల్లు మురళీమోహన్, మరడాన గౌరీశంకర్రావు, ఎన్. ఎఫ్.ఏలు. మాస్టర్ ట్రైనర్లు, మండల ఇన్చార్జిలు, మోడల్ మేకర్స్, ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి : విజయనగరం డి.ఎస్.పి గోవిందరావు

నెల్లిమర్ల, అక్టోబర్ 24, ప్రభాతవార్త



సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా వ్యవహరించాలని విజయనగరం డి.ఎస్.పి ఆర్ గోవిందరావు సూచించారు.ఇక్కడి వేణుగోపాలపురం ప్రభుత్వ డైట్లో శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఉపాధ్యాయ శిక్షణ పొందుతున్న విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సమాజంలో నానాటికి సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, నేరాల నియంత్రణకు చర్యలు చేపడుతున్నామని ఆయన వివరించారు. అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే వ్యక్తులతో ఫోన్లో మాట్లాడడం గాని, వారు అడిగిన సమాచారం ఇవ్వడం గానీ చేయరాదని అన్నారు. ప్రధానంగా సైబర్ నేరగాళ్లు ఓటిపి నంబర్ను తెలుసుకొని మోసం చేస్తున్నారని, ఫలితంగా లక్షలాది రూపాయలను కోల్పోవలసి వస్తున్నదని ఆయన వివరించారు. అలాగే లైంగిక, ఇతర వేధింపులకు గురైన వారు తమను ఆశ్రయిస్తే తప్పనిసరిగా న్యాయం చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. చాత్రోపాధ్యాయులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, నిర్భయంగా చైతన్యం గా వ్యవహరించాలని డి.ఎస్.పి గోవిందరావు సూచించారు. విజయనగరం రూరల్ సిఐ లక్ష్మణరావు, ఎస్ ఐ అశోక్ కుమార్, పి ఎస్ ఐ,డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే రామకృష్ణారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.



## హస్టల్ విద్యార్థులు - రాష్ట్రమంత్రి - జిల్లా కలక్టర్

### "ముస్తాబు" ప్రోగ్రామ్పై అవగాహన

సాలూరు అక్టోబర్ 24 ప్రభాతవార్త

గిరిజన పాఠశాలలు, హస్టల్లో పెను మార్పులు తీసుకువచ్చి నాణ్య మైన విద్య ఇంకా మౌళిక వసతులు కల్పించే విధంగా కూటమి ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందని రాష్ట్రమంత్రి సంధ్యారాణి స్పష్టం చేసారు. శుక్రవారం అందులో భాగంగ మండలం కొత్తవలసలో 5 కోట్ల 72 లక్షలతో గిరిజన ప్రభుత్వ సంక్షేమ ఆశ్రమపాఠశాల కొత్త భవణం శంకుస్థాపన కార్యక్రమానికి విశిష్ట అతిధులుగా మంత్రి సంధ్యారాణి జిల్లాకలక్టర్ ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ మేరకు మంత్రి చేతుమీదుగా నూతన భవణ నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. రాష్ట్రం లోనే మొదటి సారిగా జిల్లా కలక్టర్ డిజైన్ చేసిన "ముస్తాబు" పోగ్రామ్ గురించి సంధ్యారాణి ఇంకా కలక్టర్ ప్రభాకర్ రెడ్డి హాస్టల్ విద్యార్థినులతో కలసి క్రింద కూర్చొని వారికి అవగాహన కల్పించడం హైలెట్.జిల్లా డిడి విజయశాంతి, పీడి కనక దుర్గా,ఎమ్మార్వో నీలకంఠరావు, ఎంపిడిఓ పార్వతి ఇంకా అధికారులు,టీడీపీ నాయకులు, హస్టల్ హెచ్ఎం, వార్డీన్ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## గరివిడి మండల వైకాపా నూతన కార్యవర్గం

గరివిడి అక్టోబర్,24 ప్రభాత వార్త

రాష్ట్ర పార్టీ ఆదేశాలు మేరకు గరివిడి మండల నూతన వైకాపా కార్యవర్గ నియామకం ఏకగ్రీవంగా జరి గింది. నూతన వైకాపా ఉపాధ్యక్షులుగా కడుముల రామకృష్ణ, కొనిసి కళ్యాణ్ చక్రవర్తి,ప్రధాన కార్యదర్శు లుగా వలిరెడ్డి లక్ష్మణరావు,పిల్ల అప్పలనాయుడు, అలమండ అప్పలనాయుడు, మీసాల భక్తవత్సలం, మార్య దర్శుగా జమ్ము సత్యనారాయణ, బొంపల్లి వెంకట రావు,నీలాతి సూర్యనారాయణ, అంపోలు సత్యం, బి.సూర్య నారాయణలు నియామకమయ్యారు.కాగా వీరితో పాటు కార్యవర్గ సభ్యులని నియమించారు. మండల వైకాపా అధ్యక్షుడుగా మీసాల విశ్వేశ్వర రావు కొనసాగుతున్నారు.నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎంవిజిఆర్ విద్యార్థుల స్ఫూర్తిదాయక సేవ.. విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

విజయనగరం, అక్టోబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి



ఎంవిజిజిఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ (స్వయంప్రతిపత్తి) కు చెందిన ఎఫ్వైఎఫ్పి క్లబ్ విద్యార్థులు, డెంకాడ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం ఒక సామాజిక కార్యక్ర మాన్ని నిర్వహించారు. క్లబ్ వాలంటీర్లు ఆరు ప్రభుత్వ పాఠ శాలల్లోని విద్యార్థులకు దాదాపు 35 వేల రూపాయల విలువైన నోట్బుక్లు, స్టేషనరీ, పోటీపరీక్షల పుస్తకా లను పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో చదువు పట్ల ఆసక్తి పెంచ డం, వారిని ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని క్లబ్బు ప్రతినిధులు తెలిపారు. కాలేజ్ ప్రిన్సి పల్ డాక్టర్ వై.ఎం.సి.శేఖర్ మాట్లాడుతూ "విద్య అంటే కేవలం నేర్చుకోవడం మాత్రమే కాదని, మనం నేర్చు కున్నదాన్ని సమాజానికి పంచడం కూడా అంతే ముఖ్యమైనదని విద్యార్థులను అభినందించారు. క్లబ్ కో ఆర్డినేటర్ డా.కె.ఎస్.ఎన్. రాజు, ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్.షన్ముఖరావు, ఎఫ్వైఎఫ్పి క్లబ్ విద్యార్థి వాలంటీర్లు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠ శాలల హెడ్ మాస్టర్లు, ఉపాధ్యాయులు కాలేజ్ విద్యార్థుల సేవాభావాన్ని ప్రశం సిస్తూ, ఈ సహాయం విద్యా ర్థుల భవిష్యత్తుకు ప్రేరణనిస్తుందని అన్నారు. డా.కె.ఎస్.ఎన్.రాజు మాట్లాడుతూ, "చిన్న సహాయాల ద్వారా పెద్ద మార్పులు తీసుకురావడం, విద్యార్థుల్లో సామాజిక స్పృహ పెంచడం క్లబ్ లక్ష్యం" అని పేర్కొన్నారు. కళాశాల యాజమాన్యం, అధ్యాపకుల నిరంతర మద్దతుతో, ఎం.వి.జి.ఆర్ విద్యా ర్థులు నేర్చుకోవడం, సేవ చేయడం ఇతరులను ప్రేరేపించడం అనే తమ లక్ష్యాన్ని స్థిరంగా కొనసాగిస్తున్నారని వివరించారు.

## చంద్రబాబు పాలనను గాలికి వదిలేసారు : మాజీ ఎమ్మెల్యే" బొత్స "విమర్శ

గజపతినగరం, అక్టోబర్ 24 (ప్రభాతవార్త)



కూటమిపాలన గాడి తప్పిందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనను గాలికి వదిలేసారని మాజీ ఎమ్మెల్యే, వైకాపా నియోజకవర్గ ఇన్చార్జ్ బొత్స అప్పల నరసయ్య విమర్శించారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో పాలన అస్తవ్యస్తంగా ఉందన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర పూర్తయిన ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శిం చారు. జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాస్కు నియోజకవర్గ అభివృద్ధిపై ధ్యాసే లేదన్నారు. మంత్రి అవగాహన రాహిత్యం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దత్తి గ్రామానికి వచ్చిన సమయంలో మర్రివలస బ్రిడ్జి కోసం వినతి పత్రం అందజేయడం చూస్తుంటే మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అవగాహన రహిత్యం స్పష్టమవుతుందన్నారు. ఎందుకంటే, కొనిస బ్రిడ్జితో పాటు మర్రి వలస బ్రిడ్జ్కు కూడా ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే కే .ఏ.నాయుడు మంజూరు తీసుకురాగా, కొనిస బ్రిడ్జి పూర్తయిందని మర్రివలస బ్రిడ్జి పనులు పెండింగ్లో ఉన్నాయన్నారు. ఈ పనులకు కొత్తగా మంజూరు ఎందుకని ప్రశ్నించారు. ఈ మాత్ర పరిజ్ఞానం మంత్రికి లేకపోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎన్నికల ముందు భీమసింగ్ షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామనిమని ప్రగల్భాలు పలికిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఇప్పుడు ఆ విషయాన్ని మరిచిపోయారన్నారు.

### 28న భారీ నిరసన ర్యాలీ..

ఈనెల 28న ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగా నియోజకవర్గంలో భారీ నిరసన ర్యాలీ చేపట్టనున్నట్లు ఈ సందర్భంగా బొత్స అప్పల నరసయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, మేధావులు ,వివిధ పార్టీ నాయకులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గార తౌడు, ఎంపీపీలు చల్లా చల్లమనాయుడు, సింహాద్రి అప్పలనాయుడు, మాజీ ఎంపీపీ కంది తిరుపతి నాయుడు, మాజీ జడ్పిటిసి మంత్రి అప్పలనాయుడు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పీరుబండి జైహింద్ కుమార్, మాజీ ఏఎంసీ చైర్మన్ ముత్యాల నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు, బెల్లాన త్రినాధ ,మండల సురేష్, గేదెల జగదీష్, కే. పైడెపు నాయుడు, కరణం ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త







## ఘనంగా శ్రీఎల్లమ్మ మండప ప్రతిష్ఠ మహోత్సవం

కవిటి, అక్టోబర్ 24 (ప్రభాతవార్త)

మండలం కవిటి గ్రామం అగ్నికుల క్షత్రియ సేవా సంఘం (పెద్దవయ్యా) ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీఎల్లమ్మ తల్లి మండప ప్రతిష్ఠ మరియు విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర వేడుకలో భాగంగా భక్తులందరికీ అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం తొమ్మిది నెలల పాటు మండల ప్రతిష్ఠ మరియు విగ్రహాల ప్రతిష్ఠ కొరకు దీక్ష చేసిన పెద్దమనిషి పొల్లాయి కృష్ణారావుకి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయుడు పొల్లాయి లక్ష్మణమూర్తి, కుల పెద్దలు పొల్లాయి కృష్ణ, పొల్లాయి సింహాచలం, పొల్లాయి దేవరాజు, దున్న పురుషోత్తం, పొల్లాయి ముకుందరావు, బోగుతు సింహాద్రి, పి.దంబురు, పి.కృష్ణారావు, ఈరోతు లక్ష్మీనారాయణ, తెప్పల రవి, పొల్లాయి నాగరాజుతో పాటు గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థుల ప్రాణాలకు రక్షణ కల్పించాలి

### ఆదివాసీ ఆరోగ్యం హెల్త్ వాలంటీర్ల నిరసన

సీతంపేట, అక్టోబర్ 24 ప్రభాతవార్త:

గతంలో పనిచేసిన ఆదివాసీ హెల్త్ వాలంటీర్లను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సీతంపేట ఐటీడీఏ ఎదుట శుక్రవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో హెల్త్ వాలంటీర్లు ఉన్న సమయంలో వారు చేసిన వైద్య సేవలు వల్ల గిరిజన విద్యార్థుల మరణాల సంఖ్య తక్కువగా ఉండేదని వారిని తొలగించడంతో వరుసగా గిరిజన విద్యార్థుల మరణాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాగండి గణేష్, అల్లు చందు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఎన్.రోజా రమణి, హెల్త్ వాలంటీర్లు ఎ.గౌరీశ్వరీ, ఎన్.జ్యోతి, ఎస్.చంద్రకళ, ఎమ్.సుజాత, కె.రమణమ్మ,బి.నక్షత్ర,వి.జానకి, ఎస్.మీనా కుమారీ,వి.సంతోష్ కుమారీ, ఎస్.సావిత్రి, బి.కృష్ణవేణి, కె.ప్రమీళ, ఎన్.ప్రియాంక, ఎస్.గౌరీ, కె.నాగమణి, అమల, ఎ.రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

వీరఘట్టం, అక్టోబర్ 24 ప్రభాతవార్త:



భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారులు డి.గౌరునాయుడు, ఆర్.ఆనందరావుల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించి నియోజకవర్గ స్థాయికి ఎంపిక చేశారు. ఈ పోటీలలో మొత్తం 17 పాఠశాలల నుండి 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వ్యాస రచన పోటీల్లో ప్రథమ స్థానంలో ఎల్.దినేష్ (కంబరవలస హైస్కూల్), ద్వితీయ స్థానంలో కే.గౌరీ శంకర్(గంగమ్మపేట ఆశ్రమ పాఠశాల), తృతీయ స్థానంలో వి.కుమారస్వామి (నీలానగరం హైస్కూల్) విజయం సాధించారు. అలాగే ఉపన్యాసం పోటీల్లో ప్రథమ స్థానంలో ఎస్.నీరజ గాయత్రి (నీలానగరం హైస్కూల్), ద్వితీయ స్థానంలో జి.శరణ్య (నర్సిపురం గోర హైస్కూల్) తృతీయ స్థానంలో ఎం.అక్షయ( కేజీబీవీ వీరఘట్టం)లు విజయం సాధించారు. అదేవిధంగా క్విజ్ పోటీల్లో ప్రథమ స్థానంలో ఎస్.నీరజ గాయత్రి (నీలానగరం హైస్కూల్) ద్వితీయ స్థానంలో వి.కుమారస్వామి (నీలానగరం హైస్కూల్), తృతీయ స్థానంలో జి.శరణ్య (నర్సిపురం గోర హైస్కూల్) విజయం సాధించినట్లు ఎంఈవోలు తెలిపారు విజేతలు అందరూ ఈనెల 29 ,30 తేదీల్లో పాలకొండలో జరగబోయే నియోజకవర్గ స్థాయి పోటీలకు హాజరు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ఎంఆర్‌సి సిబ్బంది తదితరులు పాల్గున్నారు

## త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



మెళియాపుట్టి, అక్టోబర్ 24 ప్రభాతవార్త:

త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక బొద్దం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని చాపర, మెళియాపుట్టి, పట్టుపురం గ్రామాలలో ప్రచార వాహనం ద్వారా త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం చేయడం జరిగింది.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కార్తీక పౌర్ణమికి ప్రత్యేకంగా దీపాలు వెలిగించడం, అందులోని జ్ఞానం ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. సోమవారం అనేది ఆత్మ జ్ఞానంకు గుర్తు అని మంగళవారం మోక్షంకు గుర్తు అని తెలుసుకోవడం మంచిది.ప్రమిద మనిషి శరీరం మట్టితో సమానం అని, మట్టి ప్రమిదలను వాడే వారు రెండు వత్తులు= జీవాత్మ ఆత్మల కలయికకు గుర్తు. వత్తులు వెలిగించే నిప్పు గురువు ఇచ్చే జ్ఞానాగ్నికి గుర్తు. నూనె మనిషి జీవితంకు, జన్మకు కారణమైన కర్మను ఇక్కడ నూనెగా భావించాలి.దీపం వెలుగుట గురువు ఇచ్చిన జ్ఞానాగ్ని ఆరిపోకుండా వెలిగేలా ఉండాలి అంటే జీవుడు ఆత్మతో యోగం అవ్వాలి. అందుకే రెండు వత్తులను పెన వేసి ఉంచుతారు.ప్రమిదలో నూనె అయిపోయి రెండు వత్తులు కాలి పోయినప్పుడు మట్టి ప్రమిదలను పారవేయాలి. అంటే మనిషికి కర్మ అయిపోతే చనిపోతాడు. అలాగే యోగ సాధన వలన యోగాగ్నిలో కర్మ కాలిపోతే జీవాత్మ మోక్షం పొందును. మనిషి తలలో కర్మ అనే నూనె అయిపోతే ఇక జీవుడు ఆ శరీరం విడిచి పెట్టవలసిందే. విడిచి పెట్టాలి. అపుడు ఆ దేహంలో ఇక జీవం లేదు అని మట్టి ప్రమిదలను మట్టిలో కలిపి వేసేవారని తెలిపారు.కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ఇందూ జ్ఞాన వేదిక ప్రబోధ సేవాసమితి బొద్దం కమిటీ అధ్యక్షుడు రామినాయుడు, మద్దిరాజు, గుండ కృష్ణ, అప్పన్న, గోపాల కృష్ణ, రమణమ్మ, కొండమ్మ, లక్ష్మీలు పాల్గొన్నారు.

## సిద్ధాశ్రమ చోరీ కేసు నిందితుడు అరెస్టు

నరసన్నపేట, అక్టోబర్ 24 ప్రభాతవార్త:



నరసన్నపేట సిద్ధాశ్రమంలో జరిగిన చోరీ కేసులో నిందితున్ని అరెస్టు చేసినట్లు ఏఎస్పీ శ్రీనివాసరావు, డీఎస్పీ లక్ష్మణరావు, సీఐ శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం నరసన్నపేట సీఐ కార్యాలయంలో మాట్లాడుతూ, ఆరు పంచలోహ విగ్రహాలు చోరీకి గురయ్యాయని పేర్కొన్నారు. నిందితుడు శుక్రవారం నరసన్నపేట సమీపంలోని జిల్లేడు మాకువలస వద్ద అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకుని విచారించగా, ఈ చోరీ తానే చేశానని అంగీకరించినట్లు తెలిపారు. గతంలో ఈ నిందితునిపై పలు కేసులు నమోదైనట్లు తెలిపారు. అప్పుడు నిందితుడు మైనర్ కాబట్టి జువైనల్ హోమ్‌కి తరలించినట్లు తెలిపారు. ప్రస్తుతం కేసు నమోదు చేసి నిందితుని అరెస్టు చేసినట్లు అధికారులు తెలిపారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



ఆమదాలవలస, అక్టోబర్ 24 (ప్రభాతవార్త)

ఆపదలో ఉన్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో అసరాగా నిలుస్తుందని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ సతీమణి, మాజీ ఎంపీపీ కూన ప్రమీల అన్నారు. ఆమదాలవలస నియోజక వర్గం లోని నాలుగు మండలాల పరిధిలోని బాధితులకు సీఎం సహాయ నిధి చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒకేసారి ఆరు మంది లబ్ధిదారులకు రూ.23లక్షల 40వేల 599 రూపాయలు నిధులు తీసుకువచ్చి నిస్సహాయులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న, మరణించిన కుటుంబాలకు సీఎంఆర్ చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి గతంలో ఒకేసారి 39 మంది లబ్ధిదారులకు ఒక కోటి 30 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని ప్రమీల వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కాలంలోనే అత్యధిక నిధులను తీసుకువచ్చి పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఎమ్మెల్యే కూన రవికుమార్ కృషితో పెద్ద ఎత్తున నిధులను తీసుకువచ్చి బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, పిఏసిఎస్ అధ్యక్షులు సిమ్మ మాధవి, పట్టణ పార్టీ అధ్యక్షుడు సంపదరావు మురళీధర్, మొదలవలస రమేష్, నాగళ్ళ మురళి, పి వి కే రాజు, జోగి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ శ్రీఆదిత్య డిగ్రీ కళాశాలలో పోలీసు అమరవీరుల దినోత్సవం వారోత్సవాలు

### -ప్రస్తుత పరిస్థితులలో మహిళలు, పిల్లలు ఎంతో అప్రమత్తంగా ఉండాలి

శ్రీకాకుళం, అక్టోబర్ 24 ప్రభాతవార్త:



అక్టోబర్ 21 పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా స్థానిక ఆర్ట్స్ కళాశాల రోడ్డులో గల కాకినాడ శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాలలో 'సమాజంలో మహిళలపై మరియు పిల్లలపై లైంగిక వేధింపులు నివారణలో విద్యార్థుల పాత్ర' అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీకాకుళం టూ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఈశ్వరరావు, కాకినాడ శ్రీ ఆదిత్య కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.వి.వేణుగోపాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.వి.వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఎన్నో రకాలుగా మహిళలపై మరియు పిల్లలపై లైంగిక వేధింపులు జరుగుతున్నాయని వీటిని నిరోధించడానికి విద్యార్థులు సరైన అవగాహనతో చైతన్యవంతులుగా మెలగాలని తెలిపారు. పోలీస్ డిపార్ట్‌మెంట్ వారు అనేక రకాల జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ సరియైన అవగాహన లోపం వలన కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. అందుకే మహిళలు, పిల్లలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అనంతరం సీఐ ఈశ్వరరావు మాట్లాడుతూ తమ పోలీస్ డిపార్ట్‌మెంట్ వారు అనేక రకాల అవగాహన కార్యక్రమాల ద్వారా విద్యార్థులను మరియు మహిళలను చైతన్యవంతులుగా చేస్తున్నారని. అదేవిధంగా విద్యార్థులు కూడా ఇటువంటి చైతన్య కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనడం వలన ప్రమాదాలను వేధింపులను అరికట్టవచ్చని తెలిపారు. ముఖ్యంగా అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా వుండాలని తెలిపారు. మహిళలు వివిధ రకాల పోలీసు సేవలను, ఎన్నో హెల్ప్‌లైన్లు నంబర్ల ద్వారా జాగ్రత్తలు తెలుసుకుని ఉంటే ఎన్నో ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలుగు అధ్యాపకులు కె.ఆదినారాయణ, వైస్ ప్రిన్సిపాల్ జీజీవీ సుబ్రహ్మణ్యం మరియు అధ్యాపక బృందం పాల్గొని తమ సహాయ సహకారాలు అందించారు.సహాయ సహకారాలను అందించారు.



## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ తగదు

రణస్థలం, అక్టోబర్ 24 ప్రభాతవార్త

రణస్థలం మండలంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ఉద్యమం ర్యాలీపై వైయస్సార్ సీపీ ఎచ్చెర్ల నియోజకవర్గ స్టూడెంట్ వింగ్ అధ్యక్షులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ముద్దాడ రాజశేఖర్ యాదవ్ విద్యార్థులకు అవగాహన కలిగించారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణలో భాగంగా శుక్రవారం రణస్థలంలో ఆయన కాలేజీలను సందర్శించి విద్యార్థి, విద్యార్థినులకు మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరమైతే జరిగిన నష్టాన్ని వివరిస్తూ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ తక్షణమే నిలుపుదల చేయాలని విద్యార్థులందరూ ఒకే మాటగా కరపత్రాలపై వెయ్యి సంతకాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొట్ట ఉగాది యాదవ్, కోరాడ సతీష్ యాదవ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## వచ్చే నెల 5లోగా అర్హత ఉన్న వారు దరఖాస్తు చేసుకునేలా అధికారులు చర్యలు చేపట్టాలి

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, అక్టోబర్ 24 ప్రభాతవార్త

గూడు లేని పేదలందరికీ సొంతింటి కల నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం గృహనిర్మాణ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రతి పేదవాడికి పక్కా ఇళ్లు నిర్మించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అందుకు అనుగుణంగా అధికారులు పని చేయాలని సూచించారు. అర్హులను గుర్తించి త్వరలో నూతన ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో ప్రతి పేదవాడు దరఖాస్తు చేసుకునేలా చూడాలని ఆదేశించారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో పేదవాడిని ఇళ్లు నిర్మిస్తామని చెప్పి ఆర్భాటపు ప్రచారం చేసి చివరకు లబ్ధిదారులను నిండా ముంచేసిందని ఆరోపించారు. ఒక ప్రణాళిక లేకుండా ఒక విజన్ లేకుండా గృహనిర్మాణ పథకం అమలు చేయడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. ఫలితంగా లబ్ధిదారులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. తొలుత ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సొంత ఇల్లు లేదని మంజూరు చేయాలని ప్రజల నుంచి వినతులు భారీగా వచ్చాయి. ఇళ్లు లేని నిరుపేదలు వార్డు, సచివాలయాల్లో దరఖాస్తు చేసి, గృహ నిర్మాణకార్యాలయంలో అందజేయాలని సూచించారు. వచ్చే నెల 5లోగా అర్హత ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఇళ్లు కాదు ఊళ్లు నిర్మిస్తున్నామని వైకాపా ప్రభుత్వం ఐదేళ్లు మాయ చేసిందని ఆరోపించారు. పేదల ఇబ్బందులు గమనించిన కూటమి ప్రభుత్వం ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. కార్యక్రమంలో గృహనిర్మాణ ప్రాజెక్టు అధికారి రమాకాంత్, తదితరులు పాల్గొన్నారు. సర్దార్ వల్లభాయ్‌పటేల్ 150 జయంతి పురస్కరించుకుని యూనిట్ మార్చ్‌కు ప్రారంభించనున్న నేపథ్యలో ఇందుకు సంబంధిచి గోడపత్రికను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆవిష్కరించారు. ఎన్‌వైకే అధికారులు పాల్గొన్నారు.

## రహదారికి ఇరువైపులా దట్టంగా అల్లుకుపోయిన పొదలు

సరుబుజ్జిలి, అక్టోబర్ 24 ప్రభాతవార్త



మండలంలో సరుబుజ్జిలి నుండి కొమనాపల్లి పోయే ప్రధాన రహదారికి ఇరువైపులా దట్టంగా పొదలు అల్లుకోవటంతో వాహనదారులకు ఇబ్బందికరంగా ఉందని ప్రయాణికులు చెబుతున్నారు. సరుబుజ్జిలి నుండి శ్రీముఖలింగం వెళ్లాలంటే ఈ రహదారి పైనే పోవాలి. కొమనాపల్లి వంతెన పూర్తయిన తర్వాత ఈ రహదారిపై వాహన రద్దీ బాగా పెరిగింది. ఈ రహదారిలో భారీ వాహనాలు కూడా హెచ్చుగా పోతున్నాయి. ఎదురెదురుగా భారీ వాహనాలు వచ్చేటప్పుడు మలుపుల వద్ద జంగిల్ ఉండడంతో ఇబ్బందికరంగా ఉంటుంది. ఈ పొదలు వల్ల రాత్రి వేళలో ప్రయాణించుటకు ఇబ్బందికరంగా ఉంటుందని వాహన చోదకులు చెబుతున్నారు ఈ కార్తీకమాసంలో పుణ్య శివ క్షేత్రం శ్రీముఖలింగంకు ఈ రహదారిపైనే ప్రయాణం సాగించాలి. అందుకు రోడ్డు ఇరువైపులా జంగిల్ వలన నానా ఇబ్బందులు పడుతున్నామని అంటున్నారు. ఈ మేరకు సంబంధిత అధికారులు తక్షణమే జంగిల్ క్లియరెన్స్ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో వరల్డ్ పోలియో డే ర్యాలీ



ఇచ్ఛాపురం, అక్టోబర్ 24 ప్రభాతవార్త

స్థానిక రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ పోలియో దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాఠశాలల ఇంటరాక్ట్ క్లబ్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. బాలికోన్నత పాఠశాల, హాస్పిటల్ రోడ్డు, రథంవీధి, దాసన్నపేట, మెయిన్‌రోడ్డు మీదుగా బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. సీఐ ఎం.చిన్నంనాయుడు ర్యాలీని ప్రారంభించారు. అనంతరం మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు మోహన్ వెంకటేష్, సెక్రటరీ రామకోటి, రామారావు, దినేష్, గోపి చౌదరి, రాజ్‌కుమార్ మధు, దక్కత కృష్ణమూర్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కంచిలిలో రాజ్యాంగ దినోత్సవ ఉత్సవాలు

కంచిలి, అక్టోబర్ 24 ప్రభాతవార్త:



కంచిలి మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రాజ్యాంగ దినోత్సవ ఉత్సవాలు ఎంఈఓలు ఎస్.శివ రాంప్రసాద్, కె.చిట్టిబాబుల ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులకు మండలస్థాయిలో వ్యాసరచన పోటీలు, వకృత్వ పోటీలు, క్విజ్ పోటీలు నిర్వహించారు. వ్యాసరచన పోటీల్లో కె.స్పందన (డీజీపురం హైస్కూల్), ఎం.వర్ష (జాడుపూడీ కెజిబివి), టి.మాధవిలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సంపాదించారు. వకృత్వ పోటీల్లో కె.సిరి (ఏపీఎంఎస్, ఎం.ఎస్.పల్లి), ఆరాధ్య పాణిగ్రాహి (ఏపీఎంఎస్, ఎంఎస్‌పల్లి), ఎల్.సౌజన్య (పెద్దశ్రీరాంపురం హైస్కూల్) వరుసగా బహుమతులు సాధించారు. క్విజ్ పోటీల్లో ఆరాధ్య పాణిగ్రాహి (ఏపీఎంఎస్ ఎంఎస్‌పల్లి), కె.స్పందన (డీజీపురం హైస్కూల్), మాధవి (పెద్దశ్రీరాంపురం హైస్కూల్)లు విజేతలుగా నిలిచారు. వీరికి బహుమతులను ఎంఈఓల చేతుల మీదుగా అందజేశారు.



## నిరుపేద మహిళకు అయ్యప్ప భక్తుల చేయూత

కవిటి, అక్టోబర్ 24 (ప్రభాతవార్త)

మండలం డొంకపుట్టుగ గ్రామానికి చెందిన డొంక సావిత్రి కిడ్నీ వ్యాధితో కొంతకాలంగా బాధపడుతూ ప్రస్తుతం డయాలసిస్ చికిత్స పొందుతోంది. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ నిరుపేద మహిళకు, గ్రామంలోని అయ్యప్ప భక్తులు సానుభూతి చూపించి రూ.10,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు పాల్గొని, సావిత్రి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాండవ రామారావు, డొంక దురవాసులు, డొంక చలపతి, గున్నయ్య, తదితర స్వాములు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 29న అడ్వెంచర్ పార్కులో బెలూన్ ఫెస్టివల్

సీతంపేట, అక్టోబర్ 24 ప్రభాతవార్త:

సీతంపేట ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్క్‌లో అక్టోబర్ 29న బెలూన్ ఫెస్టివల్ నిర్వహించడానికి ఐటీడీఏ అధికారులు సన్నహాలు చేస్తున్నారు. ఇప్పటికే ఈ పర్యాటకులను ఆకర్షించడానికి వీలుగా ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్కును రూపు దిద్దుతున్నారు. గతంలో పనిచేసిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లోతేటి శివశంకర్ 2019 సంవత్సరంలో మొట్టమొదటిసారి హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్‌ను ఏర్పాటు చేశారు. దీంతో ఈ ఫెస్టివల్‌ను తిలకించడానికి ఒడిస్సా, విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం వంటి ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున పర్యాటకులు తరలి వచ్చేవారు. దీని ద్వారా సీతంపేట మన్యం పర్యటక ప్రాంతంగా మరింత రూపుదిద్దుకుంది. ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్కుకు పూర్వ వైభవం తీసుకురావడానికి పారా మోటరింగ్ బెలూన్ ఫెస్టివల్ ద్వారా పర్యాటకులకు మరింత ఆనందాన్ని కలిగించడానికి ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. వచ్చే కార్తీకమాసం. పికినిక్‌లు సమయానికి పర్యాటకులు ఆకర్షించే విధంగా పార్కును తయారు చేస్తున్నారు. ఈ విషయం ఐటిడిఏ ఇన్‌చార్జ్ ఎపిఓ వెంకట గణేష్ వద్ద ప్రస్తావించగా బెలూన్ ఫెస్టివల్ నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని వాతావరణం అనుకూలిస్తే నిర్వహిస్తామని తెలిపారు.

## పేదవాడికి అండగా కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే కూన



ఆముదాలవలస, అక్టోబర్ 24 (ప్రభాతవార్త)

నియోజకవర్గంలో తెలుగుదేశం కార్యకర్తలకు అండగా కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం విజయవాడలో ఎనికేపాడు ప్రాంతానికి చెందిన గోవడ సత్యానందం కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.5లక్షల 92వేల చెక్కును ఎమ్మెల్యే రవికుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ ప్రజల సమస్యలు, వైద్య అవసరాల పరిష్కారంలో ముఖ్యమంత్రి సహాయనిధి కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ కుటుంబానికి ఆపద వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పెద్ద కొడుకు వలె కష్టాల్లో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ సాయం చేస్తున్నారని అన్నారు. అటువంటి ముఖ్యమంత్రి మనకు దొరకడం రాష్ట్ర ప్రజల అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఇంత పెద్ద సహాయం చేసిన ముఖ్యమంత్రికి మరియు ఎమ్మెల్యే కూన రవికుమార్‌కు లబ్ధిదారుని కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## కర్నూలు ఘటనపై విచారం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే ఎన్ఇఆర్



రణస్థలం, అక్టోబర్ 24 ప్రభాతవార్త

కర్నూలు సమీపంలో జరిగిన బస్సు ప్రమాదంపై ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వరరావు విచారం వ్యక్తం చేశారు. 20 మందికి పైగా అమాయకులు ప్రాణాలు కోల్పోయారన్న వార్త ఎంతో విషాదాన్ని కలిగించిందన్నారు. కర్నూలు జిల్లా చిన్నటేకూరు సమీపంలో హైదరాబాద్ నుండి బెంగళూరుకు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు తెల్లవారుజామున జరిగిన ఈ ఘోర ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. అలాగే ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు నా హృదయపూర్వక సానుభూతి తెలియజేస్తున్నాను.

## సీతంపేట సందర్శించిన ట్రైబల్ వెల్ఫేర్ చీఫ్ ఇంజనీర్

సీతంపేట, అక్టోబర్ 24 ప్రభాతవార్త

గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ చీఫ్ ఇంజనీర్ బి.వసంత శుక్రవారం సీతంపేట సందర్శించారు. ఇంజనీరింగ్ శాఖ ద్వారా భామినిలో 85 లక్షలతో చేపడుతున్న అదనపు భవనాలను పరిశీలించారు. ఇంజనీరింగ్ శాఖ ద్వారా చేపట్టే పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందికి కోరారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమాదేవి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగభూషణ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సింధుజ తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో గిరిజన విద్యార్థి మృతి

సీతంపేట, అక్టోబర్ 24 ప్రభాతవార్త

సీతంపేట ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అడ్డుబంగి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న మండంగి కవిత (12) అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందింది. ఇటీవల జ్వరం రావడంతో విద్యార్థిని శ్రీకాకుళం రిమ్స్ ఆస్పత్రికి పాఠశాల సిబ్బంది తీసుకువెళ్లారు. అక్కడ చికిత్స అందివ్వగా మెరుగైన వైద్య నిమిత్తం విశాఖ కేజీహెచ్ కు విద్యార్థిని తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు పాఠశాల సిబ్బంది తెలిపారు.

## బీసీ సంక్షేమ సంఘం ర్రాష ప్రధాన కార్యదర్శిగా జయదేవ్

ఇచ్ఛాపురం, అక్టోబర్ 24 ప్రభాతవార్త



జాతీయ బీసీ సంక్షేమ సంఘం విభజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కాళ్ల జయదేవ్ యాదవ్‌ను నియమించారు. ఈ మేరకు అధ్యక్షులు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో నియమించారు. జాతీయ కార్యదర్శి షన్ముఖం, రాష్ట్ర ఇన్‌చార్జ్ నూకాలమ్మ, జనరల్ సెక్రటరీ ఆదిశేఖర్ రాజు, చక్రధర్ యాదవ్‌లు పాల్గొన్నారు. చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్‌తో పోరాటం చేస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఆర్.కృష్ణయ్య చెప్పారు. జనగణనలో కుల గణన కూడా చేపట్టాలని కోరారు. తనకు పదవి లభించడం పట్ల జయదేవ్ సంక్షేమ సంఘ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.



## కరవంజ మోడల్ స్కూల్‌లో మండల స్థాయి పోటీలు

జలుమూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త:

మండలంలోని కరవంజ ఏపీ ఎంఎస్ ఆవరణలో భారత రాజ్యాంగ దినోత్సవ ఉత్సవాలను పురస్కరించుకుని మండల స్థాయిలో వ్యాసరచన, వకృత్వం, క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన ముగ్గురిని ఎంపిక చేశారు. వీరిని నియోజకవర్గంలో ఈనెల 29వ తేదీన జరిగే పోటీ పరీక్షలకు పంపుతున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు బమ్మిడి మాధవరావు, ఎం.వి.ఆర్.ఎస్ ప్రసాదరావు తెలిపారు. నియోజకవర్గం స్థాయిలో గెలుపొందిన ఒక్క విద్యార్థిని రాష్ట్ర రాజధాని అమరావతిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే 'స్టూడెంట్ అసెంబ్లీ' కార్యక్రమంనకు పంపుతున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో 14 స్కూల్స్‌కి 38 మంది విద్యార్థినిలు పాల్గొన్నారు. ఈ పోటీలలో ప్రథమ స్థానం రావాడ భాగ్యశ్రీ శ్రీముఖలింగం స్కూల్, ద్వితీయ స్థానం బి చంద్రకళ ఏపీఎంఎస్ కరవంజి, తృతీయ స్థానం ఐ.దీపిక పెద్ద దుగాం పోటీలలో ఎంపిక కాబడినారు. న్యాయ నిర్ణేతలుగా జలుమూరు హిస్టరీ లెక్చరర్ ప్రసాద్, గవర్నమెంట్ హైస్కూల్ హెచ్ఎం హేమసుందర్‌రావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంనకు పరీక్షలు నిర్వహించుటకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించిన ఏపీ ఎంఎస్ ప్రిన్సిపాల్ శివకుమార్, ఉపాధ్యాయులు సిహెచ్ దుర్గాప్రసాదరావు, జల్లు రమణమూర్తి, కే.ఈశ్వరరావు, కే.ప్రసాద్, పి.కృష్ణవేణి, జోగారావు, అరుణ కుమారి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సర్వే పేరుతో ఆదివాసీ గ్రామాల్లోకి వస్తే ప్రతిఘటన తప్పదు

### థర్మల్ వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ వాబ యోగి



సరుబుజ్జిలి, అక్టోబర్ 24 ప్రభాతవార్త

సరుబుజ్జిలి, బూర్జ మండలాల పరిధిలో ఆదివాసి గ్రామాల్లో రాత్రిపూట అక్రమంగా డ్రోన్ సర్వే నిర్వహిస్తున్నారు. ఇలాంటి సర్వేలు నిర్వహిస్తే ప్రతిఘటన తప్పదని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు థర్మల్ వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ వాబ యోగి హెచ్చరించారు. శుక్రవారం అడ్డురుపేటలో జరిగిన సభలో వాబ యోగితో పాటు సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి వంకల మాధవరావు, పోరాట కమిటీ అధ్యక్షులు సురేష్ దొర, కార్యదర్శి సవర సింహాచలంలు మాట్లాడుతూ థర్మల్ పవర్ ప్లాంట్‌కి ఒక సెంటు భూమి కూడా ఇవ్వమని ఆదివాసీలు, రైతులు ముక్తకంఠంతో ఏకగ్రీవంగా జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసి పెద్ద ఎత్తున శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో ఆందోళన చేపట్టడం జరిగిందని తెలిపారు. మళ్లీ గ్రామ సభలు పెట్టి పెద్ద ఎత్తున అడ్డూరుపేటలో బహిరంగ సభలో వేలాది మంది సమక్షంలో థర్మల్ పవర్ ప్లాంట్ ఆపాలని ఈ ప్రతిపాదన విరమించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి స్థానిక ఎమ్మెల్యేకు ప్రభుత్వ అధికారులకు తెలియజేసినప్పటికీ గ్రామాల్లో ప్రజల ఆమోదం లేకుండా రైతులకు ఆదివాసీలకు సమాచారం లేకుండా రాత్రిపూట డ్రోన్లతో సర్వే ఎవరు నిర్వహిస్తున్నారు. దీని వెనుక ఎవరి హస్తముంది.ప్రభుత్వ అధికారులు రహస్య సర్వేలు నిర్వహించాల్సిన అవసరం ఏమి వచ్చింది. మీరు ప్రజాభిప్రాయ సేకరణ ఎందుకు నిర్వహించడం లేదు. ఒక ప్రాంతంలో ఏదైనా ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలనుకున్నప్పుడు అక్కడ స్థానిక ప్రజలు యొక్క అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా, ప్రజల అనుమతి లేకుండా సర్వేలు నిర్వహించకూడదని స్పష్టం చేస్తుంది. 2013 భూ సేకరణ చట్టలని ఉల్లంఘించి ఆ చట్టాలను తుంగలో తొక్కి అన్యాయంగా అక్రమంగా సర్వేలు చేస్తే సహించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ సభ్యులు, జాన్ సింహచలం, అదయ్య, మిన్నరావు, దర్మరావు, లక్ష్మణరావు, స్థానిక ఎస్టీ అభ్యర్థులు పాల్గొన్నారు.



## కోటబొమ్మాళి అభివృద్ధికి అందరు సహకరించాలి

కోటబొమ్మాళి, అక్టోబర్ 24 ప్రభాతవార్త:

కోటబొమ్మాళి మేజరు పంచాయతీ అభివృద్ధికి అందరు సహకరించాలని రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆయన శుక్రవారం సాయంత్రం స్థానిక పంచాయతీ కార్యాలయ అవరణలో గ్రామపెద్దలు, అన్ని శాఖల అధికారలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 4616 విద్యుత్ మీటర్లు ఉండగా సగానికి కూడా ఇల్లు పన్నుల వసూళ్ల చేయకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. డిసెంబర్ 31 నాటికి పూర్తి స్థాయిలో ఇల్లు పన్ను వసూళ్ల చేయాలని ఆయన పంచాయతీ ఈవో చింతాడ సన్యాసిరావుకు ఆదేశాలు ఇచ్చారు. రూ.6కోట్లు నిధులతో తాగునీటి సమస్య పరిష్కరించటం జరుగుతుందని ఆయన తెలిపారు. అలాగే కోటబొమ్మాళి మంజూరైన సుమారు 16 సీసీ రోడ్డు పనులు ప్రారంభించాలని గ్రామ పెద్దలకు ఆయన కోరారు. గత ప్రభుత్వ పాలకులకు అవగాహన లేక పంచాయతీ భవనానికి ఎదురుగా మరో భవనం నిర్మిం చారని దీంతో రాకపోకలకు అంతరాయం కలుగుతుందని అందుకే ఆ భవనాన్ని కూలదోయాలని ఆదికారు లకు ఆదేశాలు ఇచ్చారు. గ్రామంలో ఉన్న 9 స్మాశాన వాటికలకు రహదారులు నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయన తెలిపారు. డిగ్రీ కళాశాలకు స్థల పరిశీలన జరిగిందని, మిగిలిన స్థలంలో ఊడికలపాడుకు చెందిన పలువురుకి డి పట్టాలు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. బాలుర వసతి గృహం ముందు భాగాన స్థలం ఎత్తును పెంచాలని తద్వారా నీరు నిల్వ ఉండదని అధికారులు చెప్పారు. ప్రాథమిక పాఠశాలకు రెండు అదనపు భవనాలు, నీరు చేరకుం డా తగుచర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. పంచాయతీ కార్యాలయం దరి షాపింగ్ కాంప్లెక్స్‌లో నిర్మాణాలు నూతనంగా చేపట్టాలన్నారు. లబ్ధిదారులు ముందుకు వస్తే షాపులు అద్దె ప్రాదిపదికిన ఇవ్వటం జరుగుతుందని, పాత వాళ్ళకు అవకాశం ఉంటుందన్నారు. గతంలో పేదవారికి దగ్గర మూడువేలు రూపాయిల వరకు ఇంటి పన్నులు వసూళ్లు చేసి ధాన్యపు మిల్లులు వద్ద రూ.200లు వసూళ్లు చేయటం ఎంతవరకు సమంజసమన్నారు. కొత్తగా వాంద్రాడ పంచాయతీ నర్సింగపల్లి వద్ద రూ.3.5 కోట్లు విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు అయిందన్నారు. నవంబర్ 3న అన్నా క్యాంటీన్ ప్రారంభోత్సవం, డిసిసిబి బ్యాంకుకు పునాదులు, గాంధీ విగ్రహం ప్రారంభిచటం జరుగుతుందన్నారు. పలువురుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వచ్చిన చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు.జిల్లా పంచాయతీ అధికారి భారతి సౌజన్య, అర్డీవో కృష్ణమూర్తి, డిఎల్పీవో ఐవి రమణ, తహసీల్దార్ అప్పలరాజు, ఎంపీడీవో ఫణింద్రకుమార్, మండల ఇంజనీరింగ్ అధికారి అంజిత్ కుమార్, సర్వశిక్షఅభియాన్ అధికారులు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, ఏఎంసీ చైర్మన్ బగాది శేషగిరి, టిడినాయకులు బోయిన రమేష్, కల్గి నాగయ్య రెడ్డి, లక్ష్మణరెడ్డి, గోవిందరావు, రాంకుమార్, పెద్ద గోవింద పాల్గొన్నారు.